# ఆధ్యాత్మిక పోరాటం

(బైబిలు మరియు సావార్తీకరణ దృష్టికోణం నుండి)

"..సాతాను తంత్రములను మనము ఎరుగని వారము కాము" - (2 కొరింథీ 2:5-11)


రెవ. డా॥ జెర్రీ స్మోయర్

అనువాదం

డా॥ దేవ కుమార్ సర్వేపల్లి

# ఆధ్యాత్మిక పోరాటం

రెవ. డా॥ జెర్రీ స్మోయర్

*అనువాదం - డా॥ దేవ కుమార్ సర్వేపల్లి*

రెండవ ప్రచురణ 2011

@ **All Rights are reserved**

*సర్వహక్కులు రచయితవి*

*(5000 కాపీలు)*

వెల రూ. 40-00

ముద్రణ

స్ఫూర్తి డిజిటల్ గ్రాఫిక్స్

హైదరాబాదు

ప్రతులకు :

బేతేల్ ప్రార్థన సహవాసము

ఇంటి నెం. 8-2-293/128 రోడ్ నెం. 14

వెంకటేశ్వరనగర్, బంజారాహిల్స్

హైదరాబాద్ - 34, ఆంధ్రప్రదేశ్, ఇండియా.

ఫోన్ నెం. 98665 43468

**అంశాల సూచిక**


- దేవుని సర్వాంగకవచము 104
- విజయం కొరకు అధికారం, శక్తి 73
- విశ్వాసులు కూడా దయ్యంచే పీడించబడవచ్చును 32
- వాడుకొనుటకు బైబిలు వచనాలు 116
- దయ్యం పట్టుట అనగానేమి నిర్వచనం 31
- దయ్యం పట్టుటను ఎలా అనుకూలపరచగలం 60–72
- దయ్యం పట్టుటకు నడిపించే పాపాలు 58–63
- విడుదల కొరకు దశలు 75
- దయ్యం పట్టిందని చెప్పే లక్షణాలు 31–43


**సూచించబడిన ప్రార్థనలు**


- విడుదలకొరకు ప్రార్థన 93
- పితరుల దాడి కొరకు ప్రార్థన 49
- లైంగిక పాపాలకొరకు ప్రార్థన 60
- పాప క్షమాపణ ప్రార్థన 61
- వివాహం కొరకు ప్రార్థన 94–95
- దేవుని సర్వాంగ కవచం కొరకు ప్రార్థన 115
- రహస్య సమాజాల కొరకు ప్రార్థన 70
- కుమారుల/కుమార్తెల కొరకు ప్రార్థన 68
- ఆధ్యాత్మిక పోరాటం కొరకు ప్రార్థన 93
- భయం మీద విజయం కొరకు ప్రార్థన 38
- గది లేక గృహం కొరకు ప్రార్థన 47
- ఇతరుల క్షమాపణ కొరకు ప్రార్థన 80
- ఇతరుల కొరకు ప్రార్థన 126

## విషయసూచిక

**పరిచయము**

- కాబట్టి నీవు పోరాటంలో ఉన్నావు 9
- మౌలిక అవసరత 12
- ఆధ్యాత్మికత పోరాటం ఎందుకు? 14

**I. సేనాధిపతులు (కమాండర్స్)** 16

**ఎ. మంచివారు**

- దేవుడు – మన సైన్యాధికారి
- దేవదూతలు మన సహాయకులు

**బి. చెడ్డవారు** 19

- సాతాను – శత్రువు సైన్యాధికారి
- దయ్యాలు – శత్రువు సైనికులు
- మరణం, చీకటి, ప్రత్యేక అంధత్వం

**II. అపవిత్రాత్మ పట్టినప్పుడు ఏర్పడే లక్షణాలు** 31

**ఎ. అపవిత్రాత్మ పట్టడం నిర్వచనం**

**బి. ఎలా ఎదుర్కోనగలం**

**సి. అపవిత్రాత్మ పట్టడాన్ని వివరించడం**

- మనస్సు మరియు ఆలోచనలు
- సత్యము, మోసం
- ప్రోద్బలం, ఆలోచన నిమగ్నత
- మానసిక రుగ్మత, స్కిజోఫ్రీనియా
- భయము
- కోపం
- కోసుకోవడం, గాయపరచుకోవడం, ఆత్మహత్య
- బాధ్యత మరియు అపవిత్రాత్మపట్టడం
- అపవిత్రాత్మపట్టిందనుటకు ఋజువు

III. **అపవిత్రాత్మ పట్టుటకు కారణాలు** 44

**ఎ. శారీరకదాడి**

- స్థలం యొక్క ఇంతకు ముందు వాడుక
- ఆ స్థలంలో వ్యక్తిగత ఆస్తి

**బి. చారిత్రాత్మక దాడి**
- పితరుల/తల్లిదండ్రుల చర్యలు
- స్వంత గత చర్యలు
- లైంగిక కలయికలు, శాపాలు
- దత్తత
- ఆత్మల బంధనం, విడిపోవడం

**సి. సంబంధాల దాడి**

**డి. ఆధ్యాత్మిక దాడి**
- కోపం ఆధారిత పాపాలు
- విగ్రహారాధన పాపాలు
- అవినీతి ఆరాధిత పాపాలు

**IV. అపవిత్రాత్మ పట్టిన వారికి విడుదల** 73

**ఎ. విడుదల మూలం**

**బి. విడుదల దశలు**

**సి. నిర్ధిష్టమైన విడుదల**
- శారీరక స్వస్థత
- ఉపవాసం, పిల్లలు
- భార్యభర్తలు
- తల్లిదండ్రులు, బిడ్డలు
- సంఘం యొక్క పాత్ర

**V. అపవిత్రాత్మకు మించి కొనసాగుట** 99

**ఎ - సమస్య - కొనసాగుతున్న పోరాటం** 99

**బి-పరిష్కారం- కొనసాగే పోరాటం** 101

**బైబిలు కంఠత వాక్యాలు** 116

అనుబంధం 1 131


అనుబంధం 2 133

అనుబంధం 3 134

అనుబంధం 4 144

అనుబంధం 5 149

# ముందుమాట



రెవ. డా॥ జెర్రీ స్మోయర్

నేను నలభై సంవత్సరాలక్రితం కాపరిగా పని ఆరంభించినప్పుడు, ఆధ్యాత్మిక పోరాటంలో నేను పరిచర్య చేస్తానని ఎన్నడు ఊహించలేదు. ఇరవై అయిదు సంవత్సరాల వరకు ఆధ్యాత్మిక పోరాటం అంటె ఏమిటో కూడా నాకు తెలియదు. కొంతమంది క్రైస్తవులు పాపంతో పోరాడి, వారు ఎంతగా పోరాడినా గాని లేదా దేవునియందు నమ్మికముంచినా గాని విజయం సాధించలేని విషయం నాకు తెలుసు. ఎంతో సలహా సంప్రదింపులు జరిపినా ఫలితం లేక పోయింది. వారికంటే బలమైనదేదో వారిని నియంత్రిస్తుంది అని అనిపించింది. ఒకసారి నా బిడ్డలే చెడు ప్రభావానికి గురైయ్యారు. దేవుడు తన కనికరం చొప్పున నా జీవితానికి కొంతమందిని తీసుకొని వచ్చి, ఆధ్యాత్మికపోరాటం గురించి, దయ్యాల ప్రభావాల నుండి విడుదలను గురించి నాకు బోధించాడు.

'మనము సాతాను తంత్రములను ఎరుగనివారముకాము' అని పౌలు చెబుతున్నాడు (2 కొరింథీ 2.5-11). అయితే నేను అజ్ఞానిగా ఉంటిని. అప్పటి నుండి ఆధ్యాత్మిక పోరాటం సలహా అవసరమున్న వారికి నేను పరిచర్య చేయుచుంటిని. నేను అనేక గ్రంథాలను చదివాను మరియు అనేకమందితో మాట్లాడాను. సాతాను మరియు అతని శక్తులచే దాడికి గురైన వారికి ఎలాగు సహాయపడాలో దేవుడు నాకు బోధిస్తూ, సహాయం చేస్తూ ఉన్నాడు. నేను సలహాలిచ్చిన వారికి సహాయపడు నిమిత్తం, వారికి ఇచ్చేందుకు ఆధ్యాత్మక పోరాటం అనే చేతి పుస్తకాన్ని తయారు చేశాను. అనేక సంవత్సరాలుగా నేను ఈ పుస్తకాన్ని మెరుగులు దిద్దుతూనే ఉన్నాను. నాకు సమీపంగా ఉన్నవారికి మరియు దూరంగా ఉన్నవారికి ఇంటర్‌నెట్ ద్వారా నేను పరిచర్య చేస్తూనే ఉన్నాను. విదేశాలలో వున్న అనేకులకు ఈ చేతిపుస్తకం ప్రయోజనకరంగా వుంది. అలాగే భారతీయులపట్ల నాకు ఎంతో ప్రేమను దేవుడు ఇచ్చాడుగను. ఈ గ్రంథాన్ని తెలుగులో వారికి అందుబాటులో తీసుకొని వచ్చుట నాకెంతో సంతోషకరమైన విషయం. వారి జీవితంలో మరియు అనేకుల జీవితాలలో అపవిత్రాత్మల క్రియల నుండి విడుదల పొందేలా అనేకులకు ఈ పుస్తకం ఉపయోగపడునట్లు దేవుడు వాడాలని నా ప్రార్థన. దేవుడు తన మహిమార్థం ఈ గ్రంథాన్ని ఆశీర్వదించి వాడుకొనును గాక!


# పీఠిక



*డా॥ దేవ కుమార్,*
డైరెక్టర్, లోగోస్, బ్యూరో ఆఫ్ ట్రాన్స్‌లేషన్స్
& లైఫ్ మినిస్ట్రీస్, హైదరాబాదు.

మనిషి చేసే ప్రతి పని వెనుక, ఆలోచన వెనుక ఒక ఉద్దేశం ఉంటుంది. ఆ ఉద్దేశం మన చిత్తాన్ని నియంత్రిస్తుంది. సదుద్దేశాలు దైవ ప్రేరితాలైతే దురుద్దేశాలు దైవ విరోధిగా పిలువబడే సాతాను ప్రేరితాలు. సాతాను మరియు అతని సైన్యం ఈ లోకంలో ఆధిపత్యాన్ని, అధికారాన్ని కలిగివుండి కీడును, దుష్టత్వానికి కారణమవుతున్నారు. వ్యాధులకు, వైపరీత్యాలకు మరియు మరణాలకు కారణం వారే. అందుకే సాతానును లోకనాథుడు అని పిలుస్తారు. అయితే దేవుడు సార్వభౌముడు సాతాను శక్తి యుక్తులన్ని దేవుని నియంత్రణలో ఉన్నాయి. వాడితో పాటు అతని అనుచరులైన పడిపోయిన దేవదూతలు అపవిత్రాత్మలుగా, దయ్యాలుగా పిలువబడుచూ మనుష్యులకు ఇబ్బంది కలుగజేస్తున్నాయి. కేవలం యేసు క్రీస్తు రక్తం మాత్రమే సాతాను ప్రవేశాన్ని నిషేధిస్తుంది. సర్వాంగకవచము మనలను సంరక్షిస్తుంది. దయ్యాలు, భూతాలు చనిపోయిన వారి ఆత్మలు కావు అది ఒక అబద్ధం. మన ప్రవర్తనలో, ఆలోచనలో కలిగే ప్రతి వికృతానికి దైవ వ్యతిరేక శక్తులే కారణం గనుక శోధనలో నుండి తేక కీడు (దుష్టుని) నుండి కాపాడమని అనుదినం మనం దేవుని ప్రార్థించాలి. అపవిత్రాత్మలు చొరబడడానికి పాపమే కారణం గనుక బీటలను పశ్చాత్తాపంతో, యేసురక్తంతో పూడ్చి వేద్దాం. క్రీస్తు కొరకు జయకరమైన జీవితాన్ని జీవిద్దాం. ఆధ్యాత్మిక పోరాటం అనే గ్రంథం, బైబిలు మరియు సౌవార్తీకరణ దృష్టికోణంలో అపవిత్రాత్మల పీడనాన్ని విడుదలను గురించిన సమగ్రమైన వివరణను అందిస్తుంది. రెవ. డా॥ జెర్రీ స్మోయర్ రచించిన ఈ గ్రంథాన్ని అనువదించే అవకాశం నాకు దక్కినందుకు నేను ఎంతో ప్రయోజనాన్ని పొందాను. రోజూ వారి కుటుంబ కలహాలకు, బిడ్డల మధ్య జరిగే గొడవలకు, అపార్థాలకు, అరిష్టాలకు సాతాను శక్తులే కారణమని తెలుసుకొని అలాంటి అవకాశం ఇవ్వకుండా ముందు జాగ్రత్తగా ప్రభువు సంరక్షణ క్రిందికి మనలను మనం అప్పగించుకొనుట ద్వారా మనం ఆధ్యాత్మిక పోరాటంలో విజయాన్ని సాధించి దేవుని మహిమపరచగలం. గృహాన్ని, గృహంలో నివాసం చేస్తున్న వారిని, స్థలాన్ని మనం వాడే ప్రతి వస్తువును ప్రభువుకు ప్రతిష్ఠించి వాడుకుంటే, యేసు రక్తం క్రిందికి తీసుకుని వస్తే అప్పుడు దుష్టుడు ముట్టడు. ఇదే విజయరహస్యం అని ఈగ్రంథం ద్వారా నేను నేర్చుకున్నాను. తెలుగు క్రైస్తవ సమాజానికి ఈ గ్రంథము ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందనే సత్‌సంకల్పముతో దీనిని అందించటం జరిగినది.

# పరిచయం



***రెవ. పోలిశెట్టి కరుణాకర్ మోజెస్***

*సంఘ కాపరి, బేతేల్ ప్రార్థన సహవాసము,*

*బంజరాహిల్స్, హైదరాబాదు.*

రెవ. డా॥ జెర్రీ స్మోయర్ గారు రచించిన 'ఆధ్యాత్మిక పోరాటం' అనే ఈ పుస్తకంలో ప్రతి విశ్వాసి, సేవకుడు క్రైస్తవ జీవితంలో సాతానుతోను, అంధకార సంబంధమైన శక్తులతోను పోరాడుచున్నాడని, వాటిని జయించుటకు ప్రార్థన, యేసుక్రీస్తు నందు విశ్వాసం ద్వారా జయించగలమని తెలియపరిచినారు. కావున ప్రతి ఒక్కరు ఈ పుస్తకమును చదివి, ప్రతిదినం ఆధ్యాత్మికంగా ఎదుర్కొనే పోరాటమును ఎలాగు వారు ఎదుర్కొని జయించి ఆశీర్వాదాలను ప్రభువు నుండి పొందాలని కోరుకొంటున్నాము. వీరు సేవకుల సదస్సులను నిర్వహిస్తూ అనేకులకు సంఘసంస్థాపన, కాపరిపరిచర్య మరియు పరిపాలన విధులను గురించి బోధిస్తూ పరిచర్యను ప్రోత్సహిస్తున్నారు. వారి బోధనలో ఆధ్యాత్మికపోరాటం ప్రత్యేక అంశంగా సంఘ పరిచర్యలో వాడబడుచున్నది. ఇందులో కాపరి ఏవిధంగా ఆధ్యాత్మిక పోరాటాన్ని ఎదుర్కోని విజయాన్ని సాధించాలో వివరంగా బోధించబడినది. వారు ఇంతకు ముందు బోధించిన ఆధ్యాత్మిక పోరాటం పాఠాలనే పుస్తక రూపంలో పొందుపరిచాము. వీరు అమెరికాలోను, ఇతర దేశాలలోను ఉత్తర ప్రత్యుత్తరాల ద్వారా గొప్ప పరిచర్య కొనసాగిస్తున్నారు. అనేకసార్లు భారతదేశానికి వచ్చి సంఘకాపరుల సదస్సులోను, విశ్వాసుల కూటాలులోను, ఆధ్యాత్మిక పోరాటం అనే అంశం పై బోధించారు. ఆ బోధనల ద్వారా అనేకమంది సేవకులు, విశ్వాసులు ఆశీర్వదించబడినారు.

అఖిలాంధ్ర క్రైస్తవ సమాజానికి ప్రయోజనకరంగా ఉండేవిధంగా వారి ఆంగ్ల పాఠాలను తెలుగులోకి అనువదించి ప్రచురించుచున్నాము. కావున ఈ ఆధ్యాత్మిక పోరాటం అనే పుస్తకం పాఠకులకు ఆధ్యాత్మిక విజయాన్ని సాధించే దిశలో ప్రోత్సహకరంగా ఉండేలా దేవుడు మనకు అనుగ్రహించిన మరొక పరికరంగా స్వీకరించి వాడుకోవాలని, ఆధ్యాత్మిక పోరాటంలో విజయం పొందాలని ప్రభు పేరిట ఆశిస్తూ అందిస్తున్నాము.

# కాబట్టి నీవు పోరాటంలో ఉన్నావు!

ఒక రోజున ఒక యువకుడు నడకకై బయటికెళ్ళాడు. ఆ వీధి వెంట వెళ్ళుచుండగా, లోకాన్ని ఉచితంగా చూడవచ్చు అని ఆహ్వానం పలికే ఒక గుర్తును చూశాడు. ఆహారం, నివాసం సమస్తం సమకూర్చబడును. వాస్తవానికి, అతనికి జీతం కూడ ఇవ్వబడును. అతనికి అది ఎంతో నచ్చింది, ఎంతగానంటే కాదనలేనంత. కాబట్టి ఆ యువకుడు లోనికి వెళ్లి తన పేరును నమోదు చేసుకున్నాడు. ఒక తుపాకిని, సైనిక సామాగ్రిని వారు ఆ యువకునికి ఇవ్వగా అది చూసి కంగుతిన్నాడు. అక్కడ వున్నవారంతా సైనికులని, ఇప్పుడు వారు తనకు శత్రువులని, వారంత తనను నాశనం చేయడమే తమ లక్ష్యంగా పెట్టుకున్నారని వెంటనే ఆ యువకుడు  కనుగొన్నాడు. అతడు ఆశించింది ఇదికాదు.

యేసును తమ రక్షకునిగా అంగీకరించినప్పుడు వారికి కూడా శత్రువు ఉన్నాడని కంగుతిన్న క్రైస్తవులు నేడు అనేకమంది ఉన్నారు. ఎలాంటి సమస్యలు లేకుండా జీవితం సాఫీగా,కులాసాగా ఉంటుందని బహుశా వారు ఆశించివుంటారు. రక్షణ పోరాటాన్ని ఆపదు, అనేక విధాలుగా అది ఆరంభం మాత్రమే!

చూడుము, యేసును నీవు రక్షకునిగా అంగీకరించినప్పుడే సాతానును నీ శత్రువుగా అంగీకరించావు! నీవు సాతాను సైన్యాన్ని వీడి, వాడి శత్రువు సైన్యంలో, అనగా దేవుని సైన్యంలో కలిసావు, వాడు దేవుణ్ణి వ్యతిరేకిస్తాడు గాని ఆయన ప్రజలమైన నీపై, నాపై దాడిచేయడం ద్వారా దేవున్ని నొప్పిస్తాడు.

కాబట్టి, నీవు ఇష్టపడని – పోరాటం మధ్యలో నీవు ఉన్నావు; నీకు ఇష్టంలేదు, నీవు అర్థం చేసుకోలేవు, నీవు గెలువలేవనిపించే పోరాటం మధ్యలో నీవున్నావు. ఆధ్యాత్మి పోరాటానికి త్వరగా లభించే శిక్షణ కార్యక్రమం ఎక్కడ దొరుకును? చదువుతూ ఉండుము, ఈ సమాచారము **నీ కొరకే......**

వాస్తవానికి, రక్షణ తరువాత జరిగే పోరాటం యొక్క ఆలోచన క్రొత్తదేమికాదు. పాత నిబంధనలో యూదులకు ఇలాగే జరిగినట్లు మనం చూస్తాము. ఆరంభం నుండి సాతాను దేవున్ని ఎదిరిస్తూనే ఉన్నాడుగాని ఎప్పుడు విజయం సాధించలేదు. సృష్టి ద్వారా

వాడు దేవునిపై దాడి చేయడం ఆరంభించినప్పుడు, వాడు ఎంతో ముందుకు సాగాడు. మొదట, ఏదోను తోటలో ఆదాము, హవ్వలు ఉండిరి. ఆ తరువాత అబ్రాహాము, ఇస్సాకు, యాకోబు మరియు యోసేపు దేవుడు వారిని విడుదల చేసేంతవరకు దేవుని ప్రజలు ఐగుప్తులో 400 సంవత్సరములు బానిసలుగా ఉండిరి. ఆయనే సమస్తాన్ని చేశాడు. సంహార దూతనుండి వారిని కాపాడుటకు శక్తిని మరియు పవిత్రమైన రక్తాన్ని సమకూర్చాడు. అంతేగాక ఎర్రసముద్రం నుండి ఎలాంటి హాని కలుగకుండా విడిపించాడు. ఆయన రక్షణను అంగీకరించుట తప్ప వారేమి చేయలేదు. ఆ తరువాత వారికి పోరాటం ఆరంభమైంది. అమాలేకీయులు, ఆ తరువాత కనానీయులు వారిమీద దాడి చేశారు. ఆ విధంగా కొనసాగుతూనే ఉండెను. యూదులు పోరాడమేలాగో నేర్చుకోవలసి వచ్చెను. వారి నాయుకుడై యెహోషువా ముందు నడువగా వారు పోరాడం ఎలాగో నేర్చుకొనగా, దేవుడు వాగ్దానం చేసిన భూమిని వారు జయించి అక్కడ స్థిరపడ్డారు. యెహోషువా అనగా గ్రీకు భాషలో "యేసు" అని అర్థం. మన సైన్యాధికారియైన యేసు ఆధ్వర్యంలో మనం జీవితంలో పోరాడుటను నేర్చుకుంటే, మనం కూడా విజయాన్ని సాధిస్తాం. మొట్టమొదట, నీకు వ్యతిరేకంగా నీ శత్రువు వాడే ఆయుధాలేవి? అవి మూడంచెల ఆయుధాలని బైబిలు చెబుతుంది.

"లోకము, శరీరము, అపవాది." లోకం అనగా, సాతాను వ్యవస్థమీద ఆధారపడిన ఆలోచనలు, ప్రజలు, క్రియలు, ఉద్దేశాలు, లక్ష్యాలు, ప్రేరణలు మరియు విలువలు (యోహాను 2:15, యోహాను 15:19). "లోకం" అని చెప్పినప్పుడు ప్రకృతిని గూర్చిన చెప్పడం లేదు గాని దేవుని మార్గానికి సాతాను ప్రత్యమ్నాయాన్ని సూచిస్తుంది. తోటివారి వత్తిడి, తిరస్కారం, హింస, ఇతరులతో అనైక్యత, కలసి ఉండని సమస్య, గర్వము, ప్రఖ్యాతి కొరకు కోరిక, విజయం కొరకు కోరిక మున్నగున్నవి లోకం ద్వారా సాతాను మన మీద దాడిచేసేవి (మత్తయి 4:8–10; 12:26), వాక్యల ద్వారా దూర వచ్చును.

ఈ దాడులని బయటి నుండి వచ్చినప్పటికీ, మనలోనే శత్రువు ఉన్నాడు. అదే మన శరీరం. శరీరం అనగా మన పాప భూయిష్టమైన పాత స్వభావము, అది స్వతహాగా స్వార్థపూరితమైనది, పాపంతో నిండినది, గర్వంతో కూడినది మరియు ఇష్టప్రకారం నడుచుకునేది మరియు అపరిపక్వ మైనది (రోమా 7:15–25; గలతీ 5–19–20). శరీరంతో మనం మంచి చేసినా అది చింపిరిగుడ్డలాంటిది (యెషయా 64:6). ఇది మనలను పాపంలోకి

నడిపిస్తుంది. పాపమనగా చెడ్డవాటిని ఆలోచించడం/చేయడం; మంచివాటిని దురుద్దేశ్యంతో చేయడం లేదా చేయవలసిన మంచి క్రియలను చేయకపోవడం. చింతించడం, భయం, కొప్పడడం, లోభత్వం, కాముకత్వం, స్వార్థం, స్వనీతి, ఈర్ష్య, విమర్శ మున్నగునవి శరీరం నుండే వస్తాయి (ఎఫెసీ 4:22-27),

ఈ పుస్తకము నీ ఆధ్యాత్మిక పోరాటంలో నీకు సహాయపడేందుకు వ్రాయబడింది. శత్రువుతో నీ పోరాటాన్ని సంక్షిప్తపరచి, యేసులో నీవుఎలా విజయం సాధించాలో చెబుతుంది. 1995లో నేను రచించిన ఆధ్యాత్మిక పోరాటం అనే గ్రంథాన్ని విస్తృతపరచి దాని స్థానంలో ఈ పుస్తకాన్ని మీకు అందిస్తున్నాను.

# మౌలిక అవసరత: దేవుని సైన్యంలో జేరుట

మన చుట్టూ వున్న విశ్వాన్ని నియంత్రించే భౌతిక సూత్రాలు ఎలాగో అలాగే దేవునితో మాకున్న సంబంధాన్ని నియంత్రించే ఆధ్యాత్మిక సూత్రాలు ఉన్నాయి. మొట్టమొదటి మరియు మౌలిక సూత్రమేదననా, దేవుడు మనలను ప్రేమిస్తున్నాడు మరియు మన జీవితాలపట్ల ఆయన అద్భుతమైన సంకల్పాన్ని కలిగి వున్నాడు (యోహాను 3:16).

అయితే పాపం లోకంలో ప్రవేశించినప్పుడు, మానవుని పరిశుద్ధ దేవునితో వేరు చేసింది (రోమా 3:23). న్యాయవంతుడు, నీతిమంతుడైన దేవుడు పాపాన్ని ఉపేక్షించడు, తగిన ప్రాయశ్చిత్తం చేయకుండా ఉండలేడు గనుక మన పాపాల నిమిత్తం దేవుడు తానే ఆయన మహా ప్రేమతో, మన పాపాలకై క్రయధనంగా మారాడు. ఆయన పరలోకాన్ని తనకు తానుగా వీడి మానవునిలా ఈ భువికేతెంచిన సందర్భాన మొదటి క్రిస్మస్ ఉత్సహం జరిగింది.

క్రిస్మస్ రోజున మన యేసు జన్మదినాన్ని సంబరంలో జరుపుకున్న, శిశువులో ఆయనను జ్ఞాపకం చేసుకునేందుకు మనకొక సెలవు రోజును ఇవ్వడానికి ఆయన పుట్టలేదని మనకు తెలుసు. ఆయన పాపాలకు క్రయధనాన్ని చెల్లించుటకు మరణించేందుకు పుట్టాడు. శిశువైన యేసును ఆరాధిస్తాము గాని ఆ కథ అంతటితో ఆగిపోదు. ఆయన మనం జీవితంలో ఎలాంటి దశలగుండా వెళ్తామో అలాగు అన్ని విషయాల గుండా వెళ్లెను.

ఆయన తిరస్కరించబడెను, సిలువ వేయబడెను గాని ఆయన సిలువలో మరణిస్తూ, మనం చేసే ప్రతి పాపానికి ఆయన నిత్య శిక్షను భరించాడు. మరో మాటల్లో, మన వెళ్లనవసరంలేని నరకం గుండా ఆయన వెళ్లెను (రోమా 5:8). ఆయన మానవుడు గనుక, ఆయన మనకు ప్రాతినిథ్యం వహించగలడు, మన స్థానంలో నిలువగలడు ఆయన దేవుడైనందున, మన అనుభవింపజాలని తీవ్రమైన శిక్షను భరించగలిగెను. సిలువ మరణం చివర్లో, "సమాప్తమాయెను" అని యేసు చెప్పెను. ఆయన ఆత్మ పరలోకానికి తిరిగి వెళ్లెను. ఆయన శరీరం సమాధికి చేరింది గాని మూడురోజులు అనంతరం జీవం తిరిగి వచ్చింది, పాపం, మరణంపై విజయం సాధ్యమైందని ఋజువుపరుస్తూ, పురుత్థానుడాయెను.

నేడు ఆయన పరలోకంలో ఉన్నాడు! మనకు ఆయన అందించే ఆనందాన్ని, వరాన్ని మనం అంగీకరించినట్లయితే, ఆయన మన కొరకు స్థలాన్ని ఏర్పాటు చేశాడు. ప్రతి ఒక్కరికి రక్షణ ఉచితంగా అందుబాటులో ఉంచాడు (ఎఫెసీ 2:8-9) గాని మన అవసరతను గుర్తించి, మనలను క్షమించి, మనలో నివసించమని స్వచ్ఛదంగా మనం ఆ వరాన్ని స్వీకరించాలి (యోహాను 1:12). అప్పుడు ఆయనే మనలో నివాసం చేసి మన జీవితాని క్రొత్త అర్థాన్ని, సామర్థ్యాన్ని ఇస్తాడు. ఇంత అద్భుతమైన ఉచిత వరాన్ని నీవు ఇంకా స్వీకరించకపోతే, ఇప్పుడే దేవుని అడిగి ఆయన రక్షణ వరాన్ని పొందుము.

మనం వాడుటకు ప్రత్యేకమైన ఆశ్చర్యకరమైన మాటలు లేకపోయినా, దేవుని రక్షణ ఉచిత వరాన్ని అంగీకరించుటకు ఇక్కడ ప్రార్థించుటకు ఒక ప్రార్థన ఆలోచన ఉంది. మాటలను వల్లించుట కాదు, భేదం కలిగేలా భావాన్ని గ్రహించి ప్రార్థించాలి.

**ప్రార్థన మాదిరి:** నీవు వాడుకోవచ్చును

"ప్రియ యేసూ, నీ అవసరతను నేను గ్రహించాను. నేను నీ దృష్టిలో పాపిని, దోషినని నాకు తెలుసు. నా పాపాలకై పరలోకాన్ని వీడి భూమికేతెంచి, సిలువమీద మరణించినందుకు వందనాలు. సిలువమీద నా నిత్య శిక్షను నీ మీద వేసుకున్నావని, విమోచన పాపాన్ని క్షమించుచు మరియు నీ ఆత్మతో నన్ను నింపుము. నీ రక్షణ వరాన్ని ఉచితంగా స్వీకరిస్తున్నాను. నేను కేవలం నీకొరకే జీవించాలనుకుంటున్నాను. నా జీవితంలో ప్రథమస్థానాన్ని నీకిచ్చి నిన్నే సేవిస్తాను. నామీద ప్రభావం చూపాలని ప్రయత్నించే ప్రతి శక్తిని లేదా బలాన్ని తిరస్కరిస్తున్నాను. ప్రియ యేసూ, నింపుము, మీ ఆత్మతో నన్ను వాడుకొనుము. నా ప్రార్థన ఆలకించి నాకు జవాబిచ్చినందుకు వందనాలు. యేసు నామంలో ప్రార్థిస్తున్నాను" ఆమెన్.

నీవు ఎప్పుడైనా ఈ ప్రార్థన లేదా ఇలాంటి ప్రార్థన చేసినట్లయితే నీవు దేవుని కుటుంబంలో తిరిగి జన్మించావు. మరియు నీ రక్షణను ఏదీ తీసి వేయలేదు. మన రక్షణను, దేవుని బిడ్డ నా? కానా ? అని ప్రశ్నించడం, సందేహించేలా చేయడమే సాతాను మొదటి అబద్ధం.

గతంలో ఇలాంటి ప్రార్థన చేయలేదని నీవు సందేహిస్తే మరోసారి ఈ ప్రార్థనను ఇప్పుడే చేయుము. నీ పేరును, తేదీని క్రింద వ్రాయుము. అప్పుడు నీవు దేవుని బిడ్డవని, దేవుని సైన్యంలో ఒకడివని నిశ్చయముగా ఎరుగుదువు.

తేదీ:

పేరు:

# ఆధ్యాత్మిక పోరాటం ఎందుకు?

క్రైస్తవులు ఆధ్యాత్మిక పోరాటంలో నిమగ్నం కావాలసిన అవసరం లేదు గాని దానికి బదులు దేవుని యందు నమ్మకముంచి, ఆయనను మాత్రమే తలపోయాల్సివుందని భావించిన రోజులు గలవు. అది సరే, దేవుడే మన దృష్టి కేంద్రంగా ఉండాలి, ఈ విషయంలో విజయం సాధించేందుకు వాడుటకు పరికరాలను ఇచ్చింది ఆయనే. భౌతిక విషయాలలో వాడుకొనుటకు ఆయనే మనకు వైద్య పరిజ్ఞానాన్నిచ్చాడు. ఆధ్యాత్మిక పోరాటంలో మనకు సహాయపడుటకు ఆయన మనకు ఆధ్యాత్మిక జ్ఞానాన్ని సమకూర్చాడు. సాతాను తంత్రములను మనం ఎరగని వారము కాము అని పౌలు మనకు చెబుతున్నాడు (2 కొరింథీ 2:5-11). ఆయన మన కొరకు సమకూర్చిన ఈ వనరులను అర్థం చేసికొని వాడుకోవాలి మనం ఆధ్యాత్మిక పోరాటంలో నిమగ్నమవ్వాలని దేవుడు ఆజ్ఞాపిస్తున్నాడని నేను నమ్ముతాను (తిమోతి 6:12). ఇక్కడ కొన్ని కారణాలు ఇస్తున్నాను.

**I.** ఆధ్యాత్మిక పోరాటాన్ని వాడాలని బైబిలు మనకు ఆజ్ఞాపిస్తుంది.

"...మనము పోరాడునది శరీరాలతో కాదు, గాని ప్రధానులతోను...." ఎఫెసీ6:10-12

"సాతాను తంత్రములను మనము ఎరగని వారము కాము" (2 కొరంథీ 2:11)

యుద్ధానికి పోకముందు మన శత్రువు గురించిన అవగాహన ఉండాలి (లూకా 14:31)

ఎఫెసీ 5వ అధ్యాయంలోని సర్వాంగ కవచము, ఆధ్యాత్మిక పోరాటం లేకపోతే ఎందుకివ్వబడింది?

దేవుడు సార్వభౌముడైతే సాతానుతో పోరాడాల్సిన అవసరం మనకెందుకు?

దేవుడు సార్వభౌముడైతే, సాక్ష్యమివ్వాల్సిన, ప్రార్థించాల్సిన, డబ్బు కొరకు పనిచేయాల్సిన, జాగ్రత్తగా బండిని నడపాల్సిన, డాక్టర్ దగ్గరకు వెళ్లాల్సిన లేదా మరేదైనా పని చేయాల్సిన అవసరమేముంది? మనం దేవునియందు నమ్మకముంచినట్లయితే, రాత్రిపూట మన తలుపులకు తాళం ఎందుకువేస్తాం? ఆయన బలంతో మనమే కొన్ని పనులను చేయాలని దేవుడు ఆశిస్తున్నాడు. వీటిని చేయుట ద్వారా ఆయనయందు మరింత నమ్మకం కలిగి ఉండుటెలాగో నేర్చుకుంటాము. యూదులకు కనాను భూభాగం ఇవ్వబడింది గాని దానిలో జీవించాలంటే పోరాడడం ఎలాగో నేర్చుకోవాలి. ఆయన సమకూర్పును, బలాన్ని, విడుదలను మనం చూసినప్పుడు మనం ఆయనను అధికంగా స్తుతిస్తాము . ఇతరులకొరకు ప్రార్థించుటకు, మార్గం చూపించుటకు చక్కని సామర్థ్యాన్ని కలిగి ఉంటాము. అలాగే, పాపం యొక్క భయంకరత్వాన్ని దాన్ని పర్యవసానాన్ని చూసి

వాడుచుండగా మనం ఆయన మహిమను చూస్తాము. ఇతరులు దానిని చూస్తారు,

2. యేసు ఆధ్యాత్మిక పోరాటాన్ని వాడాడు. బైబిలులో అందిరికంటే ఎక్కువగా సాతాను, దయ్యాలను గురించి యేసు అధికంగా మాట్లాడాడు. సాతానుతో పోరాడి, ఆయన దయ్యాలను వెళ్లగొట్టాడు. దయ్యాలను వెళ్లగొట్టమని ఆయన శిష్యులకు బోధించాడు, ఆజ్ఞాపించాడు (మత్తయి 10:8; లూకా 10:1, 17-20). ఆయన లేకుండా దయ్యం పట్టిన బాలుని విడిపించలేక పోయినందుకు ఆయన శిష్యులను బట్టి నిరాశచెందాడు (మార్కు 9:14-29). మత నాయకులు యేసును నిందించారు (మార్కు 3:22) మరియు దయ్యం పట్టిన వాడని, బాప్తిస్మమిచ్చు యోహానును కూడా అలాగే నిందించారు (లూకా 7:33). దయ్యాలను వెళ్లగొట్టమని యేసు తన శిష్యులకు ఆజ్ఞాపించాడు.

3. ఆధ్యాత్మిక పోరాటాన్ని వాడిన ఇతరుల ఉదాహరణలు

   దానియేలు - మూడు వారాలు ఆధ్యాత్మిక పోరాటపు ప్రార్థనను చేశాడు (దానియేలు 10:2-6, 12-14) యిర్మీయా పరిచర్య అంతా ఆధ్యాత్మిక పోరాటమే.

   పౌలు దయ్యాలను వెళ్లగొట్టడంలో రెండుసార్లు నిమగ్నమైయ్యాడు (అపొ.కా. 13:6-12,16:16-18) మరియు ఆధ్యాత్మిక పోరాటాన్ని గురించి ఎంతో వ్రాస్తున్నాడు. - ఎఫెసీ 4:26-27, 6:10-13, గలతీ 2:10, 13)

   మోషే- సాతాను శక్తులచే సవాలు చేయబడెను నిర్గమ 7:1-11 (జేన్స్, జాంబ్రేస్) సంఘం చరిత్రలో అనేక ఉదాహరణలు దేవుని ప్రజలు ఆధ్యాత్మిక పోరాటంలో నిమగ్నమైయ్యారని చూపిస్తున్నాయి.

4. వ్యక్తిగత అనుభవాలు ఆధ్యాత్మిక పోరాటాన్ని సమర్థిస్తాయి. ఆధ్యాత్మిక పోరాటంలో నిమగ్నమైన వారి అనుభవాల సాక్ష్యాలు నేడు క్రైస్తవులకు ఆధ్యాత్మిక పోరాటం ఎంతో ప్రాముఖ్యమైనదో మరియు ముఖ్యమైన పరికరమో సమర్తిస్తూ, నిర్ధారిస్తున్నాయి. ఇది ఒక్కటే మన పరికరంకాదు గాని వివిధ రకాల పరికరాలు వివిధరకాలైన పనులకు అవసరమవుతాయి. సరైన సమయంలో వాడుటకు దేవుడు మనకిచ్చే పరికరాలలో (ప్రార్థన, సాక్ష్యం, సలహా, స్తుతి మున్నగు) ఆధ్యాత్మిక పోరాటం ఒకటి.

5. అంత్యదినాలు ఆధ్యాత్మిక పోరాటాన్ని నొక్కి చెబుతున్నాయి. సంఘం ఎత్తబడే సమయం ఆసన్నమయ్యే కొద్దీ ఆధ్యాత్మిక పోరాటం అధికమవుతూనే ఉంటుంది. సాతాను శక్తులు విడుదల అవుతాయి. కనుక శ్రమల కాలంలో పోరాటం అధికమవుతుంది.

# సేనాధిపతులు (కమాండర్స్)

ఎ. మంచివారు

## దేవుడు మన సైన్యాధికారి

సమస్తం దేవునితో ఆరంభమవుతుంది. సమస్తం ఆయన నుండే వచ్చింది. నీవు దేవుని ఉనికిపట్ల నిశ్చయత లేక ఉన్నచో, నీ మనస్సులో ఈ విషయాన్ని నిశ్చయపరచుకోవాలి. **అనుబంధం - 1** పేజీలు131-133 దయచేసి చదువుము. అన్ని విషయాలలో బైబిలే మన అంతిమ నిర్ణయం, మనకు నేడు దేవుని సత్యాలను బయలుపరచేది అదే. నీవు బైబిలు దైవప్రేరితమని, కచ్చితమైనదని నిశ్చయంగా తెలిసికోలేకపోతే దయచేసి **అనుబంధం-2** పేజీలు 133,134 చదువుము. ముందుకు సాగడానికి ఈ విషయం నీ మనస్సులో నిశ్చయపరచుకోవాలి. చివరిగా, దేవుడే యేసులాగా ఈ భూలోకానికి వచ్చాడని ఎలాంటి సందేహానికి తావు లేకుండా నమ్మాల్సి ఉంది. ఈ విషయములో నీకు నిశ్చయము లేకపోతే **అనుబంధం-3** పేజీ 134-143 దయచేసి చదువుము. మన ఆధ్యాత్మిక పోరాటంలో మరియు మన జీవితంలోని అన్ని విషయాలలో దేవుడే మన (కమాండర్.) సేనాధిపతి

## దేవదూతలు - మన సహాయకులు

### సృష్టి

లోకం సృష్టింపబడకముందే దేవదూతలు సృష్టింపబడ్డారు (యోబు 38:6-7). అదే సమయంలో దేవుడు మనలో ప్రతి ఒక్కరిని సృష్టించేందుకు సంకల్పించాడు. ఆయన తన మనస్సులో మనలను ముందే ఎరిగి ఉండెను. ఆయన దూతల సమూహాన్ని సృజించాడు (హెబ్రీ 12: 22, ప్రకట 5:11). అప్పటి నుండి దేవదూతలు సృష్టి జరుగలేదు, నాశనం చేయబడలేదు. దూతల సంఖ్య కచ్చితంగా అంతే. చనిపోయినవారు దూతలుగా మారరు. నిత్యత్వంలో మన స్థాయి దేవదూతలకంటే మెరుగ్గా ఉండును (1 కొరింథీ 6:3).

### వ్యక్తిత్వము

హేతుబద్ధంగా ఆలోచించే మనస్సుతో (1 పేతురు 1:12), ఉద్వేగాలతో (లూకా 2:13) మరియు గమ్యాన్ని ఎంపిక చేసుకునే స్వేచ్ఛా చిత్తంతో దేవుడు మానవులను దూతలను తన స్వరూపంలో సృజించాడు (యూదా 6). సృజింపబడిన వెంటనే, ప్రధానదూత, లూసీఫర్,

(ఇప్పుడు సాతానుగా పిలువబడుచున్నాడు, యెహేజ్కేలు 28:12–15) దేవుని మీద తిరుగుబాటు చేయుటకు తన స్వేచ్ఛ చిత్తాన్ని వాడాడు (2థెస్స 2:4). తత్ఫలితంగా, పరలోకం నుండి క్రిందికి త్రోయబడ్డాడు (యెషయా 14:12–15, యెహె 28–15–17, లూకా 10:18) సాతానును లేదా దేవుణ్ణి వెంబడించాలో జీవిత కాలపు నిర్ణయాన్ని చేయాల్సి వచ్చింది. 1/3వంతు భాగం (ప్రకటన 7:2–4) సాతాను అనుసరించి పోయారు. దూతలు స్వేచ్ఛ చిత్తాన్ని వాడే ఒకే ఒక సమయం ఇది. ఇప్పుడు "బంధింపబడ్డారు" వారి స్థితి మార్చుకోజాలరు (దయ్యాలు దేవదూతలుగా, దేవదూతలూ దయ్యాలుగా మారజాలవు). వారి జీవితాలలో దేవుని కృప అంటే ఏమిటో దేవదూతలకు తెలియదు. అందుకే మనం మాట్లాడినపుడు, ఆ ప్రకారం ఆసక్తితో ఎదురు చూస్తున్నారు (1 పేతురు 1:12). వారు వ్యక్తిగతంగా అనుభవించిన రీతిలో మన జీవితాలు దేవుని కృపను, ప్రేమను బయలుపరుస్తాయి. అనర్హులమైన మన మీద దేవుడు చూపే కృపను బట్టి దేవదూతలు ప్రభావితులైయ్యారు. మన పట్ల ఆయన ప్రత్యేకమైన ప్రేమనుబట్టి ఆశ్చర్యచకితులైయ్యారు.

**స్వభావము**

దేవదూతలు ఆధ్యాత్మిక జీవులు. వారు దేవునిలాంటి వారు కారు, సర్వజ్ఞానులు కారు, దేవునిలా సర్వంతర్యామీలు కారు (కీర్తనలు 103: 20, 2 థెస్స 1:7) భౌతిక శరీరం వారికి లేదు గాని కొన్నిసార్లు వ్యక్తిరూపంలో కనబడవచ్చును (హెబ్రీ 13:1). అవసరంలో వున్న దేవుని ప్రజలను సహాయపడుటకే శక్తిని, మహిమను చూపుటకు కొన్నింటికి రెక్కలుంటాయి. స్త్రీ, పురుష లింగాలకు గల అన్ని లక్షణాలను వారు కలిగి వున్నప్పటికి, పులింగం తోనే సంభోదిస్తాం. పురుష సర్వనామంతోనే సంభోదిస్తాము. మనుష్యులు ఎలాగు భిన్నంగా ఉంటారో దేవదూతలు కూడా భిన్నంగా ఉంటారు. దైవ సేవ వివిధ విధులను నిర్వర్తించుటకు వివిధ సామర్థ్యాలను కలిగి ఉంటారు. వివిధ రకాల గుణగణాలను, నైపుణ్యాలను కలిగి ఉంటారు. దేవదూతలు పునరుత్పత్తి చేయజాలరు. చేయరుకూడను (మత్తయి 22:30, మార్కు 12:25). నోవాహు కాలంలో, జలప్రళయం ముందు దయ్యాలు కొంతమంది స్త్రీలను గర్భవతులను చేసినట్లు చూస్తాం (ఆది 6:1–4). దేవదూతలు ఎన్నడు చనిపోరు (లూకా 20:36).

## సంస్థ

మిలటరీ వ్యవస్థలాగే దేవదూతలు(దయ్యాలు కూడా) జనరల్స్; కొలెనల్, లెఫ్టినెంట్, సర్జీయంట్, ప్రైరేట్ మున్నగు హోదాలలో పనిచేస్తుంటారు. ప్రధాన దేవదూత, ప్రధానులు, అధికారాలు, సెరాపులు మున్నగునవి (ఎఫెసీ 3:10, 6:12; కొలొ 1:16 2:5). కొందరు భూభౌగోళిక ప్రాంతాలపై అధికారాన్ని చెలాయిస్తారు. మరికొందరు ప్రజా సమూహాలపై అధికారాన్ని కలిగి ఉంటారు. (ప్రధాన దేవదూత మిఖాయేలు ఇశ్రాయేలు ప్రజలను కాయు రీతిగా)

స్పష్టంగా వివిధ గుణలక్షణాలతో, పాత్రలో వివిధ రకాల దేవదూతలుగలరు. కెరూబులు, సెరాపులు, ప్రధానదూతలు. సెరాపులు (యెషయా6:2–3; యెహెజ్కేలు 1:27) దహించు అగ్నిరూపంలో కనబడతారు. ఎందుకనగా సాధారణంగా దేవుని సన్నిధినిలో కెరూబులు (ఆది 3:4; నిర్గమ 25:18:22; హెబ్రీ 9:5) రెక్కలు, పాదాలు, చేతులను కలిగి బహుముఖాలతో ఉంటారు (యెహె 41:18, 10:21); వారు పరిశుద్ధమైన వాటిని రక్షిస్తారు (ఆది 3:24లో వలె జీవవృక్షం, 1 సమూ 4:1లో వలె నిబంధన మందసం). ప్రధాన దేవదూతలు సర్వోన్నతమైన సృజింపబడిన జీవులు, గొప్పబలాన్ని, శక్తిని కలిగి ఉంటారు. లూసీఫర్ ప్రధానదూత (యెషయా 14:2); మిఖాయేలు (1 థెస్స 4:16, యూదా 9) మరియు గాబ్రియేలు (దాని 8:155–26; 9:21–27, లూకా 1:11–38) మిఖాయేలు, గాబ్రియేలు వీరదూతలు (ప్రకటన 12:7), యుద్ధం చేసేవారు (దానియేలు 10:13, 21, 12:1), గాబ్రియేలు యూదులను కాపాడే పనిలో నియమింపబడినట్లు అనిపిస్తుంది. వీరిక్రింద వివిధ స్థాయిలో అధికారులు పనిచేస్తారు (ఎఫెసీ 6:12), మిలటరీ వ్యవస్థలాంటి అధికారిక గొలుసు కమాండర్గా, జనరల్ నుండి ప్రైవేట్ వరకు ఉంటారు.

## బాధ్యతలు

'ఎంజిల్' అనే గ్రీకు పదం యొక్క అర్థం – 'వార్తాహరుడు" దేవదూత కనబడిన ప్రతిసారి ఏదో ఒక సమాచారాన్ని తీసికొని వస్తారు. ప్రాథమికంగా వారిపని అదే – దేవుని (సేవకులు) వార్తాహరులు. వారు దేవుని సేవకులు దేవుని ప్రజలకు సహాయపడతారు (హెబ్రీ 1:14). ప్రత్యేకంగా వారికి సహాయపడుటకు బిడ్డలకు, విశ్వాసులకు వ్యక్తిగత దేవదూతలు సంరక్షులుగా దేవుడు ఏర్పాటు చేసినట్లునిపిస్తుంది (అపొ.కా. 12:12). వాహన ప్రమాదాలను లేదా పై నుండి బిడ్డపడినా ఎలాంటి ఆపద లేకుండ కాపాడడంలాంటి చర్యలను దేవుడు తన సార్వభౌమత్యంశక్తితో చేయగలడు గాని, ఇలాంటి పనులు చేయుటకు దేవుడు తన దేవదూతలకు అప్పజెప్తాడు. వారు దేవుని ప్రజలను సంరక్షిస్తారు (కీర్తనలు 34:7, 91:12, మత్తయి 18:101). వారు ప్రార్థనలకు జవాబు మోసుకొస్తారు (అపొ.కా 12:7), కొన్నిసార్లు

అపవిత్రాత్మలు వారిని ఎదిరించి జవాబును ఆలస్యము చేసినప్పటికీ (దాని 10:10:21), వారు మన భౌతిక, ఆధ్యాత్మిక ఉద్వేగపరమైన అవసరాలను తీర్చుతారు (హెబ్రీ 1:14). విశ్వాసులను గమనించి నేర్చుకుంటారు (కొరింథి 4:9, 1 తిమో 5:2) అపాయంలో వారు మనకు ప్రోత్సహిస్తారు (అపొ. 27:23, 24). సౌవార్తీకరణలో సహితం వారు సహాయపడతారు (లూకా 15:10, అపొ.కా 8:26). చనిపోయినప్పుడు దేవుని ప్రజలను జాగ్రత్తగా చూస్తారు (లూకా 16:22, యూదా 9). దయ్యాలకు వ్యతిరేకంగా పోరాడుతారు (ప్రకటన 12). దేవుని కృపను గూర్చి నేర్చుకుంటుండగా వారు దేవుని బిడ్డలను గమనిస్తారు (1 పేతురు 1: 12).

**దేవదూతల పట్ల మన స్పందన**

దేవదూతలతో మనం మాట్లాడకూడదు, ఆజ్ఞాపించ కూడదు. ఏవిధంగాను మనం తాకకూడదు. వారు దేవుని మహిమను దొంగలించరు. మనం వారిని ఆరాధించకూడదు. దృష్టి పెట్టకూడదు (ప్రకటన 19:101. సమస్త ఘనత మహిమలు దేవునికే చెల్లుతాయి (ప్రకటన 14:11, 5:9-11). ఆయన మీదే దృష్టిని నిలపాలి. బైబిలులో, ఎవరైనా వారిని మహిమపరిస్తే, వారు దానిని దేవునికే చెల్లించేవారు. మనం వారితో సంబాషించకూడదుగాని, మనకు కావలసిన వాటిని పంపమని దేవుణ్ణి అడుగవచ్చును. అవును, కొన్నిసార్లు వారు ప్రత్యక్షమవుతారు. అందుకు అనేక సందర్భాలు బైబిలులో ఉన్నవి. ఆధ్యాత్మిక జీవులలో కొన్నిసార్లు కనబడతారు పెద్దవారికంటే బిడ్డలు వారిని సృష్టిలో చూడగలరని నేను అనుకుంటాను. మనం వారిని దేవదూతలుగా గమనించకుండానే మన సహాయపడతారు హెబ్రీ 13:2 ఈ విషయాన్ని గురించి మాట్లాడుతుంది. మన చుట్టూ దేవదూతలు ఎల్లప్పుడు విశేషంగా, యేసునామంతో, ఇతర విశ్వాసులతో కూడినప్పుడు, దేవుడు ప్రత్యేకంగా మన కన్నులను తెరిస్తే తప్ప మనం ఎన్నడు వారిని చూడలేము (2 రాజులు 6:17). నీవు దేవదూతలను చూసే అవకాశం వున్నా మనుష్యులుగా కనబడే అవకాశం ఉంది (హెబ్రీ 13:2). కాబట్టి దేవదూతలను మన గుర్తించలేము. మనకు సహాయం అవసరమైనప్పుడు, ఆ సమయంలో మనకు ఎదురుపడిన ఆ అపరిచితుడు, మనం దేవదూతగా పిలిచే వాడు, నిజంగా దేవదూతే కావచ్చు!

# బి. చెడ్డవారు

**సాతాను - శత్రువు సేనాధిపతులు,**

**సాతాను ఉనికి -**

దురదృష్టం ఏమిటంటే, సాతానుకంటె లోక్‌నిస్ భూతాన్నే ఎక్కువగా నమ్మేవారున్న సమయంలో మనం జీవిస్తున్నాము. సాతాను వున్నాడని నమ్మేవారిలో కొందరు వాస్తవంగా అతడేమై ఉన్నాడు అంతకంటే తక్కువ చేసి మాట్లాడేవారున్నారు.

కీడును చేసి వ్యక్తిగానే నీవు సాతానును చూస్తే నీ అపవాది అతి చిన్నవాడు. ఎర్రని సూటేసుకుని, తోకను త్రిషూలాన్ని కలిగివున్న అపవాది దృశ్యం (ప్రాచీన కాలం నుండి వచ్చింది) ఎరుపు మరణానికి, కొమ్ములు శక్తికి, తోక మరియు పంజా మృగత్వానికి సూచికలుగా ఉండే, సాతాను వాస్తవము, వ్యక్తిత్వం మూర్తీభవించినవాడు కీడుకు సాదృశ్యం కాదు.

అనగనగా కాలానికి లేదా సుదూరప్రాంతాలకే అతడు చెందిన వాడని నీవు భావిస్తే నీ అపవాది అతి చిన్న వాడుగా కనబడతాడు. క్రైస్తవులను అతడు వదవిలిపెడతాడని సాతాను అతి పెద్ద అబద్దాలో ఇది ఒకటి, తన మార్గాన్ని కప్పేందుకు అతడు వాడతాడు అతడు నీకు అతి చిన్న వాడుగా కనబడతాడు. అద్భుతాలు లేదా శక్తివంతమైన తంత్రాలు లేదా నీ స్వంత  శక్తితో అతన్ని గుర్తించి ఓడించగలవనుకుంటే అతడు నీకు అతిచిన్న వాడుగా కనబడతాడు. అతడు శక్తివంతుడు, ప్రకృతి శక్తులను, మెరుపులను (యోబు 1:16), తుఫానును (యోబు 1:9) వాడి తన చిత్తాన్ని నెరవేర్చుకోగల సమర్థుడు.

మరోవైపు, సాతాను తానున్న దానికంటే ఎంతో బలవంతునిగా చూస్తారు. చెడ్డ దేవునిగా నీవు అతన్ని చూస్తే, నీ అపవాది ఎంతో పెద్దవానిగా కనబడతాడు. దేవునితో అతడు సమానుడుకాడు, ఒక సమయంలో ఒకేచోట ఉండగలడు, సర్వజ్ఞానికాడు. అతనికి భయపడుతూ నీవు జీవిస్తే, అతనితో పోరాడడం ఎలాగే నేర్చుకొనుటకు తప్పించుకుంటే అతన్ని నీవు ఎంతో పెద్దవానిగా చూస్తావు.

సాతాను గురించి సత్యమేదనగా, సాతాను కూడా సృజింపబడినదూతే. దేవదూతల్లో ఉన్నత స్థాయికి చెందినవాడు (యెహె 28:12:-15). దేవుడు సృజించిన అత్యున్నతమైన జీవులైన లూసీఫర్‌గా పిలువబడిన దేవుని సింహాసనానికి అతి సమీపంగా ఉండే దూత. అయితే అతడు దేవుని సేవించుకు ఇష్టపడక దేవుని స్థానంలో తానే ఆరాధింపబడాలని కోరుకున్నాడు (2 థెస్స 2:4), స్వార్ధమే, గర్వమే అతని పాపం (యెషయా 14:12-15), అందుకు దేవుని పరలోకం నుండి త్రోసివేశాడు (యెష 14:12, యెహెజ్కేలు 28:15-17; లూకా 10:18); తన స్థానాన్ని, ఆధిక్యతము పోగొట్టుకున్నాడు. అతని తిరుగుబాటుతో లోకంలోకి పాపం ప్రవేశించింది.

## శక్తి

సాతాను మహాశక్తిమంతుడు (ఎఫెసీ 6:12; 1:21; ప్రకటన 9:3, 10; అపో.కా 26:8, 1 కొరింథీ 15:24; కొలో 1:16, 2:10,15). మరణశక్తిని కలిగి వున్నాడు (హెబ్రీ 2:14; లూకా 11:21-22) గాని దేవుని అనుమతితోనే అతడు వాడగలడు (యోబు 1,2

అధ్యా). తంత్రములను, పన్నాగాలను వాడతాడు (ఎఫెసీ 6:11-12) అబద్దాలను ఆడుతాడు, మోసాలను చేస్తాడు (యోహాను 8:44). సింహం వలె గర్జిస్తాడు ( 1 పేతురు 5:8). అయితే అతని శక్తి యేసు శక్తికంటె తక్కువ (కొలో 1:16; 2:10, 15), ఒకసారి ఒకస్థలంలో మాత్రమే ఉండగలడు (దాని 9:21, 10:12-14, 20; లూకా 8:33) సార్వభౌమాధికారం అతనికి లేదు (2 కొరింథీ 12:7), సర్వశక్తిమంతుడుకాడు (1 యోహాను 4:4) సర్వజ్ఞానికాడు (2 పేతురు 1:11-12), సర్వంతర్యామికాడు (దాని 9:21). దేవుని అనుమతి లేకుండా వాడు మనలను తాకలేడు, దేవుడు అతడు చేసే దానిని అదుపులో ఉంచుతాడు (యోబు 1:12.)

ఓటమి పాలైన శత్రువు సాతాను అని మనం మరచిపోకూడదు. గర్వాన్నిబట్టి పరలోకంలో తన స్థానం నుండి పడత్రోయబడెను (యెహె 28:16; లూకా 10:18, యెషయా 14:12), అతని మీద తీర్పు ఏదోను తోటలో వినిపించబడింది (ఆది 3:14-15), సిలువచే ఓటమి పాలయ్యాడు (యోహాను 12:31), శ్రమలకాలంలో అగాధంలో వేయబడును (ప్రకటన 9:1, 12:7-12), వెయ్యేండ్లకాలంలో బంధింపబడును (ప్రకటన 20:1-3), ఆ తరువాత మండుచున్న అగ్ని గంధకములో పడవేయబడును (ప్రకటన 20:7-10; యెషయా 27:1, 40:23-24, 2 థెస్స 2:8).

## సాతాను గుణలక్షణాలు

సాతాను వివిధపేర్లను పరిశీలించుటద్వారా అతని గుణ లక్షణాలను అర్థంచేసికొని చక్కగా ఎదుర్కొనవచ్చును.

### అబద్దోన్, అపొల్లుయోను ( ప్రకటన 9:11).

హెబ్రి భాషలో అబద్దోన్, గ్రీకు భాషలో అపొల్లుయెను అని సాతానుకు పేరు. ఈ పదాల అర్థం – "వినాశకుడు", "నాశనం చేయువాడు" – దేవుని మహిమను, మనుష్యుని పట్ల దేవుని సంకల్పాన్ని నాశనం చేయువాడు. సమాజాలను, మానవాళిని నశింపజేయుటకే పనిచేస్తాడు.

### సహోదరుల మీద నేరము మోపువాడు - (ప్రకటన 12:10)

నేరము మోపుటకు గ్రీకు భాషలో "కాథ్‌గోర్" అనే మాటను వాడతారు. ఇతరుల మీద శిక్ష విధింపబడేలా నేరము మోపువాడు అని దాని అర్థం. యోబు 1,2 అధ్యాయుల ప్రకారం, దేవుని గుణాల లక్షణాన్ని, ఆయన సంకల్పాన్ని భంగపరచే ప్రయత్నం చేశాడు.

**బయెల్జెబూలు - (మత్తయి 12:24; మార్కు 3:22) -**

ఈ పదాన్ని మూడు అర్థాలతో మూడు విధాలుగా పలకవచ్చును –

1. బయల్జెబూలు – "పేడ ప్రభువు" నిందనామ ధేయం.
2. బయల్జెబబ్ – "ఈగల ప్రభువు" అపరిశుభ్రత, దయ్యాలకు, అపరిశుభ్రతకు రాజైన సాతాను అని అర్థం.
3. బయెల్జెబౌల్ – "నివాసప్రభువు" దయ్యం పట్టినవాడి ప్రభువు – సాతాను అని అర్థం. ఈ ఉచ్చారం దాని వెనుక శ్రేష్టమైన లేఖప్రతికి నిదర్శనం.

**బెలియాలు** - (2 కొరింథీ 6:15) అనగా "విలువలేని" పనికిరానితనాన్ని సూచిస్తుంది. నిరీక్షణ హీనమైన ప్రతి విగ్రహారాధనకు, మతానికి మూలం ఇది.

**అపవాది -** మత్త 4:1,5,9; ఎఫెసీ 4:27; ప్రక 12:9; అపఖ్యాతి పాలు చేసేవాడు. దేవుని గుణలక్షణాన్ని  అపఖ్యాతి పాలు చేయడమే వాడి లక్ష్యం, పని.
ఘట సర్పము (ప్రకటన 12:7) – గ్రీకు భాషలో" డ్రాగన్" కూరమైన, దుష్ట, రక్తదాహంగల సాతాను లక్షణాన్ని, శక్తిని సూచిస్తుంది.

**దుష్టుడు -** (యోహాను 17:15; 1 యోహాను 5:9) – గ్రీకు భాషలో "పొనెరెస్" అనగా దుష్టుడు, చెడ్డవాడు సాతాను గుణాన్ని సూచిస్తుంది.

**అబద్దపు వెలుగు దూత -** ( 2 కొరింథీ 11:14) – సాధ్యమైనంతవరకు మనుష్యులను దేవునిగా చేయడమే, అయితే ఎప్పుడూ దేవుడు లేకుండా చేయడమే అతని ఉద్దేశాలలో ఒకటి. కాబట్టి దేవునికి సబంధించిన సమాచారాన్ని సాధ్యమైనంతవరకు కాపీకొట్టి, వక్రీకరించి, రక్షణ యొక్క ముఖ్య ప్రణాళిక, క్రీస్తుద్వారా పరిశుద్ధీకరణలాంటి ముఖ్య సత్యాలను వదిలిపెట్టి లేదా ప్రత్యమ్నాయాన్ని జోడించి మోసపుచ్చుతాడు.
**అబద్ధానికి జనకుడు -** (యోహాను 8:44) - దయ్యపు శక్తులు మరియు మోసగించబడిన ప్రజల ద్వారా తన మోసపుచ్చు నెట్ వర్క్‌ను వాడుకుంటూ, దేవుని పేరట తప్పుడు సిద్ధాంతాలను ప్రాచుర్యంలోకి తెస్తాడు.

**ఈ యుగసంబంధమైన దేవుడు -** (2 కొరింథీ 4:4). గ్రీకులో "అయోనోస్ (యుగం)" అని సాతాను పిలుచుటలో అర్థం (దైవభ్రష్టత్వం) దేవుని నుండి దూరంగా వెళ్లడు, మోసంతో, నైతికపతనంతో నిండి వున్న లోకాన్ని ఏలువాడు సాతాను.

**లూసీఫర్ -** (యెషయా 14:12) – హెబ్రీ భాషలో లూసీఫర్ అనగా "తేజో నక్షత్రం" పతనా కాకముందు తన స్వభావం, హోదాను చూపిస్తుంది. ఇదే అతనిలో గర్వానికి కారణం, పతనానికి నాంది.

**లోకాధిపతి -** (యోహాను 12:35) – "ఈ లోక వ్యవస్థకు అధిపతి' నేడు లోకంలో వున్న పరిస్థితుల వెనుక శక్తికి, ఏర్పాటుకు ప్రధానుడు సాతాను.

**వాయుమండల సంబంధమైన అధిపతి -** (ఎఫెసీ 2:2) పతనమైన దూతలందరిమీద అధిపతి సాతాను. వాయు మండలాన్ని దయ్యపు ప్రభావంతో రేయింబవళ్ళు పనిచేసే సమూహాలకు అధిపతిని సూచిస్తుంది.

**సాతాను -** (యోబు 1:6–9: మత్తయి 4:10). బైబిలులో "సాతాను" అనే పేరు 47 వచనాలో 53 సార్లు కనబడుతుంది. సాతాను అనే మాటకు అర్థం విరోధి

**సర్పము -** ( ప్రకటన 12:9) – ఆదికాండం 3వ అధ్యాయంలో, ఏదోను తోటలో శోధన సమయంలో సాతాను పేరు సర్పము

**శోధకుడు -** మత్తయి 4:3; 1 థెస్స 3:5) - ఏదోను తోటలో, హవ్వను ఆరంభంలో ఏవిధంగా శోధించాడో దానిని సూచిస్తుంది. (ఆదికాండం 3).

**ఉద్దేశ్యము -** దేవుడుగాక తానే లోకాన్ని ఏలాలన్నదే సాతాను లక్ష్యం. పాపం చేసినప్పుడు ఆదాము ఈ లోకవ్యవస్థపై సాతానుకు ఆధిపత్యాన్ని ఇచ్చాడు (2 కొరింథి, 4:4; ఎఫెసీ 2:2), ఇప్పుడు ఈ లోక వ్యవస్థను నియంత్రిస్తున్నాడు (1 యోహాను 5:19). దానిపై పరిపాలన చేస్తున్నాడు (మత్తయి 4:8–9); యోహాను 12:31; లూకా 4:5–7, యోహాను 14:35, 16:11). లోక విలువలు, దృష్టికోణం వెనుక ఉన్నది సాతానే (యాకోబు 3:15). ప్రస్తుతం దేశాలను మోసం చేసే పనిలో ఉన్నాడు (దానియేలు 10:13, 20, మత్తయి 4:8; ఎఫెసీ 6:12) మానవాళిని విగ్రహారాధనకు నడిపించేది ఇతడే (కీర్తనలు 96:5, 106: 36–38, లేవీ 17:7, ద్వితి 32:17). దేవుని ప్రత్యేక ప్రజలైన ఇశ్రాయేలును మరియు సంఘాన్ని నాశనం చేయాలని విశేషంగా కోరుతున్నాడు (ప్రకటన 12:13–17; 20:10, 2 థెస్స 2:9). ప్రజలందరికి వ్యతిరేకంగా పనిచేస్తాడు సువార్తను వ్యతిరేకంగా పనిచేస్తాడు, (దేవునిపట్ల హృదయాలను కఠినపరుస్తూ) (మత్తయి 13:19–22), వారి మనస్సులను

అంధకారంతో బంధిస్తాడు (2 కొరింథి 4:3-4; 2 థెస్స 2:7-10, లూకా 8:12, కొలొ 2:18). ఒకవేళ సత్యాన్ని విన్న మనస్సులో నుండి లాగేసుకు పోవాలని సాతాను ప్రయత్నిస్తాడు (మార్కు 4:15; మత్తయి 13:19).

**సత్యాన్ని ఉపేక్షిస్తాడు -** (ఆది 3:1, 2 తిమో 4:34) తప్పుడు బోధను ప్రచురపరుస్తాడు (1 తిమో 4:1-2, 2 థెస్స 2:9). అనేకులను మోసపరచు నిమిత్తం, మోసాన్ని సత్యానికి అతిసమీపంగా ఉండేలా ప్రయత్నించి, నకలీని అసలైనదిగా చూపిస్తాడు. లేఖనాలదే అంతిమ నిర్ణయాధికారమని, యేసు వ్యక్తిత్వం, పని, కృప ద్వారానే రక్షణలాంటి ప్రాముఖ్యమైన అంశాలు తేలికగా నమ్మజాలని రీతిలో వాటిని కఠినపరచుటకు ప్రయత్నిస్తాడు.

**అన్ని విషయాలలో పీడిస్తాడు -** (మూగతనం లాంటి రోగం ద్వారా (మార్కు 9:17-29), అంధత్వం ద్వారా (మత్తయి 12:22), అంగవైకల్యం ద్వారా (లూకా 13:11-17), మూర్ఛవ్యాధి ద్వారా (మత్తయి 9:14-29; లూకా 9-39), పాపం ద్వారా (ఆది 3:24, ఎఫెసీ 2:2), విచ్చలవిడి తనం ద్వారా 2 కొరింథీ 6:151 మరియు మరణం ద్వారా (ప్రకటన 18:2; 9:13-18).

**విశ్వాసులకు వ్యతిరేకంగా పనిచేస్తాడు -** సాతాను ప్రాథమిక లక్ష్యం ఏదనగా దేవుని మరియు దేవుని ప్రజలు పనిని వ్యతిరేకించడం. యూదులకు వ్యతిరేకంగా, అణచివేసి, హింసించేలా నడిపిస్తాడు (ప్రకటన 12:13-17; 20:10, 2 థెస్స 2:9). మనం వాడి చీకటికి వెలుగు గనుక, తన సామ్రాజ్యానికి మనమే శత్రువులం గనుక విశ్వాసులకు వ్యతిరేకంగా విశేషంగా వాడు పనిచేస్తాడు. యేసుపై నేరుగా దాడి చేయలేడు గనుక, పరోక్షంగా తన బిడ్డలమైన మన మీద దాడి చేస్తాడు. దేవుని ఎదుట నిందిస్తాడు (యోబు 1:6-21; 2 కొరిధి 2:11, ప్రకటన 12:9-10, జెకర్యా 3:1-2) గాని యేసే మన ఉత్తరవాది, మన పక్షాన వాదించేవాడు (1 యోహాను 2:1).

**దేవునికి మన సేవను వ్యతిరేకించుటకు, ఆటంకపరుచుటకు, సాతాను శాయశక్తుల కృషి చేస్తాడు -** (2 కొరింథీ 4:4', 1 థెస్స 2:18, 2 కొరింథీ 12:7, జెకర్యా 3:1, మత్తయి 13:19). తప్పుడు బోధ ద్వారా సంఘంలో చొరబడాలని ప్రయత్నిస్తాడు (1 తిమోతి 4:1-2, 2 థెస్స 2:9), అబద్ధ బోధకులు (1 తిమో 4:1-3, 1 యోహాను 4:1; 2 పేతురు 2:1-

2) అబద్ధ క్రైస్తవులు (మత్తయి 13: 38-40). శోధనలన్నియు సాతాను నుండి లేదా దయ్యాల నుండి గాకపోయినా యేసును శోధించినప్పుడు చేసినట్లే పాపంలోకి మనలను లాగడానికి సాధ్యమైనంత ప్రయత్నిస్తాడు (2 కొరింథీ 2:11, 1 తిమో 3:7 2 తిమో 2:26), మన పాప స్వభావాన్ని వాడతాడు (యాకోబు 1:14-15), లోకవ్యవస్థను (1 యోహాను 2:15-16) లేదా దయ్యాల ద్వారా దాడి (1 కొరింథీ 7), కోపాన్ని తెప్పించి వాడగలడు (ఎఫెసీ 4:27), గర్వాన్ని వాడగలడు (1 తిమోతి 3:6, 1దిన వృత్తాంత 21:1, - 1 తిమోతి 3:6), అనైతికతను వాడగలడు (1 కొరింథీ 7:5), అబద్ధాలను వాడగలడు (అపో 5:1-3), దేవుని వాక్యాన్ని, మంచితనాన్ని సందేహించడాన్ని వాడగలడు (ఆది 3:1-5. లూకా 4:9-12), మోసం చేయుటకు అద్భుతాలను చేయగలడు (మార్కు 4:8-9, 2 కొరింథీ 11:13-1, 2 థెస్స 2:3, 9-11), వేషధారణ (యోహాను 8:44, అపో. కా 17:22), స్వాలంబన (1 రాజు 12:1-7) చింత, భయాన్ని వాడగలడు (1 పేతురు 5:7-9, హెబ్రీ 2:14); కీర్తనలు 23:4), అవిశ్వాసాన్ని వాడగలడు (లూకా 22:31-321; 1 పేతురు 5:6-10), శారీరక బలహీనతలు (యోబు 1:6-22, 2: 1-7; యోహాను 8:44; 1 కొరింథి 5:5; 1 తిమోతి 1:20), ఏరకమైన పాపన్నైనా వాడగలడు (1 థెస్స) 3:5, మత్తయి 4:3, 1 కొరింథీ10:19-21, 2 కొరింథీ 11:3, 13-15; 1 యోహాను 3:8).

## దయ్యాలు - శత్రువు సైనికులు

**సృష్టి -** దేవుని సేవించుటకు బదులు సాతాను తిరుగుబాటు చేసి దేవుని వ్యతిరేకించినప్పుడు 1/3 వంతు దేవదూతలు అతనితో పాటు చేయి కలిపారు (ప్రకటన 12:4). వారు కూడా సాతానుతోపాటు పరలోకం నుండి త్రోయబడి తమ స్థానాన్ని ఆధిక్యతను పోగొట్టుకున్నారు. “దయ్యాలుగా” ఇప్పుడు వారు పిలువబడుచున్నారు – మిగతా దేవదూతల మాదిరే వ్యక్తిత్వాన్ని (మనస్సు, చిత్తాం, ఉద్వేగాలను) కలిగివున్నారుగాని శరీరాలు లేవు. ఒక సమయంలో ఒకచోటే ఉండగలరు, సర్వశక్తి, సర్వ జ్ఞానము వారికి లేదు.

**లక్షణం -** ‘దయ్యం’ అనగా నాశనం చేయువాడు. వారు దుష్టులు లేదా అపవిత్రాత్మలని కూడా పిలువబడతారు (వారికి భౌతిక దేహాలు లేవని సూచిస్తూ). వారు పాపాన్ని, అపవిత్రతను ఎలా చేయగలరో అలాగు విస్తరింపజేస్తారు. దేవుని రాజ్య క్రియను నాశనం చేయుటకు ప్రయత్నించే ఆధ్యాత్మిక ఉగ్రవాదులు, మానవ ఉగ్రవాదుల్లాగే, వారి నుండి ఏ ఒక్కరూ భద్రంగా ఉండలేరు, వారు ఎంతో భయంకరులు, కనికరంలేనివారు. వారు తమ కమాండర్

అంటూ సాతానును సేవిస్తూ, అతని ఆజ్ఞలను నెరవేరుస్తారు. వారు విగ్రహాలకు లేదా దేవునికి కాని దానికి అర్పించే ఆరాధనను స్వీకరిస్తారు (1 కొరింథీ 10:21).

**వ్యవస్థ -** దేవుని దూతలు ఎలాగు వ్యవస్థకరించబడ్డాయో సాతాను గూడ తన దయ్యాలను మిలటరీ వ్యవస్థ ప్రకారం ఏర్పాటు చేశాడు. జనరల్స్, కొలోనెల్స్, మేజర్స్, లెఫ్టనెంట్, సర్జిమెంట్స్, కార్పోరేటర్స్, ప్రవేట్ మొదలగున్నవి (ఎఫెసీ 6:12). "బలవంతునికి" పని అప్పగించుతాడు. వాడిక్రింద అనేక దయ్యాలు పని చేస్తారు. వారు తమకు అప్పగించిన పనిని నెరవేరుస్తారు (మత్తయి 12:25-29, దానియేలు 10:2-6, 12-14). వారు చేసే పనిని బట్టి వారికి పేర్లు వుంటాయి ("భయం", "కోపం", "కామం", "గర్వం", "మోసం" మొదలగున్నవి).

**శక్తి -** వారి శక్తి సాతాను క్రింద, దేవుని ఆధిపత్యం క్రిందే పరిమితి కలిగి ఉంటుంది. యోబు గ్రంథంలో సాతాను చెప్పినట్లు వారు శక్తి మంతులుగాని దేవుని అంత శక్తిగల వారు కాదు (యోహాను 10:21), వారు ఎంతొ తెలివిమంతులుగాని దేవునిలా సర్వజ్ఞానులు కారు. వారి అంతిమ గమ్యం వారికి తెలుసు (మత్తయి 8:29), వారు ఇటు అటూ తిరగగలరు గాని దేవునిలా సర్వంతర్యాములు కారు. సాతానువలే ఒకచోట ఒక సమయంలోనే ఉండగలరు (దానియేలు 9:21, 10: 12:14, లూకా 8:33) సాతాను అంతం ఎలాగుండునో వారి అంతం కూడా అలాగే ఉండును. కొందరు ఇంతకు ముందే తీర్పు తీర్చబడ్డారు, రాబోయే తీర్పుకై బంధింపబడి ఎదురు చూస్తున్నారు (2 పేతురు 2:4, యూదా 6, ప్రకటన 9:14-15) మరికొన్ని దయ్యాలు అగాధానికి పరిమితమైపోయాయి (లూకా 8:31, ప్రకటన 9:11), అందరూ, సాతానుతో కూడా మండుచున్న అగ్ని గుండంలో పడద్రోవబడతారు (మత్తయి 25:41) సాతాను మరియు అతని సైన్యం ఓడిపోయినవారు, సిలువలో యేసు వారిని ఓడించాడు. యేసును నాశనం చేయాలని సర్వశక్తుల కృషి చేసి చివరికి వారే చావు దెబ్బతిన్నారు (హెబ్రీ 2:14-15) 1 పేతు 3: 18-22), యేసు తిరిగి వచ్చినప్పుడు సాతాను అతని దయ్యాలు నిత్య అగ్ని గుండంలోకి పడద్రోయబడతారు (మత్తయి 25:41; ప్రకటన 20:1-15).

**వ్యక్తిత్వం -** దయ్యాలు ఆధ్యాత్మిక జీవులు (హెబ్రీ 1:14) గాని వ్యక్తులుగా కనబడవచ్చును (ఆది 18:1-22; 9:1, హెబ్రీ 13:2). అపవిత్రమైన వారు (మత్తయి 10:6, సమూ 16:14; మార్కు 9:25, 1 తిమో 4:1-3, ప్రకటన 16: 13-14, 9:17-19), దుష్టమైనవి (ఆది

6వ అధ్యాయంలో దుర్మార్గమైనవి (ఎఫెసీ 6:12), అబద్దమైనవి (1 యోహాను 4:6, 1 రాజులు 22:22–23) వారికి శక్తిని, ఆజ్ఞను ఇచ్చేది సాతానే. సాతాను నుండే వారు శక్తిని పొందుతారు (మార్కు 5:1–18, ప్రకటన 16: 13–16).

**అందరికి వ్యతిరేకంగా విధులు -** దయ్యాలు సాతాను ఆజ్ఞలను, కోరికలను నెరవేరుస్తాయి. ఆదాము హవ్వలను ప్రలోభపెట్టి వారిని పాపంలోకి నడిపించి, వారి నుండి అధికారాన్ని పొంది, సాతాను అతని సైన్యం దేవునికి చెందాల్సిన ఆరాధనను వారికే చెందేలా ప్రయత్నిస్తున్నారు. అవిశ్వాసుల మనస్సులకు అంధకారం కలిగిస్తున్నారు (2 కొరింథీ 4:4), వారి హృదయాలనుండి వాక్యాన్ని లాగేసుకుంటున్నారు (లూకా 8:12). దేవుని పనిని వ్యతిరేకించేందుకు సాధ్యమైనంత చేస్తున్నారు (ప్రకటన 2:13). వారు దేవునిమీద దాడి చేయజాలరు గనుక, వారి కోపాన్ని ఆయన బిడ్డల మీద దాడి చేయుట ద్వారా చూపిస్తున్నారు (నేడు యూదులు, క్రైస్తవులు). సాతాను అతని సైన్యం క్రైస్తవులు బొంకేలా చేస్తున్నారు (అపో.కా. 5:3), దేవుని యెదుటవారిమీద నేరారోపణ చేస్తున్నారు ప్రకటన 12:10). మనలను ఓడించేందుకు శాయశక్తుల కృషి చేస్తున్నారు (ఎఫెసీ 6:11–12), అనైతిక జీవితానికి శోధిస్తున్నారు (1 కొరింథీ 7:5), మనకు వ్యతిరేకంగా హింసను ప్రేరేపిస్తున్నారు (ప్రకటన 2:10). మానవజ్ఞానాన్ని ప్రాచుర్యం చేస్తున్నారు (1 కొరింథీ 2:12, 2 కొరింథీ 11:4, యోహాను 4:5–6). వారు దేశాలను ప్రభావితం చేసి నియంత్రిస్తున్నారు (దానియేలు 10:13, 20, ఎఫెసీ 6:12). వారిని నాశనం చేయులాగా వక్రమార్గంలో మళ్లిస్తున్నారు (యెష 9:14), అయితే మనం మనస్సులో ఎల్లప్పుడు ఉంచుకోవలసిందేమనగా, దేవుడు సార్వభౌముడు, సమస్తాన్ని నియంత్రిస్తాడు. దేవుని అనుమతి లేకుండా వారేమియు చేయలేరు (యోబు 1:6–12).

శారీరకంగా, వారు మానవాతీత బలాన్ని ఇవ్వగలరు (మార్కు 5:4) శారీరకంగా చిత్రహింసకు గురి చేయగలరు (ప్రకటన 9:5,10), మానసికంగా చిత్రహింస పెట్టగలరు (1 సమూ 16:14–25)', అద్భుతాలు చేస్తారు (ప్రకటన 16:13–14', 13:12–15), రోగాలను రప్పించగలరు (మత్తయి 9:35', లూకా 3:11, 16), ప్రజలలో నివాసం చేయగలరు (మత్త 8:28–34), జంతువులలో నివాసం చేయగలరు (మత్తయి 8:31–32).

ఉద్వేగపరంగా వారు చిత్రహింస పెడతారు (1 సమూ 16:14–23), భయాన్ని పుట్టిస్తారు (1 సమూ 18:12'15; 2 కొరింథీ 11:4; 2 తిమో 1:7; రోమా 8:15, యోబు 4:14–15), కోపాన్ని పుట్టిస్తారు (1 సమూ 18: 10–11), అసూయను పుట్టిస్తారు

(1 సమూ 18: 10–15) మనస్సాక్షిని కఠినపరచగలరు (1 తిమో 4:2), లైంగికంగా వారు అనైతికతను కలిగిస్తారు (ప్ర 9:21–22, 2 తిమో 3:1–9, 1 తిమోతి 4:1–3), అన్ని రకాల అపవిత్రతకు కారణం వారే (జెకర్యా 13:2).

మానసికంగా బంధకాలను కలిగిస్తారు (2 కొరింథీ 11:4), మనస్సును ప్రభావితం చేస్తారు (ఆది 3:15', ఎఫెసీ 6:10–20, 2 కొరింథీ 10–20, 2 కొరింథీ 4:4), మోసం చేసి, వక్రమార్గంలో నడిపించి, అబద్ధాలలోకి నడిపించగలరు (1 తి 4:1,6, 1 రాజులు 22:22–23', 2 దిన 18: 20–23), మతపరంగా వారు తప్పుడు సిద్ధాంతాలను ప్రచురం చేస్తారు (1 యోహాను1 : 1–3), నకిలీసత్యాన్ని కల్పిస్తారు (2 కొరింథీ 10:20–21, వేషధారణను ప్రోత్సహిస్తారు (1 తిమో 4:2), అక్షరార్థానికి ప్రాముఖ్యతనిస్తారు (1 తిమో 4:3), అబద్ధ ప్రవక్తలను అబద్ధబోధకులను వాడతారు (1 యోహాను 4:1, 1 రాజు 22:22–23, 2 దిన 18:20–23)', సోదే చెప్పడాన్ని, మంత్ర తంత్రముల ఆచారాన్ని ప్రోత్సహిస్తారు (అపో. 16:16–18), విగ్రహారాధనను ప్రోత్సహించి, స్వీకరిస్తారు (లేవీ 17:7, ద్వితియో 32:17, కీర్తన 106:37, ప్రకటన 9:20, హోషేయా 4:10–12, 5:4, అపో.కా. 16:16, 1 కొరింథీ 10:20).

## విశేషంగా విశ్వాసులకు వ్యతిరేకంగా విధులు

దేవుని సంపూర్ణ చిత్తాన్ని వ్యతిరేకించడం ద్వారా, నిస్పృహకు గురి చేయడం ద్వారా విశ్వాసులకు విరుద్ధంగా వారు పనిచేస్తారు ( అపో. 16.16–18). దేవుని అనుసరించడంలో అడ్డంకులను పుట్టిస్తారు (1థెస్స 2:18, రోమా 15:22), ఇతర సమస్యలను పెడద్రోవ పట్టించుటకు విశ్వాసులను ప్రభావితం చేస్తారు (మత్తయి 16:22–23), అసూయ, ద్వేషం, అనైక్యతను కలిగిస్తారు (యాకోబు 3:13–16). దేవుని మీద నుండి దృష్టిని మళ్లించి తమ కొరకే జీవించేలా విశ్వాసులు తొలిగేలా చూస్తారు ( 1 తిమోతి 4:1). వారు శారీరక చిత్రహింసను కలిగించగలరు (2 కొరింథీ12:7). మన స్వంతబలంతో, సామర్థ్యంతో పనిచేసేలా చేస్తారు (2 తిమోతి 3:5). యేసు రాకడ సమీపిస్తున్నకొలది ఈ దాడులు తీవ్రతరంగా మారుతాయి (1 తిమో 4:1).

## మరణం, అంధకారం మరియు ఆధ్యాత్మిక గ్రుడ్డితనం

సాతాను అబద్ధికుడు, అబద్ధముల జనకుడు (యోహాను 8:44). దయ్యాలు అతని కొరకు పనిచేస్తాయి (1 రాజులు 22:22–23, 2 దిన 18:20–23). అన్నిరకాల మోసానికి, అబద్దాలకు చిరునామా అతడే (1 యోహాను 4:16). అబద్దాలను వెంటనే స్వీకరించుటకు

అందులో కొంత నిజానికి కూడా కలపడంలో అతనిది అందెవేసిన చేయి. దేవుని అసలు సత్యాల సాధ్యమైనంత వరకు కనబడేలా నకిలీని పుట్టించి చెలామణి చేస్తాడు. అబద్ధమాడుటలో, మోసం చేయుటలో అతనికి మించిన వారు లేరు (ప్రకటన 12:9), తాను అంధకారాన్ని కాక వెలుగునే తెస్తున్నానని నమ్మించుటకు ప్రయత్నిస్తాడు (1 కొరింథీ 11:13–15).

వాస్తవానికి, సాతాను సైన్యమంత అంధకారం పరిధిలోనే పనిచేస్తుంది (భయం, మోసం, గ్రుడ్డితనం, తికమక, నిరాశ, కృంగుదల, ఆత్మజాలి, కోపం, పగ, ఆత్మాహుతి, మరణం మొదలగునవి) ఆధ్యాత్మిక విషయాలకు మనుష్యుల మనస్సును అంధత్వాన్ని కలిగిస్తుంది (2 కొరింథీ 4:4, 1 యోహాను 2:11). ఆధ్యాత్మిక విషయాలపట్ల మనుష్యుల హృదయాలను, మనస్సులను కఠినపరుస్తుంది (2 కొరింథీ 3:14; ఎఫెసీ 4:18; రోమా 1:21); ఇది వ్యక్తులకు జాతులకు కూడా చేస్తుంది (ఉదా: ఇశ్రాయేలు రోమా 11:7–10). దేవుని వెలుగు మరియు రక్షణ నుండి ప్రజలను దూరంగా ఉంచడమే అతని ఉదేశ్యము (2 కొరింథీ 4:4). సాతాను చీకటికంటే దేవుని వెలుగు ఎంతో గొప్పది (ఆది 1:14–19; యోహాను 1:5–9, 3:19–20, 8:12, 9:5, మత్తయి 17:2, ఎఫెసీ 5:8, 8:12, 9:5, మత్తయి 17:2, ఎఫెసీ 5:8', యెషయా 60:1). విశ్వాసులు చీకటిలోగాక వెలుగులో ఉన్నారు (అపొ: 50 26:18; 1 థెస్స 5: 4–5', కొలొ 1:12–13; యోహాను 8:12).

అంధకారం యొక్క సారాంశం మరణం. మానవునిపట్ల దేవుని సంకల్పం జీవం ఎలాగో అలాగే. మానవుని పట్ల సాతాను సంకల్పం మరణం. ఆరభం నుండి వాడు నరహంతకుడు. (యోహాను 8:44). అబద్ధికుడును లేదా అపోలియోన్ అనే అతని పేరు అర్థం "వినాశకుడు". అతడు శారీరక జీవితాన్ని (యోహాను 8:44; మార్కు 9:20–22; 1 యోహాను 3:12) లేదా ఆధ్యాత్మిక జీవితాన్ని నాశనం చేయాలనుకుంటాడు (2 కొరింథీ 4:4). మరణాన్ని తెచ్చే శక్తి సాతానుకుంది (యోబు 1:19; లూకా 11:21–22; హెబ్రీ2:14; ప్రకటన 9:14–16) గాని సిలువ యొద్ద మరణపు ముల్లు విరచివేయబడింది గనుక (హెబ్రీ 2:14–15) దేవుని అనుమతి లేకుండా అతను ఆ శక్తిని వాడలేడు (యోబు 2:6; ప్రక 9:4). మనలను దేవుని నుండి, మరణం చేత గూడా వేరు చేయలేడు (రోమా 8:38).

### సాతానును అతని సైన్యాన్ని జయించుట

సాతాను మరియు అతని సైన్యం కంటె దేవుడు గొప్పవాడు (1 యోహాను 4:4). మనం వారిని భయపడాల్సిన అవసరం లేదు (లూకా 10:17–19). మన స్వశక్తి మీదగాక దేవుని శక్తి మీద ఆధారపడేంతగా మనం దీనత్వాన్ని కలిగి ఉండాలి (యాకోబు 4:6–7, 5:16).

నీ జీవితంలో సాతాను వాడే పాపాన్ని, బలహీనతను అంగీకరించుము (కీర్త 32:5) 139:23–24). పాపాన్ని ఒప్పుకొనుము (1 యోహా 1:9), దేవుని క్షమాపణను స్వీకరించుము, ఆయన సహాయముతో పాపం నుండి వైదొలుగుము (ఆమోసు 3:3; యెహె 20:43). నీ జీవితంలో సాతాను వాడే ఏ బలహీనత వున్నా దానిని ప్రార్థనతో అధిగమించుము (అపో: 19:18–19, మత్తయి 3:7–8), ప్రతిరోజూ దేవుని సర్వాంగ కవచమును ధరించుము (ఎఫెసీ 6:10–18). లేఖనాల ప్రకారం నడుచుకొనుము (కీర్తన 1:1–3). వాక్యము అద్దంలాంటిది. (యాకోబు 1:22–25), దీపం (కీర్తన 119:105), శుద్ధ చేసేది (ఎఫెసీ 5: 25–26), ఖడ్గం, ఆహారం (1 పేతురు 2:2; మత్తయి 4:4). వీటన్నింటి కొరకు వాక్యమును వాడుము. నిరంతరం స్తుతి, ప్రార్థనగా నీ జీవితాన్ని అన్యోన్య సహవాసం కలిగి ఉండుము (హెబ్రీ 13:5), దేవునిని సంపూర్ణంగా వెంబడించుటకు సమర్పించుకొనుము (ఎఫెసీ 6:16).

# II. అపవిత్రాత్మ పట్టినప్పుడు ఏర్పడే లక్షణాలు

## ఎ. అపవిత్రాత్మ పట్టడం - నిర్వచనం

అపవిత్రాత్మచే బలంగా ప్రభావితుడైన ఒకని గూర్చి చెప్పుటకు గ్రీకు భాషలో అపవిత్ర్మాత్మ పట్టడం అంటారు. నూతన నిబంధనలో 15 సార్లు ఈ మాట వాడబడింది. దయ్యంపట్టడం (లోపల అపవిత్రాత్మలు) లేదా అపవిత్రాత్మ ప్రేరణ క్రింద ఉండుటకు (బాహ్య అపవిత్రాత్మ)లకు భేదాన్ని ఈ మాట తెలుపదు. దేవుడే భేదం చెప్పనప్పుడు మరొకరు భేదాన్ని చేసి వివరించడం అంత అవసరం లేదని నాకు తోస్తుంది. ఆధ్యాత్మిక లోకంలో కూడా అంత స్పష్టమైన విభజన లేదు. అయితే వ్యక్తిని బట్టి, నిమగ్నమైన అపవిత్రాత్మను బట్టి డిగ్రీలో తగినంత పరిమాణంలో అపవిత్రాత్మ ప్రభావం ఉండవచ్చును. అయితే ఈ విషయాలను గుర్తించుటకు ఎల్లప్పుడు సాధ్యంకాకపోవచ్చును. అపవిత్రాత్మ ప్రభావితుడైన వ్యక్తి తమ స్వంత చైతన్యపు స్థితికి, అపవిత్రాత్మ చైతన్యపుస్థితికి వేరు చేయడ మనేదే సామాన్యమైన అంశం. అపవిత్రాత్మ ఆ వ్యక్తిలో కలిగించే ఆలోచనలు, ఉద్వేగాలు తనవే అయినట్లుగా భావిస్తాడు. సహాయానికై దేవుని వైపు మళ్లేందుకు ఆ వ్యక్తికి ఎప్పుడైనా స్వేచ్ఛ చిత్తాన్ని వాడుకోవచ్చును గాని అయితే అపవిత్రాత్మ కలిగించే ప్రబోధనలను అనుసరిస్తే ఆ వ్యక్తి మరింత లోతుగా బంధకాలలోకి జారిపోతాడు.

అంతరంగంలో జరిగే ఒకరకమైన ఆధ్యాత్మిక హిప్నోటిజంగా అపవిత్రాత్మ పట్టడాన్ని మనం అర్థం చేసుకోగలము. దేవుని ప్రజలు ఎలాంటి హిప్నోటిజాన్నైనా దూరం పెట్టాలి (కీర్త 54:4,5; యెహోషువా 1:8; ఫిలి 4:8).

అపవిత్రాత్మ పట్టడం వరకే మనకు తెలుసుగాని అది ఎంతవరకు విస్తరించిందో తెలియదు. కారణం ఒకటే, పరిష్కారం కూడా ఒక్కటే. దయ్యపు ప్రభావం మొత్తాన్ని వివరించుటకు బైబిలు వాడినట్లు అపవిత్రాత్మ పట్టుటగా మన పేర్కొందాం. యూదాలోకి సాతాను ప్రవేశించెను (యోహాను 13:27). అన్నట్లు “అపవిత్రాత్మ ప్రవేశించెను’ అని కూడా వాడుతాము. అపొ. 5.5లో అననీయ సప్పీరాలు హృదయం సాతానుచే నింపబడెను అనిన మాదిరి, పరిశుద్ధాత్మచే నింపబడుటకు అన్నట్లుగా వాడిరి.

## బి. అపవిత్రాత్మపట్టడాన్ని ఎదురించడం

### విశ్వాసి అపవిత్రాత్మచే పట్టుపడగలడా?

అవిశ్వాసులు అపవిత్రాత్మచే పట్టుపడవచ్చునని క్రైస్తవులందరు నమ్మినా, విశ్వాసులకు కూడా ఆ విధంగా జరగచ్చునని కొందరు నమ్మరు. అపవిత్రాత్మపట్టడం అనేది ప్రభావాన్ని గూర్చి మాట్లాడుతుంది గాని యాజమాన్యాన్ని గురించి కాదు. అవిశ్వాసుల మాదిరే విశ్వాసికూడా ప్రాణంలోకి ప్రవేశించుటకు అపవిత్రాత్మలకు చోటిచ్చే స్వేచ్ఛ చిత్తాన్ని కలిగి వున్నాడు. అతని ఆత్మ మాత్రం దేవునికి చెందుతుంది గాని దేవుని ఆత్మ ఆధీనంలో ఉండుటకు ఇష్టపడుట అనేది మన చేతుల్లోనే ఉంది.

అపవిత్రాత్మపట్టడం విషయానికొస్తే, విశ్వాసానికి, అవిశ్వాసానికి బైబిలు ఎలాంటి భేదాన్ని చూపించదు. వాస్తవానికి అపవిత్రాత్మ పీడితులైన అనేకమంది విశ్వాసులను గురించి బైబిలు పేర్కొంటుంది. పౌలు శరీరంలో ముల్లు ఒక అపవిత్రాత్మ (2 కొరింథీ 12:7), సౌలు ఒక విశ్వాసే గాని అతడు కూడా అపవిత్రాత్మ బాధితుడే (1 సమూ 16:14-23). ప్రజాసంఖ్యను తీయుటకు దావీదు సాతానుచే ప్రేరేపితుడైయ్యేను (1 దిన 21:1, 2 సమూ 24:1), అననీయాసప్పీరాలు విశ్వాసులే గాని వారు సాతానుచే నింపబడుటకు అనుమతించారు (అపొ.కా. 5:3). యేసును సిలువకు వెళ్లకుండా శోధించుటకు పేతురు సాతాను బూరగా వాడబడెను (మత్తయి 16:23) అలాంటిది సాధ్యమని చూపిస్తూ, వారి జీవితాలలో సాతానుకు స్థానం ఇవ్వోద్దని పౌలు విశ్వాసులను హెచ్చరించాడు (ఎఫెసీ 4:26-27). విడుదల "బిడ్డల ఆహారం" అని తన బిడ్డల కోసమే అని యేసుతానే చెప్పెను (మత్తయి 15:22-28) క్రైస్తవుడు మరో ఆత్మను పొందగలడు (2 కొరింథీ 11:2-4). విశ్వాసులు అపవిత్రాత్మచే పట్టుబడడానికి ఉదాహరణలు గలవు (లూకా 13:10-16), ఈ విషయంలో క్రైస్తవులు బహు జాగ్రత్తగా ఉండాలి (1 పేతురు 5:8-9, ఎఫెసీ 6:10-18).

విశ్వాసి ప్రభువైన యేసుకు చెందినవాడు. రక్షణకు ముందువలె సాతాను అతన్ని స్వంతం చేసుకోలేడు (1 యోహాను 4:4), గాని అపవిత్రాత్మచే పీడింపబడగలడు. అపవిత్రాత్మ పట్టడం అనగా అపవిత్రాత్మచే ప్రభావితుడవ్వడం అని అర్థం. ఇది విశ్వాసులకు కూడ కలుగును అన్న విషయాన్ని ఎవ్వరు సందేహించకూడదు.

మనం ఈ శరీరంలో ఉన్నంతవరకు పాప స్వభావం ఉంటుంది, రక్షణ పొందక ముందు మనం ఎలాగుంటిమో అలాగే, పాపం చేసే సామర్థ్యాన్ని కలిగి ఉంటాము. రక్షణ మనలో ఒక క్రొత్త ఆధ్యాత్మిక స్వభావాన్ని సృష్టిస్తుంది. అయితే పాపం చేయగల పాత

స్వభావం ఇంకా మనలో ఉంటుంది. ఈ పాపం చేయగల సామర్థ్యం, పాప స్వభావంలోనే అపవిత్రాత్మచే పనిచేయును. మన క్రొత్త ఆధ్యాత్మిక స్వభావం గొప్పదేగాని మన పాత పాప స్వభావంలో పనిచేసేందుకు ఎంచుకునే స్వేచ్ఛా చిత్తం ఇంకా మనకుంది. రోమా 7అధ్యాయంలో పౌలు పోరాటాన్ని మనం వివరంగా చూడగలం.

అపవిత్రాత్మ బారినపడిన క్రైస్తవుడు బయటపడడానికి సర్వహక్కును, వనరును కలిగి వున్నాడు. అయితే, ఒకనికి చెందిన భూభాగంలోకి మరొకరు అక్రమంగా ప్రవేశించవచ్చును గాని, అక్రమదారుని పారద్రోలే హక్కు, వనరు నీకుంది. దానిని ఎలాగు చేయాలో నీవు నేర్చుకుంటే చాలు.

## సి. అపవిత్రాత్మపట్టడాన్ని వివరించడం జరిగింది

అపవిత్రాత్మ ఆలోచనలను మనస్సులో నుండి లాగేసుకుపోవడమో అ పవిత్రాత్మ పట్టడం కేసులో అధికంగా చూడగలం. దేవుడు చేయు మాదిరి మన మనస్సులోకి, ఆలోచనల్లోకి దూరే శక్తి వారికి లేకపోయినా, బైబిలు చెప్పినట్లు కొంతవరకు అలాంటి పని చేయగలరు. విత్తువాడు, విత్తనం ఉపమానంలో యేసు ఇలా చెప్పెను – "వాక్యము వారిలో విత్తబడును గాని వారు వినిన వెంటనే సాతాను వచ్చి వారిలో విత్తబడిన వాక్యమెత్తికొని పోవును" (మార్కు 4:15). సైన్యాన్ని లెక్కించాలనే ఆలోచన సాతాను నుండే దావీదుకు కలిగింది (1 దిన 21:1, 2 సమూ 24:1). అననీయా సప్పీరాల విషయంలో కూడా అంతే (1 అపొ.కా. 5:3) సౌలు అసూయ, కోపం కూడా (1 సమూ 16:14–2). అందుకే ఆధ్యాత్మిక పోరాటాన్ని గురించి మాట్లాడుతూ పౌలు ఇలా అన్నాడు. "ప్రతి ఆలోచనను క్రీస్తుకు లోబడునట్లు చెరపట్టాలి" (2 కొరింథీ 10:4–5). సాతాను సైన్యం మన మనస్సులో తప్పుడు ఆలోచనలను కలిగించడమే కాకుండా సరైన ఆలోచనలను లాగేసుకొని పోగలరు (మార్కు 4:5) (మనం మరచిపోవునట్లు తప్పుడు చేయును)

## నీ మనస్సే వాస్తవాని, ఉద్వేగాలను వివరించనిమ్ము

భావనలు, ఉద్వేగాలు ప్రాముఖ్యమైనవే, అత్యవసరమైనవే. జీవితానికి అవి వైవిధ్యానందిస్తాయి. అవి జీవితాన్ని ఆనందకరంగా మార్చుతాయి. ఈ ఉద్దేశం కొరకే దేవుడు వాటిని చేశాడు. అయితే మన నిర్ణయకర్తలుగా వాటిని చేయలేదు. మన భావాలు మన హేతుబద్ధ ఆలోచనల మీద ఆధారపడి ఉండాలి. మన భావనలు హేతుబద్ధ ఆలోచనలకు ముందు వెళ్ళినా, దూరంలో వెళ్లినా, సమస్య తలెత్తుతుంది. అంత సవ్యంగా ఉందని నీ మనస్సులో నీకు తెలుసు. అయినా, నీవు తిరస్కారానికి గురవుతావని నీ ఉద్వేగాలు

భయపెడతాయి. మనస్సు యొక్క సత్యం మీద ఉద్వేగాలు ఆధారపడి ఉండనప్పుడు అవి తప్పుడు విధానాల్లోకి నడిపిస్తాయి. నీవు అంత సవ్యంగా ఉన్నావు అన్నది సత్యము గాని నీ ఉద్వేగాలు ఆ సత్యాన్ని తిరస్కరించి వాటికవే ఆలోచన చేయాలని ప్రయత్నిస్తుంటాయి. మనస్సే వాస్తవాన్ని, ఉద్వేగాలను వివరించనిమ్మని నేను తరచుగా ప్రజలకు చెబుతుంటాను. మన మనస్సు చేసే  ఆలోచనలకంటే ఉద్వేగాలే సరైనవి అనుకున్నప్పుడు మనం పప్పులో కాలేస్తాము. మన ఉద్వేగాలకు, భావాలకు, అత్యవసరంగా కావలసింది  భద్రత. ప్రేమ భద్రతను తీసుకురావాలి గాని ఎల్లప్పుడు అలా చేయదు. మన భద్రతకు ఇతర విషయాలు కూడా దోహదం చేస్తాయి.

## మనం సత్యాన్ని ఎరిగినవారమైతే ఎలాగు మోసగించబడగలము?

చక్రవర్తి నూతన వస్త్రములను గూర్చిన పిల్లల కథ నీకు గుర్తుందా? కేవలం తెలివిగలవారు మాత్రమే చూడగల నూతనమైన దుస్తులను తయారు చేస్తున్నామని కొంతమంది మోసగాళ్ళు చక్రవర్తిని నమ్మించారు. రాజు వాటిని చూస్తానని చెప్పాడు. అందరూ చూశారు. అప్పుడు ఒక పెరెడ్‌లో చిన్న బాలుడు సత్యాన్ని మాట్లాడాడు, తమ్మును తాము మోసగించుకుంటూ, అందరూ తాము అబద్ధాన్ని నమ్ముతున్నాము అని గ్రహించారు.  అబద్ధాన్ని నమ్మేలా సాతాను మనలను మోసం చేస్తాడు. అయితే మనం సత్యాన్ని ఎరిగినవారమైతే ఏ విధంగా మోసగించబడగలము?

1. మనం అపవిత్రాత్మచే పట్టుబడవచ్చును. మద్యంచే త్రాగుబోతు ప్రభావితుడైనట్లు మనం కూడా అపవిత్రాత్మచే ప్రభావితంకాగలం.
2. మనం సత్యాన్ని ఎదుర్కొనుటకు ఇష్టపడడం వల్ల లేదా సత్యాన్ని ఇష్టపడకపోవడం వలన మోసగించబడుటవైపే మొగ్గు చూపగలం.
3. మనస్సుకాక ఉద్వేగాలే మనలను ప్రభావితం చేసేలా అనుమతించబడినప్పుడు (ఉదా: భయంతో స్పందించుట) సత్యం స్థానంలో మోసాన్ని వాడుతున్నాము.
4. మన మనస్సులు కూడా మోసగించబడవచ్చును. సర్వ సత్యం మనస్సు ద్వారానే తెలుసుకొనవచ్చునని, మనస్సే ఆఖరు నిర్ణయాధికారంగలదని తలంచినప్పుడు ఇలా జరుగును. దేవుని వాక్యపు ఆధారం లేకుండా మన మనస్సులో గ్రహించే సత్యాలు అబద్దాలు కూడా కాగలవు.
5. సాతాను మరియు అపవిత్రాత్మలు మోసంలో పడిపోయేలా శోధింపగలరు. మసిపూసి మారెడుకాయ చేసి, తిమ్మిని బొమ్మిగా మార్చి ఎరవేసి మనలను మోసం చేస్తారనుకోండి.

6. శత్రువు ప్రమేయం లేకుండా సహితం, మన పాప స్వభావం పాపాన్నే కోరుకుంటుంది ఎందుకనగా అది తేలికైనది సుఖాను భూతినిచ్చేది, అప్పుడుకప్పుడు లభ్యమయ్యేది. దీర్ఘకాల ప్రయోజనాలను గురించి ఆలోచించక శరీరం వెంటనే కోరికను తీర్చుకొనుటకు కోరుకుంటుంది. అందుకు హేతువును వదలకొని రొచ్చులోకి పడిపోతుంది.

## సత్యాన్ని గుర్తించుట

నీ హృదయం సత్యాన్ని ఎలా తెలుసుకుంటుంది? నీ భాగస్వామి సత్యం చెబుతుందని ఎలా తెలుసుకోగలవు? నీవు వివరించగలిగేది లేదా వ్రాత పూర్వకంగా తెలిపేదికాదది. లేదా నీ భాగస్వామిని గురించి ఎరుగనివారు చెప్పేదికాదు గుప్తగా వున్న దాటిని నీవు గ్రహించకలిగి అవి చెప్పే సంగతులేవో తెలుసుకుంటావు. అందుకు మన సంబంధాలు పెరుగుతున్నకొలది కొద్ది సమయం అవసరం. దేవునితో ఎంత ఎక్కువ సమయాన్ని గడిపితే అంత ఎక్కువగా దేవుని సంగతులను మనం ఎరుగుతాము. నీవు సత్యాన్ని ఎంత ఎక్కువగా విని అనుసరిస్తే అంత ఎక్కువగా నీ హృదయం సత్యాన్ని గుర్తిస్తుంది. వాస్తవంగా ఆయన పరిశుద్ధాత్మ మన ఆలోచనతో మాట్లాడుతాడు (మన ఉద్వేగంతో కూడాను). ఆయన తన సత్యాన్ని మనకు బయలుపరుస్తానని వాగ్ధానం చేశాడు (యోహాను 16:13-15).

## నిర్బంధిత మరియు నిమగ్నత ఆలోచనలు

మన నియంత్రణలో లేని ఆలోచనలు రెండు రకాలు – నిర్బంధితాలు మరియు నిమగ్నతాలు మన ప్రవృత్తులకు వ్యతిరేకంగా ప్రవర్తించేలా చేసే శక్తినే నిర్బంధితము అంటాము. అది మనలో నుండే వస్తుంది గాని మన నియంత్రణలో ఉండదు, వింత ప్రవర్తనకు పురుకొల్పుతుంది. ఇవి తరచుగా మూఢ నమ్మకాలుగా మారి మతాచారాలుగా రూపుదిద్దుకొంటాయి. రోజువారి చర్యలను మరీ విపులంగా గుచ్చి గుచ్చి అడగడం లేదా మనం జయించలేని పాపమైనా కావొచ్చును. ఆ వ్యక్తి తన ఇష్టప్రకారం గాక తన ఇష్టానికి విరుద్ధంగా ఒక శక్తి నడిపిస్తుందన్నట్లుగా భావిస్తాడు.

## నిమగ్నత

మన చిత్తానికి విరుద్ధంగా మన చైతన్యం ఆలోచనలోకి బలవంతులుగా చొరబడి, మన స్వేచ్ఛా చిత్తంచే కొట్టిపారేయాలని ఆలోచననే నిమగ్నత అంటారు.

## మానసిక రుగ్మత

అపవిత్రాత్మలు మానసిక రుగ్మతలను కలిగించవచ్చును, కలిగిస్తాయి కూడాను. స్వస్థ చిత్తుడు కాకుండా చేయగలరు (మార్కు 5:15). మూర్ఛవ్యాధిని నురుగుకక్కేడి జబ్బులను తేగలరు (లూకా 9:35). స్వయం నాశనం చర్యలకు పాల్పడేలా మార్చగలరు (యోహాను 10:20). అనైతికమైన, అసాంఘీకప్రవర్తనకు పాలుపడేలా మనుష్యులను చేయగలరు (మార్కు 5:15, లూకా 8:35) అయితే అన్ని మానసిక వ్యాధులు అపవిత్రాత్మల వలన కలిగినవి కాకపోవచ్చును. రసాయనిక సమతుల్యత లేకపోవడం, అంగవైకల్యం, ప్రమాదాలవలన కలిగేడి మార్పులు, మందుల ప్రభావం మున్నగు కారణాలు కూడా దోహదం చేస్తాయి. అయినా, పూర్తిగా కొట్టి వేయక ముందు అపవిత్రాత్మ అంశాన్ని కూడా పరిగణనలోకి తీసికోవాలి. ఆ వ్యక్తి యేసును గురించి చెబుతున్నప్పుడు శ్రద్ధగా వింటూ వుంటే అతడు అపవిత్రాత్మకు గురైనట్లు కాదు లేదా అటూ ఇటూ కదులుతూ లేదా ఉగ్రతను కనబరుస్తూ, తొందరగా అక్కడి నుండి లేచి వెళ్తూ ఉంటే, అపవిత్రాత్మలు ఆ వ్యక్తి విషయంలో పనిచేస్తున్నాయని నమ్మేందుకు వీలుంది.

## స్కీజోఫ్రీనియా

స్కీజోఫ్రీనియా అనేది తీవ్రమైన మానసిక వ్యాధులలో ఒకటి. ఈ జబ్బుతో వున్న వారికి జీవితం మీద విరక్తితో పాటు ఆలోచన సరళిలో ఎంతో తేడా కనిపిస్తుంది. రోగ లక్షణాలలో కొన్ని ఏమనగా – సమాజం నుండి దూరంగా ఉండాలనుకోవడం, చిర్రుబొర్రులు, పగటికలలు అధికంగా కనడం లేదా కలలలో ఎప్పుడు విహరించడం, ఆత్మజాలితో కూడిన ఆలోచనా విధానం, ఎవరో హింసిస్తున్నారనే భావన, ప్రవర్తనలో మార్పు, మాటలో మార్పు, విమర్శలకు ఇతరులతో వ్యాఖ్యానాలకు అతిగా స్పందించడం, ఈ విషయంలో నేను నిపుణుడనుగానుగాని ఇది అపవిత్రాత్మ వలనే కలుగునని నేను ప్రతి స్థితిలో చూశాను (మార్కు 5:6–7).

## భయం

సాతాను అతి పెద్ద ఆయుధం, భయం, అపవిత్రాత్మలే తరచుగా భయం వెనుకాల ఉంటాయి. భయాన్ని వాడతాయి (రోమా 8:15). అభద్రతాభావన, ఆందోళన, చింత సమస్యలతో తలమునకలై ఉండడం ఏదైనా అది భయమే. సౌలులో దావీదును బట్టి భయాన్ని సృష్టించింది అపవిత్రాత్మే (1 సమూ 18:10–15). ఎలీఫజుకు రోమములు పులకింప జేసింది

అపవిత్రాత్మే (యోబు 4:15). విశ్వాసము వలన కానిదేదో అది పాపము (రోమా 14:23). దేవుడు మనకు భయాన్ని ఇవ్వలేదు (2 తిమో 1:7, రోమా 8:15) కాబట్టి భయం ఎప్పుడు వేసినా అది సాతాను నుండే తప్ప దేవుని నుండి కాదని గ్రహింపుము. అంత మాత్రాన ప్రతి భయం అపవిత్రాత్మ వలన కలుగునని కాదు, వేరే విధంగా కూడా నీవు భయానికి గురికాగలవు.

దేవుని మీదగాక మన చుట్టు వున్న పరిస్థితులమీద దృష్టిని నిలిపినప్పుడు భయం వేస్తుంది. పేతురు నీళ్లమీద నడవడం ఒక మంచి ఉదాహరణ. పేతురు దృష్టి యేసు మీద వున్నంతసేపు విశ్వాసం బలంగా ఉండెను గాని, అలలవైపు చూసినప్పుడు యేసుశక్తికంటె అధికమైన శక్తిగా అతని మనస్సులో ఆ అలలు అనిపించాయి, వెంటనే అతడు నీటిలో మునిగిపోవడం ఆరంభించాడు. తన దృష్టిని యేసుమీద మరలపెట్టి మంచి పనిచేశాడు.

నాతో ఒక నిముషం స్వప్న లోకంలో విహరించండి. నీ తండ్రి నీ చిన్నతనంలో ఎంతో ఎక్కువ ప్రేమను నిరంతరం చూపించాడనుకొనుము. నీకు ఆయన ఎల్లప్పుడు అందుబాటులో ఉన్నాడు. ఆయన ప్రేమను చూపిస్తూ, ఆస్వాదిస్తూ, నీతో కలసి నవ్వుతూ, అది నీ కంత బాగుందో గదా! అలాంటి అనుబంధం నీలో ఎంతో మార్పును తీసుకొస్తుంది! మన అంతరంగంలో అలాంటి అభిలాషే ఉంటుంది. మనం నమ్మకముంచే ఒకవ్యక్తి, మనలను పట్టించుకునే ఒక వ్యక్తి, మనతో అన్ని సమయాలలో ఉండే వ్యక్తి ఉంటే ఎంత బాగుండును. అప్పుడు మనకిక భయం ఉండదు, నియంత్రణలో ఉండాల్సిన పని లేదు. ప్రేమ, నమ్మకానికి తరచుగా అవసరమైన ప్రత్యామ్నాయం నియంత్రణ, అది అంత కోరదగినదికాకపోయినా గతంలో నీకు అది అవసరమై ఉండవచ్చును గాని ఇప్పుడు దాని అవసరం ఏ మాత్రం లేదు!

## నమ్మకమే భయానికి విరుగుడు

నమ్మకం అంటె ఏమిటి? దానిని ఎలాగ అర్థం చేసికోగలరు? అదెలా పనిచేస్తుంది? కుటుంబం ఏ విధంగా పనిచేస్తుందో అర్థం చేసుకుంటే అది నమ్మకాన్ని చక్కగా తెలియపరుస్తుందని నాకనిపిస్తుంది. ఈ ప్రశ్నలన్నింటికి జవాబుగా దేవుడు కుటుంబ సంబంధాన్ని ఏర్పాటు చేశాడు. ఆయన తండ్రి మనం ఆయన బిడ్డలం. నీ బిడ్డలు నీ మీద నమ్మకం ఉంచుతారా? వారేమి చేయాల్సి ఉంది? నీవు వారి నుండి ఏమి ఆశిస్తావు? ఇది కూడా అదే మాదిరి. విశ్వాసాన్ని నమ్మకాన్ని నేర్చుకొను నిమిత్తం మనం చిన్న బిడ్డలుగా

ఉండాలని యేసు చెప్పుచున్నాడు. నీ బిడ్డలు నీకు బోధింపనిమ్ము. నీ పరిపూర్ణమైన తండ్రి (దేవుని) యెదుట. వారి స్థానంలో నిన్ను నీవు పెట్టుకొనుము –

**భయం మీద జయం పొందుటకు ప్రార్థన**

"ప్రియ పరలోకపు తండ్రి, నీ ప్రేమగల సంరక్షణ క్రిందకి నన్ను నేను ఉంచుతున్నాను. నేను భయపడాల్సింది (భయంతో, గౌరవంతో) నీకొక్కడికి మాత్రమే అని నేను తెలుసుకున్నాను. నా అపనమ్మకం, అవిశ్వాసం మరియు శత్రువు అబద్ధాలను నమ్మటాన్ని బట్టి నేను భయంతోను, ఆందోళనతోను ఉంటినని నేను ఒప్పుకుంటున్నాను. నేను నీమీద ఎల్లప్పుడూ నమ్మకం పెట్టుకోలేదు. అనేకసార్లు భయంతోనే జీవించాను మరియు నా స్వంత బలంమీద, వనరుల మీద ఆధారపడ్డాను. అది పాపమని ఒప్పుకుంటున్నాను, నీ క్షమాపణకై నీకు వందనాలు".

నీవు నాకు పిరికితనం గల ఆత్మను ఇవ్వక శక్తి, ప్రేమ, ఇంద్రియ నిగ్రహం గల ఆత్మనే ఇచ్చావని నేనెరుగుదును (2 తిమో 1:7). కాబట్టి నా జీవితంలో ఏ భయం నన్ను భయపెట్టదు. భయం అనే పాపం నాలో ఏఏ ప్రాంతాలలో ప్రభావితం చూపిస్తుందో చూపించమని నేను నిన్ను అడుగుచున్నాను. నేను నమ్మిన అబద్ధాలను నాకు చూపించుము; దానికి బదులు నీ సత్యాన్ని నమ్మేలా సహాయం చేయుము. నీ పరిశుద్ధాత్మ శక్తితో విశ్వాసంతో జీవించాలని నేను కోరుకుంటున్నాను. నేను విశ్వాసం ద్వారా వెంబడించులాగును నీ సన్నిధితో మరియు నీ ఆత్మతో నన్ను నింపుము. యేసు నామమున అడుగుచున్నాను తండ్రీ, ఆమెన్!

**కోపము**

గాయాన్ని బాధను సరిగ్గా అర్థం చేసుకోలేకపోవడం వలన కోపము పుట్టును. దానిని గాయంగా భావించక కోపంగా మల్చుకుంటాము. అపవిత్రాత్మలు కోపం వెనుక ఉండి, వాడుకుంటాయి కూడాను. దావీదు పట్ల సౌలు కోపగించుకునేలా చేసింది అపవిత్రాత్మలే. (దావీదును చంపే ప్రయత్నం చేయునంతగా) (1 సమూ 18:10–11, 19:9–10). కోపానికి, అపవిత్రాత్మ పట్టడానికి ఎంతో దగ్గరి సంబంధముందని పౌలు చెబుతున్నాడు (ఎఫెసీ 4:27).

నేను ఇంతకు ముందు చెప్పినట్లు, మనలో దిగమింగుకున్న గాయం, బాధ నుండి కోపం పుడుతుంది. నీవు సజీవమైన దానిని సమాధి చేయలేవు. దాని పీడవిరగడైందని అనుకోలేవు. నీ గాయం మరణించాలి, ఎదుర్కోవాలి, అంగీకరించాలి, స్వస్థతనొందాలి, క్షమించబడాలి. ఒక వ్యక్తి గాయాన్ని సజీవంగా సమాధిచేస్తే దానిని త్రవ్వి బయటికి తీసి నాశనం చేసేంతవరకు) అంతరంగంలోని సమస్తాన్ని విషపూరితం చేస్తుంది. కోప్పడమని

లేఖనం చెబుతున్నప్పటికి, మనలో చాలామంది కోపగించుకునేది నీతి యుక్తమైన కోపం కాదు. భయం అనేది ప్రాథమిక ఉద్వేగం, కోపం రెండవ శ్రేణి ఉద్వేగం. భయాన్ని లేదా బాధను సరిగ్గా అధిగమించ లేకపోయినప్పుడు అనవసరపు కోపం పుడుతుంది. మొట్టమొదట నొప్పిని తీసుకుందాం. ఒక వ్యక్తి సుత్తితో తన వ్రేలును గాయపరచుకున్నాడనుకోండి, వాడెలా చేస్తాడు? కోపం వస్తుంది. వాడికి కలిగింది నొప్పి గాని అది కోపం నుండి వస్తుంది- ఎందుకంటే నొప్పికంటే తేలికగా కోపాన్ని అదుపు చేసుకోవచ్చును. ఏదో గాయంచే వస్తుందని సహజంగా గ్రహిస్తాం. ఆ విధంగా వాడు నొప్పిని ఎదుర్కోవలసిన అవసరం లేదు. గాని అది మరింత అధిక కోపాన్ని కలిగిస్తుంది. భయం చొరబడేది అప్పుడే. కోపాన్ని తెచ్చేది నొప్పి కాదు గాని నొప్పి భయమే కోపాన్ని తెస్తుంది. కోపానికి మూలం భయం అని కూడ చెప్పవచ్చును. మన భయాలను నియంత్రించుకోవాలని వెదకడం, మనం మన జీవితాలను, పరిస్థితులను నియంత్రించుకొనుటకు ప్రయత్నిస్తాము. మన భయపడే భయాన్ని, నొప్పిని నిరోధించాల్సిన అవసరముందని భావిస్తాము. మనం బాధితులుగాగాక బాధ్యులముగా ఉన్నామనే భావన అడ్రినల్ హార్మోను కలిగిస్తుంది. మన కోపంతో ఇలా లోబరచుకోవచ్చును, నియంత్రించ వచ్చును అనుకుంటాము. కోపాన్ని అందుకే వాడుతాము. మన అంతరంగంలో ఉన్న భయాన్ని జయించడానికి కారణం ఇది. కోపాన్ని ఎప్పుడైతే జయిస్తామో, పరిస్థితులను నియంత్రించడం తేలికవుతుంది. ఒక వ్యక్తిలో కోపాన్ని కలిగించేది లోపల నుండి బయటికి నెట్టివేస్తున్నంత వరకు కోపాన్ని దాని మూలకారణాన్ని వెదికిపట్టుకోవాలి. అదే భయంతో వ్యవహారించడం అంటె.

## కోసుకోవడం, శరీరాన్ని గాయపరచుకోవడం, ఆత్మహత్య

శరీరాన్ని గాయపరచుకునే చర్యలు కేవలం మానసికమైనవని కొందరు నేడు వివరిస్తున్నారు. బాధను పునకేంద్రీకరించుకునే విధానమని, మానసికమైన బాధను తగ్గించుకునేందుకు శారీరక నొప్పిని వాడుకోవడం అని వారు చెబుతారు. అది సత్యమే అయినప్పటికీ, వీటికి లోతైన కారణం ఉందని నేననుకుంటాను. నా వ్యక్తిగత అనుభవము మరియు బైబిలు ననుసరించి, తన్నుతాను గాయపరచుకోవడం మన సహజ కోరికైన నిన్ను నీవు ప్రేమించుకొనుము మరియు ఎట్టి పరిస్థితుల్లోనైనా కాపాడుకొని మనుగడ సాధించాలనే సహజ ప్రవృత్తికి విరుద్ధమని నేను నిశ్చయంగా చెప్పగలను. అపవిత్రాత్మ పట్టిన ఒకడు నిరంతరం తన్నుతాను గాయపరచుకొనుచుండెను అని మార్కు 5:5 చెబుతుంది. మరో అపవిత్రాత్మ పట్టిన బాలుడు అగ్నిలోనూ నీళ్లలోను, (తరచుగా) పడుచున్నాడు (మత్తయి 17:15). సాతానుకు నొప్పి మరణం అంటే ఎంతో ఇష్టం. అవి అతని వ్యాపారం పరికరాలు. దేవుడు ఆపకపోతే మనమందరం చచ్చిపోవాలని కోరుకుంటాడు సాతాను. కాబట్టి, మనకు

మనమే హాని చేసుకునేలా మనలను పురికోల్పడమే వాడు చేయగల్గింది. దీనికి పరాకాష్ట ఆత్మహత్య. కర్మేలు పర్వతం మీద ఎలీయా ప్రవక్తతో ఎదురాడిన బయలు ప్రవక్తలు తమ దేవతను ప్రసన్న చేసుకోవడానికి తమ శరీరాలపై గాయాలను చేసుకునేవారు (I రాజు 18:28). బైబిలులో ఆత్మహత్యకు సంబంధించిన వృత్తాంతాలు దయ్యంపట్టడంతో అతి దగ్గరగా ఉన్నవి ఎన్దేదిలో సౌలు కర్ణ పిశాచము గల స్త్రీని కలుసుకున్నప్పుడు సౌలు ఆత్మహత్య చేసికున్నాడు. యేసును పట్టించినందుకు, సాతాను అతనిలో ప్రవేశించడంవలన యూదా ఆత్మహత్య చేసికొనెను.

**ఆత్మహత్య చేసికోవాలనిపించే వారి కొరకు పార్థన**

"ప్రియ పరలోకపు తండ్రి, నీవు నన్ను నీ స్వరూపంలో సృజించావని నేనెరుగుదును. నీ ఆత్మ నివాసం నా శరీరం అని నాకు తెలుసు గనుక నా శరీరాన్ని హాని చేసికునేందుకు నేను ఏమైనా చేస్తే అందుకు విచారిస్తున్నాను. యేసు నామంలో నేను ఆత్మహత్య ఆలోచనలనన్నింటిని విడిచిపెడుతున్నాను. నా జీవితాన్ని అంతం చేసికోవాలని నేను చేసిన ప్రయత్నాలను, లేదా గాయపరచుకునేందుకు నా మనస్సులోకి వచ్చిన ప్రతి ఆత్మహత్య పాపాన్ని పేరు పెట్టి ఒప్పుకుంటున్నాను....... మరియు యేసు రక్తము క్రిందకి తీసికొనివస్తున్నాను. జీవితం వ్యర్థమని, సమాధానం లేదని నా జీవితాన్ని అంతం చేసుకునే హక్కు నాకుందనే అబద్ధాలను నేను విడిచి పెడుతున్నాను. సాతాను దొంగ దోచుకొనుటకు, చంపుటకు, నాశనం చేయుటకే వస్తాడు. నా కుటుంబంపై ఏ అపవిత్రాత్మ ప్రభావం చూపకుండ నేను యేసు రక్తం క్రిందకి తెస్తున్నాను. యేసు నామంలో నేను యేసు రక్తంతో సమస్తాన్ని కప్పుతున్నాను. సమృద్ధియైన జీవాన్నిచ్చుటకు వచ్చిన క్రీస్తులో జీవాన్ని నేను ఎంచుకంటాను. నీ క్షమాపణకై వందనాలు. నన్ను నేను క్షమించుకునేందుకు నాకు సహాయం చేయుటలో క్రీస్తులో ఎల్లప్పుడు నిరీక్షణ ఉందని నేను నమ్ముతాను. యేసు నామంలో నేను ప్రార్థిస్తున్నాను. ఆమెన్"!

**అపవిత్రాత్మపట్టిన వారిలో కనబడే ఇతర లక్షణాలు**

లూకా 8:26-39, గెరాసెనీయుల దేశంలో ఒకడు దయ్యము పట్టి ఏవిధంగా ప్రవర్తించాడో వివరిస్తుంది.

బట్టలు కట్టుకొనకుండెను (సిగ్గులేనితనం, అనైతికత), స్వనాశనం చేసుకునే ప్రవృత్తి (ఆత్మహత్యా యత్నం, మరణ) సహజాతీతల శక్తి, పశుప్రవృత్తి, స్కిజోఫ్రీనియా మానసిక రుగ్మత, చీకటి, మరణ విషయాలతో మనస్సు నిండి వుండుట (సమాధులలో నివాసం

చేసేవాడు), కోపంలో ఊగిపోయేవాడు, ఆధ్యాత్మిక విషయాలకు విరోధం తెలుపు మున్నగు లక్షణాలు. బలవంతుడు దయ్యాల అధిపతి. తన ఆధీనంలో అనేక పనులు చేయడానికి ఎన్నో దయ్యాలు ఉంటాయి.

## దయ్యం పట్టిన వాడు ఎలా బాధ్యాతాయుతంగా ఉంటాడు?

ఒక వ్యక్తి బాధ్యాతాయుతంగా ఎలాగు ఉంటాడు? అదే సమయంలో మనస్సును దయ్యాలు ఎలా ప్రభావితం చేయగలవు? దయ్యం పట్టినప్పుడు మన ప్రవర్తనను మనం బాధ్యులు కానట్టే, దయ్యం పట్టి అలా జరిగేలా అనుమతించి, నియంత్రించకుండా ఉండుట మన బాధ్యతే. ఈ విషయాన్ని ఆలోచించుము. ఒక వ్యక్తి త్రాగిన మైకంలో కారు త్రోలి కారులో వున్న మరో కుటుంబాన్ని చంపేస్తాడు. వారిని చంపాలని చంపలేదు బహుశా అది జరిగేదాక వాడలా జరుగుతుందని గ్రహించలేదు కూడా. అంత మాత్రనా వాడు బాధ్యుడనుకానని చట్టం నుండి తప్పించుకుంటాడా? కాదు. తన చర్యలకు తానే బాధ్యుడు. త్రాగి కారును నడపడం బాధ్యతారాహిత్యమే. మరణం సంభవించే విధంగా ఉండడం బాధ్యతారాహిత్యమే. ఎవ్వరిని చంపకుండా కొన్నిసార్లు కారు నడిపినంత మాత్రనా, వాడు ఇప్పుడు దోషరహితుడు కాడు కూడాను. అదే మాదిరి దయ్యం పట్టడం కూడా అంతే. మనలను ప్రభావితం చేసేలా మరో శక్తికి అనుమతించడం, ఆ తరువాత జరిగే పరిణామాలకు మనలను బాధ్యులను చేస్తుంది.

అయితే ఒకడు చిన్నప్పటి నుండి దయ్యంచే పీడింపబడుచున్నట్లుయితే, దాని గురించి వాడికి తెలియకపోతే బాధ్యుడా? అవును, కాదు. ఎందుకంటే దేవుడు తన కృపచే సిలువ మీద తన కార్యంచే దానిని దాస్తాడు. వాడికి మంచి చెడుల మధ్య తేడా తెలిసేంత వరకు, ఒక చిన్నవాడు పాప విషయంలో దోషి అయినప్పటికి దేవుడు వాడిని బాధ్యుణ్ణి చేయడు. అలాగే ఏమి జరుగుతుందో వారు గ్రహించడం ఆరంభించేంత వరకు దయ్యం పట్టినవాడు బాధ్యుడు కాదు. చేయదగినదేమిటంటే, సహాయం కొరకు యేసును ఆశ్రయించడమే.

## దయ్యం పట్టిందనుటకు ఋజువులు

### 1. నిర్బంధిత ఆలోచనలు

- ఆత్మాన్యూనతా భావం (పనికిరానివాడనని, మంచివాడిని కాననే భావం (లూకా 8:2)
- వారు చదివే, వినే ఆధ్యాత్మిక సత్యాలను నమ్మలేకపోవుట
- ఆధ్యాత్మిక సత్యాలను విన్నప్పుడు హేళన చేసి, దూషించే ఆలోచనలు

- ఇతరులు తనమీద కోపగించుకుంటున్నారనుకోవడం (వాస్తవానికి ఎవ్వరూ అలా కోపగించుకోకపోయినప్పటికి)
- పీడకలలు (లైంగికపరమైన, భయంకరమైన, కౄరమైన)
- తీవ్రమైన ఆలోచనలు (ఆత్మహత్య, మానభంగం, హత్య, శరీరాన్ని గాయ పరచుకోవం, కోసుకోవడం)

## 2. నిమగ్నత భావాలు:

- అకారణంగా, ఇతరులపట్ల ద్వేషభావాన్ని కలిగిఉండుట
- దయ్యం పట్టిన వాడిని ఎదుర్కొన్నప్పుడు భయాందోళన, అస్థిమితం, వ్యతిరేకత
- కృంగుదల, నిస్పృహ (చాలా తరచుగా, చాలా కాలంపాటు)
- అనవసరం భయాలు, ఆందోళన, భ్రాంతులు (రోమా 8:15, లూకా 9:39)
- అనవసరపు కోపం (మత్తయి 8:28)
- అకారణ దోషభావం, తీవ్రమైన ఆత్మనింద, తన్నుతాను క్షమించుకోకపోవడం

## 3. నిర్బంధిత ప్రవర్తన

- సరైనది చేయాలనే కోరిక ఉంటుంది గాని చేయలేకపోవడం.
- అకస్మాత్తుగా వ్యక్తిత్వం, వైఖరిలో మార్పు (ఒకరిని ఇష్టపడడం, వెంటనే ద్వేషించడం),
- బైబిలు పఠనం, ప్రార్థనపట్ల బలమైన వ్యతిరేకత
- నిర్బంధితంగా అబద్ధం చెప్పడం, ఎందుకు చేశాననుకోవడం (అపొ.కా. 5:3)
- అవసరం ఉన్న లేకపోయినా నిర్బంధంగా దొంగలించడం
- అవసరం ఉన్నా లేకపోయినా నిర్బంధంగా త్రాగడం లేదా మాదకద్రవ్యాలను వాడడం
- నిర్బంధితంగా తినడం (లేదా మానివేయడం)
- నిర్బంధంగా లైంగిక పాపాలు (వికృత కామకలాపాలు) (మత్తయి 15:5 లూకా 8:27)
- ఊరికే నవ్వడం
- నిర్బంధంగా గాయపరచుకోవడం (లేదా ఇతరులను గాయపరచడం) (మత్త 17:15, మార్కు 5:5, లూకా 9:39)
- ఇంతకు ముందు ఎరుగని భాషలో అకస్మాత్తుగా మాట్లాడం –

- యేసు రక్తము, నామం ఉచ్చరించనప్పుడు ప్రతి చర్యను పూనుకోవడం
- నిగ్రహం లేకుండా మాట్లాడడం, హేళన చేయడం
- దూషణ మాటలు, చర్యలు (లూకా 4:33-34)
- నియంత్రించలేని లోభం- నిన్ను లోబరచుకునేంతగా - (అపొ. కా. 5:3)

## 4. చైతన్య స్థితి సమస్యలు

- సమయాన్ని కోల్పోవడం (నీవు చేసింది, ఎలా వెళ్లింది ఎంతసేపు తెలియకపోవడం)
- ఆధ్యాత్మక విషయాలు జరుగుచున్నప్పుడు, ఆపుకోలేని నిద్ర ముంచుకురావడం (బైబిలు అధ్యయనం, ప్రార్థన సమయాల్లో)
- అసాధారణ సామర్థ్యాన్ని కలిగి ఉండడం - (దూర ధ్వనులను వినడం, ఇతరుల మనసులోని మాట చెప్పడం)
- మనస్సులోని మాటలను వినుట (హేళన, భయాంతో కూడిన, నింద, భయపెట్టే, బేరమాడు మాటలను వినడం)
- నీలో నుండి వచ్చే స్వరమే నిన్ను నీవు, ఆమె, అని సంబోధించడం.
- సహజాతీత అనుభవాలు
  (వస్తువులు మాయమవడం, కదలడం, పీడించడం,)


- **అసాధారణమైన వైద్య సమస్యలు:**
- మూర్ఛ రోగము (మార్కు 7:24-30)
- (మత్తయి 17:1 - దయ్యంపట్టడం వలన కలుగొచ్చు లేదా మామూలు రోగం కావచ్చు) సహేతుకం కాని నొప్పి, మందులేసుకున్న తగ్గనిది
- ఆధ్యాత్మిక ఆజ్ఞవలన తగ్గిపోయే శారీరక రుగ్మతలు (మూర్ఛ, ఆస్మా,)) తలనొప్పి, వికారం - యేసు నామలో ఆజ్ఞాపించినప్పుడు వెంటనే ఆగిపోతాయి.
- శారీరక ధర్మాలపై ఆకస్మాత్తుగా జోక్యం చేసికోవడం
  (చెవిలో హోరు, మాట్లాడాలన్న, వినాలన్నా చిరాకు, అకస్మాత్తుగా వణుకుడు పుట్టడం, వినికిడికి లేదా స్పర్శకు అతిగా స్పందించడం)

# III. కారణాలు

దయ్యంపట్టడం అంటే ఏమిటో, లక్షణా లేవో చూశాం కనుక ఇప్పుడు మనకు వ్యతిరేకంగా, మనలో దయ్యాలు పనిచేయుటకు కారణాలేమో చూద్దాం. ఈ ద్వారాలు, శత్రువు లోపలికి దూరేలా గోడలో ఏర్పడిన పగుళ్ల బీటల వంటివి. ఈ ద్వారాలను నీవు కలిగివున్నప్పుడు, నిన్ను పీడించుటకు దయ్యాలు వాడగలవని భావించాలి. ఎలుకలు చెత్తమీద ఎలాగు ఆధారపడి జీవిస్తాయో అలాగే దయ్యాలు కూడాను. ఎలుకలను నివారించాలంటే చెత్తను తొలగించాలి.

దయ్యాలు ప్రవేశించే అతి సామాన్యమైన మార్గం వంశావళి ద్వారా. కుటుంబంలో ఒక వ్యక్తి దయ్యపు ప్రభావానికి లోనవుతాడు. దయ్యాలు అతనికి చెందినవారినందరిని, తన పిల్లలతో సహా తన స్వాధీనంలో ఉంచుకుంటాయి. ఆ విషయం తరతరాలకు దయ్యపు ప్రభావం వ్యాప్తి చెందుతుంది. సాతాను గుప్త క్రియలు, మాదకద్రవ్యాలు, రాక్ మ్యూజిక్, అదృష్టరేఖల పరిశీలన మున్నగున్నవి మరికొన్ని ద్వారాలు. కుటుంబంలో విరుద్ధ పూజా సంస్కృతి మరో ద్వారం. ఇద్దరు వ్యక్తులు లైంగికంగా కలసినప్పుడు వారు ఏకశరీరులవుదురు అని బైబిలు చెబుతుంది. ఆ విధంగా ఒక వ్యక్తి దయ్యపు పీడుతులైతే మరో వ్యక్తి కూడా దయ్యపు బారినపడతాడు. యుక్తవయస్సులో వున్నప్పుడు నిరాదరణకుగురైనప్పుడు ఈ విధమైన ప్రభావానికి గురి అయ్యే అవకాశం ఉంది. దయ్యపు బారినపడిన వారిలో బలమైన ఆత్మబంధం కలిగి ఉంటే దయ్యం పట్టవచ్చు.

**ఇవి ముఖ్యమైన దయ్యాలు ప్రవేశించే దాడిచేసే ద్వారాలు:**



శత్రువు దాడిని జయించాలంటే, దాడులు ఎక్కడి నుండి వస్తున్నాయో గ్రహించడం చాలా ముఖ్యం. దానికి కారణమేమిటో తెలుసుకోవాలి. దాడులను ఎదుర్కోవాలంటే ఈ విషయం చాలా ముఖ్యమైనది. నీ జీవితం ఒక కోట అని అనుకుంటే, ఏం జరుగుతుందో నీవు తేలికగా అర్థం చేసికోగలం.

శత్రువు 1. తెరువబడిన ద్వారం గుండా ప్రవేశించవచ్చును

2. గోడలో బలహీనమైన భాగం గుండా ప్రవేశించవచ్చును.

3. కోట నిర్మించిన స్థలాన్ని ఆక్రమించుకో వచ్చును. లేదా

4. యేసు పట్ల మన అంకితభావాన్ని బట్టి మన మీద దాడిచేయవచ్చును.

ఈ నాలుగు దాడిచేసే మార్గాలను పరిశీలించుదాం.

## ఎ. శారీరక దాడి

గతంలో ఆస్తికి లేదా మనం ఉన్న స్థలానికి జరిగిన దానిని బట్టి మన మీద దాడి జరుగవచ్చును. గతంలో ఆ స్థలం దేనికి వాడబడిందో దానిని బట్టి దాడి జరుగవచ్చును. నీవు నివాసం చేసే గదిలో, ఇంటిలో స్థలంలో కొన్ని సంఘటనలు జరగివుండవచ్చును. అది ఒక ఆందోళనకరమైన క్రియగావొచ్చును. మంత్ర ప్రయోగం కావచ్చును, శాపం కావచ్చును, ఆ స్థలాన్ని అంధకార శక్తులకు సమర్పితం చేయబడవచ్చును. కొన్నిసార్లు కొన్ని గృహాలలోకి లేదా వాడల్లోకి వెళ్ళినప్పుడు మన ఆత్మలో ఏదో రకమైన అలజడి, కీడు జరుగుననే భావన కలుగుతుంది. న్యూయేజ్ వస్తువులను అమ్మే స్టోర్‌లోకి వెళ్లితే నీ ఆత్మలో ఏదో ఆందోళన కలుగవచ్చును. దయ్యపు చేష్టలుగల గృహాల స్థలాలో ఇలాంటి భావన కలుగుతుందని, పీడించే గృహలలో జరిగే సంఘటనలకు ఇది కారణమని మనం వివరించవచ్చును. కొన్ని దేశాలలో, ఖండాలలో అదనపు అంధకారం బంధకం ఉంటుంది దానిని విశ్వాసులు పసిగట్టగలరు. ఈ సందేశం (మన చుట్టు వున్న కీడును బట్టి మనలను హెచ్చరించే దేవుని పరిశుద్ధాత్మ నుండి వస్తుంది. మన విరుగుడేమిటంటే, ప్రార్థించాలి, ఆ స్థలాన్ని స్వంత చేసికొనుటకు శత్రువు చేసే ప్రయత్నానికి ఏదైనా వీలు కలిపిస్తుంటే దానిని వెంటనే వెనక్కి తీసికొని దేవుని బిడ్డలముగా దానిని మన స్వాధీనంలోకి తీసికొని వాడుకునే హక్కును వాడుకోవాలి. యేసు రక్తం క్రింద ఇతర విషయాలు అన్నింటిని పెట్టాలి. దేవునికి ప్రతిష్టించాలి. ప్రభువైన యేసు క్రీస్తుకు చెందినదని అందరు గుర్తెరిగేలా సిలువ గుర్తులను గోడలమీద కనిపించేలా పెట్టాలి.

ప్రార్థించి గృహాన్ని, స్థలాన్ని అభిషేకించాలి. గట్టిగా ప్రార్థిస్తూ నీ సరిహద్దుల గుండా నడవాలి. దేవుని కొరకు నీ స్థలాన్ని అడుగుతూ దయ్యాలకు ఎలాంటి చోటు లేకుండా నిరోధిస్తూ ప్రార్థించాలి. దానిని దేవునికి ప్రతిష్టించి, ఆయన సన్నిధిని ఆహ్వానించాలి. ఆ స్థలం మీద ఎలాంటి హక్కు ఏ దయ్యానికి లేకుండా తిరిగి తీసుకోవాలి. యేసుక్రీస్తు రక్తం క్రిందికి తీసికొని రావాలి. యేసు నామంలో దానిని పగులగొట్టాలి. దాని చుట్టూ దూతల కాపుదల అనుగ్రహించమని దేవుణ్ణి ప్రార్థించాలి. ఇంటిని, విశేషంగా బేస్‌మెంట్‌ను, ఒకవేళ ఉంటే, ప్రతి గదిని నీ వ్రేలును నూనెలో ముంచి ప్రతి తలుపు మీద, గోడల మీద సిలువ గుర్తును వేస్తూ అభిషేకించాలి. స్థలం చుట్టూ తిరుగుతున్నప్పుడు నీవు ప్రార్థించిన విధంగా ప్రార్థించాలి. ఆ ఇంటిలో ఒక స్థలంలో ఏదో వున్నట్లు అనిపిస్తే, అక్కడ ఎప్పుడు వెలుగు ఉండేలా బల్బు పెట్టుము. అన్ని గదులో అలా చేయవచ్చును, దయ్యాలు వెలుగును అసహ్యించుకుంటాయి. యేసును స్తుతించడం కూడా గిట్టదు. వివిధ స్థలములలో 24 గంటలు స్తుతి సంగీతాన్ని వినిపించవచ్చును. అది ఎంతో శ్రావ్యంగా ఉండును – వారు వింటారు!

ఆ స్థలంలో వ్యక్తిగత ఆస్తి నుండి కూడా దాడి జరుగవచ్చును. యూదులు కనాను దేశాన్ని యెహోషువా నాయకత్వంలో స్వాదీనం చేసుకున్నప్పుడు, ఆ దేశానికి సంబంధించిన అన్నిరకాల వస్తువులను, పిల్లలను కూడా నాశనం చేయాలి. అవన్నియు సాతానుకు ప్రతిష్టతమైనవి, అతనికి చెందినవి. వీటిని ఎవరైతే వాడతారో వారు దయ్యాలదాడికి గురయ్యేలా మార్గం సుగమం చేస్తున్నారు. అందుకే ఎఫెసీలో వున్న వారికి పౌలు వారి అన్యమతాలకు చెందిన గ్రంథాలన్నింటిని తగులపెట్టమని చెప్పెను. నేడు ఇతర అన్య ఆరాధనకు చెందిన గ్రంథాలకై చూడాలి. ఒయిజా బోర్డు, ఇతర మంత్రతంత్రాలను కర్ణపిశాచానికి చెందిన సామాగ్రి ఏదైనా ఉందేమోనని గాలించాలి. నీలి చిత్రాలు, మాదక ద్రవ్యాలు, సారాయి సంబంధిత పానీయాలను, దయ్యపు సంగీతాన్ని గమనించి దూరంగా పారవేయాలి.

దేవుడు నిన్ను ఒప్పించునంతగా అలాంటి వాటిని నాశనం చేయాలి. వాటిని నీవు కలిగి వున్నందుకు క్షమాపణ అడుగుము. ఆ స్థలాన్ని, నిన్ను యేసుక్రీస్తుకు ప్రతిష్టించుకొని దయ్యానికి ఎలాంటి అవకాశాన్ని కలిగించకుండా జాగ్రత్తపడుము. ఇంకా ఏమైనా నీకు తెలియనిది నీతో నీలో ఉంటే తెలియజేయమని అడుగుము.

ఏ కారణంచేతనైనా గది లేదా వస్తువు అపవిత్రాత్మ ఆధీనంలో ఉంటే, వ్రేలును నూనెలో ముంచి సిలువ గుర్తును ఆ వస్తుమీద, గది తలుపు, కిటికీ, గోడల మీద వేస్తూ

యేసుకొరకు ఆ గదిని స్వాధీనం చేసికొనుము. క్రైస్తవ సంగీతాన్ని వినిపించడం, గదిలో ఎల్లప్పుడు వెలిగేలా బల్బును పెట్టడం అంధకార శక్తులకు భయం పుట్టిస్తాయి. సిలువ గుర్తు చేసేటప్పుడు ప్రార్థించడం, లేఖనాలను మల్లించడం ముఖ్యమైన విషయం అనుకోండి! క్రైస్తవునిగా ఇతరులను ఆశీర్వదించే గొప్ప శక్తి  నాకుందని నాకు తెలుసు. విశేషంగా నా స్వంత కుటుంబం మరియు ఇతర క్రైస్తవులను. దేవుడు నిన్ను దీవించుగాక, అనేది వుత్తిత్తి మాటకాదు. నీవు ఆశీర్వచనం హృదయ పూర్వకంగా పలికితే దానిలో నిజమైన శక్తి వుంది నేను తరచుగా పలికేమాట అది, ఎంతో ఆధిక్యతగా నేను భావిస్తాను.

దూరం ఆశీర్వచనపు ప్రభావాన్ని తగ్గించదు. ప్రార్థించినప్పుడు లేదా ఆశీర్వదించమని దేవుని అడిగినప్పుడు ప్రజలను స్పర్శించడం ఎంతో శ్రేష్టమైన విషయం అనుకోండి. అయినా దూరంగా ఉన్న వారిని ఉద్దేశించి పలికిన ఆశీర్వచనం కూడా ఫలిస్తుంది. సర్వాంతర్యామియైన దేవునిలో శక్తి వుంది. సాతాను దయ్యాలు ఒక స్థలానికే పరిమితమైన ఈ విషయంలో వారి శక్తి పరిమితమైనది.

దేవుడు మనకిచ్చి వాడమనే వాగ్దానమేదనగా, మనలో వున్నవాడు లోకంలో ఉన్నవానికంటే గొప్పవాడు  (1 యోహాను 4:4)

**గదిని లేదా గృహాన్ని శుద్ధి చేసే ప్రార్థన:**

గట్టిగా ప్రార్థన చేస్తున్నప్పుడు ఆబద్ధపు ఆరాధన వస్తువులన్నింటిని తీసివేసి నాశనం చేయాలి. చేతి వేళ్లను నూనెలో ముంచి గోడల మీద, కిటికీల మీద సిలువ గుర్తులు వేయుట మంచిది. చీకటిగా ఉన్న గదిలో దీపాన్ని వెలిగించుట లేదా గదుల్లో యేసు స్తుతి గీతాల సంగీతాన్ని వినిపించుట కూడా మంచిదే. దయ్యాలు వెలుగును, యేసును స్తుతిస్తూ పాడే పాటలను ఇష్టపడవు.

"పరలోకపు తండ్రి, నీవు భూలోక పరలోకాలకు ప్రభువుడవని నేను గుర్తిస్తున్నాను. నీ సార్వభౌమపు శక్తి ప్రేమతో మేము జీవించుటకు ఈ స్థలాన్ని మాకిచ్చావు. దానికై మేము నీకు కృతజ్ఞతలు చెల్లిస్తున్నాము. నీ నామమహిమ, గౌరవార్థము నేను ఈ స్థలాన్ని ప్రతిష్టిస్తున్నాను. ఈ స్థలము ఆధ్యాత్మక, ఉద్వేకపరంగా శారీరకంగా భద్రతగలిగి మరియు నాకు, నాకుటుంబానికి ఆశీర్వాదకరంగా ఉండేలా చేయమని ప్రార్థిస్తున్నాను. శత్రువు సమస్త దాడుల నుండి నీ సంరక్షణ దయచేయుము. ఈ స్థలముపై తాను శక్తుల ప్రమేయం ఏదైనా ఉంటే దానిని నేను వెనక్కి తీసుకుంటున్నాను. దేవుని బిడ్డగా ఈ స్థలంలో నుండి పారిపొమ్మని ప్రతి అపవిత్రాత్మను అజ్ఞాపిస్తున్నాను. ఇచ్చట జరిగించిన ప్రతిపాపాన్ని, ఆహ్వానించబడిన

ప్రతి ఆత్మను ఈ స్థలంలో జరిగిన సంఘటన ఏదైనా దానిని యేసు రక్తం క్రింద పెడుతున్నాను. మరోసారి ఈ చోటికి రాకుండా మిమ్మును నేను గద్దిస్తున్నాను, దుర్మార్గులారా, ఈ స్థలంలో వున్న వారికి వ్యతిరేకంగా మీరిక మీదట పనిచేయొద్దని హెచ్చరిస్తున్నాను. ప్రియప్రభూ ఈ స్థలాన్ని నీ సన్నిధితో, కేవలం నీ సన్నిధితో, నింపుము. ఆమెన్”

**బి. చారిత్రాత్మక దాడి:**

ఈ దాడి మన లేదా మన పితరుల పాపాల ద్వారా జరుగును సురక్షితమైన కోటను నిర్మిస్తూ ముందు ద్వారాన్ని తెరచి ఉంచినట్టుగా ఉంటుంది.

అవి మన పితరులు లేదా తల్లిదండ్రుల గత క్రియలు కావొచ్చును. ఒక వ్యక్తి దయ్యపు ప్రభావానికి లోనైనప్పుడు ఆ వ్యక్తి సంతానం కూడ దయ్యపు ప్రభావానికిగురయ్యే ప్రమాదం ఉంది. ఒక వ్యక్తి లొంగదీసుకోగలిగితే, ఆ వ్యక్తికి సంబంధించిన వారందరిపై, పిల్లలతో సహా, ఆధిపత్యం కలిగి ఉండాలని దయ్యము కోరుతాడు.

“నన్ను ద్వేషించువారి విషయములో మూడు నాలుగు తరముల వరకు తండ్రుల దోషమును కుమారుల మీదకి రప్పింతును” అని దేవుడు చెబుతున్నాడు (నిర్గమ 20:4-5, ద్వితి 5:8-9, నిర్గమ 34:6-7). వారి తల్లిదండ్రుల పాప ప్రభావం వారి పిల్లల మీద ఉండును (యెహె 18:2). వాస్తవానికి దయ్యాల బారిన పడడానికి ఇది అతి ముఖ్యమైన కారణం. మొదట పుట్టిన కుమారుని విషయంలో ఇది సత్యం ఎందుకంటే, దేవుడు కోరుకునేదే సాతాను కావాలంటాడు (నిర్గమ 34:20).

ఎప్పుడైతే పాపవిధానం తరంతరం ఒకేలాగ ఉంటుందో లేదా తండ్రి చేసిన పాపాన్ని కుమారుడు, ఆ కుమారుని కుమారుడు చేస్తే ఇది తరాల బంధకం అని తరచుగా చూడవచ్చు. దుర్వ్యసనాలు, ద్వేషం, మూఢ నమ్మకాలు, భయాలు, గర్వం, నియంత్రణ, స్వప్రయోజనం కొరకు విధానాలను మార్చుకోవడం, తిరస్కారం, లైంగిక పాపాలు, వికృతాలు అర్థం లేని మత విశ్వాసాలు, కర్ణపిశాచాలు, తిరుగుబాటు మున్నగున్నవి.

నీ తల్లిదండ్రులలో, అత్తమామలలో, తాత ముత్తాతలలో వున్న లక్షణాలు నీలో కనబడితే అది పితురులు దుయ్యపు ప్రభావము క్రింద వున్న ప్రభావమై ఉండవచ్చును. అదే దయ్యం వంశంలో వున్నవారి మీద తన ప్రభావం చూపుతుంది (పిల్లలందరిమీద కాదు.) వంశాన్ని వాడుకొని ఆ రీతిలో ప్రభావాన్ని తరతరాలుగా కొనసాగిస్తాడు దుష్టుడు. నీ కుటుంబంలో ఇతరుల దయ్యం పట్టిన లక్షణాలను కలిగి వున్నారని గమనిస్తే, ఆ

కుటుంబంలోని పితరుల ద్వారా అది సంక్రమించిందనుకోవాలి. అందుకే తండ్రి తల్లిని కొడుతూ ఉండగా చూసిన బాలుడు పెద్దయ్యేక తన భార్యను కొట్టేవానిగా మారుతాడు. లేదా త్రాగుబోతుకు పుట్టిన కుమారుడు త్రాగుబోతుగా మారుతాడు.

జ్యేష్ఠ కుమారుడు మొదటి దాడికి గురవడం తరాల దాడిలో సామాన్యమైన విధానం. జ్యేష్ఠ కుమారని యూదులు దేవునికి ప్రతిష్టిస్తారు. సాతాను వాడినే కావాలని దాడిచేస్తాడు. ఆధ్యాత్మికంగా దాడికి గురయ్యేది కూడ జ్యేష్ఠ కుమారుడే.

గత తరాలలో జరిగిన పాపాలను ఒప్పుకొని పశ్చాత్తాపపడం ద్వారా తరాల బంధాన్ని తెంచవచ్చును. నీ వంశానికంటే క్రీస్తు రక్తమే బలమైనదని అలాంటి దాడిని యేసు రక్తం క్రింద పెట్టుము (రోమా 5:15). నీవు నూతన సృష్టివని, పాతవి గతించినవి సమస్తం నూతనంగా మార్చబడినవని ప్రకటించుము (2 కొరింథి 5:17). శాపాన్ని ఆశీర్వాదంగా మార్చమని దేవుని అడుగుము (ద్వితియో 23:5).

## తరాల బంధకాల నుండి విడుదలైన ప్రార్థన

“ఉన్నతమైన కృపగల తండ్రీ, నా పితరులు, తల్లిదండ్రుల పాపాలను నీ యెదుట ఒప్పుకుంటున్నాను. స్త్రీ పురుషలందరు పాపులే గనుక వారు కూడా పాపం చేశారని నేనెరుగుదును. వారి పాపాల క్షమాపణకై వారు చేయగలిగిన దానిని నేను చేయలేనని నాకు తెలుసు గాని నీకు అవిధేయత చూపి వారు చేసిన దాన్నింతటిని బట్టి విచారిస్తున్నాను. యేసు రక్తంతో దాన్నింతటిని త్రిప్పి వేయమని ప్రార్థిస్తున్నాను. వారి పర్యవసానాలను నాకు నా సంతానానికి విరుద్ధంగా పనిజేయనీయకుము. యేసుక్రీస్తు సమాప్తం చేసిన దానిని బట్టి తనమీదే నా పాపాన్నంతటిని భరించాడుగనుగ. నీ పరిశుద్ధ వాక్యపు ఆధారంగా ఏదైనా ఆమోదాన్ని తెలిపితే దానిని నేను తిరిగి వెనక్కి తీసుకుంటున్నాను. నేను క్రీస్తులో నూతన సృష్టినని ఎరుగుదును. నా తల్లిదండ్రులు పాపంచేత సాతాను శక్తులకు లొంగినట్లైతే ఇదిగో పాతవి గతించెను సమస్తం క్రొత్తవాయెను. దయ్యాలు నా మీదకి వచ్చే అవకాశయేదైనా ఉండే దానిని నేను వెనక్కి తీసికుంటున్నాను. నా పితరుల ద్వారా ఏదైనా దయ్యపు చేష్టలు నాకు సంక్రమిస్తే యేసు నామంలో తెంచి వేస్తున్నాను. క్రీస్తుతో సిలువవేయబడి తిరిగి లేచి పరలోక స్థలాలో కూర్చుని వున్న వానిగా, నామీద పెత్తనం చెలాయించాలని ఏవిధంగానైనా సాతాను పన్నాగాన్ని నేను తిరస్కరిస్తున్నాను. నేను నావాళ్లు నిత్యత్వంలో సంపూర్ణంగా ప్రభువు యేసుక్రీస్తుకే చెందిన వారమని ప్రకటిస్తున్నాను. ఇప్పుడు నేను ప్రతి దురాత్మను, యేసు

శత్రువును ఎప్పటికి వెళ్లాలని ఆజ్ఞాపిస్తున్నాను, పరలోకపు తండ్రీ, నీ పరిశుద్ధాత్మతో నింపుమయ్యా, నీతికి సాధనంగా సజీవంగా నా శరీరాన్ని సమర్పిస్తున్నాను. నా జీవితంలో అన్ని విషయాల్లో నీ నామం మహిమ పరచబడునట్లుగా ఇవన్నియు నేను ప్రభువైన యేసుక్రీస్తు నామంలో, అధికారంతో చేస్తున్నాను. ఆమెన్"

దయ్యాల దాడికి ద్వారాలు తెరచేది పితరులు చేసిన పాపాలే కారణం కావలసిన అవసరం లేదు, మన స్వంత గత పాపాలు కూడా కారణం కావొచ్చును. పేజీ 62-69 ఏఏ పాపాలు దయ్యాలకు మార్గాన్ని ఏర్పాటు చేస్తాయో వాటి పట్టికను ఇచ్చాము. జీవితపు ఆరంభ దినాలులో తరచుగా, బాల్యదశలో జరిగిన విషయాలను అది పేర్కొంటుంది. మనకు విరోధంగా పనిచేయుటకు దయ్యాలకు మార్గాన్ని సుగమం చేసేవి ఇవే. ప్రస్తుతపు పాప క్రియలను గురించి ప్రత్యేకంగా చూద్దాం.

గతంలో న్యూఏజ్, గుప్తజ్ఞాన్, ఒయిజా బోర్డు జ్యోతిష్యము, హస్త సాముద్రికాలు, చేతబడి లాంటి వాటిలో పాల్గొనినచో దయ్యాల దాడికి మార్గం తెరచినట్లే. పుణ్యక్షేత్రాలకు వెళ్లడం, మ్రొక్కుకోవడం, రహస్య సంఘాలలో సభ్యత్వాన్ని కలిగివుండడం, మాన భంగానికి గురికావడం, మాధక ద్రవ్యాలకు అలవాటుపడడం, త్రాగుబోతుగా మారడం, ఒకనిమీద దయ్యపు ప్రభావం ఉండి అతడు నీమీద చేతులుంచి ప్రార్థిస్తే, అతని మీదగాని, అతని కుటుంబం మీద గాని శాపం ఉంటే అది నీ మీదకి రావడం. లైంగికంగా కలవడం అంటే ఏక శరీరలగుట అని దేవుడు స్పష్టంగా చెప్పాడు. అది వేశ్యతో చేసే లైంగిక క్రియ అయినా లేదా ముందుగల లైంగిక సంబంధాలను బట్టి కూడా దయ్యపు చేష్టలకు గురయ్యే అవకాశం వుంది. నీవు ఏ వ్యక్తితో లైంగిక సంబంధాన్ని కలిగివున్నావో ఆ వ్యక్తి దయ్యాలచే పీడింపబడుతుంటే ఆ వ్యక్తి ద్వారా ఆ దయ్యాలు నీమీద కూడా ప్రభావం చూపే అవకాశం ఉంది. అది ఆధ్యాత్మిక ఎయిడ్స్ వ్యాధిలాంటిది. అయితే దీని విరోధకం లేదు, నిరోధుల్లాంటివి పనికిరావు. గతంలో చేసిన లైంగిక సంబంధాలను ఒప్పుకొని యేసు రక్తం క్రిందకి తేవాలి. యేసు నామంలో అలాంటి మార్గాలను మూసివేయాలి. అందుకు భిన్నంగా ఆయన దయకై కృతజ్ఞతలు తెలుపు. నీకేదో కీడు జరిగేలా నీమీద గాని నీ కుటుంబం మీదగాని ఎవరైనా శపించివుండ వచ్చును. నీ సాతాను వెంటనే జవాబిచ్చుటకు ఇష్టపడే ప్రార్థన ఇది. తల్లిదండ్రులు తమ పిల్లలను శపించవచ్చును మా కడుపున పుట్టకుండా వుండే బాగుండునని ద్వేషిస్తారు. పనికిరానివారని, వ్యర్థులని ఈ విధంగా శపిస్తారు. ఆఖరుగా, మనలను మనమే శపించుకోగలము (సామె 6:2). చనిపోతే బాగుండునని, బ్రతికేమి ప్రయోజనమని, ఆత్మనింద చేసుకుంటాము.

శాపాలు ఎంత చిన్నవి అయినా దయ్యాలకు అవి మార్గాన్ని సుగమం చేస్తాయి. ఒకని శపించాడు అంటే ఏదో కీడు జరగాలని కోరుకోవడమే. శాప మనవులు (నిజంగా ప్రార్థనలు) సాతానుకు వినబడి సాధ్యమైనప్పుడువాడి సైన్యం వాటిని నెరవేర్చును. ఒక వ్యక్తికి కీడు చేయాలని చేసే మంత్ర ప్రయోగం కూడా ఈలాటిదే. ఇశ్రాయేలు ప్రజలను శపించమని బిలామును కోరి అతనికి డబ్బుచ్చారు అయితే దేవుడు అందుకు అవినుమతించలేదు (సంఖ్య 22-24 అధ్యా). ఈ శాపాలు ఎప్పుడైతే పనిచేస్తాయో, ఒక తరం నుండి మరో తరానికి కూడా సంక్రమిస్తాయి. ఒకని గురించి చెడుగా మాట్లాడడం అతన్ని శపించినట్లే అని బైబిలు చెబుతుంది (రోమా 12:14).

“నీవు చస్తే బాగుండు..నీవు వ్యర్థదవు, బ్రతికి ప్రయోజనం లేదు నీ పిల్లలు పెద్ద య్యాక నీకు కూడా ఇలాగే జరుగును గాక”, అని నీవు చెప్పే మాటలను బట్టి నిన్ను నీవే శపించుకోగలవు (సామె6:2). మన మాటలు శక్తివంతమైనవి మరియు ప్రాముఖ్యమైనవి. వాటిని తేలికగా తీసుకోవద్దు. దూషణ మాటలను వాడుట కూడా ఈ కోవకే చెందుతాయి. నీవు నరకం పాలవుదువుగాక? అన్నది ఎంతో భయంకరమైన మాట! దయ్యాలు ఇలాంటి మాటలను వినుటకే ఇష్టపడతాయి. ఆ మాట పలికే వానిలో వున్న ద్వేషం, శక్తిని వాడి కీడు జరిగించేందుకు ఎలాంటి అధికారాన్నైనా ఎదురిస్తారు.

బిలాము యూదులను శపించేందుకు ప్రయత్నించాడు (ద్వితి 23:4). మనం ఇతరులను శపించవచ్చును అని బైబిలు చెబుతుంది (కీర్తనలు 109:17). ఆ వ్యక్తికి వ్యతిరేకంగా పనిచేయుటకు దీనిని ఒక సాకుగా తీసికొని దయ్యాలు పనిచేస్తాయి. పాత నిబంధనలోని వ్యక్తులు (అబ్రాహాము, ఇస్సాకు, యాకోబు) వారి సంతానాన్ని ఆశీర్వదించారు, శపించారు (ఆది48:20). కొన్నిసార్లు వారిని శపించారు, ఇస్మాయేలుతో అబ్రహాము, ఏశావుతో ఇస్సాకు చేసినట్లు, లేవీయులు ఆశీర్వచనాలను పలకాలి (ద్వి 10:8, 21:5). పరిస్థితులు అన్నియు చేదుగా మారాయి గనుక నన్ను మధురం అనిగాక మారా (చేదు) అని పిలువమని నయోమి  కోరుకుంది. తండ్రి తన బిడ్డలను తన నోటి మాటలతో ఆశీర్వదించి పంపాలి. దేవుని అశీర్వాదాలు తోడుగా ఉంటాయి. శపించినపుడు అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నావు.

ఒకవేళ ఇలా నీకు జరిగితే, “శపించు వారిని దీవించుడి” అని జ్ఞాపకం చేసికొనుము (మత్తయి 5:44). ఆ వ్యక్తితో ప్రేమతోను, దయతోను వ్యవహరించుము. ఎందుకనగా, కీడుకు బదులు మేలు చేసినప్పుడు, “హేతువు లేని శాపము తగులకపోవును” (సామె

26:2). యేసు నామంలో నీ మీద వున్న శాపాన్ని విడగొట్టుము. గలతీ 3:10, 13 ప్రకారం క్రీస్తు మన కోసము శాపమై మనలను ధర్మశాస్త్రము యొక్క శాపము నుండి విమోచించెను, ఇందును గూర్చి మ్రాను మీద వ్రేలాడిన ప్రతి వాడును శాపగ్రస్తుడు అని వ్రాయబడియున్నది.

దత్తత తీసుకోబడిన పిల్లలు తరచుగా దయ్యాలు దాడికి గురవుతుంటారు. ఎందుకనగా గతంలో వారికి జరిగిన సంఘటనల ద్వారా దయ్యాలకు మార్గం సుగమం చేయబడుతుంది. తిరస్కారానికి, ఆక్రమానికి, మానభంగానికి (తల్లి) గురవ్వడం మున్నగు విషయముల్లో తరచుగా దయ్యాలు పనిచేస్తుంటాయి. క్రొత్త కుటుంబంలో కలిసిపోవుటకు ఇబ్బందిపడే లక్షణాలు వారిలో కనిపించిన వెంటనే వారు దయ్యాలు దాడిక్రింద ఉన్నారని భావించి విడుదలను కోరాలి. గాయపరచే అనుభవం కలిగిన వారు దయ్యాల దాడికి గురయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుంది. కారు ప్రమాదం లేదా మరే ఇతర ప్రమాదానికి గురయ్యినా భయాందోళనకు గురైనా, తిరస్కారం, పుట్టకముందే తల్లిదండ్రులు లేదా తల్లి లేదా తండ్రి ఎవరికైనా గర్భం దాల్చాడం ఇష్టం లేకపోతే పుట్టిన బిడ్డ వారికవసరం లేదనుకుంటే, దయ్యాలు ఆ బిడ్డను తమ వశం చేసుకోగలవు. అలాగే కఠినమైన పురుడు లేదా వారు కోరుకున్న విధంగాకాక ఆడబిడ్డ పుడితే లేదా మగ బిడ్డ పుడితే లేదా ఏదైనా అంగవైకల్యంతో పుట్టినా, అప్పుడు కూడా దయ్యాలు ఆ బిడ్డను కావాలనుకోవచ్చును. తోబుట్టిన వారి తిరస్కారానికి గురయైనా ఈ విధంగా జరుగవచ్చును. బిడ్డ అధికంగా ఏడుస్తూ తల్లిదండ్రులను ఇబ్బంది కలిగించినా లేదా వారి జీవితంపై లేదా వారి వృత్తి పై ప్రభావాన్ని చూపినా తిరస్కారం రావొచ్చును.

నీ బాల్యంలో నీవు తిరస్కారానికి గురైతే నీవు ఇప్పుడు ఏం చేయగలవు ? మొదట తల్లిదండ్రులను వ్యక్తులను స్వచ్ఛందంగా క్షమిస్తున్నానని నిర్ణయించుకొనుము. యేసు నామంలో నీకు విరోధంగా వారు ఏది అనినా లేదా భావించిన వాటన్నింటిని విడగొట్టుము (శాపాలను గూర్చి చేసినట్లే) నిన్ను నింపుటకు, స్వస్థ పరచుటకు దేవుని ప్రేమను ఉచితంగా అంగీకరించుము. నీకు వ్యతిరేకంగా ఏ దయ్యాలైన తిరస్కారాన్ని తీసికొని రాకుండా యేసు నామంలో నిషేదించుము. అప్పటి నుండి ప్రతి ఆలోచనను యేసు కొరకు చెరపట్టుము (2 కొరింథి 10:4-5), గతంలోని తిరస్కారపు ప్రతికూల ఆలోచనలు నిన్ను ప్రభావితం చేయనీయకుము (ఫిలి 4:8). దేవునితో నీకున్న నూతన సంబంధాన్ని స్వంతం చేసుకొనుము (2కొరింథీ 5:17).

**బలాత్కారం**

వరుసగాని వారితో లైంగిక సంభోగం లేదా శారీరక బలాత్కారం(శారీరక లేదా ఉద్వేగపరమైన), ఇంతకు ముందే చూసినట్లు, లైంగిక సంపర్కము దయ్యాలకు మార్గం సుగమం చేస్తుంది ( 1కొరింథి 6:16). దుర్వినియోగపు గాయం దయ్యాలు ప్రవేశించడానికి ద్వారాలను తెరచి, అప్పటి నుండి ఈ బిడ్డ జీవితంలో ఆధిపత్యాన్ని చెలాయిస్తుంది.

**తిరుగుబాటు:**

తరచుగా ఇది "సహజం"గానే చొరబడుతుంది గాని నేరుగా మంత్రతంత్రాలతో కలుసుకునే క్రమంగా, దయ్యాలకు ఆహ్వానం పలికేదిగా ఉంటుంది (1 సమూ 15:23 ఆ విధంగా చెబుతుంది). నిజమైన తిరుగుబాటు తనానికి, ఒకడేమై ఉన్నాడో తెలుసుకునే ప్రయత్నానికి ఎంతో తేడా వుంది. ఇశ్రాయేలీయులలో పెద్ద పిల్లలు తిరుగుబాటు చేస్తే రాళ్లతో కొట్టి చంపేవారు. మామూలు తిరుగుబాటుకు రోగగ్రస్తమై తిరుగుబాటుకు తేడా ఏమిటి?

తన తోటి స్నేహితుల వరకు కర్ఫ్యూను పొడగించమనడం సామాన్య విషయమే గాని ఉద్వేగంలో మార్పు కలిగి ఉండడంత వారి కర్ఫ్యూను పట్టించుకోకుండా రాత్రంతా బయట ఉండడం (వినాశనకరంకాని విధంగా) సాధారణ విషయమేగాని విద్రోహకరంగా మారడం అసాధారణ విషయం. పెద్దవారవుతుండగా ఇంటి విషయాలను పట్టించుకోకుండా ఉండడం అసాధారణ విషయం గాని ఇంటిని పడుకునేందుకు, తినేందుకు మాత్రమే వాడుకోవడం అసాధారణ విషయం. నియమ నిబంధనల పట్ల అసంతృప్తిని వ్యక్తపరచడం సాధారణ విషయమేగాని ఉద్దేశపూర్వకంగా అవిధేయత చూపుతూ అగౌరవంగా మాట్లాడడు అసాధారణ విషయం. అభిరుచులు, స్నేహితులు ఎంపికలో క్రమంగా మార్పురావడం సాధారణ విషయమేగాని అకస్మత్తుగా ముందున్న అభిరుచులును, కార్యక్రమాలను వదులుకోవడం అసామాన్య విషయం. వారు ఎంతగా ఎదుగుతూ ఉంటే అంతగా వారు తల్లిదండ్రులకు ఆధిపత్యం క్రిందినుండి దూరమవడం సాధారణ విషయమేగాని రహస్యంగా ఉండడం, సాకులు చెప్పడం మోసం చేయడం అసాధారణ విషయము.

నీవు విధించిన డ్రెస్ కోడ్‌ను అధికమించవచ్చునుగాని నిన్ను కంగుతినిపించేలా, గాయపరిచేలా వస్త్ర ధారణ చేయడం అసాధారణం. ఆఖరు దినాలలో అసాధారణ తిరుగుబాటు తనం అధికమగును అని బైబిలు చెబుతుంది (2 తిమో 3:1-5). అది నిజంగా నెరవేరుతూనే ఉంది.

ఇలాంటివి నీ బిడ్డలలో గమనించినట్లయితే నిర్ధిష్టంగా, క్రమంగా వారి కొరకు ప్రార్ధించండి. ప్రేమతో ఆదరించండి. సంభాషించుకునేందుకు వీలు కలిగేలా సంబంధాలను పునరుద్ధరించుకోవాలి. సలహాలు సహాయపడగలవు. వారి వైఖరీ మరియు చర్యల మధ్య ఉన్న తేడాను గుర్తించుము. కొన్నిసార్లు మొదట నిన్ను నీవే సరిచేసుకోవాలి. ఆ తరువాత ఎదుటి వ్యక్తికి జ్ఞానము నిమ్మని దేవుని అడుగుము (యాకోబు).

**ఆత్మబంధాలు:**

మన గతం దయ్యాలకు మరో మార్గం కాగలవు. శారీరక కలయిక వలన లైంగిక సంపర్కంలాగే మానసిక కలయిక వలన కూడా అవి ఒకరి నుండి మరొకరికి చేరగలవు. శరీరాలు మరియు ఆత్మలు కూడా బంధింపబడగలవు. ఒకరు మరొకరికి వారి హృదయాన్ని నిచ్చి, నమ్మకం పెట్టుకుంటే బంధం ఏర్పడుతుంది. ఇద్దరు స్నేహితుల మధ్య, తల్లిదండ్రుల మధ్య మరియు బిడ్డల మధ్య, సహచరుల మధ్య బంధాలు మంచివే, అవసరమైన గాని దయ్యంచే పీడింపబడుచున్న వారిలో బంధాన్ని కలిగివుంటే, మరో వ్యక్తిలోకి దయ్యాలు ఈ వ్యక్తి ద్వారా వ్యాపించగలవు. ఆత్మలు ఆ విధంగా బంధింపబడతాయి. నీ గతంలో ఇలాంటి దైవికంగానిది, ఆరోగ్యకరం గాని బంధాలు ఉన్నావాని నీవనుకుంటే, అవి పాపమని ఒప్పుకొని యేసు నామంలో ఆ బంధాన్ని తెంచుకొనుము–

**దైవికంగాని ఆత్మల బంధాలను తెంచుటకు ప్రార్ధన:**

“తండ్రి కుమార పరిశుద్ధాత్మ నామంలో, దైవికంగాని నామధ్య మరియు .......వ్యక్తి మధ్య వున్న ప్రతి ఆత్మ, (ప్రాణము శరీర బంధకాల) తెంచమని దేవుని అడుగుతున్నాను. వారి నిమిత్తం నేను ఏదైనా ఆలోచన చేసిన, ఏదైనా పనిచేసినా దానిని పాపంగా ఎంచుకొనుము ( నీ మనస్సులోకి ఏదైనా నిర్ధిష్టమైనది వస్తే వెంటనే ఒప్పుకొనుము). యేసు నామంలో, నా కుటుంబంలో మరెవరిని బంధింపకుండ నేను నిషేదిస్తున్నాను. తండ్రీ, నన్ను నీ ఆత్మతో సంపూర్ణంగా నింపుము. పరిపూర్ణంగా నింపుము యేసు నామంలో, ఆమెన్.”

**బాల్యంలో ఇచ్చిన అలుసును తెంచుట:**

నీ బాల్యంలో జరిగిన దానిని పాపంగా భావించి ఒప్పుకొని అంగీకరించుము దానిని యేసు రక్తం క్రింద పెట్టుము (1 యోహాను 1:9). అది నీ పాపం కాకపోయినా, జరిగిన దానిని పాపమనే పిలువాలి మరియు నీ మీద దానికున్న శక్తిని యేసు రక్తంచే తెంచాలి. ఈ

విషయంలో ఎవరైనా దానికి బాధ్యులైతే వారిని క్షమించుము. దయ్యాలు వాడుటకు ప్రయత్నించే ఏదైనా మార్గాం ఉండే యేసు నామంలో దానిని వెనక్కి తీసికొనుము. ఆత్మచే నింపమని అడుగుము, మరియు వీటి నుండి స్వస్థ పరచుమని అడుగుము – యేసులో నీవు నూతన సృష్టివని, పాతవన్నియు గతించెనని ప్రకటించుము (2 కొరింథీ 5:17).

యేసు రక్తం క్రింద పెడుతూ (1 యోహాను 1:9). నీ బిడ్డలలో, పాపాన్ని, విశేషంగా నీ పాత్రను ఒప్పుకొనుము, ఇందులో నిమగ్నులైన వారిని క్షమించుము (ఇతరులు లేదా నీవు). యేసు నామంలో, దయ్యాలు వాడుటకు గల మార్గాలను తిరిగి వెనక్కి తీసికొనుము. వీటి వలన కలిగిన దుష్ప ప్రభావాలను బాగు చేయుమని, ఆత్మచేత నింపుమని అడుగుము వాటిని గురించి క్రమంగా, నిర్దిష్టంగా ప్రార్థించుము. 2 కొరింథీ 5:17. ప్రకారం, క్రీస్తునందున్న వారు నూతన సృష్టి వాని పాతవి గతించెనని, సమస్తం క్రొత్తవామెనని ప్రకటింపుము – వారు విశ్వాసులు కాకపోతే వారి రక్షణకై ప్రార్థించుము – ఈ విషయములో మన కొరకైన దేవుని వాగ్దానం ఇది.

“కాగా యెవడైనను క్రీస్తునందున్న యెడల వాడు నూతన సృష్టి; పాతవి గతించెను ఇదిగో క్రొత్త వాయెను”

### సి. సంబంధపరమైన దాడి:

యేసుతో మనకున్న సమర్పణను బట్టి మనమీద దాడి జరుగుతుంది. కోట మీద దాడి జరుగుతుంది ఎందుకంటే అది అక్కడ ఉన్నందున మరియు అది అక్కడ ఉండకూడదనే వారిని అది భయపెడుతున్నందున. మనం ఏమి చేయాల్సిన అవసరం లేదు – యేసుతో మనకున్న సమ్మతి చాలు మన మీద దాడి చేయుటకు. దేవుని రాజ్యాన్ని ఎలాగైనా వ్యతిరేకించుటే వాడి పని. యేసు మీద సాతానుడు నేరుగా దాడి చేయజాలడు, దేవుని బిడ్డల మీదే వాడి ద్వేషాన్ని, కోపాన్ని తీర్చుకుంటాడు, అందుకే యూదులు కొన్ని యుగాలుగా హింసను, అనుభవించారు. మనం సాతాను సైన్యంలో ఉన్నప్పుడు లేదా మనం తటస్థంగా, దేవుని కొరకు ప్రభావ హీనులంగా ఉన్నప్పుడు, మన మీద దయ్యాలు సమయాన్ని, శక్తిని వృధా చేసుకోవలసిన అవసరం లేదు. అయితే ఎప్పుడైతే మనం యేసును సేవించుటకు ఆయన రాజ్యాన్ని స్థాపించుటకు సమర్పించుకున్నామో మనలను నాశనం చేయడానికి ఆధ్యాత్మిక శత్రువులతో బయలుదేరుతాడు. కొన్నిసార్లు ఈ దాడులు నేరుగా జరుగుతాయి.

మరికొన్నిసార్లు పరోక్షంగా జరుగుతాయి. మన వివాహం, ఆర్థిక పరిస్థితి, బిడ్డలు లేదా ఆరోగ్యం మీద దాడి జరిపి, మనలను నిష్పృహకు గురి చేయవచ్చును మరియు క్రీస్తు కొరకు మనం చేయకుండా మానివేసేలా చేయవచ్చును. ఇతరుల నుండి వచ్చే వ్యతిరేకంగా కూడా ఈ దాడులు జరుగువచ్చును. నీ జీవితం కష్టతరమయ్యేలా పనిచేసే వ్యక్తి ఉండవచ్చును. అందుకే సాతాను యోబు మీద దాడి చేశాడు. ఎందుకనగా తన విశ్వాసజీవితంలో ఎంతో ప్రభావవంతునిగా యోబు ఉండెను. సాతాను ఆ విధంగా ఉండకుండ ఆపాలనుకున్నాడు. పౌలు శరీరంలో ముల్లు, కూడా ఆ కోవకే చెందిందనిపిస్తుంది (2 కొరింథీ 12).

పతనమైన లోకంలో ఏ సమస్య సాధారణమైనదో ఏది శత్రువు దాడి వలన కలిగిందో ఎలా చెప్పగలం? అది ఎంతో కాలంపాటు పోరాడాల్సిన పరిస్థితి ఎదురైతే, దాని మీద విజయం పొందడం కష్టమనిపిస్తే, దానికి లోతైనా కారణాన్ని వెదకాల్సి వస్తే, లేదా అకస్మాత్తుగా వచ్చినదై నిన్ను భయభ్రాంతులకు గురిచేసేదైతే అనుకోకుండా వచ్చిన పడిన పెద్ద ఉపద్రవమైతే ఆధ్యాత్మిక కారణాన్ని కూడా పరిగణలోకి తీసికోవాలి.

యోబు చేసినట్లే (యోబు 1:45, 10–11), నీ చుట్టూ నీ ఆస్తిపాస్తులు, కుటుంబం చుట్టూ కంచె వేయమని ప్రార్థించుము. మార్గ దర్శకత్వం కోసం దేవుని వాక్యాన్ని పఠించుము. దేవుడు గర్విష్టులను వ్యతిరేకించి దీనులకు కృప ననుగ్రహించుము. దీనుడవుకమ్ము, దేవునికి లోబడుము. అపవాదిని ఎదిరించుము అప్పుడు వాడు నీ నుండి పారిపోవును దేవుని దగ్గరకు రమ్ము అప్పుడు దేవుడు నీ దగ్గకు వస్తాడు (యాకోబు 4:6–8). దేవుడు వారికి సమస్తం సమకూడి మేలురకంగా జరుగించును (రోమా 8:28). సాధారణంగా మనుష్యులకు కలుగు శోధన తప్ప మరి ఏదియు మీకు సంభవింపలేదు. దేవుడు నమ్మదగినవాడు, మీరు సంహింపగలిగినంతకంటె ఎక్కువ ఆయన మిమ్మును శోధింపనీయుడు అంతేగాక, సహింపగలుగుటకు ఆయన శోధనతో కూడ తప్పించుకొను మార్గము కలుగజేయును (1కొరింథీ 10:13).

**డి. ఆధ్యాత్మిక దాడి:**

మనలను ఓడించే పాపాలలో మనం పోరాడుతూ ఉండే మన పోరాటాలకు ఇదే పెద్దకారణము మన రక్షణ క్రియలో బీటలను, పెచ్చులను కలిగి వుండడం లాంటిది. అవి దాడికి, ఆహ్వానాలు పలికేవి.

బిడ్డలకు, స్వార్థం, గర్వం, తిరుగుబాటు, కోపం, క్షమించలేకపోవడంలాంటి పాపాలు విశేషంగా నాశనాన్ని తెస్తాయి. తిరుగుబాటు (1 సమూ 15:23), అనైతికత, పదార్థాల దుర్వినియోగం, గర్వం, ఆత్మ తిరస్కారం లాంటి పాపాలకు యువత ఎక్కువగా లోనవుతూ ఉంటుంది. పెద్దవారిలో, గర్వం, లాభం, కోపం, కామంలాంటివి దయ్యపుదాడులకు మార్గాలు కావొచ్చును. పేజీలో 60–63లో ఏఏ పాపాల వలన దయ్యాల దాడికి మార్గాలు తెరచుకుంటాయో ఇవ్వబడినవి. మానవ పాపాల మీదే దయ్యాలు సామ్రాజ్యాన్ని నిర్మించుకుంటాయి. గనుక జాగ్రత్త! దయ్యాలు ఎల్లుకల్లాగ చెత్తనే ఇష్టపడతాయి. ఎలుకలను పారద్రోలాలంటే చెత్తను పారద్రోలాలి, మనకు అది పాపం.

నీవు దానిని నుండి దూరమగుటకు ఏదైనా పాపం నీ జీవితంలో ఉంటే చూపించమని దేవుని అడుగుము. కీర్తనలు 139:23–24– దేవా, నన్ను పరిశోధించి నా హృదయమును తెలిసికొనుము. నన్ను పరీక్షించి నా ఆలోచనలను తెలిసికొనుము. నీకాసకరమైన మార్గము నాయందున్నదేమో చూడుము. నిత్య మార్గమున నన్ను నడిపింపుము.

పాపం ఒప్పుకోవాలి (1 యోహాను 1:9) అనగా దేవుడు పాపాన్ని ఎలాగు చూస్తున్నాడో అలాగు చూడడం. ఆలోచనలు, క్రియలు, ప్రేరణలు చేయవలసినవి చేయకపోవడం అందులో ఉన్నవి. పాపం నుండి విజయాన్ని కోరే విధానం ఉపవాసం సాత్వికతను ఉపవాసముండడం ఒక మార్గం (కీర్తనలు 109:11 ద్వితి 8:2–3, 11–14, యెషయా 58:3) ఉపవాసం మీద మరింత సమాచారం కొరకు 89–90 పేజీలను చూడుము.

దేవుడు విజయాన్ని వాగ్దానం చేశాడని జ్ఞాపకముంచుకొనుము!

"....ఆయన యందు మిమ్మును ఎల్లప్పుడు విజయోత్సవముతో ఊరేగించుచున్న దేవునికి స్తోత్రము" (2 కొరింథీ 2:14)

"యేసు దేవుని కుమారుడని నమ్మువాడు తప్ప లోకమును జయించువాడు మరి ఎవడు?" (1 యోహాను 5:5).

కాబట్టి, పాపాన్ని నిర్వచించుదాం! యేసు ఏమి చేయగలడో, ఏమి ఆలోచించగలడో, ఏమి భావించగలడో దానికి విరుద్ధంగా మనం చేసే ఆలోచన, క్రియ, పనియే పాపం. మంచిదని ఎరిగి దానిని చేయకపోవడం కూడా పాపమే మంచిదని చేసినా అది స్వార్ధ ప్రయోజనాల నిమిత్తం చేస్తే అది కూడా పాపమే. పాపం అనేది క్రియ కంటే ఉద్దేశం ముఖ్యం. కారణం చేత గాని, ప్రభావం చేతగాని విశేషంగా దయ్యం పట్టడానికి సంబంధించిన కొన్ని పాప ప్రాంతాలను నిర్ధిష్టంగా చూద్దాం.

**కోపం ఆధారిత పాపాలు**

కోపాన్ని ఒప్పుకోకపోవడమే దయ్యం పట్టడానికి ముఖ్యకారణం. కోపంలో క్షమించలేకపోవడం, అసూయ, ద్వేషం, ఈర్ష్య, కబుర్లు, విమర్శ మున్నగున్నవి ఉంటాయి. ఇవి అపవాదికి చోటిస్తాయి అవి పౌలు చెబుతున్నాడు (ఎఫెసీ 4:26-27). కొరింథీయులకు ఇలా చెబుతున్నాడు - మీరు ఒకరినొకరు క్షమించలేకపోతే అపవాదికి చోటిస్తారు అని (2 కొరింథీ 2:10-11). ఇతరులను క్షమించని వారిని పశ్చాత్తపానికి తెచ్చుటకు బాధించు

దయ్యాలకు అప్పగింపబడతారని యేసు తానే చెప్పెను (మత్తయి 18:34). ఈ కోపం, ఇతరుల మీద, తల్లిదండ్రుల మీద, లేదా తన మీద దేవుని మీద కోపపడడం కూడా ఇమిడి వుంది. కోపాన్నంతటిని నిజంగా ఒప్పుకునే యేసు రక్తం క్రింద పెట్టే దాక దయ్యాలు ఈ ద్వారాన్ని వాడకుండా ఆపలేము వారి విడుదలకై ప్రజలకు సలహాలిచ్చి ప్రార్థించేటప్పుడు సహజంగా ఈ విషయాలు బయటికి వస్తాయి. అంత తేలికగా దీనిని తీసుకోవద్దు.

ఇతరులను క్షమించుటకు ప్రార్థించుము. “నేను క్షమించబడేలా నీవు చనిపోయినందుకు యేసు నీకు వందనాలు. నన్ను క్షమించనందుకు నీకు వందనాలు నన్ను గాయపరచిన వారిని ఇష్ట పూర్వకంగా క్షమిస్తాను (వారి పేర్లు పేర్కొనుము). తిరిగి వారికి గాయపరచుటకు నేనేదైనా ఆలోచించిన లేదా చేసిన క్షమించుము. స్వస్థపరచుటకు ఆ నొప్పిని నీకు అప్పగిస్తున్నాను. నాకు వారు చేసిన గాయానికి వారిని తగిన శాస్తి జరగాలని నా హక్కుగా దానిని నేననుకుంటే దానిని యేసు నామంతో వెనక్కి తీసుకుంటున్నాను. యేసు నామంలో నేను ప్రార్థిస్తున్నాను, ఆమెన్!”

**విగ్రహారాధన మీద ఆధారపడిన పాపాలు**

దేవుని కంటే ముందు ఎవరినైనా లేదా దేనినైనా నిర్ధిష్టంగా పెడితే అది పాపం, అది దయ్యాలకు ప్రవేశాన్ని కలిగిస్తుంది. దేవుని ముందు దేనిని పెట్టిన అది విగ్రహారాదన, అది దేవునిచే నిషేధించబడింది (నిర్గమ 20:3, 4, 23, 23:24). ఈ పాపాలేననగా, లోభం,

అసూయ, ఈర్ష్య, భౌతిక ఆపేక్ష లేదా దేవునికంటే దేనినైన (ఉద్వేగం, ఆస్తిపాస్తులు మున్నగున్నవి) లేదా ఎవరినైనా (భార్య లేదా భర్తను, బిడ్డలను, తల్లిదండ్రులను,) స్వార్థానికి ఎక్కువగా ప్రాధాన్యతనివ్వటం. దేవునికిగాక మరి దేనికిచ్చిన ఆరాధనను దయ్యాలు స్వీకరిస్తాయి (జెకర్యా 10:2, 1 కొరింథీ10:19–21). అననీయా సప్పీరాలు ఈ పాప దోషాన్ని భరించారు. (అపో. 5:3). ఆధ్యాత్మిక వ్యభిచారము దేవునికి హేయమైనది (యిర్మీయా 3:8, 10, యెహెజ్కేలు 16:23–43, 23:24–30, ప్రకటన 17:1–5). ఇది మనస్సులో ఆరంభమగును (న్యాయాధి 2:10–13, యెహె14:7).

**అనైతిక ఆధారిత పాపాలు**

"క్రీస్తు మరియు విశ్వాసుల గొప్ప ఐక్యతను చూపించుటకు దేవుడు లైంగిక కలయికను సృష్టించాడు (ఎఫెసీ 5). కాబట్టి, ఈ మాదిరిని నాశనం చేయుటకు సాతాను ఎంతో ప్రయత్నిస్తాడు. వివాహేతర లైంగిక సంబంధం పాపం (ఎఫెసీ 5:3, 5–6), అలాంటి ఆలోచనలను కలిగి వున్నా పాపమే (మత్తయి 5:27–30).

ఇతర పాపాలలో లేని విషయం లైంగిక పాపంలో కలదు. నీవు ఎవరితో లైంగిక సంబంధాన్ని కలిగివున్నావో ఆ వ్యక్తి దయ్యపు బారినపడివుంటే, ఆ దయ్యము ఆ వ్యక్తి ద్వారా నిన్ను చేరును. వేశ్యతో లైంగిక కామకలాపాలు విషయాల్లో కూడా ఇది నిజం (1 కొరింథీ 6:16). లైంగిక సంపర్కం ప్రత్యేక కలయిక, ఆధ్యాత్మిక ఐక్యత, ఇద్దరు వ్యక్తుల మధ్య పూర్తిగా పంచుకోవడం తరచుగా ఒకరినుండి ఇంకోకరికి చేరుటకు దయ్యాలు వీటిని ద్వారాలుగా ఎంచుకుంటాయి. ఇది ఆధ్యాత్మిక ఎయిడ్స్ రోగం లాంటిది. ఇది ఎంతో త్వరగా ఇతరులకు అంటుకుంటుంది., పర్యవసనాలు కూడా భయంకరంగా ఉంటాయి.

గతంలో చేసిన లైంగిక పాపలన్నింటిని ఒప్పుకొని యేసురక్తం క్రిందపెట్టడం ప్రతి విశ్వాసికి అవసరం, ఆ చర్యలద్వారా సాతాను శక్తులకు ఇచ్చిన ప్రవేశాన్ని తిరిగి తీసుకోవాలి. నిన్ను ఆధ్యాత్మికంగా స్వస్థపరచి, శుద్ధి చేయమని దేవుని అడగాలి. మంచి ఆధ్యాత్మిక జీవన శైలి (ప్రతి ఉదయం దేవునిలో సంబంధాన్ని కలిగి ఉండడం, బైబిలు పఠనం మున్నగునవి) తప్పని సరి అనుకొనుము.

వ్యక్తి మొదట శోధింపబడునప్పుడు, వారి మనస్సులోకి ఆలోచనరాగానే, ఆ ఆలోచనమీద వారు జయాన్ని పొందాలి, అది నిలబడి ఉండి, ఎదిగేలా తరుణం ఇవ్వొద్దు. లేఖనాలను వక్కానించడం ద్వారానే జయం పొందగలం. యేసు సాతానుపై లేఖనాలను వక్కానించడం ద్వారానే విజయాన్ని పొందెను. అదే మన ఆత్మఖడ్గము. నీవు వాడుకునే కొన్ని లేఖన భాగాలు, 2 కొరింథీ 5:17, కీర్తనలు 51:10–12, రోమా 12:1, యాకోబు

4:6-8, 1 యోహాను 4:4. ఫిలిప్పీ 4:19, మత్తయి 16:23, కీర్తనలు 139:23-24, 2 కొరింథీ 5:17, 2 కొరింథీ 12:9-10, 1 పేతురు 5:8-9, యోబు 31:1, మత్తయి 5:27-28. ఈ వచనాలు విజయాన్నిచ్చే నీ ఖడ్గము. నిన్ను కనిపెట్టి నీతో ఉండే బాధ్యతగల భాగస్వామిని ఎంచుకొనుము.

## లైంగిక పాపాల నుండి క్షమాపణకై ప్రార్థన

"తండ్రీ, నేను నీకు అవిధేయుడనై, లైంగిక పాపాలను చేశానని ఒప్పుకుంటున్నాను. దయచేసి నా (నీ ప్రతిపాపాన్ని ఒప్పుకొనుము) పాపాన్ని క్షమించుము. ఈ పాపాల ద్వారా నేను దయ్యాలకు ప్రవేశాన్ని కలిగిస్తే, వాటిని నేను వెనక్కి తీసుకుంటున్నాను. వాటిని యేసుక్రీస్తు ప్రభువు రక్తం క్రిందకి తెస్తున్నాను. యేసు నామంలో ఈ దయ్యాలు నా మీద నా కుటుంబం మీద ఎలాంటి ప్రభావాన్ని కలిగించకుండా నిషేధిస్తున్నాను. ఈ జ్ఞాపకాలనుండి నన్ను శుద్ధి చేయుము. మళ్లీ ఈ పాపాల జోలికి పోకుండా నాకు సహాయపడుము, నీ పరిశుద్ధాత్మలో నన్ను నింపుము, నీ మహిమార్థమై నన్ను వాడుకొనుము. యేసు నామంలో, ఆమెన్!"

## ఆత్మన్యూనతా ఆధారిత పాపాలు

"వ్యక్తిత్వ వికాసం"అనే సాకుతో నేడు తన్నుతాను అధికం చేసుకునే ఎక్కువ దృష్టిని నిలుపుతున్నారు. దేవుడు మనలను ఎలా చేశాడో ఆ విధంగా మనలను మనం అంగీకరించాలన్నది సత్యం (కీర్తనలు 139). మనం ఇతరులను అంగీకరించినట్లే మనలను మనం అంగీకరించాలి (లూకా 10:27). మన బలాలను, బలహీనతలను, దేన్ని ఎక్కువగా నొక్కి చెప్పకుండా అంగీకరించాలి. మన బలాన్ని గురించి అధికంగా చెప్పుకోవడం గర్వం, అది పాపము, సాతాను పతనానికి కారణమైంది అదే. సాధ్యమైనంత వరకు దానిని వాడాలనే నేడు ప్రయత్నిస్తున్నారు. మరో విపరీతం, మన బలహీనతను గూర్చి అధికంగా చెప్పుకోవడం, అయిష్టత లేదా మనలను మనం దేవుడు చేసినట్లుగా అంగీకరించకపోవడంం ఆత్మ ప్రేమ, ఆత్మ ద్వేషం రెండు గర్వం నుండే వస్తాయి. రెండూ అహం మీదే దృష్టిని నిలపుతాయి, స్వార్థమే పరమావధిగా భావిస్తాయి. ఒకదానిలో ఇతరుల కంటే మెరుగైనా వారమని భావిస్తాము. మరో దానిలో మనకు మనమే దౌర్భగ్యులమని ఎంచుకుంటాము. ఈ రెండుకూడా దయ్యాలు పట్టడానికి బీటలు, ఒప్పుకోదగిన పాపాలు.

ఆత్మన్యూనత భావంతో వున్న వ్యక్తికి మంచి ఉదాహరణ సౌలు రాజు. ఇతరులకంటే తక్కువ వాడనని, అభద్రత భావంతో సతమతమైన వ్యక్తి సౌలు (1 సమూ 10:22). అపవిత్రాత్మచే పీడింపబడుట వీలు కలిగించింది ఇదే (1 సమూ 16:14, 23). ఇతరులను క్షమించినట్లే నిన్ను నీవు క్షమించుకోవడం కూడా ముఖ్యమే. మనం ఓడిపోయామని, అనుర్వులమని మన గత పాపాలను జ్ఞాపకంలోనికి తీసికొని తెచ్చుటకు సాతాను ప్రయత్నిస్తాడు. ఈ పన్నాగం పనిచేయనీయకుము! మరెప్పుడైనా అపవాది నీ గతాన్ని గురించి జ్ఞాపకం చేస్తే, వాడి భవిష్యత్‌ను జ్ఞాపకం చేయుము.

## బీటలను మూసివేయాలి

పాపానికి ఒకే ఒక ఔషధం యేసు రక్తము. నీ జీవితంలో ఏ పాపాన్నైనా గుర్తిస్తే, దానిని తప్పక ఒప్పుకోవాలి (దానిని పాపం అని అంగీకరించుము 1 యోహా 1:9) పాపం చేత దయ్యాల పీడనం నుండి విడుదలకు మరే ఇతర మార్గం లేదు. దయ్యాలు ఎలుకల్లాగ చెత్త మీద ఆధారపడి జీవిస్తాడు. చెత్తను తొలగిస్తే ఎలుకలు మటుమాయమవుతాయి.

## పాప క్షమాపణ మరియు విడుదలకై ప్రార్థన

"ప్రియ పరలోకపు తండ్రీ, ప్రభువైన యేసుక్రీస్తును ధరించినవారై, శరీరేచ్ఛలను నెరవేర్చుటకు శరీరము విషయమూ ఆలోచన చేసికొనకుడి (రోమా 13:14) అని చెప్పబడింది. పాప క్రియల తలంపులకు స్థానం ఇచ్చానని నేను అంగీకరిస్తున్నాను. నేను చేయవలసిన క్రియలను చేయక పాపం చేశానని అలాగే స్వార్థాపేక్షతో మంచి క్రియలను చేసి పాపం చేశానని నేనెరుగుదును. క్రీస్తులో నా పాపాలు క్షమించబడినవని నేనెరుగుదును గాని నేను నీ పరిశుద్ధాత్మను, ధర్మశాస్త్రాన్ని అతిక్రమించాను. మరియు నాకు వ్యతిరేకంగా పనిచేయుటకు శత్రువుకు అవకాశమిచ్చాను (ఎఫెసీ 4:27, యాకోబు 4:1, 1 పేతురు 5:8). ఈ పాపాలన్నింటిని అంగీకరిస్తూ నీ సన్నిధి యెదుటకు వస్తున్నాను, పాపబంధకాల నుండి నేను విడుదల పొందునట్లు (గలతీ 5:1) నన్ను పవిత్రపరచమని అడుగుచున్నాను (యోహాను 1:9). పరిశుద్ధాత్మను ఏవిధంగా దు:ఖపెట్టానో నా మనస్సుకు బయలుపరచుమని నిన్ను అడుగుచున్నాను ( నీ మనస్సులోకి వచ్చిన పాపాన్ని ఒక్కొక్కటిగా ఒప్పుకొనుము). నా పాపం ద్వారా అపవిత్రాత్మలు ప్రవేశాన్ని నేను యేసు నామంలో వెనక్కి తీసుకుంటున్నాను. నీ ఆత్మతో నన్ను నింపి నీ మహిమార్థయై వాడుకొనుము. ఇవన్నియు అద్భుతకరుడైన యేసుక్రీస్తు ప్రభువుని, రక్షకుని నామంలో అడుగుచున్నాను. ఆమెన్"

**సామాన్య పాపాల పట్టిక :**

సాతాను మరియు అతని దయ్యాలను నిన్ను పట్టి పీడించేలా మార్గం ఏర్పాటు చేసే పాపాలకు ఉదాహరణలను ఈ క్రింద ఇస్తున్నాను. వీటిని నీవు చేస్తున్నట్లయితే వాటిని ఒప్పుకొని వాటి ద్వారా నీవు సాతానుకు ఏదైనా మార్గం తెరచినట్లయితే ఒప్పుకోవాలి. నీవు వాటిని ఇప్పుడు చేయకుండా మానివేస్తే, అదీ కూడా ఒప్పుకొని విడిచిపెట్టాలి. నీ రక్త సంబంధులు వాటిని చేస్తున్నా లేదా చేసిన సాతాను దానిని వాడుకుని నీ సంబంధుల ద్వారా నీమీద దాడి చేయకుండా దేవుని నడిపింపును కోరుము. ఇది పూర్తి పట్టిక కాదు గాని నీకు ఒక అవగాహనన్నిస్తుంది.

ఎప్పుడైతే వీటిని ఒప్పుకొని విడిచిపెడతావో, ఈ పాపాల ద్వారా సాతాను తన కొరకు మార్గాలని తెరచి వాడుకుంటే దేవుని కొరకు తిరిగి వెనక్కి తీసుకొనుము. ఈ ప్రాంతాలలో దేవుని పరిశుద్ధ ఆత్మను నింపమని ఆహ్వానించి అడుగుము. పరిశుద్ధాత్మచే నింపబడకపోతే మరింత బలమైన రూపంలో సాతాను పున ప్రవేశం చేస్తాడు (మత్తయి 12:43-45, లూకా 11:24-28). ఒకవేళ ఒక నిర్ధిష్టమైన పరిశుద్ధాత్మ ఫలం నీకవసరం ఉండే, నీవు ఒప్పుకున్నదానిని సరిపోయేంత, దానిని నీలో పరిశుద్ధాత్మకై పుట్టించమని దేవుని అడుగుము (గలతీ 5:22-23), నీవు ప్రార్థించినప్పుడు నిర్ధిష్టంగా ఉండుము.

**లైంగిక పాపాలు**

జారత్వము, వ్యభిచారము, నీలి చిత్రాలు, జంతుసంభోగము, వరుస కాని వారితో సంభోగము, కామం, హస్త ప్రయోగం, స్వలింగ సంపర్కము, మానభంగం, సిగ్గు విడిచి తిరగడం

**మందులు**

చట్ట వ్యతిరేకమైన (పేరు పేర్కొనుము) చట్ట బద్దమైన (పేరును పేర్కొనుము) సారాయి, నికోటిన్

**విగ్రహారాధన**

తూర్పు మతాలు (పేర్కొనుము) ధ్యానం - జపం, మంత్రోచ్చారణ

అన్యమతాచారాలు (పేర్కొనుము) కాథోలిక్ మతము

పరిశుద్ధక్రమము (పేర్కొనుము) ప్రజలు (పేర్కొనుము)

**అన్య మతాచారాలు**

జ్యోతిష్యశాస్త్రము, భవిష్యత్ జోష్యం, ఓయిజా బోర్డ్, హిప్నాటిజం, మంత్రప్రయోగం మనో నియంత్రణ , మానసిక స్వస్థత, ఇతరమైనవి (పేర్కొనుము)

**భయం**

చింత, ఆందోళన, కృంగుదల, నిరాశ

**అపనమ్మకం**

సందేహము, నమ్మకం లేకపోవడం

**కోపం**

దేవుని వైపు, తన వైపు, తల్లిదండ్రులవైపు, ఇతరులవైపు, పగతీర్చుకోవాలనే ఆరాటం

క్షమించలేకపోవడం, అసూయ, ఆశించడం, ఈర్ష్య, తిరుగుబాటు (అధికారానికి విరుద్ధంగా)

**అబద్ధాలు**

సాతాను అబద్ధాలను నమ్మడం, యధార్థత లేకపోవడం

మోసపూరిత తత్త్వం,

**దొంగలించుట**

దొంగిలుట, జూదం

**శపించుట**

శపించుట, దేషదూషణ, అపనింద, కబుర్లాడడం,

**భయంకరమైన చర్యలు**

ఆత్మహత్య ప్రయత్నం, గర్భస్రావం, మానభంగం, పోట్లాడడం

**లేఖన విరుద్ధమైన వరాలు**

భాషలు (కోరడం, చేతులుంచడం), దర్శనాలు, స్వస్థత

(అందరిని స్వస్థపరచే సామర్థ్యాన్ని కోరడం)

**ఇతరత్ర**

సాతానిజం, సాతానుతో బేరసారాలు ఆడడం, సాతాను ఆరాధన

**సంగీతం**

అన్యమతారాధికులు, సాతాను సంగీతం

**శాపాలు వ్యర్థమైన మాటలు**

నీవు దోషిగా భావించే వేవైనా (పేర్కొనుము)

ఈ పట్టికను చదువుచుండగా నీ మనస్సుల్లోకి వచ్చినదేదైనా

# తాంత్రిక మరియు నవయుగం (న్యూయేజ్)

అమేజాన్‌నది గట్టుపై పెద్దవైన, రంగురంగుల సాలే పురుగులు జీవిస్తాయి. అవి విప్పిపరచుకున్నప్పుడు అందమైన పుష్పం విచ్చుకున్నట్లుగా ఉంటాయి. తేనేటీగలు, కీటకాలు, పుప్పొడికై వాటిమీద వ్రాలినప్పుడు, సాలెపురుగులు విషాన్ని కక్కి వాటిని చంపివేస్తాయి. నేడు తాంత్రిక మరియు నవయుగంతో సాతానుడు అలాగే చేస్తున్నాడు.

## సాధారణంగా తాంత్రికత

దేవుని ప్రజలు ఎలాంటి తాంత్రిక విషయాలను ఆచరించకూడదని బైబిలులో అనేక వచనాలు స్పష్టంగా నిషేధిస్తున్నాయి. ఈ తాంత్రిక చర్యల వెనుక ఎప్పుడు దయ్యాలే ఉంటాయి (అపొ. కా. 8:9–24, 16:16–18) శరీర పాపాలు సాతాను శక్తులకు ద్వారాలు తెరచినప్పటికీ తాంత్రిక క్రమంలో పాల్గొంటే మరింతగా వాటి బారిన పడతారు. దయ్యాలతో నేరుగా ప్రమేయం కలిగి ఉండుట నీ జీవితంలో పనిచేయమని స్వచ్ఛందంగా అడుగుటే. ద్వితి 18: 9–13లో నిషేధించడిన ముఖ్యమైన తాంత్రిక కార్యక్రమాల పట్టికను చూస్తాము.

"నీ దేవుడైన యెహోవా నీకిచ్చుచున్న దేశమున నీవు ప్రవేశించిన తరువాత ఆ జనముల హేయ కృత్యములను నీవు చేయ నేర్చుకొనకూడదు. తన కుమారుడైనను, కుమార్తెనైనను అగ్నిగుండము దాటించువానినైనను శకునము చెప్పు సోదెగానినైనను, మేఘ శకునములనుగాని, సర్ప శకునములనుగాని చెప్పువానినైనను, చిల్లంగి వానినైనను, మాంత్రికునినైనను, ఇంద్రజాలకునినైనను కర్ణపిశాచినడుగు వానినైనను దయ్యముల యొద్ద విచారణ చేయువానినైనను మీ మధ్య ఉండనీయకూడదు. వీటిని చేయు ప్రతి వాడును యెహోవాకు హేయుడు. ఆ హేయములైన వాటిని బట్టి నీ దేవుడైన యెహోవాతో నీ యెదుట నుండి ఆ జనములను వెళ్లగొట్టుచున్నాడు. నీవు నీ దేవుడైన యెహోవా యొద్ధ యథార్ధపరుడవై యుండవలెను" (ద్వితి 7:9–13).

## అగ్నిలో కుమారుని, లేదా కుమార్తెను బలి ఇచ్చుట

మొలేక్ ఆరాధన (నక్షత్రాలు, యాంత్రిక శక్తులు, సోదే ఇలాంటివి) మనష్షే ఇలాగు చేశాడు (2 రాజులు 2:1–17)

డివైనేషన్ – కొసెమ్ కెసమిమ్ – జ్యోతిష్యం, గుప్తజ్ఞానాన్ని సహజాతులు శక్తుల ద్వారా కనుగొనుట

యెహెజ్కేలు 21:21 – బాణాలను వాడెను
(వారి కిష్టమైన గుర్తు పెట్టబడిన బాణాన్ని ఎంచుకున్నాడు)

సోదె చెప్పుట (మియోనిన్) – గ్రహాలను బట్టి భవిష్యత్‌ను చెప్పుట. మందులు కూడా వీటిలో భాగమే.
పార్మాకియా –(గ్రీకు – గలతీ 5:20, అపో. 5:8:9–24
శకునములు – మెనకేష్ – మృగాల మొండెము లేదా ప్రేగులు, పక్షుల విహారం
గుప్తజ్ఞానాన్ని తెలుసుకొనుటకు అప్పట్లో పాముల వెనుక భాగాన్ని వాడేవారు.

చిల్లంగి – మాఖాష్‌సెఫా, అనగా అర్థం, సత్యాన్ని బయలుపరచుట, మర్మాలను తేటపరచుట, (మందులు, ఔషధాలు, సుగంధద్రవ్యాలు – దయ్యాలను పిలుచుటకు వాడేవారు) యూదులు వీటిని ఐగుప్తు వారి నుండి, అన్యుల నుండి నేర్చుకున్నారు. ఇది విగ్రహారాధనతో సమానం (దేవుని నుండి దూరమవడం) మరియు గట్టిగా నిషేధించబడింది (2 రాజులు 9:22, 1 దిన వృత్తాంతములు 33:6; మీకా 5:12; నహూము 3:4) ఇలా చేయువారికి దేవుడు మరణ శిక్షను విధించాడు (నిర్గమ 22:18; లేవీ 20:27).

మాంత్రికుడు – చోబర్ బాబర్ – హిప్నాటిజం, శపించువాడు, అశుభం పలుకువాడు కర్ణపిశాచాన్ని అడుగువాడు – సియోల్ ఒబ్ – మనుష్యుని ద్వారా దయ్యం మాట్లాడుట (యెష 8:19; లేవీ 19:31, 20:27). అపో. కా 16:16, 18లో పైథాన్ ఆత్మలాంటిదే ఇది. యాజకురాలిని కాపాడి, ఆమెకు భవిష్యవాణినిచ్చిన డెల్ఫిలో అపోల్లో చంపిన సర్పము పేరు ఇది. ఆ విధంగా ఈ అపోల్లో ఆత్మ, ఈ ఆత్మను కలిగివున్న వ్యక్తి ద్వారా దేవుడు పలికించినట్లు భవిష్యవాణిని వినిపిస్తాడు. దీనినే భాషలలో మాట్లాడుట అని అపార్థం చేసుకునే అవకాశం ఉంది.

మాంత్రికుడు – విడ్డియోని – దేవుడు ఇవ్వని సమాచారాన్ని పొందుటకు సంప్రదించే మాత్రికుని విజ్జార్డ్ అంటారు. చనిపోయిన వారితో సంప్రదించుట – దొరేష్ ఎల్ హమ్మె టీమ్. నెక్రామార్సీ– చనిపోయిన వారితో సంప్రదించడం నిషేధించబడింది (1 లేవీ 19:3, 20, 20: 6, 27, 2 రాజులు 23:24. 1 దిన 10:13–14) సౌలు ఎన్డోర్‌కు ఈ పని నిమిత్తమే వెళ్లెను (1 సమూ 28:7–25).

# తాంత్రిక మరియు దయ్యాల బారినపడడం

నేడు అనేక తాంత్రిక విద్యలు ఉన్నవి, వాటి పట్టిక ఇది - ఈ విషయములలో మనం దూరంగా ఉండుటకు మన పాపాలను ఒప్పుకొనుటకు ఈ పట్టిక ఒక ఆలోచనను ఇస్తుంది. ఇవికాక ఇంకా ఉన్నవి

- ఆంక్యుపక్చర్,
- అమూలెట్స్ (శుభ సూచకాలు) అప్పారిషన్స్ (తాకకుండానే వస్తువులు కదులుతాయి) (అటోమేటిక్ రైటింగ్స్ (మనిషి నిద్రపోతూండగా) చేయి వ్రాస్తుంది
- జ్యోతిష్యశాస్త్ర (ఖగోళశాస్త్రం కాదు)
- ఆస్ట్రాల్ ప్రొజెక్షన్ (శరీరంనుండి ఆత్మ బయలుదేరి ప్రయాణించుట)
- నల్లని లేదా తెల్లని ఇంద్రజాలం
- సూక్ష్మగ్రహితం (పంచేంద్రియాలను మించిన విషయాలను గ్రహించుట)
- కాఫీ గ్రౌండ్స్ రీడింగ్
- రంగుల చికిత్స (దారాలు లేదా వెలుగును వాడి స్వస్థపరచుట లేదా సమాచారాన్ని రాబట్టుట)
- చార్మిష్ (స్వస్థపరచుట, మాట్లాడుట)
- ఆత్మలను ఆహ్వానించుటకు (కొవ్వొత్తులను వెలిగించుట)
- క్రిష్టల్ బాల్ రీడింగ్
- డివైనేషన్ - (భవిష్యత్‌ను చెప్పుట, పోయిన దానిని కనుగొనుము) (పూనకం)
- మందులు, ప్రత్యేకంగా చట్ట వ్యతిరేకమైనది, సహజాతులు గ్రహింపు
- కన్ను దయాగ్నోసిస్ (భవిష్యత్త్‌ను చెప్పుటకు కంటిలోని గుర్తులను చదవడం)
- అగ్ని మీద నడవడం, మహిమగల వస్తువు సామాగ్రి, జ్యోతిష్యం
- గ్రాఫోలోజీ, హస్త సాముద్రికం, హిప్నోటిజం, తాయితలు
- వినిటేషన్ (బల్లలను, వస్తువులను లేపడం), ఇంద్రజాలం ఏరూపం అయినా
- మెటిరీలైజేషన్ ((తాకకుండానే వస్తువులు మాయమవ్వడం, కనబడడం
- మనస్సును చదవడం, నెక్రోమాన్సి (చనిపోయిన వారితో మాట్లాడుట)
- లుంబ్రిక క్రీడలు, పాములాట మున్నగున్నవి.
- శకునాలు, ఒయిజా బోర్డ్, పెండులం, హస్త సాముద్రికం, పిరమిడాలోజీ
- సైకొడెలిక్ లైట్స్ లేదా సంగీతం, సైకోమెట్రీ (సమాచారాన్ని తెలుపుటకు వ్యక్తిగత వస్తువులను వాడుట)

- అఫ్లెక్సోలోజీ, దారం, సూదీ లేదా ఉంగరం, రాక్ మ్యూజిక్ (క్రైస్తవేతర)
- సిన్టోలోజీ, సోదె చెప్పుట, (స్కీనింగ్ (హెక్స్ నుండి రక్షణ) సాతానీజం,
- శాపాలను ఇచ్చుట తీసికొనుట, స్పిరిటిజం, చల్లబరచడం, టారెట్ కార్డ్స్
- టెలీపతి (అసాధారణ విధంగా సంభాషించుట), భాషలు (కావాలనుకోవడం, చేతులుంచడం)
- భావాతీత ధ్యానం (తూర్పు మతాలు), విటజెనిక్స్ (ఆరోగ్యవిన్నపం)
- వాటర్ విచింగ్ (అది ఎలాగు చేస్తున్నారో దానిమీద ఆధారపడి (నీళ్లు జల్లడం)

మంత్ర ప్రయోగం

యోగా ఏరూపంలోనైనా

జోడియక సైన్స్ - వాటిని పాటించడం

సరైన పద్ధతిలో, నీటిలో కొన్ని దయ్యాలు పట్టడంలో ఎలాంటి సంబంధాన్ని కలిగి ఉండకపోవచ్చును. ఇతర క్రియలు, ఆచారాలను పట్టికకు జోడించవచ్చును. ఇదే పూర్తి పట్టిక అని నేను చెప్పడం లేదు. దయ్యాలు ప్రవేశానికి మార్గం కల్గించే కొన్నింటిని మీకు చూపించాలన్నదే నా ఉద్దేశం. ఇలాంటి పాపాలను ఒప్పుకొని అంగీకరించాలి, విడిచిపెట్టాలి, సాతానుకిచ్చిన మార్గాలన్నింటిని తిరిగి తీసుకోవాలి. ఈ ప్రాంతాల గుండా పనిచేసే దయ్యాలను యేసు నామంతో వెళ్లగొట్టాలి. ప్రార్థనా పూర్వకంగా యథార్థంగా ఈ పట్టికను చదివి ఇలాంటివి నీలో ఉంటే ఒప్పుకొని విడిచిపెట్టుము, మరియు మార్గాలను వెనక్కి తీసుకొనుము. దయ్యాలను వెళ్లి పొమ్మని ఆజ్ఞాపించుము.

**మంత్ర విద్యల ప్రమేయం నుండి విడుదలకై ప్రార్థన:**

"ప్రియమైన దేవా, తంత్రములతో నాకున్న సంబంధం పాపం అని నేను అంగీకరిస్తున్నాను. (ప్రతి నిర్దిష్టమైన పాపాన్ని ఒప్పుకొనుము) నేను చేసిన తంత్రములతో కూడిన సమస్త పాపాలను యేసు రక్తం క్రిందికి తెస్తున్నాను, ప్రతి పాపాన్ని క్షమించమని నేను అడుగుచున్నాను. ఈ పాపాల ద్వారా నేను సాతానుకు శక్తులకు ఏదైనా అవకాశం ఇస్తే నేను వెనక్కి తీసుకుంటున్నాను. నా కొరకు కల్వరిలో శాపముగా మారి, నేను విడుదల పొందేలా మరణించిన యేసు నామంలో ప్రార్థిస్తున్నాను, ఆమెన్."

# సీక్రెట్ సొసైటీస్

## (రహస్య సంఘాలు)

తరచుగా నేడు ఎంతో ప్రసిద్ధికెక్కిన, క్రైస్తవ సమాజంలో కూడా, రహస్య సంఘాలు కచ్చితంగా తంత్రములతో సంబంధాలు కలిగి వున్నవి. దూరం నుండి చూస్తే ప్రస్ఫుటంగా కనిపించవుగాని అవి వున్నవి. ఆరీజోనా స్కాట్స్‌డేల్‌లో హోటల్, మోటల్‌లోని గడ్డిని పచ్చగా రంగు వేస్తారు, యాత్రికులను ఆకర్షించుటకు. నీవు దగ్గరగా వెళ్లి గమనిస్తే తప్ప తేడా తెలుసుకోలేవు. ఈ సంఘాల విషయంలో కూడా అంతే. ఈ సంఘాలలో మాసన్స్, (సీనర్స్, ఎల్క్స్, మూసే, ఓడ్‌పెలౌస్, క్లూక్లక్స్, క్లాక్ (కెకెకె) ఉన్నవి. అవన్నియుకు నకిలీ మతాలు, ఎందుకంటే వారు దేవుని గూర్చి మాట్లాడుతారు, మంచిగా ఉండాలని బోధిస్తారు, చాప్లిన్‌లు ఉంటారు, ప్రార్థిస్తారు. లేఖనాలను వక్కానిస్తారు. మరియు "దేవాలయాల్లో" తరచుగా కలుసుకుంటారు. నేడు అనేకులను ఆకర్షిస్తున్నారు. ఎందుకంటే వారి విధానాలు అట్లాగుంటాయి మరియు ఆ గ్రూపుకి చెందిన వారమని గర్వపడుతుంటారు.

అయినా, వారి పేరులో ఉన్నట్లే వారు రహస్యంగా ఉంటారు (చాలా మందికి కూడా ఏమి తెలియదు) దానిలో చేరుటకు ప్రమాణం చేస్తారు. ఒకవేళ విడిచి వెళితే శాపం వస్తుందని చెబుతారు. ఈ రహస్య ప్రమాణాలు దయ్యాల బారిన పడుటకు మార్గాలను తెరుస్తాయి. బైబిలు, యేసు ఇలాంటి రహస్యాలకు వ్యతిరేకం (మత్తయి 5:33-37; యాకోబు 5:12; నిర్గమ 20:7; యోహాను 18:20; ఎఫెసీ 5:11-12). ఈ సంఘాల విశ్వాసులు అవిశ్వాసంతో జత కలుస్తారు. దేవుని పట్ల వారి అభిప్రాయం తప్పు (దేవునికి రహస్య పేర్లుంటాయి, కొందరు లూసీఫర్ అని అల్లా లేదా ఇతర దేవతల పేర్లు పెట్టుకుంటారు. యేసును సింహాసనం మీద నుండి దించి బుద్ధ, మహ్మద్‌తో సమానంగా చూస్తారు. ప్రార్థన "యేసు" నామంతో కాదు. గ్రూపులో సత్క్రియాలు చేస్తే రక్షణ అని బోధిస్తారు. అది తప్పు (ఎఫెసీ 2:8-9). చర్చ్ మరియు క్రిష్టియన్ సహవాసం కంటే వారే గొప్పవారని భావిస్తారు. వారి నాయకులను ఆరాధించదగిన "ప్రభువు" అను బిరుదులతో పిలుస్తారు, అది దేవదూషణ.

దీని వెనుక నున్న శక్తి, ఆసక్తి దయ్యమే. వారే ఆరాధనను స్వీకరించి గర్వాన్ని నింపుతారు (కొరింథీ10:19:21; జెకర్యా 10:7). ఈ గ్రూపులో చేరితే దయ్యాలకు అవకాశం

ఇచ్చినట్లే. కుటుంబంలో ఒకరు చేరినా వంశపారంపర్యంగా సంక్రమిస్తుంది. రెండవ తరం ఆ సంఘంలో చేరకపోయినా ప్రభావం ఉంటుంది. దీనికి విరుగుడేమిటంటే, విడిచిపెట్టే పాపమని ఒప్పుకోవడం (యోహాను 1:9,) యేసు రక్తం క్రింద మార్గాన్ని పెట్టాలి. ఇవి ఎంతో బలమైనది గనుక దేవుని విడుదల మీద ఆధారపడి మళ్లీ మళ్లీ వాటిని విడిచిపెట్టాలి.

**మసానిక్ బంధకం నుండి విడుదలకై ప్రార్థన -**

"ప్రియమైన తండ్రీ, మాసాన్రీలో పాల్గొనడం వలన ఆధ్యాత్మిక బంధకానికి కారణమవుతుందని నేను గ్రహించాను. మసినరీ రూపంలో నేనుగాని నా పితురులుగాని ఏదైనా ప్రమేయాన్ని కలిగి వుంటే నేను ఒప్పుకుంటున్నాను దాని ద్వారా సాతాను శక్తులు ఏదైనా మార్గాన్ని కలిగివుంటే యేసు నామంలో దానిని వెనక్కి తీసుకుంటున్నాను. నేను దేవుని బిడ్డను నీకే చెందినవాడను. నా పితరుల మీద, లేదా, నామీద ఏదైనా దయ్యాలకు అధికారం ఉండే దానిని నేను విడగొడుతున్నాను. సాతాను నాకు విరోధంగా వాడే ఏదైనా శాపం లేదా ప్రమాణం ఉండే దానిని విడగొడుతున్నాను. సాతాను నాకు విరోధంగా వాడే ఏదైనా శాపం లేదా ప్రమాణం ఉండే దానిని నేను తెంచుతున్నాను. నీ ఆత్మతో, ఆత్మఫలంతో నన్ను పూర్తిగా నింపుము. యేసుతో నామంతో ప్రార్థిస్తున్నాను ఆమెన్."

# సాతానిజం

నేడు అతి వేగంగా విస్తరిస్తున్న మతం సాతానిజం. దయ్యాలచే పీడింపబడేవారు ఈ మతానికి అధికంగా ఆకర్షితులౌతారు. ఇందులో చేరితే ఇక వారు పూర్తిగా దయ్యాలచే పీడింపబడతారు. మందులు, లైంగికత్వం, రాక్‌మ్యూజిక్, చలన చిత్రాల మరియు ఇతర విషయాల ద్వారా యుక్త వయస్సులో వున్న వారు ఎక్కువగా ఆకర్షితులౌతున్నారు. సాతాను వాంఛలను తీర్చుకునేందుకు సహకరిస్తాడు అని వారు నమ్ముతారు, (వాంఛలను అదుపులో పెట్టుకోవడానికి  బదులు) పగ తీర్చుకుంటారు (ఒక చెంప మీద కొట్టిన వానికి మరో చెంప చూపే బదులు) శరీరాశలను తీర్చుకొంటారు. (ఆధ్యాత్మిక అవసరాలను తీర్చుకొనుటకు బదులు) మానవుడు మరో జంతువు మాత్రమే ఏదికావాలంటే దానిని పొందవచ్చు. సాతాను వెంటనే కోరిక తీర్చుకోవాలనే తత్త్వానికి, శక్తికి ప్రాతినిధ్యం వహిస్తాడు.

యేసు బలహీనునిగా కనబడతాడు, రేపటి కొరకు జీవించుటకు బదులు మనుష్యుడు ఏది కావాలంటే దానిని నెరవేర్చుటకు సాతానుడు అతి సమీపంగా ఉన్నట్లు అనిపిస్తుంది. దయ్యాల పీడితం కావడానికి సాతాను మతంలో చేరిపోతారు. అయితే దేవుడు గొప్పవాడు అది కూడా విరగగొట్టబడుతుంది. ఆసక్తిలో దానిని జోలికి పోవడం కూడా ఎంతో తీవ్రమైన విషయమే.

ఈ విషయంపై మరింత  సమాచారాన్ని ఇచ్చుటకు క్రైస్తవ పుస్తకశాలలో అనేక పుస్తకాలు కలవు. అవసరమైతే వాటిని కొని చదువుము.

### న్యూఏజ్ (నవయుగం)

మానవులే దేవుళ్లుగా పరిణామం చెందుతారని నమ్మే వ్యక్తులు, సంస్థల ఉద్యమమే న్యూఏజ్. తద్వారా భూగోళ ఐక్యతను సాధించవచ్చునని మతాలకతీతంగా, వర్గాలకతీతంగా, సంస్కారాలకు అతీతంగా, రాజకీయ భావజాలానికి అతీతంగా. వారు వినసొంపైన మాటలను వాడడాన్ని బట్టి, లోతైన నిశ్చయతలను బట్టి లేదా శక్తిని ప్రదర్శించడాన్ని బట్టి వారు చేస్తున్నదంతా దేవుని నుండి కలిగిందని అనుకోకూడదని గుర్తించాలి. "అబద్ధపు క్రీస్తులును అబద్ధపు ప్రవక్తలును వచ్చి సాధ్యమైతే ఏర్పర్చబడిన వారిని సహితము మోసపరచుటకై గొప్ప సూచక క్రియలను మహాత్కార్యములను కనబరచెదరు ఇదిగో ముందుగా నేను మీతో చెప్పియున్నాను (మత్త 24:24-25) అని ప్రభువు సెలవిచ్చెను

ఎలాంటి నిమగ్నత నీలో వున్న అది పాపమని ఒప్పుకొనుము (1 యోహాను 1:9). నీవు వీటిలో పాల్గొనడం ద్వారా సాతాను శక్తులకు ఏదైనా మార్గం ఇస్తే యేసు రక్తం క్రిందకి తీసికొనిరమ్ము. నీ జీవితంలో పనిచేయుటకు దయ్యాలకు నీవు ఏదైనా మార్గాన్ని తెరిస్తే ఇలాంటి తంత్ర క్రియలలో పాల్గొంటే (తంత్రములు, సాతానిజం, న్యూఏజ్ లేదా రహస్య సంఘాలు) దానిని యేసు రక్తం క్రిందకి తెమ్ము. దాని ద్వారా దయ్యాలు నీమీద క్రియ చేయుటకు అవకాశం ఇచ్చివుంటే దానిని వెనక్కి తీసికొనుము.

**న్యూఏజ్ లేదా తంత్ర క్రియలో పాల్గొనే వారి విడుదలకై ప్రార్థన.**

"ప్రియ పరలోకపు తండ్రీ, తెలిసో తెలియకో నేను పాల్గొన్న సమస్త తంత్ర క్రియలను నాకు బయలుపరచుమని నేను అడుగుచున్నాను, అబద్ధపు మతాలు మరియు అబద్ధ బోధకులు.

నేను సాతానిజం/న్యూఏజ్/తంత్ర క్రియలలో పాల్గొన్నావని ఒప్పుకుంటున్నాను. నీ క్షమాపణకై అడుగుచున్నాను. నేను సాతానిజం నిజమైన క్రైస్తవాన్ని నకిలీ మతంగా గ్రహించి విడిచిపెడుతున్నాను. దీని ద్వారా సాతాను దయ్యాలకు ఏదైనా మార్గాన్ని ఇస్తే దానిని వెనక్కి తిరిగి తీసుకుంటున్నాను. దయచేసి నన్ను క్షమించుము, శుద్ధి చేయుము, నీ పరిశుద్ధాత్మచే నన్ను నింపుము. నీ మహిమార్థమై నన్ను వాడుకొనుము. యేసు నామంలో ప్రార్థిస్తున్నాను. ఆమెన్"

## మార్షియల్ ఆర్ట్స్ (సమరోచిత కళలు) మరియు విశ్వాసి

ఎంతోమంది క్రైస్తవులు మార్షియల్ ఆర్ట్స్‌లో పాల్గొంటున్నా, వ్యక్తిగతంగా నా అభిప్రాయం ఏమంటే, విశ్వాసి వాటికి దూరంగా ఉండాలి, విశేషంగా దయ్యాల దాడి బారినపడినవారు. ధ్యాన టెక్నిక్‌కు దీనికి గల తేడాను గుర్తించడం చాలా కఠినం. ఇవి కేవలం శారీరక వ్యాయామాలు మాత్రమే గాని వాస్తవానికి వాటిని క్రైస్తవేతర మతాలలోకి ద్వారాలుగా భావించాలి.

కొంతమంది క్రైస్తవులు శారీరక వ్యాయమం కోసం వీటిని అభ్యాసం చేస్తారు. లేదా సౌవార్తీకర విధానంగా కూడా. అయితే వారు దీనిలోకి ప్రవేశిస్తున్నారో నిజంగా తెలియదు. అది వారికి పనిచేస్తూ వుండే దాని అర్థం ఏమిటో కనుగొనేందుకు అడగరు. తూర్పు మతాల టెక్నిక్‌లు తరచుగా, ఏ మతాల వారైనవాడొచ్చునని, తటస్థమైనదని చెప్పుకుంటారు గాని

అది ఎంతో మోసపూరితమని నేను తలంచుతాను వారి ఆధ్యాత్మిక పరిధికి పట్టించుకోకుండా ఉండగలం గాని చారిత్రాత్మకంగా ఆధ్యాత్మకతే వారి అంతిమ ఉద్దేశం. న్యూఏజ్ ఎన్సక్లోపిడియా నమ్ముతుంది – ఆత్మ గ్రహింపుకు లేదా జ్ఞానాదయానికి నడిపించే సాధనంగా ఉపయోగపడే ఆధ్యాత్మిక విద్యలో ఒక భాగమే మార్షియల్ ఆర్ట్స్ అని చెబుతుంది. ఆ విధానాన్ని మానివేయడం ఉద్వేగపరంగా కష్టమే. ఎందుకనగా వారు అంతగా నిమగ్నమై ఉంటారు. అది ఎంతో అపాయకరమైన గ్రహించక దానిని ఆచరించుటకే దృఢ సంకల్పాన్ని కలిగి వుంటారు.

## దయ్యాలచే పీడింపబడుటకు కారణాలు అనే విభాగానికి ముగింపు

కాబట్టి, మనం నివాసం చేసే స్థలాన్ని బట్టి మన ఆస్తి లేదా మనం జీవించే స్థలాన్ని బట్టి దాడికి గురవుతాము. తల్లిదండ్రులు లేదా తాత అవ్వల మీద విజాయాన్ని బట్టి కొన్నిసార్లు దాడికి గురవుతాము. అదే మాదిరి మన మీద కూడా దాడి జరుగుతుంది. బాల్యదశలో మనకు జరిగిన దానిని బట్టి లేదా మనం చేసిన దానిని బట్టి కూడా దాడి జరుగవచ్చును. అదనంగా, మన జీవితంలో పాపం ఉండడాన్ని బట్టి లేదా మనం దేవుని రాజ్యానికి మద్దతుగా తెలుపుతూ సాతానుకు శత్రువుగా మారినందువలన దాడికి గురికావొచ్చును. ఏ వైపు నుండి దాడి జరుగుతుందో తెలుసుకుంటే దానిని ఏవిధంగా ఎదిరించాలో తెలుసుకొని విజయం పొందగలవు.

# IV. అపవిత్రాత్మ పట్టిన వారికి విరుగుడు (పరిష్కారం)

## ఎ - విడుదలకు మూలం

విడుదల ఎలా గలిగించాలి అనే దానికి ముందు, విడుదలలో ఎవరి శక్తి ఉందో ఆ విషయంలో ఎలాంటి సందేహం ఉండకూడదు. అది మన స్వశక్తితో సాధించేదికాదు. దయ్యాలను వెళ్లగొట్టేందుకు మనకెలాంటి శక్తి లేదు (మార్కు 9:14–10). వాస్తవానికి యేసు శక్తితో కాక మనశక్తితో విడుదలకై ప్రయత్నిస్తే, మేలుకంటే కీడే ఎక్కువ జరిగే అవకాశం ఉంది (అపొ.కా. 19:13–20). ప్రధాన దూతయైన మిఖాయేలు కూడా సాతానును గద్దింపక ప్రభువే నిన్ను గద్దించునుగాక అనెను (యూదా 9వ). దేవుడు మనకిచ్చే శక్తిలో మనం బలంగా ఉండాలి గాని మన బలంతో ఉండలేము (ఎఫెసీ 6:10–18). మన యేసునందు బలమైనవారము (ఎఫెసీ 6:10–11), యేసు “నుండి” కాదు. ఆయనతో అన్యోన్య సహవాసం కలిగి ఉండి, ఆయన మీద ఆధారపడినప్పుడే బలం వస్తుంది. ఎందుకనగా యేసు సాతానును ఓడించాడు (ఎఫె 1:20–22; ఫిలి 2:9–11; కొలొ 2:15, హెబ్రీ 2:14, 1 యోహాను 3:8; లూకా 4:18).

యేసులో మనకు **శక్తి** (దునమిస్ – లూకా 9:1, 24:49; అపొ.కా 1:8; ఎఫెసీ 1:8, మార్కు 3:15; 6:7, 1 యోహాను 4:4). మనలో వున్న పరిశుద్ధాత్మని ద్వారా శక్తి వస్తుంది (అపొ.కా. 1:8) యేసు బిడ్డలాగా మనకున్న సంబంధాన్ని బట్టి మనకు అధికారం ఉంది (యోహాను 1:12). ఒక పోలీసుకు అధికారం (బ్యాడ్జ్) మరియు శక్తి (గన్ లేదా తుపాకీ) ఉన్నాయి. ఈ రెండు కూడా బయటి నుండే వస్తాయి, మనకు ఎలాగో అలాగే (కొలొ 2:9–10). సాతానుకు శక్తి ఉంది (లూకా 10:19; 1 కొరి 15:24, 1 పేతురు 3:22) మరియు అధికారంకూడా ఉంది (లూకా 4:6; అపొ.కా. 26:10; 1 కొరింథీ 15:24, ఎఫెసీ 1:21; 2:2; 3:10, 6:12). దయ్యాలు కూడా వీటిని కలిగివున్నవి (ప్రకటన 9:3, 10, 19, కొలొ 1:16, 2:10 1 పే 3:22). దేవుని **శక్తి, అధికారం** సాతాను అతని దయ్యాలకున్న శక్తి అధికారం కంటె గొప్పది. యేసు లేని వారికి సాతాను అతని దయ్యాలకున్న శక్తి అధికారంలో పోల్చితే ఎలాంటి అధికారంగాని శక్తిగాని ఉండదు.

అన్ని ప్రాంతాలలో విజయాన్నిచ్చేది **యేసు బలమే,** మనదేమి లేదు (ఫిలి 4:12). మనకు శక్తినిస్తానని దేవుడు వాగ్దానం చేశాడు (2 తిమో 1:7; 1 థెస్స 3:2-3). మనలను బలపరచుటకు దేవుడు చేసిన వాగ్దానాన్ని తప్పక నెరవేర్చుతాడు ఆయన నమ్మకమైన వాడు. మనం ఆయన బలంతోనే పోరాడాలి. దేవుడు సమకూర్చిన సర్వాంగ కవచాన్ని ధరించి ఆయన బలంతో ఎదుర్కోవాలి (ఎఫె 6:10-18). దేవుని శక్తితో సాతానును ఎదిరిస్తే వాడు పారిపోవును అని దేవుడు వాగ్దానం చేశాడు (యాకోబు 4:7), I పేతురు 5:8-9. ఆయన బలంతో పోరాడినప్పుడే విజయం నిశ్చయం (1 కొరింథి 15:57; 2 కొరింథీ 2:11, 1 యోహాను 5:5). ఎమైల్ రానాఫ్ అనే ఫ్రెంచ్ చిత్రకారుడు "సహాయపడే చేయి" ని చిత్రిస్తుండగా, ఒక వృద్ధుడు మత్స్యకారుని వేషంలో ఒక పడవలో కూర్చుని వున్నాడు. అతనిలో ఒకచిన్న పాప ఉంది. ఈ ఇద్దరు పడవ తెడ్డుమీద చేతులుంచారు. ఆ వ్యక్తి ఆ పాపవంక చూస్తూ ప్రశంసిస్తున్నాడు. పడవను నడుపుటలో నాకు సహాయపడమని ఆ వక్తి పాపతో అన్నాడు. ఆ పాప అనుకుంటుంది తెడ్డు మీద చేయి వేసి ఆ పనే చేస్తున్నాను అన్నట్లుగా భావించింది. ఆ వ్యక్తి బలమైన చేతులో తన చిన్న చేయి నుంచి పడవను నడపడం ఎంతో గొప్పగా ఆ పాపకు అనిపించింది. యేసుతో మన పనికూడ అంతే! ఆయన కృపద్వారానే సమస్తం సాధ్యం!

కాబట్టి సాతానుకుగాని అతని సైన్యానికి గాని భయపడాల్సిన అవసరం లేదు (యెహోషువా 1:9; 10:8; 23:9-11, లేవీ 26:8; నిర్గమ 14:13; 1 సమూ 17:45-47, 2 సమూ 22:33-35, 40-41)). వారు చేసే దానికంతటికి దేవుని ఆమోదం ఉండాలి (యోబు 1:6-12; 2:1-7; లూకా 4:35). దేవుడు తన ప్రజలను రక్షిస్తాడు (లూకా 10:19-2; థెస్స 3:3, ప్రక 9:4 1 సమూ 18:10-11; 19:9-10). దేవుని నుండి ఏది తప్పించుకోలేదు (రోమా 8:38; యోహాను 10:28). మనం అడిగినప్పుడు దేవుడు మన చుట్టూ కంచె వేస్తాడు లేదా మన ఎవరిని గురించి ప్రార్థిస్తాయో వారి చుట్టూ (యోబు 1:10; 3:23; యెష 5:5) సాతాను శక్తి కంటె దేవుని శక్తి అధికం (నిర్గమ 7:12; 8:18, 1 యోహాను 4:4).

## దయ్యాలతో రాజీ లేదు

దయ్యాల కోరికలను ఎంతగా మన్నిస్తే, లేదు, వద్దని చెప్పడం, అంత కష్టమైపోతుంది. సాతానుతో పొత్తుకుదుర్చుకొని తరువాత విచారించని వాడెవడునూ లేడు. అది భయంచే ప్రేరేపితమైనది, మరింత దుర్భరం చేస్తుంది జీవితాన్ని, ఆవ్యక్తి జీవితంలో దయ్యాలను అధిక శక్తినిచ్చినట్లవుతుంది.

దానికి బదులుగా, దయ్యాలు, చేస్తున్న వాటిపట్ల మనం కోపాన్ని వ్యక్తం చేయాలి. అది ఆరోగ్యకరమైన స్పందన. ఒక పసిపాపను ఎవరైనా గాయం చేస్తుంటే మనకు కలిగే కోపావేశంలాంటిది యథార్థంగా కోప్పడడం. అది సరైనది కాదు అని చెప్పే కోపం/స్వార్థంతో కూడినది కాదు మనకు లేదా ఇతరులపట్ల ఎవరైనా తప్పుచేస్తే సానుకూలంగా స్పందించేలా ప్రేరేపించడం.

# బి. విడుదలకై దశలు

### యేసు చేసినట్లు

దయ్యాలను వెళ్లగొట్టే విషయంలో యేసే మనకు మాదిరి. ఆయన పరిచర్య ఆరంభంలో ఆయన దయ్యాలను వెళ్లగొట్టాడు (మత్తయి 4:23-24; మార్కు 1:39,34). గదరాలో ఇద్దరి నుండి  దయ్యాలను వెళ్లగొట్టాడు (మత్తయి 8:28-34), మార్కు 5:1-17; లూకా 8:20). కనాను స్త్రీ కూతురు నుండి కూడా ఆయన దయ్యాలను వెళ్లగొట్టాడు (మత్తయి 15:21, మార్కు 7:20). దయ్యం పట్టిన వాడిని స్వస్థపరిచాడు (మత్తయి 17:14-20), మగ్దలేనే మరియ నుండి ఏడు దయ్యాలను వెళ్లగొట్టాడు మరియు ఇతర మహిళా అనుచరులనుండి కూడా వెళ్లగొట్టాడు (లూకా 8:2; మార్కు 16:9).

### యేసు దయ్యాలను ఎలా వెళ్లగొట్టాడు?

వాటిని వెళ్లగొట్టకముందు ఆయన వాటిని గద్దించెను - వాటి శక్తిని దూరం చేశాడు (మత్తయి 17:18, లూకా 19:42) ఆ తరువాత వాటిని వెళ్లగొట్టెను (మార్కు 1:39). ఆయన నోటి మాటతో వెళ్లగొట్టెను (మార్కు 1:39). ఆయన నోటిమాటతో వెళ్లగొట్టెను (మత్తయి 8:16). ఏదో ఆచారకర్మకాండను చేసి కాదు. ఆయన దయ్యాలను అసలు మాట్లాడనీయలేదు (మార్కు 1:34, లూకా 4:41). ఒక సేన విషయం తప్ప ఏం జరుగుతుందో ఇతరులు ఎరుగునట్లుగా (మార్కు 5:9). ఆయనేమైన ఉన్నాడు చెప్పేందుకు ఆయన అవకాశం ఇవ్వలేదు (మార్కు 1:25), లూకా 4:35, మార్కు 3:11-12). ఊరకుండుము, వాటిని విడిచిపొమ్మని  ఆయన వానితో చెప్పెను (లూకా 4:35; మార్కు 1:25). ఇలా కొన్ని సమయాల్లో మాత్రం వెళ్లపొమ్మని చెప్పెను (మత్తయి 8:32). ఆయన కొన్నిసార్లు దయ్యం పట్టిన వ్యక్తిని దూరం నుండి దయ్యాల నుండి విడుదల కలుగజేశాడు (మత్తయి 15:2-28, మార్కు 7:24-30). వారిని వెళ్లగొట్టిన తరువాత తిరిగిరావద్దని ఆజ్ఞాపించాడు (మార్కు 9:25).

## శిష్యులు చేసినట్లు

యేసు శిష్యులు కూడా దయ్యాలను వెళ్లగొట్టినట్లు అనేక ఉదాహరణలు వున్నవి. యేసు వారికి శక్తినిచ్చి, వాడుకొండని ఆజ్ఞాపించాడు (మత్తయి 10:1, లూకా 10:12, మార్కు 6:7, 16:17). వారి పరిచర్యలో భాగంగా వారు దయ్యాలను వెళ్లగొట్టారు (మార్కు 9:38, లూకా 10:17). పౌలు దయ్యాలను వెళ్లగొట్టాడు (అపో. కా 1616–18, 19:12). అలాగే ఫిలిప్పీ కూడా దయ్యాలను వెళ్లగొట్టాడు (అపో.కా. 8–7). వారి స్వశక్తితో దయ్యాలను వెళ్లగొట్టేందుకు ప్రయత్నించినప్పుడు, (దేవుని మీద ఆధారపడకుండా) వారు విఫలం చెందారు (మార్కు 9:18), 28–29).

అపొస్తులులు దయ్యాలను ఎలాగు వెళ్లగొట్టారో పౌలు కూడ మాటద్వారా విడుదల కలుగుజేశాడు "యేసు నామంలో బయటికి రమ్మని ఆజ్ఞాపిస్తున్నాను" అని చెప్పాడు (అపో.కా. 16:16–18). పౌలు తన అధికార ప్రతినిధి అని దేవుడు చూపిస్తుండగా, పౌలు వస్త్రపు చెంగును ముట్టిన వారు విడుదల పొందిన సంఘటన గలదు (అపో.కా. 19:12). అది ఒక ప్రత్యేకమైన సంభవం అయితే అది అనుసరించదగిన విధానం కాదు. విలుమ (అవిశ్వాసి) నుండి పౌలు దయ్యాలను ఓడించెను, (దేవుని వాక్యానికి అడ్డంకిగా ఉండకుండనట్లు అతనికి అంధత్వానికి కలుగజేసి (అపో.కా. 13:6–12)

## నేడు మనం చేయాల్సింది కూడా అలాగే

ఒక వ్యక్తిపై దాడి జరుగుచున్నప్పుడు ఎదురు దాడికి దిగడమే సరైన స్పందన. సాతాను శక్తులచే ఆవరింపబడినప్పుడు దేవుడు మనలను చేయమని అడుగుతుంది కూడా అదే' మనం అపొస్తులులు ఉదాహరణను అనుసరించాలి. వారు యేసు మాదిరిని అనుసరించి, ఆయన శక్తితో చేసిరి (మత్తయి 10:1,8, మార్కు 3:15, 18.7, లూకా 9:1) మనకు కూడా శత్రువు మీద అధికారం ఇవ్వబడింది (లూకా 10:19, మత్తయి 10:1, జెకర్యా 3:15). దయ్యాలను బంధించుటకు, పీడుతులైన విశ్వాసులును విడిపించుటకు మనకు అధికారం, శక్తి ఇవ్వబడింది (మత్తయి 16:18–19), యేసు నామం యొక్క శక్తితోనే దీని చేయాలి (మత్తయి 8:22, లూకా 9:49). ఎందుకనగా దయ్యాలు లోబడేది ఈ ఒక్క నామానికే. ఆయన పూర్తి పేరును పలుకుము –"ప్రభువైన యేసు క్రీస్తు". అయితే మనం నింపబడి, వాడుబడుటకు శుభ్రమైన పాత్రలముగా ముందు ఉండాలి (ప్రకటన 12:10–11).

మన చుట్టూ, మన కుటుంబాల చుట్టూ మన ఆస్తిపాస్తుల చుట్టూ దేవుని సంరక్షణ కొరకు మొదట మనం ప్రార్థించాలి (యోబు 1:10, 3:23, యెష 5:5). శత్రువు జోక్యం

నుండి సంరక్షణకై అడుగుము సమస్తం మర్యాదగాను క్రమంతోను జరిగేలా, పరిచర్య చేయుటకు కాపాడుటకు దేవదూతల సన్నిధి ఉండేలా, దయ్యాలు దాచుకోకుండా లేదా మధ్యలో తలదూర్చకుండా ఉండేలా జరిగే వాటన్నింటిని పరిశుద్ధాత్మడు నిర్థేశించేలా ప్రార్థించుము. స్థలంపై, సమయంపై, ప్రజలపై నీ అధికారాన్నిశక్తి ప్రకటించుము. ఏది జోక్యం చేసుకోకుండా, వక్రీకరించకుండ, ఇబ్బంది కలుగించకుండా నిషేంధించుము (ఆజ్ఞాపించుము). దయ్యాల శక్తిని, అధికారాన్ని తీసుకొమ్మని దేవుని అడుగుము. ఆయన దయ్యాలను గద్దించినప్పుడు యేసు చేసినటుల (మత్తయి 17:18, లూకా 9:42). సాతాను శక్తుల మీద దేవుని శక్తిని చూసినప్పుడు దేవునికి మహిమ కలుగును (కీర్తనలు 149:6-9). సాతాను మన కాళ్లక్రింద చిత్తుగా నలుగగొట్టబడునని దేవుడు విజయాన్ని వాగ్దానం చేస్తున్నాడు (రోమా16:20). నేడు ఈ భూమిద దేవుని పనికి వ్యతిరేకంగా పాతాళపు ద్వారాలు నిలుజాలవు (మత్తయి 16:18-19).

ఏదైనా సానుకూలా ప్రతిఫలం రాకముందు ఆ వ్యక్తి తన జీవితాన్ని దేవునికి సజీవయాగంగా సమర్పించుకోవాలి (రోమా 12:1-2). వారి జీవితంలో ఏదైనా పాపం ఉంటే వెంటనే ఒప్పుకొని విడిచిపెట్టాలి (1 యోహాను 1:9). దాచుకున్న ఏ పాపం, గర్వం, అనైతికచర్య వారి జీవితంలోకి ఉండకూడదు అనుదిన బైబిలు పఠనం, ప్రార్థన, క్రమంగా బైబిలును విశ్వసించే సంఘానికి హాజరవడం చేయాలి. వారు దేవునికి లోబడి, విధేయత చూపకపోతే విడుదల కలుగదు. వారి జీవితంలో ఇంకా ఏదైనా పాపం ఉంటే ఒప్పుకొనుమని చెప్పుము మరియు యేసుకు పూర్తిగా సమర్పించుకొని, ఆయన ఏమి చెబితే దానిని చేయుటకు ఇష్టపడుటకు సిద్ధపడాలి.

మన విశ్వాసాన్ని బట్టి దేవుడు విడుదలనియ్యడు గాని ఆయన యందు మనకున్న విశ్వాసం చాలా ప్రాముఖ్యమైనది. సరైన మాత్రలో విశ్వాసం ఉంటే మంచి జరుగుతుందనుకోకూడదు, తక్కువ విశ్వాసం ఉండే అసలేమి జరుగదు అని అనుకోవద్దు. మన విశ్వాసాన్ని బట్టి దేవుని విడుదల ఆధారపడి ఉండదు. అయినా ఆయన విడుదల చేయగలడని నమ్ముతూ, అవసరమైనదానిని వెలుగులోకి తెచ్చే సామార్థ్యంగల వాడని నమ్మడం దేవుడు పని చేయుటకు ప్రాథమిక అంశాలు.

ఇప్పుడు సమాచారాన్ని సమకూర్చుకోవలసిన సమయం. డాక్టర్ మందులు వ్రాయకముందు ఆ కేసుకు సంబంధించిన సమాచారాన్ని తీసుకుంటాడు. అప్పుడు రోగ లక్షణాలను బట్టి వ్యాధి నిర్ధారణ చేసి చికిత్స చేస్తాడు. అలాగే ఆధ్యాత్మిక పోరాటంలో కూడా

సమాచారాన్ని సేకరించిన తరువాతే దయ్యాలను వెళ్లగొట్టేందుకు మొదలుపెట్టాలి. నేను సలహాలిచ్చి వారిని ఈక్రింద పేర్కొనిన ప్రశ్నలను అడుగుతాను. వారి జవాబును బట్టి మరిన్ని ఉత్పన్నం కావచ్చును. నీ గత జ్ఞాపకాలను క్లుప్తంగా చెబుతావా? (బాల్యదశలో జరిగిన సంఘటనలు, గాయం మున్నగు దయ్యాల పీడితానికి గురికావడానికి కారణమైన నీకే సమస్య ఎప్పటి నుండి వుంది) ఎందుకు ఈ సమస్య ఆరంభమైంది. వంశపారంపర్యంగా వచ్చే దయ్యాల పీడితాన్ని నిర్ధారించేందుకు ఉపయోగపడుతుంది.

మొదటి లక్షణాన్ని ప్రేరేపించిన సంఘటన ఏమిటి? (వెనక్కి తీసుకోవలసిన ద్వారాన్ని ఈ విషయం తెలుపుతుంది లేదా ఒప్పుకోవలసిన దానిని చూపెడుతుంది)

నీవు ఎంతకాలం నుండి క్రైస్తవుడిగా ఉన్నావు? విశ్వాసి అనగానేమో వారు గ్రహించునట్లుగా, వారు నిజంగా యేసునందు నమ్మకముంచడం అంటే ఏమిటో దయ్యాల బారిపడుటకు క్రైస్తవునిగా మారుటకు సంబంధాన్ని చూస్తే ఎంతో సహాయకరంగా ఉంటుంది మీ కుటుంబంలో ఎవరైనా లేదా మీ పితురులలో ఎవరైనా ఇలాంటి సమస్యను కలిగివున్నారా? (ఇది తరాల దయ్యాల పీడనాన్ని చూపిస్తుంది) నీ తల్లిదండ్రుల ఆధ్యాత్మిక స్థితి ఏమిటి? (అది తరాల మరియు ఆ వ్యక్తి ఎలాంటి ప్రభావానికిగురైంది ఇది చూపించగలదు.)

నీకు వివాహమైందా? నీ జీవిత భాగస్వామి ఆధ్యాత్మస్థితి ఏమిటి? (లైంగిక కలయిక మరియు ఆత్మలబంధం ద్వారా దయ్యాలు ఒక వ్యక్తి నుండి మరోవ్యక్తి మీదికి దాడిని కొనసాగించగలవు)

నీ జీవితంలో ఇంకా ఏ పాపమైన నిలిచి వుండుటకు అనుమతిస్తున్నావా ? (దేవుడు వారిని ఒప్పిస్తాడు, వారు యథార్థంగా లేకపోతే ఏ మేలు జరుగదు) జీవితంలో నీవు ఏదైనా గాయాన్ని అనుభవించావా? ( కారు ప్రమాదాలు, భయం - వ్యక్తి వ్యాధి నిరోధక శక్తిని తగ్గిస్తుంది, మరియు వారి జీవితాలపై నియంత్రణను వారి చేతుల్లో నుండి తీసివేస్తుంది ఆ విధంగా దయ్యాల దాడికి మార్గం తెరుస్తుంది).

నీవు హాజరవుటకు సంఘం ఉందా? సహవాసంలో పాల్గొనుట మానకూడదని బైబిలు మనకు ఆజ్ఞాపిస్తుంది. ఈ ఆజ్ఞను ఉల్లంఘిస్తే, అది పాపము మరియు అవిధేయత, దేవుడు వారి జీవితంలో పనిచేయాలంటే ఈ వైఖరీ మారాలి, కొన్ని పరిస్థితులలో, ప్రార్ధనకు హాజరుకాలేకపోవడం అర్థం చేసుకోవచ్చు.

ఏమత శాఖకు సంబంధించింది ఆ సంఘం? (దీనివలన వారి నమ్మకాలు, ఆచారాలు మనకు తెలుస్తాయి).

దయ్యాల క్రియలలో ఎప్పుడైనా పాల్గొన్నావా? (అనేకులు గతంలో ఒయిజా బోర్డులను వాడి ఉంటారు. ఇది తప్పనిసరిగా దయ్యాల పీడనానికి మార్గం అవుతుంది.)

నీవు భాషలతో మాట్లాడుతావా? లేదా ప్రార్ధిస్తావా? (ఆధ్యాత్మక పోరాటంలో నేను మరికొందరు గమనించేందేమిటంటే భాషలు మాట్లాడే ఆత్మ కొరకు అడిగినప్పుడు, తప్పుడు భాష, నిజంగా దయ్యం అది ఆ వ్యక్తిలోకి ప్రవేశిస్తుంది)

భాషలు మాట్లాడే వరాన్ని పొందుటకు లేదా స్వస్థతను లేదా మరే కారణం చేతనైనా ఎవరైనా నీతల మీద చేతులుంచి ప్రార్థించారా? (ఎవరైనా తలపై చేతులుంచి వారి కొరకు ప్రార్థిస్తే ప్రార్థించే వ్యక్తి ఏదైనా దయ్యంచే పీడించబడుతూ ఉంటే ప్రార్థించబడుచున్న వ్యక్తిలోకి ప్రవేశించే వీలుంది).

ఈ సమయంలో, దయ్యం పట్టిన వారి లక్షణాల ఫారంను నింపుమని అడుగుతాను (31–43 పేజీలు లేదా దయ్యాలచే పీడించబడడానికి నడిపించే పాపాల జాబితాను నింపుమని అడుగుతాను (పేజీ 62–72) ఇంకా వివరంగా సమాచారం కావాలనుకుంటే, ఈ ఫారాలను ఒకరోజు ముందే నింపి ఇవ్వమని అడుగుతాను. ఈ కాగితాలను, నోట్స్‌ను  వాడి నా ప్రార్ధనను నడిపించేందుకు కొన్ని ప్రశ్నలను అడుగుతాను. ఈ దశకు వెంటనే రావొద్దు. నీవు ఎంత సమాచారాన్ని సీకరిస్తే అంత మంచి ఫలితాన్ని పొందుతావు. డాక్టర్ చికిత్సవలె, ఫలితం మొత్తం ప్రక్రియ మీద ఆధారపడి వుంటుంది.

పాపాల్ని ఒప్పుకోవాలనుకుంటే (1యోహాను 1:9). ఎవరికి ప్రార్ధన అవసరమో ఆ వ్యక్తే పాపాల్ని ఒప్పుకోవాలి. వారి కొరకు నీవు చేయకూడదు. దయ్యాలు ఎలుకల్లా చెత్తచే ఆకర్షింపబడతాయి. ఎలుకలను పారద్రోలాలి అంటే చెత్తను పారవేయాలి. ఇతరులను క్షమించడం కూడా, గతంలో లేదా ప్రస్తుతం గాయపరచినవారిని తల్లిదండ్రులు, జీవిత భాగస్వాములు, ఈ సమయంలోనే జరగాలి. ఎవరితోనైనా ఏదైనా విరోధంగా కలిగివుంటే వారితో సమాధానపడమని చెప్పాలి. ముందు ప్రశ్నలకు వారిచ్చిన జవాబును బట్టి దీన్ని అర్థాన్ని గ్రహించగలుగుతావు గాని ఇప్పుడు విడుదల కొనసాగాలంటే ఇది జరగాలి. క్షమించలేకపోవడం వలన దయ్యాలకు గొప్ప స్థావరాన్ని ఇచ్చినట్లవుతుంది (ఎఫెసీ 4:26).

## క్షమాపణ అనగా నేమి?

క్షమించడం అనగా జరిగిన దానిని మరచిపోవడమో లేదా హాని చేసిన వాడిని వదిలివేయడమో కాదు. పగతీర్చుకోకూడదనే కోరికను కలిగి ఉండడం, మనకు కలిగిన గాయం వారికి కలగాలని కోరకుండడం. మనకు గాయం అయితే వెంటనే గాయం చేసిన వారిని గాయపరచాలనుకుంటాం. న్యాయం కావాలనే కోరిక సాధారణమైనదే అయితే క్షమాపణ అనగా న్యాయాన్ని ఆశించము గాయాన్ని తీసికొని, దానిని మనమే అధిగమిస్తాము గాని మరొకరి మీద కోపంగా మారనీయం. గాయం నుండి వచ్చే ప్రతిచర్య ఉద్వేగమే కోపం అని గుర్తుంచుకుని వారు నీకు చేసిన దానికి బదులుగా వారు శ్రమపడాలనే వాక్కును నీవు కోల్పడమే. నీవు మరచిపోలేవు గాని, ఎప్పుడైతే గాయం లేదా కోపం కలిగిందో, వారు బాధపడాలనే నీ హక్కును నీవు కోల్పోవాలి. దేవుడు మనలను క్షమించేది ఇలాగే. ఆయనకు విరోధంగా మనం చేసిన పాపానికి చెల్లించాల్సిన రుసుమును రాబట్టుకోవాలనే ఆయన హక్కును ఆయన కోల్పోతాడు. అందుకే మనం ఎప్పుడైతే క్షమిస్తామో మన ఆయనలా ఉంటాము, క్షమించనప్పుడు అలాగు ఉండుము. నీవు క్షమించలేకపోతే, క్షమించాలనే ఇష్టం ఉన్నా క్షమించలేకపోతున్నానని దేవునికి తెలియజేయి. దేవుడు నొప్పిని స్వస్థపరుస్తుండగా నీవు క్షమించగలుగుతావు.

**ఇతరులను క్షమించుటకు ప్రార్థన**

"నేను క్షమించబడునట్లు నీవు చనిపోయినందుకు యేసూ, నీకు వందనాలు, నన్ను క్షమించినందుకు నీకు వందనాలు. నన్ను గాయపరచినవారిని క్షమించుట నా హృదయపూర్వకమైన ఎంపిక. (వారిపేర్లు పేర్కొనుము) తిరిగి వారిని గాయపరచునట్లుగా నేను తలంచినా లేదా ఏదైనా చేసినా నన్ను క్షమించుము. నీవు దానిని స్వస్థపరచునట్లుగా ఆ గాయాన్ని బట్టి వారు కూడా అదే విధమైన బాధకు గురయ్యేలా చేయుటకు నా హక్కును నేను యేసు నామాన్ని బట్టి వెనక్కి తీసుకుంటున్నాను. యేసు నామంలో ప్రార్థిస్తున్నాను. ఆమెన్."

పరిచర్యకు ముందు సాగుటకు నీవు భావించినప్పుడు వారికి ఏం జరుగుతుందో వివరించుము వారు దేనినైన ఆశించవచ్చును. దయ్యాలను వెళ్లగొట్టడం అంటె ఏమిటో ప్రజలు అనేక వింత ఆలోచలను కలిగి వున్నారు. ఇది దయ్యాలను వెళ్లగొట్టడం కాకపోయినా (మత పరమైన ఆచారాలచే దయ్యాలు బయటికి లాగేయబడడం) గాని విడుదల అనే దానికి

(స్వేచ్ఛగా అంగీకరించి దయ్యం పట్టిన వ్యక్తి దయ్యానికి ఇచ్చిన చోటును వెనక్కి తీసుకోవడం) తేడా వుంది. నీవు వారి కొరకు ప్రార్థించి దయ్యాలుకు ఇచ్చిన స్థానాన్ని వెనక్కి తీసికొని, వెళ్ళిపోవాలని ఆజ్ఞాపిస్తానని వారితో చెప్పుము. ద్వారాన్ని తెరచి ఒక వ్యక్తిని లోనికి ఆహ్వానించినట్లు, ఆ తరువాత అలాగు ఆహ్వానించకూడదని ఎరిగి మరొకరు ప్రవేశించకుండ మూసివేసినట్లుగాని. ఇంతకు ముందు ప్రవేశించిన వారిని కూడా బయటికి వెళ్లమని ఆజ్ఞాపించాల్సి ఉంది. పాపాన్ని ఒప్పుకోవడం, మార్గాన్ని మూయడం లోనికి వచ్చిన వారిని బయటికి వెళ్ళిపోమ్మనడం. గద్దించడం, వెళ్లపొమ్మని ఆజ్ఞాపించడం గదిని శుద్ధిచేస్తుంది. ఆ క్రమంలోనే ఈ రెండు విషయాలు జరగాలి. భయపడాల్సిందేమి లేదని ప్రజలతో చెప్పాలి (లూకా 10:17-21). భయమే వారికి వ్యతిరేకంగా సాతాను వాడే అతి పెద్ద పరికరమని చెప్పాలి. దేవుడు వారి మనస్సులకు, హృదయాలకు తెలుపుచున్న దానిని సున్నితంగా ఉండాలని చెప్పుము. ఒప్పుకోవాలసిన పాపాలు వారి జ్ఞాపకాలానికి తెస్తే వెంటనే ఒప్పుకునేలా అవకాశం ఇవ్వాలి. విడిచిపెట్టాల్సిన వాటిని దేవుడు చెప్పినట్లు విడిచిపెట్టాలి. చెత్తను పారవేస్తే ఎలుకలు పారిపోతాయి.

వారి వ్యవస్థను విచ్ఛిన్నం చేయుట ద్వారా వారు నిర్మాణాన్ని బలహీనపరచగలవు. ఎందుకనగా వారు ఒకరిమీద ఒకరు ఆధారపడతారు. వారి బిడ్డలను విడగొట్టుము యేసు నామంలో నీ వశం చేసుకొనుము. వంశం, నామం ద్వారా ఏదైనా మార్గం ఉంటే దానిని వెనక్కి తీసుకొనుము. వారిని విడుదల చేయుము. ఆమె నుండి శక్తి నిర్మాణాన్ని నీవు వేరు చేయగలవు. వారి జీవిత భాగస్వామి, తల్లి దండ్రులు లేదా ఇంకెవరైనా ప్రమేయం కలిగివున్నారని నీవనుకుంటే ఆ వ్యక్తులలో దయ్యాలను బంధించుము లేక ఒకరినొకరు సహాయం చేసుకోకూడదని ఆజ్ఞాపించుము. తరచుగా అవే దయ్యాలు ఆ వ్యక్తిని పంచుకుంటాయి గాని ఒక వ్యక్తికే పరిమితి చేయడం సహాయపడుతుంది. విభజించి జయించుము. ఇతర దయ్యాలు వచ్చి ఆక్రమాలను కోరకూడదని ఆజ్ఞాపించుము, బయటివి సహాయపడకూడదని ఆజ్ఞాపించుము. సాతాను పన్నాగం మనలను వేరుచేయడం, దేవుని నుండి, ఇతర క్రైస్తవులను నుండి దూరం చేయడం మరియు మనం బలహీనులుగా ఉన్నప్పుడు మనకు వ్యతిరేకంగా పనిచేయడం. అతనికి విరుద్ధంగా కూడా అదే వ్యూహం పనిచేస్తుంది.

నీవు ఎవరికై ప్రార్థిస్తున్నావో ఆ వ్యక్తి ఒప్పుకోవలసిన పాపాల విషయమై సున్నితంగా ఉండుము దేవుడు నీదృష్టికి పాప విషయాన్ని తెస్తే దానిని ఒప్పుకునేందుకు సాగుము. భయం, క్షమించలేకపోవడం, దోషభావన, గర్వం, పగ, అసూయ లాంటి వైఖరీ సంబంధిత పాపాలను కూడా ఒప్పుకోవాలి.

నీకు వ్యతిరేకంగా పనిచేస్తున్న శక్తులు దయ్యపు శక్తులు అవునా కాదో ఎలాగు గుర్తించగలవు? వారి మూలాలను కనుగొనుటకు ప్రతి ఆత్మను పరీక్షించాలని మనకు ఆజ్ఞాపించబడింది (1 యోహాను 4:1). దైవత్వంలో సవాలు చేయము (1యో 4:1), ప్రభుత్వములు (1కొరింథీ 12:3), యేసు రక్తము (1యో 5:6-7). ఇతర వ్యక్తిలో లేదా నీ ఆత్మలో స్పందనపట్ల సున్నితంగా ఉండుము. దేవదూతలు ప్రజలలో నివాసం చేయవు లేదా దయ్యాలు చేసినట్లు మనుష్యునితో సంభాషణ చేయవు. దయ్యాలు ఎల్లప్పుడు అబద్ధమాడి మోసం చేస్తాయని గుర్తించుకొనుము, దేవుళ్లమని, పరిశుద్ధాత్మలని కూడా చెప్పుకోగలరు. నీ మనస్సులో లేదా నీవు ప్రార్థించే వ్యక్తి మనసుతో వచ్చే ఆలోచనల పట్ల సున్నితంగా ఉండుము. దేవుడు నీకు వివేచించగలిగిన ఆత్మవరాన్ని కలిగిన వ్యక్తిని తోడుగా ఇస్తే అదెంతో సహాయకారంగా ఉండగలదు (అపో 13.9-10, 1 కొరింథి 12:10).

ఇంతకు ముందు చెప్పిన విషయములను జ్ఞాపకం చేసికొనుము. యేసునందు మనం సురక్షితులం. శత్రువు నుండి పారిపోవలసిన అవసరం లేదు. మన శక్తిని, అధికారాన్ని వాడుకోవాలి. దయ్యాల ప్రవేశాలన్నింటిని ఒప్పుకొని వెనక్కి తీసికోవాలి. ముందే జాగ్రత్తపడుము.

యేసు నామంలో వెళ్లిపొమ్మని దయ్యాలకు ఆజ్ఞాపించుము (మత్తయి 10:1; లూకా 9:49; 10:17; మార్కు 8:22). యేసునందలి విశ్వాసంతో చేయుము (మత్తయి 17:18-27; యోహాను 5:4), భయపడవద్దు (యెహోషువా 1:9; 10:9; 23:9-11, లేవీ 26:8, నిర్గమ 14:8, నిర్గమ 14:13, 1 సమూ 17:45-47, 2 సమూ 22:33-35, 40-4), ప్రార్థించే వైఖరిని కలిగి ఉండుము. దేవుని పట్ల సంభాషణలో సున్నితంగా ఉండుము (మార్కు 9:29). గర్వపడొద్దు, దీనుడవై ఉండుము, క్రీస్తుకు లోబడుము (లూకా 10:10, 2 పేతురు 2:11, అపొ.కా. 19:12-6). యేసు అధికారంతో దయ్యాలను వెళ్లగొట్టినప్పుడు, ఆయన వాటిని ఎక్కడికి వెళ్లమన్నాడో అక్కడికి వెళ్లిపొమ్మని ఆజ్ఞాపించుము. వారికి విరుద్ధంగా ఆయన శిక్ష విధించినట్లుగా (కీర్తనలు 149:6-9; రోమా 16:20, యోబు 30:3-8). గృహము దేవుని పరిశుద్ధాత్మతో నింపబడాలి, దయ్యాలు వెళ్లగొట్టబడిన తరువాత లేకపోతే కడపటి స్థితి మొదటిస్థితి కంటే, ఘోరంగా ఉండును (మత్తయి 12:43-45.)

కొన్నిసార్లు నీవు ప్రార్థించే వ్యక్తిమీద చేతులంచి ప్రార్థించేలా దేవుడు నిన్ను నడిపించవచ్చును. కొన్ని సందర్భాలు యేసుకూడా అలాగు చేసెను (లూకా 4:29, 13:11--23, మత్తయి 8:15), ఆరంభసంఘం చేసినట్లు (1 కొరింథీ 1:14, 12:4, 2 కొరింథీ 1:12, యాకోబు 5:13-16). ఈ విషయములో దేవుని నడపింపుకై సున్నితంగా ఉండుము,

ఆయన నిన్ను నడిపించినట్లుగా చేయుము.  ఒక విధానం మరో విధానం కన్నా శ్రేష్టం కాదు దేవుడు చేయమన్నట్లు చేయుటకు ఇష్టపడడం నిర్ణయాత్మకమైన విషయం.

సాధ్యమైనంత వరకు లేఖనాలను వక్కానించుము (మత్తయి 4:1–10). దేవుని వాక్కులు ఎంతో శక్తివంతమైనవి. సాతాను శక్తులలో పోరాడుటకు వాక్యం ఎంతో బలమైన సాధనము (హెబ్రీ 4:12), మన అధికారం దేవుని వాక్యం (1 యోహాను 2:14), దేవుని వాక్యమనే ఖడ్గమే మన యుద్ధాయుధం.

యేసు స్తుతించబడడం దయ్యాలకు ఇష్టముండదు గనుక క్రైస్తవ సంగీతాన్ని వినిపించడం, ఇంటిలో వినడం విడుదల సమయంలో లేదా ఇతర సమయాల్లో ఎంతో సహాయకంగా ఉండును (1 సమూ 16:23). స్తుతిలో శక్తి వుంది (కీర్తనలు 22:3), నీ యుద్ధ పోరాట ప్రార్థనలో స్తుతిని వాడుము. ప్రార్థనలో నీవు దేవుని స్తుతించగలవు లేదా విడుదల సమయంలో పాడగలవు (లేదా ఆ తరువాత) ఎప్పుడను దాడి జరిగితే అప్పుడు దీనిని వాడుము.

దయ్యాలతో మాట్లడకుము. వ్యక్తి మనస్సుకు సందేశాన్ని ఇవ్వడం లేదా ఒక వ్యక్తి ద్వారా మాట్లాడం అనుమతించకూడదు. విడుదల ఉద్దేశం దయ్యాలతో పరిచయం చేసుకోవడం కాదు గాని వాటిని తొలగించడం. వాటితో నీవు మాట్లాడితే నీవు ఒక మాధ్యమంగా మారిపోతావు, అది నిషేధించబడింది (1 ద్వితి 18:9–13). వాటితో మాట్లాడ కూడదనుటకు మంచి కారణాలు గలవు– యేసుగాని (మార్కు 1:25) లేదా పౌలు గాని (అపొ 16:17) ఆపని చేయలేదు. వారు అబద్ధాలు చెప్పుతారు. మోసం చేస్తారు (యోహాను 8:44) వారు చెప్పేదానిని నీవు నమ్మలేవు. ఆయనతో మాత్రమే నీవు సంప్రదింపులు కలిగి ఉండాలని దేవుడు కోరుతున్నాడు (ద్వితి 4:24). పరిశుద్ధాత్మ ద్వారా మనం సర్వసత్యాన్ని తెలుసుకోగలము, మరి శక్తిని పొందగలం (1 యోహాను 8:31–32, 1 కొరింథీ 12:7–11). నీవు వాటితో గుర్తింపునిస్తావు, విడుదల ప్రక్రియను మరింత కఠిన తరం చేసే వీలుంది అంతేగాక నీలో గర్వం ప్రవేశించే వీలుంది. మరో విషయమేమిటంటే, వారు పూర్తిగా మోసగాళ్ళు, అబద్ధికులు. వారి నుండి ఎలాంటి మంచిది రాదు.

## అసలు విడుదల లేకపోతే లేదా ఆలస్యంగా జరిగితే ?

మనం ప్రార్థించాలనే దయ్యాలను వెళ్లగొట్టబడడం కంటే దేవుడు గొప్ప ఉద్దేశాన్ని కలిగి వున్నాడని గుర్తుంచుకొండి. కొన్నిసార్లు ఆలస్యమవుతుంది. కొన్నిసార్లు యేసుకూడా కొంత సేపటివరకు ప్రయాసపడవలసి వచ్చింది (లూకా 8:31) సాధారణంగా, విడుదల

ఒక ప్రక్రియ. ఉల్లిగడ్డపైన పొట్టును వలిచినట్లుగా ఉంటుంది. క్రొత్తపాపం బయలుపరచబడగానే, అది తీసివేయబడగానే, సాతాను శక్తుల నుండి ఎక్కువ ప్రాంతాన్ని స్వాధీనం చేసుకున్న ప్రాంతాన్ని పరిశుద్ధాత్మచే నింపబడుటకు వీలు కలిగిస్తుంది. అంతేగాక ఆధ్యాత్మికంగా ఎదుగుటకు దోహదం చేస్తుంది. (కీర్తనలు 59:11, 119: 50, 67,71). మరో "పొర" తొలగించబడక ముందు. అందుకు యెహోషువా నాయకత్వంలో యూదలు వాగ్ధాన భూమి కొంచెం కొంచెంగా స్వాధీనం చేసుకోగలుగుతారు ఒకేసారి స్వాధీనం చేసుకోకుండా, కనానీయులను వెంటనే వెళ్లగొట్టితే, సింహాలు వచ్చి వారిని కబలించేది ఇతరులకు సహాయం చేయుటకు నేర్చుకునే ప్రక్రియ ఇందులో నిమగ్నమై వుంది (2 కొరింథి 1:3–4). కొన్నిసార్లు సంపూర్ణం విడుదల అసలెన్నటికి రాదు. పౌలు శరీరంలో ముల్లు దానికి ఉదాహరణ (2 కొరింథీ 12:7), దాని భరించుటకు దేవుని కృపచాలును అని సాక్ష్యమిచ్చాడు పౌలు. మనం ఆయన మీద ఆధారపడి వుండుట ఎంతో నేర్చుకోవాలి అని దేవుడు కోరుతున్నాడు (కీర్తనలు 119:59–192) ఒకవేళ దయ్యపు మార్గాలను మూయకపోతే, దయ్యాల పీడను కొనసాగుతుందనుకోండి (కీర్తనలు94:12–16, 81:11–14).

జరుగవలసిందంతా జరిగిందని నీవు భావించడం ఆరంభించగానే నీవు వెళ్లుచున్న దిశను మార్చుకోవచ్చు. ఎవరి గురించి ప్రార్థిస్తున్నావో ఆ వ్యక్తి ఏమైనా పంచుకోవాలనుకుంటే పంచుకోవచ్చునని అడుగుము. అదేదైనా సరే. వారు ప్రార్థించాలనుకుంటున్నది లేదా మాట్లాడాల్సిందేదైనా వుంటే చెప్పుమని అడుగుము.

మళ్లీ జ్ఞానానికై ప్రార్థించుము. ఈ సమయంలో ఇంకా పరిష్కరించాల్సిందేమైనా వుంటే బయలుపరచమని దేవుని అడుగుము, ఆయన నిరంతర సలహాలకై నడిపింపుకై అడుగుము. ఇంకా ఏమైనా చేయాల్సింది ఉంటే అడుగుము. కొన్నిసార్లు ఆధ్యాత్మిక ఎదుగుదల మరియు పరిపూర్ణత అవసరమై ఉంటుంది. కొన్నిసార్లు పాప పర్యవసానాన్ని సరిచేయాల్సి వుంటుంది. విశ్వాసం పరీక్షింపబడుతుంది. మరీ తరచుగా మరి కొన్ని దయ్యాలు లేదా పాలకులతో వ్యవహారించాల్సి వస్తుంది (దయ్యాలే గాని నాయకులు).

ఏం జరిగిందో వారు గ్రహించేలా చూడుము మరియు కొద్ది గంటల్లో రోజుల్లో ఏది జరుగునని ఆశించాలో అర్థం చేసుకునేలా చూడుము. శత్రువు సాధారణ పన్నాగాలే అనగా సందేహం, అవిశ్వాసం, దోష భారం, నమ్మకంగా ఉండుమని, ప్రార్థించమని, బైబిలు చదవమని, వాక్యాలను కంఠస్థం చేయుమని, దాడి జరిగినప్పుడు వాక్యాలను వాడమని ప్రోత్సహించుము వారడిగిన ప్రశ్నలను వ్రాసుకొనుము. వారి జీవితాలలో దయ్యాలు ఖాళీ

చేసిన స్థలాన్ని పరిశుద్ధాత్మ చే నింపుకోకపోతే, దయ్యాలు అధిక సంఖ్యలో తిరిగి వస్తాయి (లూకా 11:24-28, మత్తయి 12:43-45).

అవసరమైనపుడు ప్రార్థనకై నిన్ను పిలువుమని వారిని ప్రోత్సహించుము వారి ప్రతి చర్య సాత్వికంలో కూడినదై గర్వానికి విరుద్ధంగా ఉంటుంది, ఆ విధంగా అది విడుదల కలుగజేసేదిగా ఉంటుంది. ప్రార్థన అవసరానికై పిలుస్తారని దయ్యాలు తెలుసుకున్నప్పుడు అవి దాడి చేయుటకు సంకోచిస్తాయి. ఒకవేళ ఒక్కడే ఆ ప్రయత్నం చేస్తే ఎలాగు ఎదిరించాలో దయ్యాలకు తెలుసు.

ఇది ఒక ప్రక్రియ అని, ఒకసారి, ఒకరోజులో జరిగేదికాదని జ్ఞాపకం చేయుము. అది అంత స్పష్టంగా ఎండిపోయినట్టుగా ఉండదని గ్రహించాలి. పౌలు శరీరంలోని ముల్లును జ్ఞాపకం చేసికొనుము. చివరికి దేవుడు చెప్పిందే ఆఖరుది, దయ్యాలు చెప్పింది కాదు. యోబును జ్ఞాపకం చేసుకొనుము. దయ్యాలు వెళ్ళి పోయావని మనం అనుక్నుప్పటికి అవి అట్లాగే ఉంటే మనం చేయవలసిన మొదటి పని ఏమిటంటే, మనకు ఆయన ఏమి బోధించబోవుచున్నాడో తెలుపుమని దేవుని అడగాలి. మనమేమి చేయాలో చూపించమని అడగాలి. మన ఎదుగుదల నిమిత్తమే ఆయన వాటిన్నింటిని వాడుతాడు. సహనాన్ని నేర్చుకోవాలనుకుంటున్నాడేమో, ఓపికను? పాపం యొక్క మూలాలకు వెళ్లాలనుకుంటున్నాడేమో? మనకు మనం దీనంగా ఉండాలి? నమ్మకం? మనం ఇతరులకు ఒక మాదిరిగా ఉండేందకు ఇతరులకు ఒక మాదిరిగా ఉండేందుకు, (యోబు వలె) మనం అడిగే ప్రశ్నలకు ఆఖరు జవాబు దేవుని చిత్తంలో దొరుకుతాయి గాని దయ్యాల శక్తితో లేదు.

ప్రార్థన కృతజ్ఞతలతో ముగించుము. దేవుడు చేసిన దానికి స్తోత్రాలు చెల్లించుము. ఆ వ్యక్తిలో ఆరంభించిన సత్కార్యాన్ని కొనసాగించుమని దేవుని అడుగుము. వారి సంరక్షణ, ఎదుగుదలకై ప్రార్థించుము. వారి జ్ఞాపకాలు నయం అవునట్లుగా ఖాళీయైన భాగాలు పరిశుద్ధాత్మచే నింపబడునట్లుగా అడుగుము. దయ్యాలు తిరిగి రాకుండా లేదా మిగతావి అదే పనిని కొనసాగించకుండా నిషేధించమని వారిని ఆశీర్వదించమని, ఆయన మహిమ ఘనతల నిమిత్తం, దేవుని అడుగుము.

# సారాంశము

**విజయవంతమైన, శాశ్వతమైన విడుదలకు కావలసినవి.**

**1. దీనత్వం -** నిన్ను బట్టి బలాన్ని బట్టి గర్వించకూడదు (యాకో 4:6-75,

**2. యధార్థత -** ఏదైనా పాపం వుండే ఒప్పుకొనుము (కీర్తనలు 32:5, 139:23-24)

**3.. ఒప్పకోలు :** ప్రతి పాపాన్ని యేసు రక్తం క్రిందకి తెమ్ము, ఇతరులను క్షమించేలని తప్పు లేకుండా చూసుకొనుము – (మత్తయి 6:14:15; 18:21-35)

**4. క్షమాపణను అంగీకరించుట -** దోషభారాన్ని మోయకుము (1 యోహా 1:9)

**5. పశ్చాత్తాపము :** ప్రతి పాపం నుండి వైదొలగాలనే వైఖరీ – ఆమోసు 3:3, యెహె 20:43).

**6. కీడును విడచిపెట్టాలి -** సాతానుకు మార్గం తెరచిన ప్రతి దానిని మాట ద్వారా తిరస్కరించాలి. ఆ తెరచిన మార్గాన్ని వెంటనే తిరిగి తీసుకోవాలి. చేసిన తప్పును సరిచేసికొనుటకు చేయవలసిందలా చేయాలి (అపొ. కా. 19:18-19), మత్తయి 3:7-8)

**7. ప్రార్థన -** యేసు నామంలో నిన్ను విడుదల చేయమని అడుగుము (యోవేలు 2:32). యేసు నామంలో దయ్యాలను వెళ్లగొట్టే అధికారం నీకుంది, దానిని వాడుకోవాలని దేవుడు కోరుతున్నాడు.

**8. పోరాటాన్ని కొనసాగింపుము -** పాపానికి, సాతానుకు వ్యతిరేకంగా అనుదిన ప్రార్థన, పోరాటం కొనసాగించాలి.

# సి. విడుదల గురించిన నిర్థిష్టతలు

**శారీరక స్వస్థత:**

ఆధ్యాత్మిక విడుదలకు శారీరక స్వస్థతకు మధ్య తరచుగా బలమైన సంబంధం ఉంది. దయ్యాలు వదిలి వెళ్లినప్పుడు శారీరక సమస్యలు తొలగిపోతాయి అలా ఎందుకనగా శారీరక సమస్యలు దయ్యాలవలె కలుగుతాయి. బైబిలులో ఉదాహరణలు; అంగవైకల్యం (లూకా 13:11). పౌలు శరీరంలో ముల్లు (కంటి రోగం?) (2కొరింథీ 12:7), మూగతనం (కొన్నిసార్లు చెవిటితనం (మత్తయి 9:32–33; 12:22; మార్కు 9:17–18, 24–25), గ్రుడ్డితనము (మత్తయి 12:22), మూర్ఛవ్యాధి (మార్కు 1:26; 9:17–18, 20, 22, 25 మత్తయి 17:15,18, లూకా 9:39) పుండ్లు (చర్మ కాన్సర్) (యోబు 2:7), గాయాలు, నొప్పులు (కీర్తనలు 78:49. ఐగుప్తులో తెగుళ్లకు దయ్యాలే కారణం. సాతాను అన్నిరకాల శారీరక వేదనలు తేగలడని (యోబు 2:7–8), మరణాన్ని సహితం తేగలడని బైబిలు పేర్కొంటుంది (యోబు 1:19).

విడుదల ఫలితంగా శారీరక స్వస్థత కలుగవచ్చును. ఏదైనా దయ్యాలు శారీరక సమస్యలను తీసికొని వస్తే అవి దయ్యాలను వెళ్లగొట్టగా తీరిపోతాయి. తరాల ఆత్మలు తరతరాలుగా అవే రుగ్మతలను పుట్టించగలవు. శారీరక సమస్యలు సాధారణంగా దేవుని ముఖ్య సమస్యకాదు గాని హృదయం ఆధ్యాత్మికస్థితి ఎంతో ముఖ్యమైనది. మనం తరచుగా రోగలక్షణాలు తొలగిపోవాలని ప్రార్థిస్తాము. దేవుడేమో ఆయనను వెదకాలని, దాని ద్వారా ఆయన మనకు ఏమి నేర్పించాలనుకుంటున్నాడో కనుగొనుమని చూస్తున్నాడు. పౌలు శరీరంలో ముల్లు దీనికి మంచి ఉదాహరణ. ఆ దయ్యం అతనిలో నుండి విడిచివెళ్ళుట దేవుని చిత్తం కాదు గాని, ఆ అనుభవము ద్వారా పౌలు ఆధ్యాత్మికంగా బలపడాలని దేవుని చిత్తం.

శరీర సమస్య అంటే, అదెప్పుడు ప్రారంభమైందో కనుగొనడం మంచిది, ఆ సమయంలో ఇంకేమి జరుగుచుండెనో చూడాలి. శారీరక లక్షణాలను మాత్రమే తొలగించుటకు, దయ్యామో లేదా ఆధ్యాత్మికమా మరేదైనా ఉందా అని చూడాలి. ప్రతి రోగం దయ్యాలవలననే కలిగిందికాదని తెలుసుకోవాలి. దయ్యం ప్రమేయం లేని శారీరక రుగ్మతలను యేసు స్వస్థపరచెను (మత్తయి 4:23–24), 8:16–17, యెషయా 53:4,ల నెరవేర్పు; మార్కు 1:34, అపొ.కా. 10:34, దయ్యాల ప్రమేయం లేని రోగాలను గురించి బైబిలు స్పష్టంగా చెబుతుంది. తీవ్రమైన కడుపునొప్పి (మత్తయి 4:24), మూర్ఛ (మత్తయి 4:24), పక్షవాతం (మత్తయి 4:24 అపొ. కా. 8:7) కుష్ఠు(మత్తయి (10:8), గ్రుడ్డితనము

(లూకా 7:21), అంగవైకల్యం (అపో. కా. 8.7), మిగతా వివిధ రోగాలు (మత్తయి 4:24). కొన్ని రోగాలు మూర్ఛలాంటివి దయ్యాల వలన కూడా కలుగవచ్చు. ప్రకృతి సంబంధంగా కూడా కలుగువచ్చును అనేది వాస్తవము.

ఒకే సమయంలో యేసు దయ్యాలను వెళ్లగొట్టి స్వస్థపరచెను. ఆయన ఇది చేయగలడని చెప్పెను (లూకా 13:32). ఆయన పరిచర్య ఆరంభంలో ఎలా చేసెను (మత్తయి 4:23-24; 8:16, మార్కు 1:34, లూకా 4:41), తూరు సీదోను చుట్టు ప్రక్కల ప్రాంతాలలో చేసెను పరిచర్య మధ్యలో (లూకా 6:18-19) ఆయన పరిచర్య మధ్యలో (లూకా 7:21), యేసును అనుసరించిన అనేకమంది స్త్రీలు దయ్యాల నుండి వ్యాధుల నుండి ఏకకాలంలో విడుదలపొంది స్వస్థత నొందిరి (లూకా 8:2).

దయ్యాలను వెళ్లగొట్టి, వ్యాధులను స్వస్థపరచిన సంఘటనల వృత్తాంతాన్ని స్పష్టంగా వివరంగా మనం చూడగలం (మార్కు 6:13, అపో.కా. 5:16) సమయంలో ఫిలిప్పును ఈ విధంగా చేశాడు. (అపో.కా.8:7) ఎఫెసీలో పౌలు ఈ విధంగా చేశాడు (అపో.కా. 19:12)

ఆ విధంగా, వ్యాధులన్ని దయ్యాల వలనే కలిగినవి అని అనుకోకుండా, ఇది కేవలం దయ్యాల వలన, మరోటి మరో కారణం వలన కలిగినదని ఖచ్చితంగా చెప్పలేము. శారీరక రుగ్మత దయ్యాల వలన కావొచ్చును. అయితే రోగులంత దయ్యాలచే పీడించబడుచున్నారని చెప్పజాలము. మన రోజుల్లో దయ్యాల వలన వ్యాధులు వస్తాయని అతి తక్కువగా చెప్పడం చూస్తాం ఆ విధంగా మన స్వస్థత పొందలేక పోతున్నాము. ఒక వ్యాధి దయ్యాల వలన కలిగినది లేదా అవి ఎలాగు చెప్పగలం?

**కొన్ని సూచనలు:**

డాక్టర్లు ఎలాంటి ఉపశమనాన్నిగాని, స్వస్థతనుగాని తీసుకొని రాలేకపోతే, కుటుంబంలో ఒకేరకమైన జబ్బు తరతరాలుగా కనబడుతూ ఉంటే, వ్యాధి వింతగా లక్షణాలను ప్రదర్శిస్తూ వుంటే, (రోగ లక్షణాలు కనబడి మాయమైపోతూ ఉంటే) లేదా అది దయ్యపు ప్రభావం అని ప్రార్థిస్తే పోతుందని నీ ఆత్మలో నీవు బావిస్తే;

మనం యేసు మాదిరినే అనుసరించి విడుదల నుండి శారీరక రోగాలను తొలగించాలి ఆయన జ్వరాన్ని గద్దించగానే వెంటనే తగ్గిపోయినది, బలం వెంటనే తిరిగి కలిగింది (లూకా 4:39). స్వస్థపరచుటకు యేసుకు శక్తి అంతరంగంలో నుండి వచ్చిన కనీసం ఒక సంఘటన మనం చూడగలం (లూకా 6:19). విడుదలను, స్వస్థతను తెచ్చుటకు ఆయన చేతులను వ్యక్తిమీద తరచుగా ఉంచేవాడు (లూకా 4:40, 13:13; 4:29, మత్తయి 8:15, లూకా 13:1-13).

ఈ రోజు మనం దయ్యాలను వెళ్లగొట్టి స్వస్థతను చేకూర్చాలంటే దేవుని **బలం మరియు శక్తితోనే** మనం చేయ్యాలి. విడుదలద్వారా స్వస్థత కలిగించుటకు ఆయన ఎంపిక చేసుకుంటే అది ఆయన చిత్తము. మనం ఆయనను కోరకూడదు లేదా అది తగినంత మన విశ్వాసం మీద ఆధారపడినదని భావించకూడదు. ఎవరినైనా మరియు అందరిని స్వస్థ పరిచే వరం ఈనాడు ఎవ్వనికి లేదు. విడుదల జరిపించినప్పుడు స్వస్థత కొరకు ప్రార్థించుట సరైనదే, ఫలితాన్ని మాత్రం దేవునికే వదలివేయాలి. ఆ వ్యాధికి కారణమైన దయ్యాన్ని విడిపించడం కూడా అవసరము. తరచుగా దయ్యాలు మన ఆరోగ్యాన్ని పరోక్షంగా పాడుచేస్తాయి. ఎలాగంటే, మనకు హానిచేసే ఆహారాన్ని భుజించేలా చేయడం లేదా పనులను చేయడానికి పురికొల్పడం. ఆ విధాంగా మన ఆరోగ్యాన్ని పాడుచేయడం. వీటన్నింటిని యేసు నామంతో అధిగమించాలి (మత్తయు 10:1). కొన్ని సార్లు దేవుడు నిన్ను నూనెతో అభిషేకించేలా, స్వస్థత చేకూర్చే పరిశుద్ధాత్మకు గుర్తుగా నడిపించవచ్చును (మార్కు 6:13). నూనె మీదగాని, అభిషేకించే విధానం లేదా వ్యక్తియందు నమ్మకం ఉంచకుము. అది కేవలం సాదృశ్యరూపకమే. కాబట్టి, డాక్టర్లు ఎలాంటి ఉపశమనాన్ని తీసుకొనిరానప్పుడు అలాంటి వ్యాధులు దయ్యాల వలన కలిగినవని తెలుసుకొనుము. ఒకవేళ డాక్టర్లు బాగుచేసే రోగాలు సహితం దయ్యాల వలన కలిగినవి కావొచ్చును. ఆ వ్యక్తి జీవితంలో దయ్యపు లక్షణాలు కనబడినట్లయితే, నీవు ప్రార్థించేటప్పుడు వీటిని మనస్సులో ఉంచుకొనుము. ఏ వ్యాధి బాగు చేయబడినదికాదు. ఇది దయ్యపు ప్రభావం వలన కాదని ఎల్లప్పుడు నిర్ధారణ చేసుకొనుము (జ్ఞానము కొరకు దేవుని అడుగుచు యేసు నామంలో దయ్యాన్ని వెళ్ళిపొమ్మని ఆజ్ఞాపిస్తూ). నీ పోరాట ప్రార్థనలో ఉద్వేగపరమైన, ఆధ్యాత్మికపరమైన రుగ్మతలను ఎదుర్కొంటున్నప్పుడు, శారీరక రుగ్మతలను వదిలి వేయకూడదు. భయపడకుము! దేవుని ఆమోదంతోనే దయ్యాలు రోగాలను తేగలవు (యోబు 1:6-12).

### హెచ్చరిక

దయ్యాలు రోగాలకు కారణమవుతాయి గనుక, వాటి వలన కలిగిన శారీరక వ్యాధులను ఆపివేయుట ద్వారా "నకిలీ స్వస్థతలను" కూడా అవి తీసుకొని రాగలవు (మత్తయి 12:24, 24:24, 2థెస్స 2:9, ప్రక 16:14). దేవుని చిత్తం మరియు వాక్యం ప్రకారం జరుగని అద్భుత స్వస్థలను ఇది వివరిస్తుంది.

### ఉపవాసం

ఉపవాసం నేడు తరచుగా నిర్లక్ష్యము చేయబడింది గాని సరైన ఉద్దేశంతో చేస్తే అది ఆధ్యాత్మిక పోరాటంతో నిజమైన సహాయం కాగలదు. యేసు తరచుగా ఉపవాసమున్నాడు (మత్తయి 4:1-11). తన శిష్యులు ఉపవాసము ఉంటారని భావించాడు (మత్త 6:16లో "ఉపవాసమున్నప్పుడు" అన్నాడేగాని "ఒక వేళ" ఉపవాసముంటే అని అనలేదు. ప్రార్థనతో కలిసి దాని ఆచరించినప్పటికీ ప్రార్థనకు భిన్నముగా, ఉపవాసం ఒక ఆధ్యాత్మిక అభ్యాసము. నేడు ఇంకా మనం చేయవలసింది (మత్తయి 9:15). సాధారణంగా ఆహారం మాని ఉపవాసం

చేస్తారు (మొత్తం లేదా ఒంటిపూట భోజనం లేదా కొంత స్వీటు తీసుకోవడం ద్వారా ఉపవాసం చేస్తారు.) కొన్ని సార్లు త్రాగుడు మానేస్తారు. కొన్నిసార్లు మానరు. కొన్ని సార్లు నిద్రకు, వైవాహిక సుఖానికి కూడా దూరంగా ఉంటారు (2 కొరింథీ 6:5, 11:22, కొరింథీ 7:3–5) ఎప్పుడు, ఎలాగు నిన్ను దేవుడు ఉపవాసముండాలని నడిపిస్తాడో దానికి సున్నితంగా ఉండుము.

పాపాన్నిబట్టి నిన్ను నీవు శిక్షంచుకొనుటే నీ ఉపవాసం ఉద్దేశం కాకూడదు లేదా ఆయన నీకు కొన్ని సందర్భాల్లో ఎక్కువ మేలు చేయునట్లు, దేవుని పట్ల నీ యథార్థతను నిరూపించుకొనుట కాకూడదు. ఆకలి దీనత్వాన్ని సూచిస్తుంది. (కీర్తన 69:10 ద్వితి 8:2–3, 11–14; హోషేయా 13:6), ఆకలి సహించడం వలన ఆత్మ క్రమశిక్షణ, గర్వానికి వ్యతిరేకంగా పోరాడగల్గుట (ఎజ్రా 8:21; యెహో 58:3). ఉపవాసం విధేయత వైఖరిని కలిగిస్తుంది. దేవునికి సమీపంగా ఉండుటకు, దేన్నైనా త్యాగం చేయడానికి ఇష్టతను ఇది చూపుతుంది. దేవుని చిత్తం, మహిమ విషయాల్లో నీవు ఎంతో తీవ్రంగా ఉన్నావనే సత్యాన్ని దయ్యాల శక్తులకు హెచ్చరిక చేస్తుంది (యిర్మీయా 29:13–14). ఆత్మ నియంత్రణకు ఒకడు దేవుని మీద ఆధారపడుటను నేర్చుకోగలడు. ఇది ఉపవాసం వలన కలిగే ఉపప్రయోజనం. ఆ విధముగా వారి ఆకలిని సరిగ్గా నియంత్రంచుకోగల్గుతారు (1 కొరింథీ 6:12–13; 2 పేతురు 2:19). దైవిక పాపాల విషయంలో కూడా ఆత్మ నియంత్రణను కలిగి ఉండుటకు ఇది సహాయపడుతుంది.

ఆహారాన్ని మానివేయడమే ఉపవాసమని మనం సాధారణంగా అనుకుంటాము, అయితే వివిధ రూపాల్లో ఉపవాసం ఉండవచ్చును. పాక్షిక ఉపవాసం – ఇందులో కొన్ని రకాల ఆహారపదార్థాలను తీసుకోవచ్చు. ఉదా: మాంసాహారాన్ని, పూర్తిగా ఆహారాన్ని మానివేసి, కేవలం పానీయాలనే (ద్రవపదార్థాలనే) తీసుకొని ఉపవాసం చేస్తారు.

దేవుని చేతిని కదుపుటకు బలవంతం చేయుటకు లేదా వెంటనే ప్రార్థనలకు జవాబు పొందుటకు ఉపవాసం చేయకూడదు. సరైన ఉద్దేశంతో ఉపవాసం చేయాలి. ఏ ప్రయోజనం లేకుండా చేయాలి (మత్తయి 6:6–18, యెషయా 58 అధ్యాలూకా 8:11–12). ఉపవాసం లోబడే వైఖరిని కలిగిస్తుంది. (దేవుని మాత్రమే సంతోషపెట్టాలనే కోరిక, తనను కాక) ప్రార్థనకు అదనపు సమయాన్ని కల్పించుకుంటుంది. ఆపకుండా ప్రార్థించమని ఆకలి జ్ఞాపకం చేస్తుంది, ఆకలినే దేవునికి త్యాగపూరిత బహుమానముగా సమర్పించవచ్చును.

క్రమంగా ఉపవాసాన్ని పొడిగించుకోవడం మంచిది. ఉపవాసం ముందు ఆ తరువాత ఎలాంటి ఆహారం తీసుకోవాలో నేర్చుకొనుటకు సహాయపడే పుస్తకాలు, వ్యాసాలు అనేకం ఉన్నవి. ఉపవాసముండే వానిమీద కాదు దేవుని మీద దృష్టిని నిలపాలి. శత్రువు ఉపవాసాన్ని గర్వానికి మూలంగా వాడి ఉపవాసం ప్రక్రియనే భ్రష్టు పరచగలడు.

**బిడ్డలు**

మనం చూసినట్టుగా, బిడ్డలు కూడా దయ్యాలచే పీడించబడవచ్చును. వాస్తవానికి, మనకు తెలిసిన దానికంటే మరింత అధికంగా ఇలాంటి సంఘటనలు జరుగుచున్నవి. పసిపాప రాత్రిపూట కెవ్వున కేకవేయడం, పెద్దవారు పడకలో మూత్రం పోసుకోవడం, లేదా అవిధేయత చూపడం, మొండిగా ప్రవర్తించడం ఇవన్ని దయ్యపు పీడిత చేష్టలే. నిన్ను లేదా పాపను ఓడించాలన్న ప్రతదీ సందేహించదగినదే. దేవుని విడుదల వారికి కూడా కలదు.

శారీరక రుగ్మతతో బిడ్డను పీడించే దయ్యపు పీడనాలను గురించిన అనేక నమోదులు బైబులులో కలవు (మత్తయి 17:15, మార్కు 9:18, 25). వారి ఉద్వేగాలను తమాయించుకోలేని విధంగా బాధిస్తాయి (మార్కు 9:17, 22). శారీరకంగా హానిచేయాలని చూస్తాయి (మార్కు 9: 20–22). దయ్యాలు వాటి చెడు స్వభావాన్ని బిడ్డల ద్వారా ప్రదర్శించి వారిని అపవిత్ర పరుస్తాయి (మార్కు 9:19, 23). వెళ్ళిపొమ్మని బలవంతం చేసినప్పుడు మరణపు లక్షణాలను ఆ పాపలో కల్గించవచ్చును కూడా (మార్కు 9: 26–27).

ప్రథమ సంతానం, జేష్టపుత్రుని మీద మొదట దాడి చేయడం సామాన్య విషయము. జ్యేష్ట పుత్రుని యూదులు దేవునికి ప్రతిష్ఠిస్తారు, సాతాను తనకు కావాలని వారి మీద దాడి చేస్తాడు. కుటుంబంలో జ్యేష్ట కుమారుని మీదే ఆధ్యాత్మకంగా తరచుగా దాడి జరుగును.

తాను సమస్యకాదని తనకు సమస్య ఉందనే సత్యాన్ని పాప అర్థం చేసుకునేలా చేయాలి. మనం అనుకున్న దానికంటే అధికంగా పిల్లలు ఈ విషయంలో ఎంతో జ్ఞానాన్ని కలిగి వుంటారు. వారి తలలో శబ్దాలను విని వుంటారు, రాత్రపూట వారి మదిలో ఏదో అలజడిని చూసి ఉంటారు. వారు చెప్పేది వినుటకు సమయం తీసుకొనుము. ప్రశ్నలను అడిగి వారి జవాబులను జాగ్రత్తగా వినుము. వారి స్థానంలో నీవుంటే ఎలాగుంటుందో ఆలోచించుము – మృదువుగా అన్ని కోణాలలో శోధించుము – ఊహించుకోవచ్చు – వారు చెప్పే వాటన్నింటిని తీవ్రంగా తీసుకొనుము – వారు చెప్పిన వాటిని గురించి ప్రార్థించుటకు వాటిని వ్రాసుకొని పెట్టుకొనుము – దేవుని నడిపింపుకు సున్నితంగా ఉండును. నీ స్పందనతో, ఆలోచనతో వెళ్లుము. కొన్నిసార్లు ఇలాంటి సందర్భాలలో అవి దేవుని నుండి వస్తాయి. ఈ విషయాలను అర్థం చేసుకొనుటకు జ్ఞానానిమ్మని దేవుని ప్రార్థించుము (యాకోబు1:5).

ఆధ్యాత్మిక పరిధిలోని విషయాలపట్ల పిల్లలు సున్నితంగా ఉంటారు. వారి బాల్య దశలో దేవదూతలకు సంబంధించిన కథలు చెబుతుంటారు. కీడు విషయంలో కూడా చాలా సున్నితంగా ఉంటారు. గతంలో ఆ స్థలంలో, ఆ గృహంలో జరిగిన క్రియలు లేదా మాట్లాడిన మాటల ద్వారా ఆ చోటు దయ్యాలకు మార్గం తెరచి ఉండొచ్చును ఆ గృహంలో. నీ గృహంలో కొన్ని స్థలాల్లో సమస్యలు జరుగుతూ ఉంటే విశేషంగా, భయం, లేదా సాతాను శక్తులకు ఉన్న మార్గాన్ని తిరిగి వెనక్కి తీసుకొన్నాయి. గోడల మీద నూనెతో సిలువ గుర్తులను వేయుము, ఎప్పుడు వెలుగు ఉండేలా లైట్లు వేసి ఉంచుము. దయ్యాలు ద్వేషించే యేసు స్తుతి గీతాలును వినిపించుము. ఎక్కడ ఆ గదిలో భయం కలిగిస్తున్నదో బాబును అడిగి ఆచోట విశేషంగా యేసు నామంలో ప్రార్థించుము. పెద్దవారికంటే చిన్నపిల్లలో ఇలాంటి విషయాలు సున్నితంగా ఉంటారు.

మరీ చిన్నపిల్లలైతే (5-6 సంవత్సరాలు వయస్సు కన్న చిన్నవారు) విడుదలకై ప్రార్థించేటప్పుడు ఉండాల్సిన అవసరం లేదు. నీ కొరకు నీవు ప్రార్థించుకున్నట్లే, తల్లిదండ్రులుగా మీబిడ్డల కొరకు అధికారంతో ప్రార్థించవచ్చును. వారు పెద్దవారైతే (5-10 సం॥ పైబడిన వయస్సు) నేర్చుకునే ఉద్దేశంలో వారిని కూడా ప్రార్థనలోకి అనుమతించాలి. తమను గురించి తామే ప్రార్థించవచ్చును. ఆ విధంగా ఆధ్యాత్మిక పోరాటం గురించి నేర్చుకొనుటకు ఆరంభించవచ్చును కూడా. ఒకవేళ నిర్దిష్టమైన పాపం వారిలో ఉంటే తప్పక ఒప్పుకోవాలి. వారు ఎదుగుతున్నా కొద్ది మరింత బాధ్యతాయుతంగా వారు పాల్గొనాలి. వారు ఏ ఏ విషయాల్లో అపవాదికి మార్గాలను తెరిచారో దానిని బట్టి ఆధారపడి వుంటుంది. తమకు తాముగా చేసిన పాపాలను వారు ఒప్పుకోవాలి. పితరుల పాపాల విషయంలో తల్లిదండ్రులు వారి కొరకు మరింతగా ప్రార్థించాలి. దత్తత తీసుకోబడిన పిల్లలు విశేషంగా వారి పితరుల నుండి సంక్రమించిన దయ్యాల పీడనాన్నింత యేసుక్రీస్తు రక్తం క్రిందకి తేవాలి. ఆధ్యాత్మిక నాయకునిగా తండ్రి వారి బిడ్డ నిమిత్తం ప్రార్థించాలి. ప్రతిరోజు ఉదయం పేరు పేరున తండ్రి ప్రార్థించాలి. ఒకవేళ ఏ కారణం చేతనైన తండ్రి చేయలేకపోతే ఆ బాధ్యతను తల్లి తీసికొని చేయాలి.

బిడ్డల విడుదల కోసం ప్రార్థించాలంటే యేసు మాదిరిని అనుకరించాలి. పెద్దవారికి చేసినట్లే ఆయన బిడ్డలకు కూడా చేశాడు (మార్కు 7:24-30, 9:14-28). దయ్యాలు ఒక్కటే, ఒకే విధంగా పనిచేస్తాయి. అలాగే విడుదల కూడా ఒక్కటే.

నీ బిడ్డకై క్రమంగా నిర్ధిష్టంగా ప్రార్థించుము. వారి జీవితం పట్ల సాతాను ఒక ప్రణాళిక, ఉద్దేశాన్ని కలిగివున్నాడు. అదేదో కనుగొని యేసు నామంలో దానిని పడగొట్టుము. కొన్ని సార్లు వారితో గట్టిగా ప్రార్థించుము తద్వారా వారి కొరకు వారి ఏ విధంగా ప్రార్థించవచ్చునో నేర్చుకుంటారు. అంతేగాదు దేవుని భద్రత క్రింద వారున్నట్లు ప్రార్థించుము (గలతీ 4:19). సాతాను నుండి వారు విడిపించబడునట్లు (మత్తయి 6:13 సామెతలు 11:21), దేవుని చేత బోధింపబడునట్లు, ఆయన సమాధానాన్ని అనుభవించునట్లు, కీడు నుండి మంచిని వివేచించునట్లు (హెబ్రీ 5:14, 1 పేతురు 3:21), దేవుని సూత్రాలు వారి మనస్సులో, హృదయంలో ఉండునట్లు (హెబ్రీ 8:107), మంచి స్నేహితులను ఎంపిక చేసుకోగలుగునట్లు (సామె 13:20, 1 కొరింథీ 5:11), లైంగికంగా వారు పవిత్రులై యుండునట్లు (ఎఫెసీ 5:3, 31-32), వారి తల్లిదండ్రులను నమ్మి ఘనపరచునట్లు (ఎఫెసీ 6:1-3), వారి జీవితాంతం నిలిచే వివాహ బంధంలో సరైన జీవిత భాగస్వామి దొరుకునట్లు, దేవుని ఎంపిక చేసికొనే వారి వృత్తిని వారు ఎరుగునట్లు ప్రార్థించాలి.

# కుమారుడు లేదా కుమార్తె విడుదల కొరకు ప్రార్థన

"ప్రియమైన తండ్రి! -------------------- అను నా కుమారుని / కుమార్తె నిమిత్తం విజ్ఞాపన చేస్తున్నాను. ప్రభువైన యేసుక్రీస్తు నామంతో అతని / ఆమెను నీ సన్నిధికి తెస్తున్నాను. వారి పట్ల నీకున్న షరతులు లేని ప్రేమకై వందనాలు. వారు వెళ్లవలసిన మార్గంలో సరిగ్గా బోధించుటలో మేము విఫలులమైనందుకు మమ్ములను క్షమించుమని నిన్నడుగుచున్నాను. తల్లిగా / తండ్రిగా నా స్థానంలో వారి పాపాలన్నింటిని ప్రభువైన యేసుక్రీస్తు రక్తం క్రిందికి తెస్తున్నాను. పితరుల వలన ఏదైనా దయ్యాలకు మార్గం తెరువబడితే వాటిని యేసు క్రీస్తు ప్రభువు రక్తం క్రిందికి తెస్తున్నాను. వారి జీవితాలపై యేసుక్రీస్తు ప్రభువు రక్తం ప్రోక్షించమని బ్రతిమాలుతున్నాను. వారు ఎదిగి నిన్ను సేవించులాగున పరిశుద్ధాత్మచే వారిని నింపి, నీ మహిమ ఘనతకై నిరంతరం వాడుకొమ్మని - యేసు నామంలో నేను ప్రార్థిస్తున్నాను, ఆమెన్."

## భార్య, భర్తలు

దేశం విచ్ఛిన్నం కావాలంటే కుటుంబ వ్యవస్థ విచ్ఛిన్నంకావాలి అని సాతాను పథకం పన్నాడని నేటి పరిస్థితులు చూస్తే స్పష్టమవుతుంది. క్రైస్తవ వివాహాలలో పనిచేసి కుటుంబాలలో కలహాలను, కలతలను పోట్లాటలను, పగను, ఒకరిమీద ఒకరు ద్వేషభావాన్ని కలిగి ఒకరి బలహీనతలను మరొకరు అలుసుగా తీసుకుని క్షమించుకోలేక, ఒకరు నొకరు సహకరించుకోలేక కుటుంబాన్ని విచ్ఛిన్నం చేసుకునేలా చేస్తున్నాడు. నీ వివాహం జీవితంలో సాతాను ఏ విధంగా జొరబడి నాశనం చేయాలనుకుంటున్నాడో సున్నితంగా గమనించుము. అతని పన్నాగం పండుటకు నీవు నమ్మే వాడి అబద్ధాలను గురించి ఆలోచించుము. యేసు రక్తం క్రిందికి వాటిని తెమ్ము.

ఒకరు దయ్యాల పీడనకు గురైతే, మరొకరు ఓపికతో, ప్రేమతో, ప్రార్థనతో బయటకి లాగడానికి కృషి చేయాలి. ఇలా చేయుటకు దేవుని శక్తిమీద ఆధారపడాలి. క్షమాపణ, కోపం, గర్వం మున్నగు వాటిని గురించిన సంగతులను వివాహ సంబంధానికి కూడా అన్వయించుకోవాలి.

దేవుని నాయకత్వపు విధానాన్ని అనుసరించుము. భార్య, భర్తకు లోబడి ఉండాలి. (ఎఫెసీ 6 అధ్యా). భార్యా భర్తలు గట్టిగా వారి వివాహం మరియు కుటుంబం గురించి కలిసి ప్రార్థించాలి. ఈ విషయములో భర్త చొరవ చూపాలి. ఆధ్యాత్మిక నాయకుడైన భర్త ఈ విషయములో అశ్రద్ధ చేస్తే దయ్యాలు దీనిని సాకుగా తీసుకొని కుటుంబం మీద దాడిచేస్తాయి. కుటుంబంలో ప్రధాన యాజకునిగా దయ్యాలన్నింటి బట్టి ప్రార్థించి వెళ్లగొట్టాలి. భర్త లేని సమయం భార్య ఆ పని చేయాలి. తమ బిడ్డలు దేవునికి ప్రతిష్ఠితులని, వారిని భయపెట్టుటకు సాతాను శక్తులకు అనుమతి లేదని ప్రకటింపుము. ఏ దయ్యపు శక్తులైనా ఇంటి యజమాని ద్వారా రావాలి అని, వాటిని కూడా నిషేదించానని గట్టిగా నొక్కి చెప్పుము.

## వివాహాల కొరకు ప్రార్థన

"ప్రియ పరలోకపు తండ్రీ, మా వివాహం పట్లను పరిపూర్ణమైన సంకల్పానికై వందనాలు. నీవు మా వివాహం బంధం అందమైనదిగాను, సంతృప్తికరమైనదిగాను, ఉండేలా సంకల్పించినందుకు వందనాలు. వివాహం ఏ విధముగా ఉండాలని నీవు ఉద్దేశించావో ఆ విధంగా ఉండేలా నా వలన అయినంత వరకు నేను చేసేలా నాకు సహాయం చేయుమని అడుగుచున్నాను.

నా వివాహంలో నా విఫలతలను క్షమించుము. నా.................పాపాన్ని ఒప్పుకుంటున్నాను. (నీకు తెలిసినంత వరకు పాపాలను, లోపాలను ఒప్పుకొనుము) నీవు నన్ను క్షమించమని అడుగుచున్నాను. నేను వాటిని యేసు రక్తం క్రిందకి తెస్తున్నాను. వాటి ద్వారా దయ్యాలకు నేను ఏమైనా మార్గాలను తెరిస్తే వాటిని యేసు నామంతో వెనక్కి తీసుకుంటున్నాను. నేను ఎక్కడెక్కడైతే మోసం చేశానో చూచుటకు నా కన్నులను తెరుపుము. ఆ విషయాల్లోని సత్యాన్ని అన్వయించుటకు సహాయం చేయుము.

నా జీవిత భాగస్వామిని గురించి ప్రార్థిస్తున్నాను. ఆమె / ఆయన పాపాలన్నింటిని కూడా యేసు రక్తం క్రిందికి తెస్తున్నాను. వారి కొరకు నేను విజ్ఞాపన చేస్తున్నాను. వారి పాపాలను, లోపాలను, వాటి ద్వారా కప్పివేయమని విజ్ఞాపన చేస్తున్నాను. ద్యారాలను తెరిస్తే వాటిని వెనక్కి తీసుకుంటున్నాను.

నీవు పరిశుద్ధాత్మతో మమ్ములను నింపుమని తండ్రి నిన్ను అడుగుచున్నాను. నీ ఆత్మ ఫలితాన్ని నింపుమని అడుగుచున్నాను. ప్రేమ, సంతోషం, సమాధానం, దీర్ఘశాంతము, మంచితనం, దయాళుత్వం, సాత్వికం, విశ్వాసం, ఆశానిగ్రహం. మేము ఒకరినొకరు చేసుకున్న గాయాలను మాన్పుము. ఒకరినొకరు క్షమించుకునే ఆత్మను మాకు అనుగ్రహించుము. మా హృదయాల్లో సహజాతీత ప్రేమను ఉంచి, ఒకరినొకరు నీవు మమ్ములను ప్రేమించిన విధముగా ప్రేమించుకునేలా చేయుము.

గతంలో నేను చేసిన తప్పులను, గాయాలను సరిచేసుకొనుట ఎలాగో చూపించుము. ఎక్కడ అవసరమే అక్కడ క్షమాపణ అడుగుటకు సహాయం చేయుము. మా సంబంధాన్ని పునరుద్దరించుటకు ఏమి చేయాలో చూపించుము. నీవు నన్ను ఏవిధముగా వాడుకోవాలనుకుంటాలో ఆ విధంగా వాడుకొనుటకు నేను నీకు సమర్పించుకుంటున్నాను. నేను నా వివాహాన్ని నీకు సమర్పించుకుంటున్నాను.

అవసరమైనది చేసి నీ మహిమార్థం, ఘనతకోసం బాగుపరచుము, ఆమెన్"

## తల్లిదండ్రులు మరియు బిడ్డ

కుటుంబంలో తల్లి తండ్రులకు సమస్యలను తెచ్చుటకు దయ్యాలులో తరచుగా పిల్లలను వాడుకుంటాయి. అదేవిధంగా తల్లితండ్రుల ద్వారా పిల్లలకు సమస్యలు తెస్తుంటాయి. "నిస్పృహ" మరియు "దుస్థితి" అనే రెండు దయ్యాలతో అనేక సంవత్సరాలుగా మేము పోరాడాము. అవి పిల్లలను పరస్పర ఘర్షణకు కారణమౌతూ కుటుంబమంతటిలో ఆ విధంగా కలకలం రేపింది. వారి ప్రణాళిక – కుటుంబ జీవన విధానాన్ని అస్తవ్యస్థం చేయడం. ఆ

విషయాలలో దయ్యాలు విజయం సాధించేవి. ప్రతిరోజు ఆరంభంలో వాటిని విరుద్ధంగా ప్రార్థించేందుకు మేము నేర్చుకున్నాము మరియు అలా జరగబోతుందని మేము గ్రహించిన వెంటనే మేము ప్రార్థించేవారము. ఈ మధ్యనే "వాదించే" ఆత్మ ఒకటి ప్రవేశించింది. పిల్లలు ఒకరి మీద ఒకరు పడిపోట్లాడుకోవడం మేము గమనించగానే దానికి వ్యతిరేకంగా ప్రార్థించాము. మేము బిడ్డలతో కూడా వ్యవహరిస్తాము. గాని ఆధ్యాత్మిక పోరాటంతో సహా పరిస్థితులను మెరుగుపరచడానికి అది నిజంగా సహాయం చేస్తుంది!

కుటుంబంలోని ఇతరుల మీద ప్రభావం చూపుటకు బిడ్డలు ప్రవర్తించేలా దయ్యాలు తరచుగా చేస్తూ ఉంటాయి. సమస్యల్లో ఇరుక్కొని పోయే విధంగా బిడ్డలను ప్రేరేపించే అనేక విషయాలను మేము చూశాము. అధికంగా వారు తిట్లు తింటారు. దాని వలన వారితో ఆత్మన్యూనతాభారం ఏర్పడుతుంది. అంటే గత ఎప్పుడూ ఇలాగే ఉంటాననే భావని లేదా తల్లిదండ్రులను సంతోషపెట్టలేననే భావన వారిలో పుడుతుంది. ఆదిలోనే దీనిని తొలగించకపోతే అది జీవితాంతం వరకు మిగిలిపోతుంది! రాత్రిపూట అనేకమంది బిడ్డలు బాధకు గురికావడం కూడా మేము చూశాం – ప్రక్క తడపడం, ఏడ్వడం, తల్లిదండ్రుల నిద్రాభంగం కలిగించుటకు, ఆ మరునాడు నిద్రపోతూ తమ పనులను చేయుటలో నిరాసక్తిని చూపడం జరుగుతుంది. ఓపికలేని తల్లిదండ్రులు బిడ్డల తిడతారు ఆ విధంగా బిడ్డ తిరస్కార భావనకు లోనవుతాడు.

దయ్యాలు సుదీర్ఘకాలం ఉండే కారణం – ప్రభావం సంబంధాలకు కారణమయ్యేలా తరచుగా ప్రయత్నిస్తాయి. పేక మేడల్లా కూలిపోయే విధంగా, దావీదు బెత్షబాతో చేసిన పాపం, అతడు అనేకమంది భార్యలతో కామాన్ని తీర్చుకునే అలవాటుతో ఆరంభమై దీనికి దారి తీసింది – ఇదొక ఉదాహరణ మాత్రమే. సరైన సమయం కోసం సాతాను చూసిన ఉచ్చు బిగించాడు. సాతాను అదును చూసి దాడి చేయకుండా మార్గాలకు అవకాశమివ్వని విధంగా యేసు నిమిత్తం మన బిడ్డలను సవ్యంగా పెంచడం మన బాధ్యత.

## సంఘం యొక్క పాత్ర

సాతాను అతని సైన్యం సంఘాన్ని, సంఘపరిచర్యలను నాశనం చేయజాలని యేసు వాగ్దానం చేశాడు (మత్తయి 16:18). సంఘాలను పాడుచేయుటకు, దాఢి చేయుట సాతాను శక్తులు ప్రయత్నిస్తుంటాయి. ఇతర విషయాల్లోలాగే తన క్రింద పనిచేయు దయ్యాలను

కలిగిన బలవంతుడైన నాయకుని వారు కలిగి వుండి సంఘ పరిచర్యలను (సాతాను మార్గంలో ఆ సంఘం వెళ్తు వుంటే దాని జోలికి పోడు) పాడుచేయాలని ప్రయత్నిస్తూ ఉంటాడు. నీ సంఘం, సమాజం, గురించి దానికి వ్యతిరేకంగా పనిచేస్తున్న దయ్యపు శక్తులను బంధిస్తూ సంఘమంతా కలిసి తమకు వ్యతిరేకంగా పనిచేస్తున్న సాతాను శక్తులను లయపరచేందుకు ప్రార్థించాలి.

మీ నాయకులను గురించి ప్రార్థించండి. ఎందుకనగా మొట్టమొదటి సాతాను దాడిచేసేది నాయకులమాదే ఎందుకంటే సంఘం పై వారి ప్రభావం అధికం గనుక (లూకా 22:31-32 పేతురు 5:1,8). అబద్ధ బోధకులనుండి, ఈనాడు ఎంతో గుట్టుగా విస్తృతంగా జరుగుచున్న బోధ నుండి కాపాడబడే విధంగా ప్రార్థించాలి.

పాపంలో కొనసాగుతున్న సభ్యులను క్రమశిక్షణలో పెట్టాలి, వారిని పశ్చాత్తాపంలోకి నడిపించాలి, అలాగే వారు ఇతరులను మార్గం తప్పి నడిపించకుండా ఉండే విధంగా చూడాలి. సంఘాలు కూడా తరచుగా దయ్యాల ప్రభావానికి గురికావొచ్చును. పాపంలొ వారు కొనసాగించినప్పుడు తరచుగా అలాంటి వారి ద్వారా దయ్యాల మార్గాలను కలసి ఉండగలవు. దీనిని యేసు రక్తం క్రిందికి తేవాలి. స్థానిక సంఘం నుండి వారిని తొలగించి, వారిని సాతాను రాజ్యంలోకి, లోకంలోకి వారిని నెట్టివేయడమే క్రమశిక్షణ. అక్కడ వారు సాతాను ప్రభావం క్రింద ఉంటారు (మత్తయి 18:15-16). నిర్బంధం లేకుండా పాపం చేయుటకు అనువైన చోట అతన్ని ఉంచడం అన్నమాట. ఇది వారి ఎంపిక పర్యవసానంగా దీనిని మనం చూడవచ్చును (1కొరింథి 5:5 ఈ విషయం మీదే మాట్లాడుతుంది)

దయ్యాల బారి నుండి విడుదల కలుగజేయడంలో స్థానికసంఘం ఎంతో సహాయకరములుగా ఉండగలదు. అనేక విధాలుగా ఒకరు నొకరు సహాయపడుటకై దేవుడు స్థానిక సంఘంలో (శరీరంలో) క్రైస్తవులను పెట్టాడు. ఆధ్యాత్మక పోరాటం ఖచ్చితంగా అలాంటి వాటిలో ఒకటి. ఆధ్యాత్మక పోరాటానికి ఎంతో సహాయకరంగా ఉండే ఆధ్యాత్మిక వరాలను ఆయన కొంతమందికి ఇస్తాడు. అధ్యాత్మిక వరాల ఉద్దేశం ఒక్కటే – ఇతరులను సేవించాలి అనగా, శరీరంలో ఉన్న ఇతరులకు సహాయపడు నిమిత్తమే దేవుడు వ్యక్తిగత వరాలను ఇచ్చాడేగాని వ్యక్తి కొరకు కాదు. ఆధ్యాత్మిక పోరాటంలో విశేషంగా ఉపయోగపడే వరాలేవనగా;

### జ్ఞానము

క్రీస్తు శరీరంలో తలెత్తే నిర్థిష్టమైన అవసరాలకు చక్కగా అన్వయించగల్గడమెలాగో తెలుసుకోగలిగిన విశేషమైన సామర్థ్యం (కొరింథీ 12:8).

**ఆత్మల వివేచన**

ఒకని ప్రవర్తన దేవుని లేదా సాతానుదా లేదా మానవునిదా అని వివేచించదగిన దేవునిచే ఇవ్వబడిన విశేష సామర్థ్యము (అపొ.కా. 5:1–10, 8:23).

**విజ్ఞాపన**

క్రమంగా, సుదీర్ఘకాలం ఒక నిర్దిష్టమైన విషయమై, నిర్దిష్టమైన జవాబుకై ప్రార్థించగల్గడం – మామూలు క్రైస్తవునికంటె అధికంగా ప్రార్థించగల్గిన సామర్థ్యం (1 తిమో 2:1–2, కొరింథీ 1:9–12, 4:12–13, అపొ.కా. 12:12, యాకోబు 5:14–16, లూకా 22:41–44).

**దయ్యాలను వెళ్లగొట్టడం**

ప్రజలను వదిలివేయమని దయ్యాలను ఆజ్ఞాపించే వెంటనే వదిలి వెళ్లేలా చేసే శక్తి. (అపొ.కా. 16:16–19)

**హెచ్చరిక**

ఈనాడు సాతాను ఈ వరాలకు నకిలీ వరాలను పుట్టించి అద్భుతాలను కూడా చేయగలడు. వరాలు ఎక్కడి నుండి వచ్చాయో జాగ్రత్తగా చూసుకొనుము (2 థెస్స 2:8, మత్త 24:4; ప్రకటన 13: 13–14, 19:20, అపొ.కా 13:8). దయ్యాలు ప్రజల ద్వారా కూడా మాట్లాడగలవు. దయ్యాల భాషతో యెష 8:9; 29:4; 24:8) మరియు వారు అద్భుతాలు కూడా చేయగలరు (మత్తయి 7:22–23). సాతాను గొప్ప నకిలీగాడు గనుక సహజాతీత శక్తి నీకుంటే అది ఎవరి ద్వారా గలిగిందో ముందు జాగ్రత్తగా చూసుకొనుము. ఊరకే సంబరపడకుము!

# V. అపవిత్రాత్మపట్టడాన్ని మించి కొనసాగుట

## ఎ. సమస్య: కొనసాగుతున్న పోరాటం

ముందు చెప్పబడినట్లే, విడుదల ఒకసారి జరిగేది కాదు అదొక ప్రక్రియ, ఉల్లిపాయ వలిచినట్లుగా కొన్నిసార్లు పురోభివృద్ధి నెమ్మదిగా సాగుతుంది. కొన్నిసార్లు ఏమాత్రం ముందుకు కొనసాగుటకులేదనిపించవచ్చును. అప్పుడు కూడా నీవు ఇంత వరకు సాధించిన దానిని కూడా పూర్తిగా పోగొట్టుకునే వీలుంది (పాపం ద్వారా దయ్యాలు దాఢి చేసే విధంగా మార్గాన్ని తెరచి). సాతాను శక్తులు తేలికగా విరమించవు – ఓడిపోయినంత మాత్రానా లేదా అలసిపోయినంత మాత్రానా అంత అయిపోయిందని డీలా పడవు. తరచుగా పోరాటం ఇంకా తీవ్రం అవుతుంది. యూదులు భూభాగాన్ని ఆక్రమించుకునే సమయంలో వారు దేవునికి లోబడి ఆయనకు సమీపంలో ఉండేందుకు ప్రయత్నించిన ప్రతిసారి మరింత వ్యతిరేకత, పోరాటాలు తలెత్తాయి. పౌలు శరీరంలో ముల్లు దీనికి మరో ఉదాహరణ (కొరింథి 12:7-10).

మరో ఉదాహరణ, యెరూషలేము గోడలు శిథిలావస్థలో వున్నప్పుడు, వాటిని పునర్నిర్మించాలని ఎవ్వరూ కూడా పూనుకోక మౌనంగా వున్న తరుణంలో, నెహెమ్యా పునర్నిర్మించాలని ప్రజలను ప్రోత్సాహిస్తున్నప్పుడు ఎంతో వ్యతిరేకత ఎదురైంది. కొంత బయటి నుండి మరికొంత లోపల నుండి, బయటి నుండి సెహెమ్యా హేళనను (2:191), కోపాన్ని (4:1), విమర్శను (4:2) ఎగతాళిని (4:3), యుద్ధ భయాన్ని 4:8, రాజీపడడాన్ని (6:2) తనను గురించి అబద్ధాలు మాట్లాడడం. బలమైన దాడులు లోపల నుండి మొదలయ్యాయి. లోపలి నుండి సాతాను నిరుత్సాహంతో (4:10), విరమించుకోవాలని (4:10), లోభత్వంతో (5:1, 3,5), భయంతో (6:10) దాడి చేశాడు. నెహెమ్యా వీటన్నింటిని ఎదుర్కొని పనిని కొనసాగించి ముగించాడు. చివరికి శత్రువులు ఓటమి పాలైరి (6:16).

మనం ఎంతో వ్యతిరేకత నిరంతరం ఎదుర్కొంటాము. దేవుని రాజ్యానికి నమ్మకంగా ఉండుట ద్వారా మనం సాతాను రాజ్యానికి వ్యతిరేకంగా పోరాటం సాగించినప్పుడు, శత్రువు తిరిగి దాడి చేస్తాడని మనం గ్రహించి తీరాలి. దాని గురించి మనమేం చేయాలి? సాతాను పథకం; మనలను నిరత్సాహపరచడమే, మనం విరమించుకోవాలన్నదే, ముందుకు కొనసాగాకుండా మనం ఎక్కడున్నామో అక్కడుండుట లేదా ఓటమి పాలగుట. అలా జరుగకుండా ఎలా మనం జాగ్రత్తపడాలో చూద్దాం.

యూదులు ఎర్రసముద్రాన్ని దాటినప్పుడు దేవుడు నీళ్లను పాయలుగా చేశాడు, వారు ఆరిన నేలమీద నడిచిరి గాని వారు విశ్వాసంలో ఎదిగినప్పుడు విషయాలు మారిపోయాయి. వారు యోర్దానుకు వచ్చినప్పుడు వారు కొండను దిగి నీళ్లలోకి నడచి వెళ్లాల్సి వచ్చింది. వారి పాదాలు నీటిని తాకగానే దేవుడు పనిచేయుటకు పూనుకున్నాడనే నమ్మకంతో దేవుడు నీటిని ఆరిపోజేశాడు. వారు ఆరిన నేలను నడచిరి. నీవు ఇంకా ఎర్ర సముద్ర యొద్దలేవు దాటి వెళ్లావు ఏది ఏమైనా లోబడి ఉండాలని దేవుడు కోరుతున్నాడు. ఆయన నీతోపాటు ఉంటాడని నమ్మి ప్రవహించే నీటిలో కాలిడాలి. నదిపాయలుగా చేసే దాక ఆగి నీవు ముందుకు కదల్లేవు. అవిధేయతతో కొనసాగేదానికంటే చనిపోవుటకే సిద్ధమని తీర్మానం చేసుకొనుము. ఇప్పుడు ఇది జీవన్మరణ సమస్య అని నేను అనుకోనుగాని తగిన మూల్యం, అవసరమైతే చెల్లించుటకు నీవు సిద్ధంగా ఉండాలి. దేవుడు దాని ద్వారా నిన్ను నడిపిస్తాడని నాకు తెలుసు. నీవు సాధించిన కొన్ని ఇతర జయాలతో పోల్చితే ఇది మరింత కఠినతరంగా ఉంటుంది. ఎందుకనగా దేవుడు వత్తిడిని అధికం చేస్తాడు నీ విశ్వాసం మరింత బలంగా ఎదుగు నిమిత్తం. మంచి విశ్వాసం గల స్త్రీ గా పేరు గాంచిన వృద్ధ మహిళను గూర్చిన కథ నాకు ఇష్టం. ఒకసారి ఒకతను ఆమెతో ఇలా అన్నాడు – "దేవుడు నిన్ను పరుగెత్తి గోడకు ఢీకొనమంటే నీవు తప్పక అలా చేస్తావు "అని సవాలు చేస్తాను. అప్పుడా స్త్రీ ఇలా అంది– "అవును, ఆయన అలాగే చేయమంటే నేను చేస్తాను. గోడవరకు పరుగెత్తడం నా బాధ్యత, ఆ గోడను గురించి జాగ్రత్త తీసుకోవడం దేవుని బాధ్యత."

### పోరాటం కొనసాగేలా దేవుడు ఎందుకు అనుమతించాడు?

ఇది ఎప్పుడు అడుగుచున్న ప్రశ్న. ప్రజలు శ్రమ నొందుటకు పోరాడుటకు దేవుడు ఎందుకు అనుమతిస్తున్నాడు. ప్రేమాయుడైన దేవుడు కీడు కొనసాగేలా ఎందుకు అనుమతిస్తున్నాడు? దేవుడు తన్నుతాను సమర్థించుకోడు లేదా ఎందుకు అనుమతిని ఇచ్చాడో వివరించడు. ఆయన మనకు స్వేచ్ఛ చిత్తాన్నిచ్చాడు (ఎంపికను) పాపము మరియు తత్ఫలితంగా కీడు సహజంగానే సంభవిస్తూ వుంటుంది. ఆయన నుండి దూరమైనందుకు సహజ పర్యవసానం అది. అయినా అమాయకులు బాధపడుతూనే ఉన్నారు. దేవుని వ్యక్తిత్వం , లక్షణాలను దీనిని బట్టి అంచనా వేయలేము. ఎందుకనగా పరలోకాన్ని వదిలి మానవునిగా మారి, భూమిమీద నివశించి, ఆ తరువాత మనం చేసే ప్రతిపాపానికి శిక్షణను తాను సిలువ మీద భరించుట ద్వారా తన శీలాన్ని మరియు ప్రేమను నిరూపించుకున్నాడు.

ఇది నిస్సందేహంగా ఆయన ప్రేమను నిరూపిస్తుంది. అలా జరుగకపోతే మనమంతా నిత్య నరకానికి పాత్రులమైయ్యేవారం. కాబట్టి ఇప్పటి నుండి నరకానికి వెళ్లలేనిది ఏదైనా అది ఆయన కృపాకనికరమే. ఎందుకు కొంత మందికి ఎక్కువ కొంతమందికి తక్కువ అన్నది తీర్పు తీర్చుట మన వశములో లేదు. దేవుడు మనకు జవాబు దారికాడు. ఆయన ఎరిగినట్లుగా ఎరుగనంత వరకు ఆయన చూసినట్లుగా అంతా మంచిదని మనం చూడగల్గినంత వరకు మనం ఆయనను గూర్చి తీర్పు తీర్చలేము. చిన్న బిడ్డలకు అనేక విషయాలు సవ్యంగా లేవనిపిస్తాయి గాని వారు తల్లిదండ్రుల యందు నమ్మకముంచాలి. ఒక డాక్టర్‌చే సూది మందు చేయించుకోవడం, చిన్నగాజు ముక్కను శరీరంలో నుండి తొలగించుకోవడం, ఇంకా అనేక విషయాలలో తల్లిదండ్రులు తమను ప్రేమించుట లేదని బిడ్డలు భావించవచ్చును. అయితే ఆ బిడ్డ సరైన దృక్పథాన్ని కలిగి లేదు అలాగే మనం కూడా దేవుని దృక్పథాన్ని మన జీవితంలో గ్రహించలేకున్నాము. మనం గ్రహించని వాటిని ఎదురించక మనం నమ్మకం ఉంచేందుకు అవకాశంగా భావించాలి. మన విశ్వాసం విశాలపరచబడింది. మనం ఎదుగుతాము. ఆయన మనలను విడుదల చేస్తుండగా మనలను ఇతరులు ఓపికతో కనిపెడుతూ ఆయనయందు  నమ్మకం ముంచుతారు. మన మంచి కొరకు మరియు ఆయన మహిమార్థం. మనకు సంభవించే అనేక శ్రమలలో ఆధ్యాత్మకపోరాటం ఒకటి. తరచుగా విడుదల వెంటనే జరుగక ప్రక్రియగా కొనసాగుటకు ఇది మరో కారణము.

## బి. పరిష్కారం: కొనసాగే పోరాటం

నీవు పొందిన విడుదల నిజంగా జరుగలేదని నిన్ను నమ్మించుటకు ప్రయత్నించిన తరువాత నీవు జయం పొందలేదు, నీవు మారవు, పరిస్థితులు మారవు అనే అబద్దపు ఆయుధాన్ని సాతానుడు వాడుతాడు.

అది సత్యం కాదు! నీవు దేవుని సూత్రాలను అనుసరిస్తే, నీవు నిరంతరం అభివృద్ధిని, జయాన్ని పొందుతావు. అది ఎంత త్వరగా, ఎంత సంపూర్ణంగా జరుగుననేది దేవునికే తెలుసు.

### విడుదల కొనసాగించుట

1. దేవుని సర్వాంగ కవచాన్ని ధరించుకొనుము (ఎఫెసీ 6:10–18)
2. ఏదైనా పాపం ఉంటే వెంటనే ఒప్పుకొనుము అయితే దానిమీదే ధ్యాసపెట్టకుము (1యోహాను 1:9)

3. లేఖనాలను ఆధారం చేసికొనుము (కీర్తన 1:1–3) వాక్యం అద్దం – (యాకోబు 1:22–25), దీపం కీర్తన (119:105), పవిత్రపరచేది (ఎఫెసీ 5:25–26), ఖడ్గం (హెబ్రీ 4:12), ఆహారము (1పేతురు 2:2), మత్తయి 4:4) వీటన్నింటికి వాక్యాన్ని వాడుకొనుము.
4. పాత విధానాలను, అలవాట్లను, పాపాలను తెంచుకొనుము లేకుంటే సాతాను తిరిగి వస్తాడు (మత్తయి 12:43–45; లూకా 11:24–26). ఖాళీని దేవుని ఆత్మతో, ఆయన ఫలంతో నింపుకొనుము (గలతీ 5:9–24), యోహాను 15:3). నీ గృహంలో అపవిత్రమైన గ్రంథాలు, వస్తువులు ఉంటే శుద్ధి చేయుము (ద్వితి 14:7–19). నీ జీవితాన్ని, గృహాన్ని దేవునికి ప్రతిష్టించుము.
5. నిరంతరం స్తుతి ప్రార్థనతో నీ జీవితం ఉండనిమ్ము (1థెస్స 5:17)
6. ఇతర విశ్వాసులలో సాన్నిహితంగా ఉండుము. (హెబ్రీ 13:5)
7. దేవుని అనుసరించుటకు పూర్తిగా నీ జీవితాన్ని అప్పగించుకొనుము (ఎఫెసీ 6:16).

## ఆధ్యాత్మికంగా ఎదుగుము

మనమందరం ముందుకైన సాగుతాం లేదా వెనక్కి అయినా వెళ్తాము. ఒకే స్థలంలో ఉండేది మృతశరీరమే. నీవు ఆధ్యాత్మికంగా ఎదుగక ఉంటే నీవు వాడిపోతున్నట్లే. ఆధ్యాత్మికంగా నిరంతరం ఎదుగుము.

ప్రస్తుత జీవితం యొక్క మౌళికాంశాల మీద దృష్టిని పెట్టుము. ప్రార్థన, బైబులు అధ్యయనం సహవాసం, ఆరాధన, సాక్ష్యం మున్నగున్నవి. కొన్నిసార్లు అభివృద్ధి ఆకస్మత్తుగా వస్తుంది, కొన్నిసార్లు బాహ్యంగా ఎలాంటి మార్పు కనిపించదు (ఈ సమయంలోనే) ఆధ్యాత్మకత వేళ్లూనుకుంటుంది. మరో ఆకస్మత్తుగా జరిగే ఎదుగుదలకై సిద్ధపడుతున్నట్లు ప్రకృతిలో కూడా ఇది నిజం, నిలకడగల ఎదుగుదల ఉండదు, ఆకస్మత్తుగా ఎదుగుదల సంభవిస్తుంది.

అవేమి చేస్తాయో అని భయపడుతూ సాతాను మీద లేదా దయ్యాల మీద దృష్టిని కేంద్రీకరించకుము. వాటిని గురించే ఎల్లప్పుడు ఆలోచిస్తూ లేదా "ప్రతి పొద వెనుక దయ్యం ఉందని చూడకుము" ఇలాంటి శ్రద్ధను నీవు చూపితే అవి సంతోషిస్తాయి. అది ప్రతి కూలమైనదైనా యేసు నుండి నీదృష్టిని మళ్లించి తమ మీదకి త్రిప్పుకుంటాయి. ఆధ్యాత్మక పోరాటంలో సమతుల్యతను పాటించడం చాలా ప్రాముఖ్యమైన విషయం. ఎదుగుదలకు అతి ముఖ్యమైన ఆధ్యాత్మక పరిశరాలలో ఇది ఒకటి. దీని కొరకు ఇతర పరికరాలను నిర్లక్ష్యం చేయకుము.

## పరిశుద్ధాత్మకు లోబడుము

గుర్తుంచు కొనుము, దయ్యాలు వెళ్లిపోగానే దేవుని ఆత్మచే ఆ ఖాళీ నింపాలి లేదా తిరిగి వచ్చుటకు అది ఒక ఆహ్వానంగా మారుతుంది – మరిన్ని వస్తాయి, ముందు స్థితి కంటే మరి ఘోరమవుతుంది (మత్తయి 12:43–45). వాటిని వెళ్లగొట్టడం ఒక విషయం, దూరంగా ఉంచడం మరో విషయం. ఒప్పుకోవడం, యేసు రక్తంతో కప్పివేయడం ద్వారా మార్గాలను మూసివేయుము మరియు నీ ఆత్మజీవితంలో ఏర్పడిన ఖాళీని పరిశుద్ధాత్మచే నింపుకొనుము.

అనేక మంచి గ్రంథాలు ఆత్మ చేత నింపబడుటను గురించి వివరిస్తున్నాయి. కనుక ఆ విషయము మరింత వివరంగా వెళ్లడం నా ఉద్దేశం కాదు. రక్షణ పొందిన వెంటనే ఆ వ్యక్తి పరిశుద్ధాత్మను పొందుకుంటాడు అని చెప్పడం సరిపోతుంది (ఎఫెసీ 1:13, 1 కొరింథీ 12:13). ఆయన నిన్ను విడిచిపెట్టడు (1 ఎఫెసీ 4:30). ప్రతివానిలో పరిశుద్ధాత్ముడు నివాసం చేస్తున్నాడు. గాని అందరుతో పరిశుద్ధాత్మచే నింపబడలేదు. నింపబడుట అనగా నియంత్రించబడుట (ఎఫెసీ :18). క్షణం క్షణం మనలను నియంత్రించేలా ఆయనకు అనుమతించడం మన బాధ్యత. జీవితంలోని అన్నిరంగాల్లో సంపూర్ణంగా ఆయనకు సమర్పించుకోవాలి (థెస్స 5:19), మన జీవితంలో పాపానికి స్థానం ఇవ్వకూడదు (ఎఫెసీ 4:30). అన్ని రంగాలలో ఆయన శక్తి మీద మనం ఆధారపడాలి (గలతీ 5:16). ఈ విధంగా సాతాను ప్రవేశించుటకు ఎలాంటి మార్గాలు నిర్మింపబడవు (2 కొరింథీ 10:3–5).

### పరిశుద్ధాత్మకు లోబడే ప్రార్థన

"ప్రియ పరలోకపు తండ్రీ, తిరుగుబాటు చేయుట సోదె చెప్పుటయను పాపముతో సమానము, మూర్ఖతను అగపరచుట మాయా విగ్రహము గృహ దేవతలను పూజించుటతో సమానము (1 సమూ 15:23) అని నీవు చెప్పావు. నా తిరుగుబాటు హృదయంతో క్రియలద్వారా, వైఖరి ద్వారా నీకు విరుద్ధంగా పాపం చేశానని నాకు తెలుసు. నన్ను క్షమించమని అడుగుచున్నాను. నా తిరుగుబాటు కొరకు ప్రభువైన యేసు క్రీస్తు కార్చిన రక్తంచే అపవిత్రాత్మల స్థావరాలన్నియు రద్దు చేయబడినవని ప్రార్థిస్తున్నాను. నేను గర్వంతో ఇంకా జీవిస్తున్నట్లయితే ఆ మార్గాలను నాకు చూపుము, నీ బలంచే వాటి నుండి వైదొలగుటకు చూపించుము. ఆత్మచే నింపుము, నా ప్రభువైన యేసు క్రీస్తు నామంతో ప్రార్థిస్తున్నాను. ఆమెన్!"

## సర్వాంగ కవచాన్ని ధరించుము

సమర్పణ లేని విశ్వాసులను సాతాను ఇబ్బంది పెట్టడు; వారు అతని ప్రజలే (కొరింథీ 1:13). అతని సేవిస్తారు వారు (ఎఫెసీ 2:2). అతని మార్గాన్ని విడిచి, యేసును తమ రక్షకునిగా ప్రభువుగా అంగీకరించినప్పుడే సాతాను ఆ వ్యక్తిని వ్యతిరేకిస్తాడు. తన అనుచరులను సాతాను అంత తేలికగా వదిలిపెట్టాడు. ఆ వ్యక్తిని తిరిగి తన అనుచరునిగా మార్చుకునేందుకు శతఃవిధాల ప్రయత్నిస్తాడు. అతని రక్షణను మాత్రం తీసివేయలేడుగాని ఇంతకు ముందులాగే జీవించేలా (సాతానుకు, పాపానికి దాసునిగా) చేస్తాడు. అయితే తన బిడ్డలు అలాగుండుట దేవునికి ఇష్టం లేదు. ఆయన సాతానును ఓడించాడు, ఆ విజయాన్ని మన మందరం పంచుకునేలా ఏర్పాటు చేశాడు. సాతాను ఓడించుటకు మంచి సైన్యాధిపతిగా కావాలసిన పరికరాన్ని సమకూర్చి మనలను కాపాడుతాడు (ఎఫెసీ 6:10–12, 2 కొరింథీ 10:35, మత్త 110:35, మత్త 12:29). ఎఫెసీ 6:10–17 మీద ఆధారపడి ఈ క్రింది విషయాలు ఉన్నాయి. నీ బైబిలును తెరచి చూడుము.

### 1. కవచం సమకూర్చబడింది - ఎఫెసీ 6:10-12.

### “తుదకు” (10వ)

పత్రిక మొత్తంలో చెప్పబడిన విషయాల ఆధారంగా వ్రాస్తున్నాడు.

“బలవంతులైయుండుడి” (10వ): నిరంతరం బలపరచబడుడి. ఇది ఐచ్ఛికం కాదు, ఆజ్ఞ. ఇది మనలో క్రియాత్మకంగా కలిగేదికాదు, బయటి నుండి వచ్చేది. సైనికుడు కవచాన్ని సైన్యాధికారి నుండి పొందుతాడు. సమకూర్చే బాధ్యత సైన్యాధికారిది, సైనికుడు కేవలం వాడాల్సి ఉంటుంది. యుద్ధం దేవుడు మరియు సాతాను మధ్యే. మనం దేవుని సైన్యంలో చేరడం వలన కేవలం దాడికి గురయ్యే బయటి వారం. ఇది మన వ్యక్తిగతమైన పోరాటం కాదు గాని మనం విజయం సాధించేలా పోరాటం చేసేది సైన్యాధికారే.

తన కవచాన్ని వాడుకునేలా సైనికుని బలంగా చేసేది ఏమి ? 1. సరైన పోషణ (ఆహారం, నీరు – మనకు దేవుని వాక్యం). 2. ఆరోగ్యంగా ఉండుటకు క్రమమైన వ్యాయామం – ఆధ్యాత్మికంగా సోమరితనం లేదా బలిసిపోవడం కాదు). 3. సరైన విశ్రాంతి, ధ్యానం, (ఆరాధన మరియు స్తుతి సమయాలు).

**“ప్రభువు నందు” (10) :**

“ప్రభువు నుండి కాదు” ఎందుకనగా ఆయన తన బలాన్ని కొంత మన స్వంత బలంతో కలిపి పోరాడుటకు, మన బలాన్ని అధికం చేయుటకు ఇవ్వడు (అ దెంత గొప్పదైనా). మనం వాస్తవంగా క్రీస్తులో వున్నాం ! ఎఫెసీ పత్రికలో ఈ పదం 40సార్లు వాడబడింది. గర్భంలో వున్న పిండంలా ఇది పూర్తిగా ఆయన మీద ఆధారపడేలా చేస్తుంది. మనం ఆయన యందుండే ఆయన శత్రువును మరియు ఆయన విజయాన్ని పంచుకుంటాము. మనం (కీస్తుకు) సాధ్యమైనంత సమీపంలో ఉండాలి. లేకపోతే మన విజయాన్ని ఎన్నడు సాధించలేము.

**“ప్రభువు యొక్క మహాశక్తి” (10)**

సాతాను శక్తిని చూడుకుము లేదా నీ శక్తిని చూడకుము కేవలం, క్రీస్తు శక్తినే చూడుము! “మహా” (10): అనగా ప్రత్యేకమైన శక్తి మరియు బలం అది స్వత సిద్దంగా వున్న సామర్థ్యము, అధికారం. అది క్రీస్తులో ఉండుట వలన సంక్రమించేది.

**“శక్తి” (10)**

కనబడే శక్తి. ఆయన శక్తి మన ద్వారా బయలుపరచబడుతుంది. ఇంతకుముందు వాడబడిన పదం ఒక వ్యక్తికి వున్న కండబలాన్ని సూచిస్తుంది. ఆ బలాన్ని వాడుట ద్వారా కనబడే శక్తిని ఈ పదం సూచిస్తుంది. ఈ శక్తి పరిశుద్దాత్మద్వారా వస్తుంది (అ.కా 1:8). దేవుడు సార్వభౌముడైన సైన్యములకధిపతి, మనం’ క్రీస్తులో” ఉన్నాము, మనకివ్వబడిన శక్తి మూలమే పరిశుద్ధాత్మ ఎంతటి సమ్మోళనమో చూడండి!

**“ధరించుకొనుడి” (11)**

యేసులో బలంగా ఎలాగుండాలో ఈ వచనం తెలుపుతుంది. ఇది కూడా ఆజ్ఞ – ఇది ఐచ్ఛికం కాదు. మూల భాషలో, ఒకేసారి జరిగిన చర్యను తెలుపుతుంది. సైన్యాధిపతి కవచాన్ని సమకూర్చుతాడు. గాని సైనికుడు దానిని వినియోగించుకోవాలి. యద్ధం జరుగుచున్నప్పుడు కవచాన్ని తీసివేయకూడదు. ప్రతి ఉదయం నీ కవచాన్ని పరిశీలించి చూసుకోవాలి. ఎన్నడు తీసివేయకూడదు.

**సర్వాంగ కవచము (11)**

కవచంలో ఒక చిన్న భాగం తొలగిపోయినా సాతాను అక్కడి నుండి దాడి చేస్తాడు.

**“ఎదిరించాలి” (11)**

యాకోబు 4:7 మరియు 1పేతురు 5:8-9లోని ఎదురించుడి అనే మాటకూడా ఇదే అర్థాన్నిస్తుంది. భయంతో వెనుతిరుగకూడదు పరుగెత్తకూడదు, కూర్చోకూడదు లొంగిపోకూడదు మనలను మనం రక్షించుకొనుటకు మరియు శత్రువును ఓడించుటకు సిద్ధంగా ఉండుటకు దాడికి ముందే మనం నిలబడి జాగురూకులమై ఉండాలి.

**"అపవాది" (11)**

అపవాది అనగా నిందించువాడు. మనిషిచేత దేవుని నిందింపజేస్తాడు. (ఏదేను తోటలో అవ్వ) మరియు దేవుని చేత మనిషిని నిందింపజేస్తాడు (యోబు విషయంలో జరిగిన విధంగా)

**"తంత్రములు" (11వ) :**

జిత్తులు, మోసపూరితమైన జంతువుగా ఈ లోకం సాతాను చూపిస్తుంది. ఇలాంటి తంత్రములు, ఉచ్చులు యెరగని వారై ఉండకూడదని పౌలు హెచ్చరిస్తూ ఉన్నాడు (2 కొరింథీ 2:11).

**"పోరాటం" (12వ):**

జీవన్మరణాల పోరాటాన్ని ఒక కుస్తీ యోధుడు ఎలా ఎదుర్కోంటాడో దాన్ని ఈ పదం చూపిస్తుంది. సాతానుతో మన పోరాటాన్ని ఇది సూచిస్తుంది. కుస్తీ యోధులు గెలవడానికి ఏ విధంగా సంఘర్షణ పడతారో ఆ విధంగా మన పోరాటం ఉంటుంది. ఇది స్నేహపూర్వక పోటీకాదు. లేదా అమాయకపు అపార్థం కాదు.

**"శరీరులతో కాదు (రక్త మాంసములతో కాదు" (12వ) :**

మన శత్రువు ఇతర వ్యక్తులు కాదు లేదా మన స్వంత పాప స్వభావం కాదు అనుభవ జ్ఞానం నుండి వారు ఏ విధంగా పనిచేస్తారో మనకు తెలుసు. ఎదుర్కొనుటకు సాతాను ఆస్కారం లేని విధంగా దాడి చేస్తాడు!

**"ప్రధానులు" (12వ) :**

సాతాను వ్యవస్థీకృత సంస్థలో ఉన్నతమైన శ్రేణులలో ఉన్న దయ్యాలు, అతని ఆధీనంలో ఉన్న కమాండింగ్ ఆఫీసర్ వారికి పర్యవేక్షణ బాధ్యతలు అప్పగిస్తాడు. కొందరికి భౌగోళిక ప్రాంతాల మీద, మరికొన్నింటికి వేదాంతాలు లేదా పనులమీద.

**“అధికారాలు” (12వ :**

కొల్నల్ లాగా శక్తివంతమైన దయ్యాలు ఇవి; కొన్ని దేశాల మీద, సంఘాల మీద, ప్రజాగుంపుల మీద వాటికి అధికారం ఇవ్వబడింది. వారు పనిచేయరు గాని వారి క్రింద వున్న దయ్యాల మీద అజమాయిషీ చేస్తుంటారు. తక్కువ స్థాయి దయ్యాలకు అవి బలాన్ని, అధికారాన్ని ఇస్తుంటాయి.

**“అంధకార సంబందులైన లోకనాథులు” (12):**

లెక్కకు మించిన శక్తి వంతమైన దయ్యాలు లెఫ్టినెంట్, కల్నల్‌గా సైన్యాధికారులుగా ఉంటారు. అధికారులచే వారికి అప్పగించిన చిన్న గుంపుల మీద, సంఘాల మీద, స్థానాల మీద, ఆలోచనల మీద, వేదాంతాల మీద పనిచేసే దయ్యాల మీద పర్యావేక్షణ చేస్తాయి. వాటి పైనున్న అధికార వ్యవస్థ నుండి ఆజ్ఞలను, శక్తిని అని పొందుతాయి.

**“ఆకాశమండలమందున్న దురాత్మల సమూహాలు” (12వ)**

పైనున్న అధికార యంత్రాంగాల నుండి ఆజ్ఞలను పొంది అనుదినం పనిచేసే లెక్కింపలేని దయ్యాలు ఇవి. సాతాను ప్రైవేట్ సైన్యం ఇది. మనం అనుదినం పోరాడేది వీటితోనే. అవి అంత తెలివైనవి కావు. వాటి పైనున్న అధికారులు ఎంతో తెలివైన వారు, వారు ఆజ్ఞలను కేవలం ఇవి నెరవేరుతాయి. వారి మేధాసంపత్తితో సామాన్యులలో ఎంత గొప్ప వైవిధ్య ఉంటుంది. ప్రతి ఒక్క దయ్యం ఒక్క విషయంలోనే ప్రావీణ్యత గలిగి దాని ప్రకారం పనిచేస్తుంది (లోభం, కామం, భయం, స్వనాశనం).

**“ఆకాశమండలం (12వ)”**

సాతాను తన రాజ్యాన్ని నిర్మించుకున్న ప్రాంతం ఈ భూమికి దేవుడున్న మూడవ ఆకాశానికి మధ్య ప్రాంతం. అందుకే దానియేలులో, పారశీక రాజ్యాధిపతిని దాటి వెళ్లుటకు ఇతర దేవదూతల సహాయం చేయుటకు మిఖాయేలు అవసరం ఏర్పడింది (దానియేలు 10:13). ఆకాశమంండలాధికారి సాతాను.

11. కవచం వర్ణంచబడింది (ఎఫెసీ 13-18)

**ఎ. సత్యమనుదట్టి (14వ)**

“దట్టి(బెల్ట్)” సైనికుడికి దట్టి ఎంతో ప్రాముఖ్యమైనది. ఎందుకంటే అతని దుస్తులను, పరికరాన్ని గట్టిగా బంధించి ఉంచేది దట్టియే. పోరాటం చేయుటకు సౌకర్యంగా ఉండేందుకు

లోపలికి చొప్పిస్తారు. దట్టియే వారికి స్వేచ్ఛను ఇస్తుంది. వారి విలువైన వస్తువులను, వ్యక్తిగత సామాగ్రిని భద్రంగా ఉంచేదికూడ దట్టియే. ఖడ్గాన్ని పట్టి ఉంచేది కూడ దట్టియే ఆ విధంగా సత్యానికి దేవుని వాక్యానికి (ఖడ్గానికి) ఆనోన్య సంబంధం ఉంది.

### "సత్యము (ట్రూత్)"

దట్టి ఉండుట వలన సైనికుడు స్వేచ్ఛగా తన చేతులను కదుపగల్గుతాడు. అలాగే సత్యం కూడా మనలను స్వేచ్ఛగా ఉంచుతుంది. యేసే మార్గం సత్యం జీవం (యోహాను 14:6) ఆయనలోనే (క్రీస్తులోనే) సత్యాన్ని కనుగొనగలం నేనే సత్యం (యోహాను 14:6) అని ఆయన చెప్పెను. క్రీస్తును మనం ధరించి ఆయనలో బలంగా ఉండినప్పుడు, ఆయన వాక్యమైన బైబిలులో బయలుపరచబడినట్టుగా ఆయన నుండి వచ్చే సత్యాన్ని మనం స్వీకరిస్తాం (2 తిమో 2:15), యాకోబు 1:18, కీర్తనలు 119:41-43). ఈ సత్యం పరిశుద్ధాత్మ ద్వారా మన హృదయాలకు, జీవితాలకు అన్వయిస్తాడు. పరిశుద్దాత్మ సత్య ఆత్మగా కూడా పిలువబడ్డాడు (1 కొరింథీ 1:6-15).

దేవుడు సత్యవంతుడైతే అందుకు భిన్నంగా సాతానుడు అబద్ధికుడు (యోహాను 8:114). ఓటమి పాలగుటకు, భయపడుటకు మనలను మోసగించుటే సాతాను పని. దేవునిపట్ల నమ్మక ద్రోహం చేయుటకు ప్రేరేపిస్తాడు (అపో. 5:3). మనలో ప్రకాశించుటకు ఏదైనా అసత్యం ఉంటే వాడుకొంటాడు సాతాను. కాబట్టి మనలో లేదా ఇతరుల్లో నూటికి నూరుసార్లు యథార్థత, మరియు సత్యం ఉండేలా స్థిరంగా నిలువబడాలి.

### బి. నీతియను మైమరుపు (14వ)

మైమరుపు శరీర ప్రభావంలో వున్న సున్నితమైన అవయవాలను కప్పి వుంచే పరికరం. మైమరుపు శత్రువు సైనికులు ఒకరినొకరు ఎడమ మోచేతితో పట్టుకొని కుడిచేత్తో కత్తితో మైమరుపు మీద పొడుస్తారు. ఎవరైతే మైమరుపు గుండా కత్తిని దూర్చగల్గుతారో వారు గెలిచినట్లుగా భావిస్తారు.

సాతాను కూడా, మొదట మన సున్నితమైన అవయావాల మీదే దాడి చేసేందుకు చూస్తాడు. మన బలహీనమైన, తేలికగా చొరబడే ప్రాంతాలేవో అతనికి తెలుసు. అందుకే అదే పాపం చేసి అనేకసార్లు ఓటమి పాలవుతున్నాం. యుద్ధం ఆరంభం కాకముందే తన మైమరుపు బలంగా ఉందో లేదో సైనికుడు చూచుకొనువిధంగా మనం కూడా మన జీవితంలో ఎలాంటి లోటుపాటు లేకుండా ఆలోచనలోను, ఉద్దేశాలలోను చూసుకోవాలి లేనిచో సాతాను మనలను ఓడిస్తాడు.

అది ఎంత చిన్న పాపమైనా, సాతానుడు వాడుకుంటాడు. ప్రతి ద్వారాన్ని యేసు రక్తంతో మూసివేసి కప్పాలి.

**నీతి**

చీపురు గుడ్డలాంటి మన నీతితో పోల్చితే దేవుని నీతి పవిత్రమైనది (కీర్తనలు 48:10, 119:137; 145:17). ఆయన నామాలలో ఒకటి యెహోవా సిద్ధికే (ప్రభువే నా నీతి యిర్మీయా 23:6). రక్షణ సమయంలో, మన పాపాలు యేసుకు అపాదించబడతాయి. ఆయన పరిపూర్ణమైన నీతి మనకు ఆపాదించబడుతుంది. ఆయన సమకూర్పునందు మనం విశ్వాసముంచాలి, మన స్వనీతి లేదా సత్క్రియల యందు కాదు. ఆయన నీతి మన ద్వారా ప్రకాశించే నీతి, క్రీస్తులో లాగా ఆయన పరిశుద్ధతను అంగీకరించాలి నీతికి మరో పేరు పరిశుద్ధత.

ఈ ప్రాంతంలో మనం పాపానికి తావు ఇవ్వకూడదు లేని పక్షాన సాతాను పాపాన్ని వాడి మనలను ఓడిస్తాడు. మన వెనుక భాగం కాయబడలేదు. మన ఎదురు భాగం మాత్రమే కప్పబడింది. క్రీస్తు సైనికునిలా వెనక్కి తగ్గకూడదు లేదా పారిపోకూడదు. విజయంతో ముందుకు సాగిపోవాలి.

**సి. సమాధాన చెప్పులు (15వ)**

పాదములు సైనికులు తమ పాదాలకు చెప్పులు తొడుకుంటారు, అవి ఎంతో ముఖ్యమైనవి. వారి పాదరక్షలు దృఢముగ, మన్నిక గలవై ఉండాలి. సైనికులు జోళ్లు తొడుగుకొని అన్ని చోట్ల తిరుగుతారు, రాళ్లు రప్పలు గల నేల మీద స్థిరంగా నిలవబడి పోరాడాలంటే దృఢమైన పాదరక్షలు ఎంతో అవసరము, లేనిచో ఓటమి పాలగుదురు. మనం కూడా దృఢంగా, స్థిరంగా నిలువబడగల్గి సిద్ధంగా ఉండాలి.

**సిద్ధపాటు**

స్థిరంగా నిలువబడి ఉండుట అనే అర్థాన్ని ఈ పదం ఇస్తుంది.

**సమాధానం**

క్రీస్తు మన సమాధానం (ఎఫెసీ 2:13-14), క్రీస్తులోనే మనకు సమాధానం. దేవునిలో సమాధానాన్ని ఆయనే ఇస్తాడు (రోమా 5:1). దేవుని సమాధానాన్ని కూడా ఆయనే సమకూర్చుతాడు (ఫిలి 4:6-9). యేసే సమాధానం (యోహాను 14:27). మనం దేవునితోను, మనతోను, ఇతరులతోను సమాధానం కలిగి జీవించాలి. ఇది మన ఆధారం, పునాది.

సాతానుడు అలజడిని, గందరగోళాన్ని, మన జీవితంలో అశాంతిని పుట్టించుటకు ప్రయత్నిస్తాడు. అప్పుడు మందులు, మద్యం, శృంగారం మరియు రాజకీయం ద్వారా నకిలీ శాంతిని మనకు సమకూర్చుతాడు.

### డి. విశ్వాసమనుడాలు (16వ)

ఇవన్నియుగాక అనగా ఇది అతి ముఖ్యమైన విషయం. విశ్వాసము, రక్షణయియను శిరస్త్రాణము మరియు ప్రార్థన, మనము ఇంతకు ముందు చెప్పుకున్న వాటికంటే ఆ తరువాత చెప్పబోయేవి చాలా ముఖ్యమైనవి.

మొదటి మూడు పరికరాలు శరీరం మీద ధరించేవి అవి శరీరం పైనే ఎప్పుడు ఉండాలి. తరువాత చెప్పబోయేది యుద్ధము జరుగుచున్నప్పుడు చేబునాల్సినవి. మొదటి మనం పొంది ధరించాలి, రెండవ శ్రేణికి చెందిన వాటిని మనం సంపాదించుకోవాలి, సంరక్షణ బాహ్యాగోడలు ఇవి.

"డాలు" – 2" X 4" సైజు ఉంటుంది. ఇరువైపులా చాతీమీద సైనికుడు ధరించాలి. డాలు లేకుండా యుద్ధానికి పోకూడదు.

"విశ్వాసం" – మన డాలులో వుండే పదార్థం. సాతానుకు వ్యతిరేకంగా విశ్వాసంలో గోడను నిర్మించాలి. అందుకు ఇతరుల సహాయాన్ని తీసుకోవాలి. గర్జించే దాడిని ఇంకను మనం వింటాము గాని ఓటమి పాలు కాకుండా విశ్వాసం మనలను కాపాడుతుంది. మనలను రక్షించేది విశ్వాసం కాదు. విశ్వాసానికి కర్తయైన దేవుడు.

### అగ్ని బాణాలు

అగ్ని బాణాలను సైనికుని మీదికి వదులుతారు. డాలు మాత్రమే బాణాల నుండి సైనికుని కాపాడగలదు. గర్వం, శోధన, భయం, చింత, దోష భావన, శ్రమలను బాణాలను సాతాను వదలుతాడు.

అన్నింటిని ఆర్పగలవు కాని బాణాలు మనకు అతి సమీపంలోనే వస్తాయి (యోబు వలె) గాని అవి మనకెంత దగ్గర పడతాయో దేవుడే నిర్ణయిస్తాడు (యోబువలె). మన విశ్వాసపుడాలును చీల్చుకొని పోయినట్లుగా కొన్నిసార్లు అనిపిస్తుంది. అలా జరిగినప్పుడు, అవి సాతాను అగ్ని బాణాలు కావు గాని విశ్వాసడాలును చీల్చుకొని పోయేవి మనలను పవిత్రపరచే ప్రేమదూతలు, – పౌలు శరీరంలో ముల్లువలె (1 కొరింథి) 10:13, రోమా 8:28). విశ్వాసం నిలబడినప్పుడు అగ్ని మనలను శుద్ధి చేయును. విశ్వాసంలో వెనుదిరిగితే అగ్ని మనకు హాని చేస్తుంది.

### ఇ. రక్షణయను శిరస్త్రాణము

శిరస్త్రాణము శత్రువు చేతిలోనున్న పెద్ద ఖడ్గం నుండి సైనికుని తలను కాపాడుతుంది. ఈ ఖడ్గము మూడు నుండి నాలుగు అడుగుల పొడవు ఉంటుంది. రెండు చేతులతో శత్రువు ఈ ఖడ్గాన్ని పట్టుకొని తమ శక్తినంత ఉపయోగించి సైనికుని తలమీద కొడతాడు. ఆ విధంగా శిరస్త్రాణము చాలా ముఖ్యమైనది.

### రక్షణ

మన మనస్సు ప్రాముఖ్యమైనది కనుక సాతాను భయంకరంగా మరియు తీవ్రంగా మనస్సు మీద దాడి చేస్తాడు. కాబట్టి మన మనస్సును కాపాడుకోవడం చాలా ముఖ్యం: ఆలోచనలు, లక్ష్యాలు, ఉద్దేశాలు, ప్రాధాన్యతలు, విలువలు, నిర్ణయాలు (రోమా 12:1-2), యాకోబు 1:8, 2 తిమో 2:25-26). సాతాను దాడి చేసింది అవ్వపై మనస్సు మీదే (అది 3:17. కొరింథీ 11:3). గర్వం, స్వార్థం, అహంభావం ద్వారా సాతానుడు మన మనస్సుపై దాడి చేస్తాడు. అంతేకాక లోక ప్రభావం ద్వారా కూడా దాడి చేస్తాడు. రక్షణ ద్వారా మనం క్రీస్తు మనస్సును కలిగి ఉండగలం, ఆ విధంగా ఆయన చిత్తాన్ని చేయగలం. క్రీస్తులాగ ఉండగల్గడం మన మనస్సులోనే మొదలవుతుంది. కాబట్టి, దానిని మనం కాపాడుకోవాలి, అధ్యయన మరియు కంఠస్థం చేయుట ద్వారా దేవుని వాక్యంచే నింపబడాలి.

### యఫ్: దేవుని వాక్యమను ఆత్మఖడ్గము- 17వ

### ఖడ్గము

దాడిచేసే ఆయుధము (తరువాత వచనంలో, ప్రార్థన కూడా ఆయుధమేగాని ఖడ్గమంత కాదు.) మీతో పరికరాలన్నీ మనలను మనం కాపాడుకునేందుకు, దాడి చేసే ఆయుధాలతో, బైబిలు అధ్యయనం మరియు ప్రార్థనలతో మనం ముందుకు సాగుతూ సాతానును ఓడించగలం. ముందున్న ఆయుధాలను సమర్థంగా వాడినప్పుడే ఈ ఆయుధాలు పనిచేస్తాయి. ఎందుకనగా కొన్నిసార్లు మనం సాతానును ఓడించే బదులు మనమే వెనుకంజ వేస్తాం.

"ఆత్మ ఖడ్గం - శరీరంతో ఏ ఆయుధాన్ని వాడినా వర్థిల్లము. పేతరు మెల్కస్ చెవిని ఖడ్గము వాడి కోసాడు గాని పెంతికొస్తు నాడు ఆత్మ ఖడ్గాన్ని వాడినప్పుడు వేలాదిమంది చెవులు క్రీస్తుకొరకు సంపాదించగల్గినాడు. చక్కటి ఆత్మరక్షణ ఆయుధమే శ్రేష్టమైన దాడి.

### దేవుని వాక్యము

జీవవాక్యమైన యేసు (యోహాను 1:1-14) బైబిలు అంతటిలో ఉన్నాడు. దేవుని వాక్యాన్ని (లిఖితమైన వాక్యం) సవివరంగా తెలుసుకోవలసిన అవసరం నీకుంది. ఎక్కువ

మట్టుకు కంఠస్థం చేయగల్గితే ఈ ఆయుధాన్ని వాడుకోగలము. సాతాను శోధించినప్పుడు యేసు పోరాటాన్ని లేఖనాలను వక్కానించం ద్వారానే గెలిచాడు, మనం కూడా గెలవాల్సిందే అలాగే.

### జి. ప్రార్థన (18వ)

"మరియు ప్రార్థించుడి" దేవుని వాక్యాన్ని తెలుసుకోవడం ఎంత ముఖ్యమో అంత ముఖ్యమైన దాడి చేసే ఆయుధము ప్రార్థన. ప్రార్థనలో మన ఆత్మను పూర్తిగా కుమ్మరించే దాక దేవుడు తన ఆత్మను శక్తితో మనలో కుమ్మరించడు. సైనిక క్రమంలో చూస్తే సైన్యాధికారి నుండి ఆజ్ఞలను పొందాలన్న సహాయం కావాలన్న, అదనపు వనరులు కావాలన్నా మద్ధతు కావాలన్న ఆయనతో మాట్లాడాలి.

### ఆత్మ వలన

మన బైబిలు అధ్యయనం ఎలాగు పరిశుద్ధాత్మచేత నడిపింపబడాలో అదేవిధంగా మన ప్రార్థన కూడా నడిపింపబడాలి (ఆత్మఖడ్గము మనం అనుమతిస్తే పరిశుద్ధాత్మ మన ప్రార్థనను నడిపిస్తాడు (రోమా 8:26). మన స్వంత బలం, జ్ఞానముతో చేసే ప్రార్థనకు జవాబు రాదు (యాకోబు 4:3). ఎలాగు ప్రార్థించాలో, దేని కొరకు ప్రార్థించాలో పరిశుద్ధాత్ముడు నడిపించాలి. అందుకు మనం సున్నితంగా ఉండాల్సి ఉంది.

"ప్రతి సమయము నందు" మానక ప్రార్థించాలి" (సామె 3:56). నీకిష్టమైనకాక పోయినా, తీరిక వున్నా లేకున్నా, ఏమి చెప్పాలో ఎరుగక పోయిన సరే ప్రార్థించుము. ప్రార్థన ఎడతెగక క్రమంగా చేసేదై ఉండాలి.

### దేవుని సర్వాంగ కవచం కొరకు పార్థన

"పరలోకపు తండ్రీ, ప్రభువు నందు నీ బలముపొంది బలంగా ఉండుట ద్వారా నీకు విధేయుడనై యుండుటకు నేనిష్టపడుచున్నాను. ఇది నాపట్ల నీ చిత్తం, ఉద్దేశం అని నేను భావిస్తున్నాను. నీవు సమకూర్చిన సర్వాంగ కవచాన్ని ధరించడం అత్యవసరమని నేను గుర్తించాను. సాతానుకు, అతని రాజ్యానికి విరుద్ధంగా విజేతనై నిలువబడుటకు నాకవసరమైన సమస్తాన్ని అనుగ్రహించినందుకు నేను కృతజ్ఞతను, స్తుతులను నీకు సమర్పించుకుంటున్నాను. నాకు విరోధంగా సాతాను చేసే పన్నాగాలను, కుయుక్తులను గుర్తించేలా నాకు వివేచన అనుగ్రహించుము. నీవు సమకూర్చిన సర్వాంగ కవచాన్ని స్వీకరించుట నాకు ఎంతో సంతోషాన్నిస్తుంది. విశ్వాసంతో దానిని ధరించి నేడు లోకంలో వున్న అంధకార ఆధ్యాత్మిక శక్తులకు వ్యతిరేకంగా సంరక్షించుకుంటాను.

నీవు నాకనుగ్రహించిన సత్యమనే దట్టిని ధైర్యంగా ధరిస్తాను. సత్యమైనవాడిని, నా బలం, సంరక్షణకుడైనవానిని స్వీకరిస్తాను. నాకు వ్యతిరేకంగా పనిచేసే సాతాను అబద్ధాలను, మోసపూరిత మార్గాలను నేను తిరస్కరిస్తాను. అతని అబద్ధాలను సత్యాలుగా నన్ను నమ్మించేలా చేసే సాతానుకుయుక్తులను, కుట్రను గ్రహించేలా నాకు వివేచనను, జ్ఞానాన్ని అనుగ్రహింపుము. నేను కేవలం సత్యాన్ని నమ్ముటకు, సత్యాన్ని జీవించుటకు, సత్యాన్ని మాట్లాడుటకు, సత్యాన్ని ఎరుగుటకే కోరుకుంటాను. నీవు సత్యమార్గంలోనే నడిపించినందుకు నేను నిన్ను ఆరాధిస్తున్నాను, స్తుతిస్తున్నాను, సాతాను సత్యానికి వ్యతిరేకంగా నిలువబడి గెలవనందుకు వందనాలు

సత్యమను మైమరుపును బట్టి వందనాలు. ఎంతో ఆశతో నేను దానిని స్వీకరించి నా సంరక్షానార్థం తొడుగుకుంటాను. నా నీతియంతయు నీ నుండే వస్తుందని నాకు మరోసారి జ్ఞాపకం చేసినందుకు నేను నీకు వందనాలు చెల్లిస్తున్నాను. యేసుక్రీస్తు ప్రభువు నందు విశ్వాసంతో నా నీతిని హత్తుకుంటాను. నీతిమంతునిగా తీర్చబడుట ద్వారా ఆయన నీతి నాకు  అపాదించబడింది. నా స్వనీతి చీపురు గుడ్డలాంటిదని దానిని తిరస్కరిస్తున్నాను. నా మంచితనమే నీకు అంగీకృతమని భావించిన ప్రతి సమయాన్ని శుద్ధి చేయుము. సాతాను నాకు వ్యతిరేకంగా చేసే వాటన్నింటికి వ్యతిరేకంగా నా ప్రభువు నీతిని నేను తెస్తాను. నేను దేవుని యెదుట నీతియందు నడుచుకుంటాననే కోరికను వ్యక్తం చేస్తున్నాను. విశ్వాసం ద్వారా నేను క్రీస్తుని ప్రశంసిస్తూ, నా సాధారణ జీవితంలో నేను ఆయన నీతిని సంపూర్ణంగా అనుభవించినట్లు, నా జీవితంలో నేడు ఆయన పరిశుద్ధతలో నడిచేలా శుద్ధి చేయుమని. నా ప్రభువు నీతి నా సంరక్షణగా నేను భావిస్తాను. దేవుని నీతి యెదుట నుండి సాతాను పారిపోతాడని నాకు తెలుసు.

పాదములకు సమాధాన సువార్త వలనైన సిద్ధ మనస్సు అను జోడు నాకు సమకూర్చినందుకు ప్రభువా నీకు వందనాలు. నీకు అనుగ్రహించిన స్థిరమైన రాయిలాంటి సమాధానం మీద నా పాదములు నిలువబడునట్లుగా నేను ఆశిస్తున్నాను. నీతిమంతులుగా తీర్చబడుట వలన నేను పొందిన దేవునితో సమాధానం నాది, ప్రార్థన, పరిశుద్ధీకరణ ద్వారా నా ఉద్వేగాలను, భావాలను దేవుని సమాధానం తాకాలని నేను ఇష్టపడతాను (ఫిలి 4:6). నీకు విధేయుడనై నీతో నేను నడుచుచుండగా దేవుని సమాధానం నాతో నడచి వచ్చుననే వాగ్ధానానికై వందనాలు (రోమా 16:20). నీ ఆత్మ నా జీవితంలోకి తీసికొని వచ్చే వారందరితో నేడు సమాధాన వార్తను పంచుకుంటాను. నీవు పిరికితనం గల ఆత్మనుగాక ప్రేమ, శక్తి,

ఇంద్రియ నిగ్రహం గల ఆత్మను ఇచ్చినందుకు వందనాలు (2 తిమో 1:7). నీ సమాధానానికి వ్యతిరేకంగా సాతాను నిలువజాలనందుకు వందనాలు.

ఆసక్తితో, ప్రభువా, విశ్వాసమనేడాలును నేను చేపడుతున్నాను– సాతాను అగ్నిబాణాలకు వ్యతిరేకంగా నేడే నా డాలును నేను గుర్తించాను. నేను ఎదుర్కోవలసిన బాణాలను నీ నరావతారం, సిలువ మరణం ద్వారా ఎదుర్కొన్నావు. విశ్వాసం ద్వారా పైన క్రింద నీవు నన్ను కప్పి ఉన్నావని పరిగణిస్తున్నాను. నా కుడి ఎడమ, వెనుకముందు, నేను సంరక్షింపబడునట్లు, నీవు నన్ను ఆవరించి యున్నావని నీ చిత్తాన్ని నేడు నేను నెరవేర్చులాగున, సాతాను ఎలాంటి ఆస్కారం కలుగకుండ చేసినందుకు వందనాలు.

నన్ను తాకుటకు అనుమతించిన సాతాను అగ్ని బాణాలు నన్ను శుద్ధి చేసేపని. నీ మహిమార్థ నీ ప్రేమచే నీవే వాటిని సమకూర్చావని వాటిని ఎదుర్కొనుటకు సిద్ధంగా ఉన్నాను. ప్రభువా నీకు వందనాలు, నీ సార్వభౌమ్యత ఉద్దేశముతో తప్ప సాతాను నన్ను తాకనందుకు వందనాలు.

సాతాను మోసపరిచే మార్గాలకు సాతాను నా మనస్సునే ఎంచుకుంటుందని నేను గుర్తించాను. నేను శిరస్త్రాణాన్ని ధరిస్తాను. నీ రక్షణచే నా ఆలోచనలను, మనస్సును కప్పుకుంటాను. ప్రభువైన యేసు క్రీస్తు నా రక్షణ అని నేను గుర్తించాను. ఆయనతో నేను నా తలంపులను నింపుకుంటాను. ఆయన మనస్సు నాలో ఉండేలా ఆహ్వానిస్తాను. ఆయన ఆలోచనలను నేను ఆలోచించనిమ్ము, ఆయన ప్రేమను, దయను, అనుభూతి చెందనిమ్ము, ఆయన చిత్తాన్ని గ్రహింపనిమ్ము అన్ని విషయాలలో ఆయన నడిపింపును ఎరుగనిమ్ము. నా మనస్సు నిరంతరం కొనసాగే అనుదినం జరిగే నా ప్రభువు రక్షణ పనిలో మరియు నా జీవితంలో జీవం ద్వారా నిండబడ నిమ్ము. నా మనస్సులో కలిగే సాతాను ఆలోచనలన్నింటిని ఎదుర్కొని ఓడించుదువుగాక!

ఆనందంతో నేను దేవుని వాక్యమైన ఆత్మఖడ్గమును చేబూనుతాను, నీ మాటలు నమ్మకమైనవని, విఫలంకానివని గట్టిగా నమ్ముతాను. పరిశుద్ధాత్మ ద్వారా వచ్చే నీ వాక్యాన్ని ప్రేమించేలా చేయుము. నీ వాక్యాన్ని ఎరుగుటకు, అధ్యయనం చేయుటకు ఆకలిదప్పులను నాలో పుట్టించుము. వాక్యాన్ని ఎరుగుటకు, అధ్యయనం చేయుటకు, వాక్యపు సత్యాన్ని ధ్యానించుటకు సామర్థ్యాన్నిమ్ము. నా ప్రభువైన యేసు సాతానుకు వ్యతిరేకంగా వాడినట్లు నాకు వ్యతిరేకంగా సాతానుకు యుక్తితో కూడిన దాడులకు విరుద్ధంగా నీ వాక్యాన్ని వాడుటకు నైపుణ్యాన్ని, జ్ఞాపకశక్తిని దయ చేయుము. సాతానునుండి నన్ను నేను కాపాడుకొనుటకు

గాక, వాగ్దానాలను పొందుటకు, సాతాను ఓడించుటకు ఖడ్గమును వాడుటకు అతని స్థానభ్రంశం చేయుటకు, దేవుని కొరకు గొప్ప విజయాన్ని సాధించుటకు సామర్థ్యాన్నిమ్ము.

ప్రియప్రభువా, ప్రార్థన కొరకై వందనాలు, ప్రార్థనతో సర్వాంగ కవచాన్ని సరిగ్గా పనిచేసేవిధంగా శుభ్రపరిచే తైలముకై వందనాలు. పరిశుద్ధాత్ముడు నన్ను నడిపిస్తూ ఉండగా, నేను అన్నివేళలా లోతుగా, తీవ్రంగా ప్రార్థించేందుకే ఇష్టపడతాను. నా ద్వారా నా కొరకు విజ్ఞాపన చేయుటకు సామర్థ్యాన్నిచ్చుటకు నేను పరిశుద్ధాత్మను నమ్ముతాను. రక్తం ద్వారా శుద్ధి చేయబడిన పరిశుద్ధుల దేవుని కుటుంబంలోని ఇతరుల కొరకు ప్రార్థన చేయుటకు, భారాన్ని నాకను గ్రహించుము. వారి అవసరాలను సామర్థ్యాన్ని ఇమ్ము, వారి మీద శత్రువు దాడి చేస్తుండగా ప్రార్థన ద్వారా వారికి సహాయపడేలా చేయుము. ఈ మనవులన్నియు, విజ్ఞాపనలన్నియు ఈ స్తుతి మాటలన్నియు, సత్యమైన సజీవమైన దేవునికి ఘనుడును, అర్హుడైన నా ప్రభువైన యేసుక్రీస్తు నామంలో సమర్పించుకుంటున్నాను. ఆమెన్!" (అనామకుడు)

## దేవుని వాక్యాన్ని వాడుము

ఆత్మ ఖడ్గమైన దేవుని వాక్యాన్ని తెలుసుకొనుట మరియు వాడుటే విజయానికి మూలం (యెహో 1:8; కీర్తనలు 77:121 దినవృత్తాంతాలు 28:9, మత్తయి 22:35-36; 1 కొరింథీ 2:16; ఫిలి 4:8) సాతానును యేసు ఓడించింది ఇలాగే (మత్త 4:1-11). మనిషి మనస్సులో సందేహ బీజాన్ని నాటుతాడు. సాతాను అవ్వను వశపరచుకుంది ఇలానే. అవ్వ దేవుని మాటలను తప్పుగా సాతానుకు పలికింది, సాతానుడు దేవుని వాక్యానికి కలసి మంచిదైన దానిని దేవుడు దాచాడనిపించేలా చెప్పినప్పుడు అవ్వ వివేచించలేకపోయింది. దేవుని వాక్యానికి విలువ నివ్వలేదు. సాతానుడు, ఆ విధంగా గెలిచాడు. గెలవాలంటే మనం మన ఖడ్గాన్ని, వాక్యాన్ని నిపుణతతో వాడుకోగలగాలి. కంఠస్థం చేసి వాడుటకు కొన్ని వచనాలను క్రింద ఇస్తున్నాను.

సాతాను శోధనల మీద విజయం సాధించేందుకు యేసు శోధిపంబడినప్పుడు లేఖనాలను వక్కానించాడు. మనం ఎదురు దాడికి వాడే ఏకైన ఆయుధం దేవుని వాక్యం, ఆత్మఖడ్గం అని పౌలు చెబతున్నాడు. కీర్తనలు 119:9, 11 మనకు ఈ విధంగా చెబుతుంది. దేవుని వాక్యం ద్వారానే మనం విజయం సాధించగలము. ఇలాంటి ఆలోచనలను, దాడులను నీవు ఎదుర్కొంటున్నట్లైతే విజయాన్ని సాధించుటకు లేఖనాలను వాడుము. వీటికి వ్యతిరేకంగా దేవుడు కొన్ని వచనాలను ఇస్తున్నప్పుడు వాటిని వ్రాసుకొని కంఠస్థం చేయుము. తప్పుడు ఆలోచనలను నీవు ఎదుర్కొంటున్నప్పుడు ఈ వచనాలను వక్కానించుము. విజయానికి ఇదే ఏకైక మార్గం. ఇది ఖచ్చితంగా పనిచేస్తుంది.

# బైబిలు కంఠత వాక్యాలు

**దేవుని ప్రేమ మరియు అంగీకారం:**

"యెహోవా దయా దాక్షిణ్య పూర్ణుడు దీర్ఘశాంతుడు కృపాసమృద్ధిగల వాడు." (కీర్తన 103:8)

**బైబిలు, దేవుని వాక్యము**

"దేవుని వాక్యము సజీవమై బలముగలదై రెండంచలుగల యెటువంటి ఖడ్గము కంటెను వాడిగా ఉండి, ప్రాణాత్మలను కీళ్లను మూలుగను విభజించునంత మట్టుకు దూరుచు హృదయము యొక్క తలంపులను ఆలోచనలను శోధించుచున్నది." (హెబ్రీ 4:12)

**దేవుని సత్యం స్వేచ్ఛనిస్తుంది**

"మీరు నా వాక్యమందు నిలిచినవారైతే నిజముగా నాకు శిష్యులైయుండి సత్యమును గ్రహించెదరు. అప్పుడు సత్యము మిమ్మును స్వతంత్రులనుగా చేయును" (యోహాను 8:31,32).

**పరిశుద్ధతలో జీవించుము:**

"కాబట్టి సహోదరులారా, పరిశుద్ధమును దేవునికి అనుకూలమునైన సజీవవయాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించుకొనుడని దేవుని వాత్యల్యమును బట్టి మిమ్మును బతిమాలుకొనుచున్నాను. ఇట్టి సేవ మీకు యుక్తమైనది" (రోమా:12:1)

**దేవునికి లోబడుము, సాతానును ఎదురించుము:**

"చిన్నపిల్లలారా, మీరు దేవుని సంబంధులు మీలో ఉన్నవాడు లోకములో ఉన్నవాని కంటే గొప్పవాడు గనుక మీరు వారిని జయించి యున్నారు". (1యోహాను 4:4)

**దేవుడు మీ ప్రతి అవసరమును తీర్చును**

"కాగా దేవుడు తన ఐశ్వర్యమును చొప్పున క్రీస్తు యేసునందు మహిమలో మీ ప్రతి అవసరమును తీర్చును"(ఫిలిప్పి 4:19).

**క్రీస్తుతో నీ మనస్సును నూతనపరచుకొనుము:**

"మీరు ఈ లోక మర్యాదను అనుసరింపక, ఉత్తమమును, అనుకూలమును, సంపూర్ణమునై యున్న దేవుని చిత్తమేదో పరిక్షించి తెలిసికొనునట్లు మీ మనస్సు మారి నూతనమగుట వలన రూపాంతరము పొందుడి" (రోమా 12:2).

**ప్రార్థన:**

"మీ పాపములను ఒకనితో ఒకడు ఒప్పుకొనుడి, మీరు స్వస్థత నొందునట్లు ఒకని కొరకు ఒకడు ప్రార్థన చేయుండి. నీతిమంతునితో విజ్ఞాపన మనఃపూర్వకమైనదై బహుబలముగలదై యుండును." (యాకోబు 5:16)

**దయ్యాల మీద అధికారం:**

"ఆయన - సాతాను మెరుపువలె ఆకాశము నుండి పడుట చూచితిని ఇదిగో పాములను తేళ్లను త్రొక్కుటకును శత్రువు బలమంతటి మీదను మీకు అధికారము అనుగ్రహించియున్నాను. ఏదియు మీకెంత మాత్రమును హాని చేయదు." (లూకా 10:18-19).

**సాతానును ఎదిరించుము:**

"అయితే ఆయన పేతురు వైపు తిరిగి సాతాను, నా వెనుకకు పొమ్ము నీవు నాకు అభ్యంతరం కారణమై యున్నావు నీవు మనుష్యుల సంగతులనే తలంచుచున్నావు గాని దేవుని సంగతులను తలంపక యున్నావని పేతురుతో చెప్పెను." (మత్తయి 16:23)

**పాపం దయ్యాల బారినపడుటకు ద్వారా :**

"దేవా, నన్ను పరిశోధించి నా హృదయము తెలిసికొనుము నన్ను పరీక్షించి నా ఆలోచనలను తెలిసికొనుము" (కీర్తన 139:23)

**పితరుల మరియు బాల్యపు ద్వారాలు:**

"కాగా ఎవడైనను క్రీస్తునందున్న యెడల వాడు నూతనసృష్టి, పాతవి గతించెను. ఇదిగో క్రొత్త వాయెను." (1 కొరింథీ 5:17)

**కర్ణపిశాచి:**

"కర్ణపిశాచిగల వారి దగ్గరకు పోకూడదు, సోదె గాండ్రను వెదకి వారివలను అపవిత్రత కలుగజేసికొనకూడదు, నేను మీ దేవుడనైన యెహోవాను". (లేవీ 19:31)

**న్యూఏజ్:**

"ఏలయనగా అట్టివారు క్రీస్తు యొక్క అపొస్తులుల వేషము ధరించుకొనువారైయుండి, దొంగ అపొస్తులులును మోసగాండ్రను పనివారునై యున్నారు. ఇది ఆశ్చర్యము కాదు, సాతాను తానే వెలుగు దూత వేషము ధరించుకొనుచున్నాడు గనుక వాని పరిచారకులను

నీతి పరిచారకుల వేషము ధరించుకొనుట గొప్ప సంగతికాదు. వారి క్రియల చొప్పున వారి కంతము కలుగును" (2 కొరింథీ 11:13-15).

**దయ్యాల బారి నుండి విడుదల:**

"ప్రియులారా, అనేకులైన అబద్ధ ప్రవక్తలు లోకములోనికి బయలు వెళ్లయున్నారు గనుక ప్రతి ఆత్మను నమ్మక ఆయా ఆత్మలు దేవుని సంబంధమైనవో కావో పరిక్షించుడి. యేసు క్రీస్తు శరీరధారియై వచ్చెనని, యే ఆత్మ ఒప్పుకొనునో అది దేవుని సంబంధమైనది, యే ఆత్మ యేసును ఒప్పుకొనదో అది దేవుని సంబంధమైనదికాదు, దీనిని బట్టియే దేవుని ఆత్మను మీరెరుగుదురు" (1 యోహాను 4:1-2).

**ఆలస్యమైన విడుదల:**

"అందుకు నా కృప నీకు చాలును, బలహీనతయందు నాశక్తి పరిపూర్ణమగుచున్నదని ఆయన నాతో చెప్పెను. నేనెప్పుడు బలహీనుడనో అప్పుడే బలవంతుడను" (2 కొరింథీ 12:9-10)

**విజయపరంపర:**

"నిబ్బరమైన బుద్ధిగలవారై మెలకువగా ఉండుడి. మీ విరోధియైన అపవాది గర్జించు సింహమువలె ఎవరిని మ్రింగుదునా అని వెదకుచు తిరుగుచున్నాడు" (1 పేతురు 5:8-9) విశ్వాసమందు స్థిరులై వానిని ఎదురించుడి.

ప్రతి అవసరానికి సంపూర్ణమైన వచనాలను పట్టికను చివరిలో ఉన్న అనుబంధంలో చూడుము.

**ఎదురించుము, స్థిరంగా ఉండుము:**

**స్వేచ్ఛకు, విజయానికి సోపానాలు:**

ఆధ్యాత్మిక విజయాన్ని పొందుటకు, కొనసాగించుటకు రెండు మూలాలు కలవు. 1. విజయాన్ని ఎట్టి పరిస్థితుల్లోను సాధించాలని, దానికి ఎంత ఖరీదైనా ఫర్వాలేదనే ఆకాంక్షను నీవు కలిగి ఉండాలి. ఏది ఏమైనా నీ లక్ష్యసాధనకై నూటికి నూరుపాళ్ళు అంకిత భావంతో పనిచేయాలి 2. నీవు ఓడిపోయిన వెంటనే తిరిగి మొదలుపెట్టాలి గాని పలాయనం చిత్తగించవద్దు, ఓటమి పాలై అక్కడే పడి ఉండదద్దుగాని తిరిగి ఆరంభించాలి. ఈ విధంగా

చేయుటకు జీవితకాలము పట్టును. బయటపడుటకు కొంతకాలం పడుతుంది. క్రమంగా ఎక్కువసేపు ప్రయాసపడతావు సోమరితనం మెల్లగా నీనుండి దూరమవుతుంది. ఆ విధంగా ఈ విధానం పనిచేయును.

**పరిస్థితులు ఎంత వికటిస్తే అంత పట్టుదలతో ముందుకు సాగుము:**

ఏది ఏమైనా ముందుకు సాగుటకు ఆపవద్దు. దేవుడు ఈ పరిస్థితి నుండి నన్ను బయటపడేయగలడు, పడేస్తాడు. విడుదల అనేది ఒక ప్రక్రియ. ఆయన మన గురించి మనకు బోధించాలనుకుంటాడు. ఎలాంటి పరిస్థితుల్లోనైనా ఆయన యందు నమ్మకత్వంతో కొనసాగాలని ఆయన సహాయం మీద ఆధారపడడం నేర్చుకోవాలని, ఆయన యందు నమ్మిక యుంచాలి అని దేవుడు మనలను కోరుతున్నాడు. యేసులా మనలను చేయుటకు ఆయన చేసే పనిలో ఇదొక భాగం.

దేవుడు గొప్పవాడని ఆయన విజయాన్నిస్తాడని నేనెరుగుదును. శత్రువు ఆక్రమించుకున్న స్థలాన్ని మనం వెనక్కి తిరిగి తీసుకొనుటకు, పోరాడుటకు నేర్చుకుంటుండగా, విజయం క్రమేణా వస్తుందని నేనెరుగుదును. యెహోషువా నాయకత్వంలో యూదులు వాగ్దాన దేశంలో ప్రవేశించినప్పుడు, దేవుడు వారికి విజయాన్నిచ్చాడు గాని ఒకేసారి సమస్తాన్నివ్వలేదు. ఆ తరం వారికి యుద్ధంలో పోరాడడాన్ని నేర్చుకోవాలని కోరాడు, ఆయన యందు నమ్మిక యుంచుతూ ఉండాలని, ఓపికను,పట్టుదలతో ముందుకుసాగే గుణాన్ని వారు అభివృద్ధి చేసుకోవాలని కోరాడు. భౌతికంగా ఏది సత్యమో అధ్యాత్మికంగా కూడా అది సత్యమే. కాబట్టి ఓటమిని అంగీకరించొద్దు. ముందుకు సాగుతూ ఉండాలి. అభివృద్ధి మనకంటికి కనపబడకపోవచ్చునుగాని గుర్తుంచుకొనుము – మెరుగుదల కనిపిస్తుంది. నీ జీవితాన్ని ఒకసారి వెనక్కి చూడు గతంలో, ప్రస్తుతంలో మెరుగుదల కన్పిస్తుంది. నీవు కచ్చితంగా వెనక్కి వెళ్లాలనుకోవు. అభివృద్ధి మెల్లగా, నిలకడగా కొనసాగును కుందేలు తాబేలు కథలాగా. శత్రువు తాను సాయశక్తుల నీపై పనిచేస్తున్నాడని ఎరిగి ధైర్యంగా ఉండుము. పరిస్థితి మరింత విషమిస్తుందని అర్థం. వాడు ఇంతకు మించేమి చేయలేడు. ఏదైనా ఎక్కువ చేయగలిగితే చేస్తాడు. ఇది ఇలాగే పరిస్థితి విషమిస్తుందనిపించితే, దానికి మించిన సహాయం కూడా అందుబాటులో ఉంటుందని తెలుసుకోవాలి. అందుకు కొంత సమయం పడుతుంది. నీవు ఎదుగుతూ ఉండగా, నీ అభివృద్ధిపట్ల దేవుడు శ్రద్ధ కలిగి ఉన్నాడు. కేవలం అంతిమ ఉత్పాదనంనే కాదు. నీ బిడ్డలతో కూడా నీవు అలాగే చేస్తావు.

సాతానును ఎదిరించాలని బైబిలులో పదే పదే చెప్పబడింది. యేసు బలం యందు స్థిరంగా నిలువబడాలి. ఓటమిని అంగీకరించవద్దు. అపవాదిని ఎదురించుము వాడు నీ

యొద్ద నుండి పారిపోవును (యాకోబు 4:7-8), మనం స్వంతం చేసుకోవాలసిన వాగ్దానం ఇది. ఈ వాగ్దానం పనిచేయాలంటే షరతులేవనగా, దేవునికి లోబడాలి (రక్షణ అనంతరం దేవునికి సంపూర్ణంగా సమర్పించుకోవాలి). పరిశుద్ధమైన జీవితం, (పాపాలన్నింటిని ఒప్పుకోవాలి) యేసు మీద దృష్టిని నిలుపుట విజయ రహస్యం.

**ఆత్మనిగ్రహము మరియు మెలకువగా ఉండుడి**

నిబ్బరమైన బుద్ధిగలవారై మెలకువగా ఉండుడి, మీ విరోధియైన అపవాది గర్జించు సింహమువలె ఎవరిని మ్రింగుదవా అని వెదుకుచు తిరుగుచున్నాడు (పేతురు 5:8-9).విశ్వాసమందు స్థిరులై వానిని ఎదిరించుడి. మెలకువగా ఉండుట అనగా నిద్రపోకుండా ఉండుడి అని అర్థం ఉద్దేశంతో జాగురకతగా ఉండుట మెలకువగా ఉండకుండ చేసే వాటిని (లోక సుఖభోగాలు) కనిపెట్టి జాగ్రత్తగా ఉండుటను అది సూచిస్తుంది. ఎదిరించుట అనేది బలమైన మాట, దాని అర్థం - వ్యతిరేకించుట. మనలను విడిచి పెట్టేలా భయంతో దాచుకొనుటకు కాదు. ప్రతి ఒక్కరు వారి పోరాటాన్ని వారే పోరాడాలి. తల్లిదండ్రులు, జీవిత భాగస్వామి లేదా కాపరి లేదా స్నేహితులు నీ కొరకు ఎదురించరు. స్థిరంగా ఉండుట అనగా, గట్టిగా, దృఢంగా, విశ్వాసంతో సడలకుండా ఉండుట సాతానుచే దాడి చేయబడినప్పుడు యేసు పేతురు కొరకు ప్రార్థించాడు (లూకా 22:32). సాతాను ఎదిరిస్తే పారిపోతాడు. సాతాను శక్తులకు కొంచెం స్థావరం దొరికితే వారు దాడిని మరింత బలంగా కొనసాగిస్తారు. స్థిరంగా ఉండుట అనగా కొంతసేపు పోరాడుట, ఆ తరువాత వాగ్దానముంది - వాడు పారిపోతాడు. ధైర్యంగా ఉండాలి, భయపడవద్దు, ప్రభువునందు మనం స్థిరంగా ఉండాలి (యోహాను 1:9, 10:8, 23:9-11, లేవీ 26:8, నిర్గమ 14:13,1 సమూ 17:45-47), 2 సమూ 22:33-35. 40-41)

తన అబద్ధాలను నమ్మించేందుకు సాతాను పనిచేస్తుండగా, ఈ విషయంలో మనం ఎదురించి, స్థిరంగా ఉండాలి. ఏ అబద్ధంతో నీ మీద దాడి చేస్తుందో తెలుసుకొనుట ద్వారా నీవు ఎదురించుకు సిద్ధంగా ఉండగలవు. ఎదురించుటకు ఉపయోగపడే సామాన్యమైన కొన్నింటిని అబద్ధాలను మనం ఇప్పుడు చూద్దాం.

**ప్రార్థించు:**

ప్రార్థన శక్తివంతమైనది (యోహాను 14:13-14; 15:7, 16; మార్కు 11:24,

11:22-24, లూకా 11:9-10, 1 యోహాను 5:1, యిర్మీయా 33:3). (ప్రార్థన జీవితంలో కొన్ని ఆరు భాగాలుండాలి, అన్నీ సమానంగా అభివృద్ధి చెందాలి

**1 ఒప్పుకోలు,** (1 యోహాను 1:9, కీర్తనలు 66:18:51:1): ఒప్పుకొనుట అనగా దేవునితో సమ్మతించుట. దేవుడు దేనిని పాపమన్నాడో దానిని మనం కూడా పాపంలాగే భావించాలి. (పొరపాటునో, ఇతరుల గ్రహపాటనో అనుకోవద్దు). 60-63 పేజీలో వున్న పట్టికను వాడుకొనుము - అది సహాయకారిగా ఉంటుంది. నీవు నీపాపాలను ఒప్పుకొన్న తరువాత నీవు దేవుని క్షమాపణను అంగీకరించుము (దానియేలు 9:9:19, కీర్తన 130:4,86:5,78:30, 99:8, 103:3, ఆమోసు 7:2). దేవుడు మాత్రమే పాపాలను క్షమించగలడు (మార్కు 2:7, 11:25, లూకా 23:24, 5:24, మత్తయి 6:14, కొలో 3:13). దేవుడు పాపాన్ని ఉపేక్షించడు, గాని క్షమిస్తాడు. ఎందుకనగా సిలువలో యేసు రక్తంతో రుసుము చెల్లించబడింది (హెబ్రీ 9:22, ఎఫెసీ 4:32, 1:7, 1 పేతురు 2:24, 3:18, లూకా 24:46-47, లొకా 1:14, యోహాను 19:30), క్షమాపణ అందరికి అందుబాటులో ఉంది (యెషయా 53:6, కొలొ 2:13, రోమా 8:1). నీవు నీ పాపాలను ఒప్పుకుంటే దేవుడు క్షమిస్తాడు. అనగా దానిని తుడిచి వేస్తాడు, (యెషయా 43:25, 1:18, 44:22, అపొ.కా 3:19, కొలొ 2:14, కీర్తనలు 32). తన వెనుక పారవేస్తాడు, తాను చూడలేని స్థలం - (యెషయా 38:17, యిర్మీయా 31:34), మళ్లీ కనబడకుండా చేస్తాడు (యిర్మీయా 50:20), మంచు విడిపోవునట్లుగా, కనబడకుండా చేస్తాడు (యెషయా 44:22, యోహాను 20:31, మత్తయి 27:51) సముద్ర అగాధంలో పడవేస్తాడు (లూకా 7:19) నిత్యత్వంలో కనబడకుండా చేస్తాడు ప్రకటన 21:1)

**2. స్తుతి** (కీర్తనలు 34:-1-3, 48:1, హెబ్రీ 13:15): ఆయన ఎవరో, ఏమై ఉన్నాడో దానిని బట్టి దేవుని మహిమ పరచుట. ఆయన చేసిన మేలులకు కృతజ్ఞతలు తెలుపుట స్తుతికాదు. నిత్యత్వంలో మనం ప్రభువును స్తుతిస్తుంటాము. అది ఇప్పటి నుండే ఆరంభం కావాలి మన స్తుతులనుబట్టి దేవుడు సంతోషిస్తాడు (కీర్తన 22:3, హెబ్రీ 13:5)

స్తుతిలో శక్తి వుందని బైబిలు చెబుతుంది (కీర్తన 22:3). పాట ద్వారా లేదా మాట ద్వారా స్తుతి చెల్లించవచ్చును. బలమైన స్తుతి జీవితాన్ని నీవు అభివృద్ధి చేసుకునేలా కృషి చేయుము (ఫిలి 4:4, హెబ్రీ 13:5). ఈ క్రింది భాగాలను చదివి స్తుతి ప్రార్థనలుగా మల్చుకొనుము - (నిర్గమ 15:2, ద్వితి 10:2; 32:3-4, 43; 1 సమూ 2:1-2; 2 సమూ 22:4, 50, 1 దిన 16:9, 25, 31; 29:10-12; 2 దిన 5:12-14, 20:21-22, 27,

కీర్తనలు 8:1-2; 9:1-3, 31:21; 44:8, 40:16, 47:1-3; 68:3-4; 72:18-19; 86:12-13; 104, 33; 108:3; 117:1-2; 119:108, 175; 138:1-4; 142:7, 149:1, 3, 6-9; 150:1-6; యెషయా 25:1, 38:18-19; 60:18; దానియేలు 2:20-23; యిర్మియా 20:13; హబక్కూ 3:17:19; జెకర్యా 9:9; లూకా 1:46-47; లూకా 10:21; యోహాను 4:23, 24; ఎఫె 1:3; యూదా 25, ప్రకటన 4:10-11; 5:5, 12-13; 15-3-4.

**3. కృతజ్ఞతలు చెల్లించుట :** (కీర్తనలు 116:12, ఫిలి 4:61 థెస్స 5:18) నీ జీవితంలో ఆయన చేసిన దానికి చేయబోవు, చేయుచున్న దానికి ఇతరుల జీవితంలో జరిగించుచున్న వాటికి. కృతజ్ఞతలు చెల్లించుట. మనం ఏదైనా చేస్తే దానికి కృతజ్ఞతలు తెలపాలని మనం ఆశిస్తాము, అలాగే దేవుడు కూడా. నీవు కృతజ్ఞతలు చెల్లించుటలో నిర్ధిష్టంగా ఉండుము. సమస్తం ఆయన నుండి, మన మంచికై వస్తాయని గుర్తుంచుకొనుము (రోమా 8:28). కాబట్టి అన్నింటిని బట్టి వందనాలు చెల్లించాలి!

**4. విజ్ఞాపన :** (కీర్తనలు 28:9, యాకోబు 5:14-20, 1 తిమోతి 2:1-4, 1 సమూ 12:23). విజ్ఞాపన అనగా ఇతరులు నిమిత్తం ప్రార్థించుట. ప్రార్థన మనువులు పట్టికను ఏర్పరచుకొనుట మంచిది. ప్రార్థించే అంశాలను జ్ఞాపకం పెట్టుకొనుటకు, జవాబులను వ్రాసి పెట్టుకొనుటకు అది సహాయకారిగా ఉండును. జవాబులకై దేవునికి వందనాలు చెల్లించుము. ప్రతి ప్రార్థనకై దేవుడు జవాబిస్తాడని గుర్తుంచుకొనుము. జవాబు ఏదైనా కావొచ్చును. అవును చేస్తాను (ఇప్పుడే) లేదా వేచి యుండుము (తరువాత చేస్తాను) లేదా కాదు (ఎన్నడు చేయను). ప్రతి ప్రార్థనకు ఈ మూడింటిలో ఏదో ఒక జవాబు దొరుకును. దేవునికి సమస్తము సాధ్యమే గాని, మనలను సమస్య నుండి బయటపడేసేందుకు తప్పక ఇది చేయాలనే పట్టుపడితే ఆయన దానిని చేయాలని నియమము లేదు (దానియేలు 3:17). కాబట్టి నీవు ఇతరులకొరకు ప్రార్థన చేసినప్పుడు, దేవుడు నిన్ను ఏవిధంగా ప్రార్థన చేయమంటున్నాడో దానిని శ్రద్ధగా కనిపెట్టుము. వెంటనే పరిష్కారానికి వచ్చి అది నెరవేరాలని పట్టుపట్టకూడదు. దేవునికి మరో పరిష్కారం ఉండొచ్చు (మనకున్న దానికంటే శ్రేష్ఠమైనది). పరిష్కారాన్ని దేవునికి తెలుపొద్దు, సమస్యనే తెలియజేయాలి, దేవుని పరిష్కారాన్ని చూపించనీయాలి. ఆయనే పరిష్కారాన్ని చూపించేలా అనుమతిస్తే తరుచుగా ప్రార్థనలకు జవాబు దొరకుతుంది. అడ్డును తొలగించుకుండా దానిని భరించే కృపనిస్తాడు (2 కొరింథీ 12:7:10). ఇతరుల కొరకైన నీ ప్రార్థనలలో ఈ విషయాన్ని కూడా చేర్చుము.

**ఇతరుల పాపాలను ఒప్పుకొనుట:**

ఇతరుల కొరకు ప్రార్థించుట ముఖ్యము. ఇతరుల పాపాలను ఒప్పుకొనుట వలన వారికి దయ్యాలు పీడనం నుండి విడుదల కలిగించవచ్చును. పాపం, ఒక నిర్థిష్టమైన పాపం ఉంటే అది ఆ వ్యక్తి జీవితంలోకి దయ్యాలు ప్రవేశించేలా ద్వారం చెరచినట్టే. ఈ పాపాలు బహిరంగ ఆహ్వానం లాంటివి. ఉదాహరణకు కృంగుదల (ఆత్మజాలి) సాతానుకు ప్రార్థన చేసినట్టే ఎందుకనగా, ఒకడు ఎంతో ప్రతికూల వైఖరిని కలిగి వుండి తనమీద ఈ పరిస్థితి ఎలాంటి ప్రభావాన్ని చూపుతుందని తనను అనుసరించే ఆలోచించే స్థితి అది. ఆత్మజాలిని వారు ఆస్వాదిస్తున్నట్లు అనిపిస్తుంది. దయ్యాలు ప్రతికూల ఆలోచనలను వారి మనస్సులో పెట్టి ఆ దిశలా మరింత లోతుగా కృంగిపోయేలా చేస్తాయి. ఈ ఆలోచనలు అట్టి వారు నిజమని నమ్మి వాటి ప్రకారం నిర్ణయాలు తీసుకుంటారు. ఆ వ్యక్తి దయ్యాలకు ద్వారం తెరచినందుకు మీ భారాన్ని వ్యక్తపరచి, దేవునితో ఒప్పుకుంటే దేవుడు ఆ పాపాలను క్షమిస్తాడు, పాపం ఇక ఏమాత్రం దేవునితో సహవాసానికి భంగం కలుగజేయదు. అయితే ద్వారం ఇంకా తెరచుకొని వుంటే, దయ్యాలు వాటిని వాడుకుంటూనే ఉంటాయి. ఆ పరిస్థితిలోకి ప్రవేశం చేసి ఆ వ్యక్తి పాపాలను క్షమిస్తాడు, పాపం ఇక ఏమాత్రం దేవునితో సహవాసానికి భంగం కలుగజేయదు. అయితే ద్వారం ఇంకా తెరచుకొని వుంటే, దయ్యాలు వాటిని వాడుకుంటూనే ఉంటాయి. నీవు ఆ పరిస్థితిలోకి ప్రవేశం చేసి ఆ వ్యక్తి పాపాలను యేసు రక్తం క్రిందకి తెచ్చి, దయ్యాలు ఆ పాపాన్ని ఇక ఏమాత్రంగా ద్వారాలు వాడుకోలేవని, ద్వారాన్ని మూసెస్తున్నానని ప్రకటించాలి. ఆ వ్యక్తి పాపాన్ని ఒప్పుకోకపోతే, దేవునితో సహవాసానికి అడ్డంకిగా మారుతుంది. అయితే మనం వారి పక్షాన విజ్ఞాపన చేస్తే దయ్యాల ప్రభావపు వేగాన్ని తగ్గించగలం లేదా ఆపివేయగలం (కనీసం తాత్కాలికంగా) వారికి వారు దేవునిపై మళ్లి దయ్యాల ప్రభావం నుండి తప్పింపబడవలెను. ఇప్పుడు వారు పాపంలోనే ఉంటే ద్వారం ఇంకా తెరచుకునే ఉంటుంది. నేవు చేయాల్సింది యేసు రక్తం క్రింది ఆ పాపాన్ని తెచ్చి, ద్వారాన్ని మూసివేసే ప్రయత్నం చేయుము. ఆ వ్యక్తి ఒప్పుకుని విడిచిపెట్టేదాక అలాగే చేయాలి.

**5. మనవులు:**

విన్నపాలు (యాకోబు 4:2, హెబ్రీ 4:15-16, యోహాను 15:7) నీ కొరకు దేవునికి మనవి చేయడం ఇది న్యాయమైనది. మన కొరకే ఎల్లప్పుడు మనం ప్రార్థించకోవచ్చు లేదా

మనకొరకు ప్రార్థించుకొనుటకు అర్హులముకాము అనుకోవద్దు. విజ్ఞాపన ప్రార్థనలో చెప్పబడిన వాటిలో చాలా మట్టుకు ఇక్కడ కూడా వర్తిస్తాయి. మనం వేటి కొరకు అడగాలో బైబిలు చెబుతుంది. అర్థం చేసుకునే హృదయం కొరకు (1రాజులు 3:7, 9), ఇతర విశ్వాసంతో సహవాసం కొరకు (ఫిలె 4–6), క్షమాపణ కొరకు (కీర్తనలు 25:11, 18, 20), నడిపింపు కొరకు (కీర్తనలు 25:4–5; 27:71), పరిశుద్ధత కొరకు (1 థెస్స 5:23), ప్రేమ కొరకు (ఫిలి 1:9–11), దయ కొరకు (కీర్తనలు 6:1–6), శక్తి కొరకు (ఎఫెసీ 3:16), ఆధ్యాత్మిక ఎదుగుదల కొరకు (1:17–19), దేవుని చిత్తాన్ని ఎరిగి చేయుట కొరకు (కొలొ 4–12) నీ కొరకు నీవు ప్రార్థించుకోవాలని అనుకుంటుండగా వాగ్దానాలను పొందుకొనుము – దేవుడు మనలను మరువ జాలనని వాగ్ధానం చేస్తున్నాడు (యెషయా 49:15), విడిచిపెట్టనని (యెహోవా 1:5), ఏమి చేయాలో చెబుతానంటున్నాడు (1 సమూ 16:3), సహాయం చేస్తాడు (యెష 41:10), మనలను బలపరుస్తాడు (యెషయా 41:10).

గుర్తుంచుకోండి, సమస్యనే దేవునికి తెలియజేప్పాలి గాని పరిష్కారాన్ని కాదు, ఇది ఎప్పటికి మంచిది. దేవుని తన పరిష్కారాన్ని చూపించనీయాలి. మనం ఆశించిన దానికూడా భిన్నంగా జవాబులుండుట వలన తరచుగా మనం వాటిని కోల్పోతాము. ఆయన దేవుడు, ఆయన ఎలా కోరుకుంటే అలాగు జవాబివ్వవచ్చును. అంతిమ ఫలితాన్ని గురించి ఆలోచించుము. దేవుడు మహిమపరచబడాలి. నీవు ఎదగాలి. దాని కొరకే ప్రార్థించుము – ఈ పరిస్థితుల్లో ఏది ఏమైనా దేవుని నామం మహిమపరచబడాలి.

### 6. వినుము:

(1 సమూ 3:10, హెబ్రీ, 1:1–2, 3:15, కీర్తనలు 62:5, 46:10) మంచి సంభాషణ రెండు వైపులా నుండి వుంటుంది. దేవుడు మాట్లాడేది వినుటకు కాసేపు కనిపెట్టుము. నీ రోజంతా ఇలాగే చేయాలి. ఇది చాలా ముఖ్యమైనది. నీవు దేవునికి సమాచారాన్ని అందించావు. లేదా ఆయన నీకు సమాచారాన్ని అందిస్తున్నాడా ? నీవు మనస్సులో ఊరకుండుము, ఆయనే నీలో నీకు అవసరమైన ఆలోచనలను భావాలను పెట్టనిమ్ము. ఆయన నడిపింపుకు సున్నితంగా ఉండుము. ఇతర సమాచారాలు వలె, ఒక వ్యక్తిని ఎంత ఎక్కువగా ఎరిగి ఉంటే అంత చక్కగా సంభాషించగలవు. క్రొత్త వారితో అన్యోన్యంగా వ్యవహరించలేము, గాని ఒక వ్యక్తితో ఎంత ఎక్కువ సమయం గడిపితే ఆ వ్యక్తి చెప్పేది అంత చక్కగా వినగలము, దేవుని విషయంలో కూడా ఇది సత్యము. ఇది కళ, మనలో ఇది అభివృద్ధి చెందుటకు కొంత సమయం పడుతుంది. నీవు దానికై కృషి చేయకపోతే అలవరచుకోలేవు.

**ఆధ్యాత్మిక పోరాటంకై సాధారణ ప్రార్థన:**

"కృపగల దేవా, నీవు ఘనతకు, ప్రభువానికి, మహిమకు  అర్హుడవన నేను గుర్తించాను. నా కొరకు సిలువ మీద నీ కుమారుడు యేసు క్రీస్తు చేసిన విజయకరమైన పనికై నీకు వందనాల. నీ చిత్తానికి నా జీవితాన్ని సమర్పించుకుంటూ, ఆయన విజయాన్ని నా జీవితానికి అన్వయించుకుంటున్నాను.

నీ దత్తత పుత్రునివిగా నీవు నాకనుగ్రహించిన క్షమాపణ, నీతిని బట్టి నీకు వందనాలు. అనుదినము నీ పరిరక్షణ, సమకూర్పుకై వందనాలు. నా కొరకైన నీ ప్రేమ ఎన్నడు తొలగిపోదని నాకు తెలుసు. నా ప్రభువా, సమస్త అధిపతుల మీద, అంధకార సంభంధమైన శక్తుల మీద, నీ జయంతో, నేను సంతోషిస్తున్నాను. విశ్వాసంతో నీ విజయంమీద నేను నిలువ బడుచున్నాను మరియు నా రాజువైన నీకు విధేయుడనై వుందును.

నీతో నా సహవాసం గొప్పగా ఉండాలని నేను కోరుతున్నాను. నీకు విచారాన్ని కలిగించేదేదైనా నాలో వుంటే, దాని ద్వారా శత్రువు నా మీద దాడి చేసే అవకాశం వుంటే నాకు దానిని బయలుపరచుము. నా జీవితంలో పరిశుద్ధాత్మ శక్తివంతమైన పరచర్య అవసరం వుంది. పాపాన్ని ఒప్పింప చేసేందుకు, హృదయ పశ్చాత్తాపానికి, నా విశ్వాసాన్ని బలపరచుటకు శోధనలను ఎదురించుటకు ముందుకు కొనసాగుటకు, స్వార్థానికి చనిపోవుటకు, నాకు నీవు అనుగ్రహించిన నూతన సృష్టిలో ముందుకు సాగుటకు సహాయం చేయము. నా జీవనవిధానం ద్వారా నీవు మహిమ పరచబడునట్లు ఆత్మఫలాలు ప్రవహించునట్లు సహాయం చేయుము. నీ ప్రేమ, ఆనందం, సమాధానం, దీర్ఘశాంతం, దయాళుత్వము, మంచితనం, సాత్వికము, విశ్వాసం ఆశా నిగ్రహముతో నింపుము.

దయచేసి నీ రక్షణ కంచెను నా చుట్టూ, నా ఆస్తిపాస్తుల చుట్టు, నా కుటుంబం చుట్టూ, నా బిడ్డల చుట్టూ వేయుము. మాకు వ్యతిరేకంగా శత్రువు చేసే ప్రతి కీడు నుండి మమ్ములను కాపాడుము – నాకు విరుద్ధంగా చేసే ప్రతి శత్రువు పనిని ఎదిరించి విశ్వాసంలో స్థిరంగా ఉండుట నీ చిత్తమని నెరుగుదును.

నా ఆలోచనల మీద, ఉద్వేగాల మీద దాడిని కనుగొనే వివేచననిమ్ము. నీ వాక్యం మీద నిలువబడేలా శక్తినిమ్ము.

నా మనస్సు మారి నూతన పరచడం ద్వారా రూపాంతరం చెందాలన్నది నా కోరిక, లోక మర్యాదలతో నేను రాజీపడకుండ నిమిత్తం, లేదా శత్రువు దాడికి లొంగకుండు నిమిత్తం,

గానీ నీ చిత్తానికే లోబడేలా ఆయన ఆలోచనను, జ్ఞానాన్ని, దయను, పరిశుద్ధతను, సత్యాన్ని కలిగి ఉండేలా క్రీస్తు మనస్సును నాకనుగ్రహింపుము.

నీవు నాకనుగ్రహించిన ఆధ్యాత్మిక వనరులను వాడుకుంటా, నాకు వ్యతిరేకంగా ఉంచబడిన అడ్డంకులను శత్రువు పన్నాగాలను, దుర్గాలను పడగొడతాను. శత్రువు నా మనస్సును, చిత్తాన్ని, ఉద్దేశాలను, శరీరాన్ని పూర్తిగా విడుదల చేయాలని యేసుక్రీస్తు నామంలో ఆజ్ఞాపిస్తున్నాను. ప్రభువుకు అవి సమర్పించబడినవి, నేను ఆయన వాడను. ప్రభువా నన్ను నీవు ఏ విధంగా ఉండాలని సృష్టించావో ఆ విధంగా ఉండుటకు నాకు సామర్థ్యాన్ని కలుగజేయము. విశ్వాసంలో బలంగా ఉండేలా నేను ప్రార్థిస్తుండగా సహాయం చేయము. అనుదినం నా జీవితానికి నీ వాక్కును ఏ విధంగా అన్వయించుకోవాలో చూపించుము. నీకు నేను సమర్పించుకున్నప్పుడు, నీ వాక్యం మీద స్థిరంగా నిలువబడినప్పుడు నేను సర్వాంగకవచాన్ని ఎరుగుదును. నా జీవితంలో నీవే ప్రభువుగా ఉండాలని నేను కోరుతున్నాను. నిన్ను ఇంకా అధికంగా ఎరుగుటకు నీ వాక్యాన్ని లోతుగా ధ్యానించుటకు, సిద్ధంగా ప్రార్థించుటకు, నిన్ను రోజంతటిలో నా ఆలోచనలన్నింటిలో ప్రథమంగా ఉంచుటకు నాకు ఆకలిని, దాహాన్ని ఇమ్ము.

నన్ను నేను పూర్తిగా నీకు సమర్పించుకుంటున్నాను. ప్రభువా, నీవు ఎల్లప్పుడు నమ్మకమైనవాడివి, నీ కృపను నాకు నిరంతరం అన్వయిస్తున్నావు. నేను దానిని గ్రహించకున్నప్పుడు కూడా. నీ క్షమాపణ వాగ్దానాన్ని బట్టి నన్ను క్షమించుము. సంపూర్ణంగా శుద్ధిచేయుము. విశ్వాసంలో, నా కొరకు ఇంతకు మందే సాధించిన విజయాన్ని నేను స్వీకరిస్తున్నాను. నారక్షకుడైన యేసు క్రీస్తు నామంలో, కృతజ్ఞత హృదయంతో ప్రార్థిస్తున్నాను. ఆమెన్." (డాన్ రోజర్స్, ఆధ్యాత్మిక పోరాటం పరిచర్య వారింగ్‌టన్, పి.ఎ.)

**ఇతరులకు సహాయపడుట:**

విడుదల ప్రక్రియలో నీవు ఒకసారి నిమగ్నమైతే నీ చుట్టూ వున్న వారికి నీవు ఏ విధంగా సహాయపడగలవో నీవు చూడడం ఆరంభిస్తావు. నీవు కనుగొన్న దానిని ఇతరులతో పంచుకోవాలనుకుంటావు. అది ఎంత గొప్ప సంగతీ ! గుర్తుంచుకొనుము. నీవు ఎంతో సమయాన్ని (మార్కు 7:24), శక్తిని (మార్కు 6:31) మరియు ఓపికను (మత్తయి 17:17) వెచ్చించాల్సి వచ్చినప్పటికీ మొదట అది ఎంత ఖరీదైనదో లెక్కించుము (మార్కు 8:8–15). ఇతరుల నిమిత్తం ఆధ్యాత్మిక పోరాటంలో నిమగ్నమవడం వలన నీమీద దాడి జరుగవచ్చునుగాని అలాంటి దానికి భయపడకుము (మత్తయి 10:24–27). అంతకంటే

మరీ ఘోరమైనదేమిటంటే, ఇతరుల నుండి విశ్వాసులు, అవిశ్వాసుల నుండి నీవు ఎదుర్కోనే విమర్శ మరియు తిరస్కారము (మత్తయి 9:32-34) మత్తయి 10:24:27).
అలాంటి వాటికి కూడా భయపడకుము (లూకా 13:31-32)

కనిపెట్టాల్సిన మరో అపాయమేనగా, నీవు ఎంత ఆధ్యాత్మకంగా ఉన్నావో అనే గర్వం ఎందుకనగా నీవు దయ్యాల మీద అధికారాన్ని కలిగి వున్నావు. ఇతరులు కూడా నీవు ఎంతో భక్తి పరుడివని భావించే అవకాశం వుంది. అది ఆధ్యాత్మికతను లేదా రక్షణకు సూచన కాదని యేసు స్పష్టం చేశాడు (మత్తయి 7:21-23).

ఇతరులు విడుదలను మరోవిధంగా కలిగిస్తారనే విషయాన్ని మనస్సులో ఉంచుకోండి. ఆయన వాక్యం ప్రకారం దేవుడు నాకేది బయలుపరచాడో ఆ విషయాన్ని వ్రాశాను అని బలంగా నమ్ముతాను నేను. అయితే నేను వ్రాసిన దానికి భిన్నంగా చేసేవారిని తీర్పు తీర్చను గాని తిరస్కరించడం గాని చేయను (మార్కు 9:38-40).
విడుదల దశలను అనుసరించి పరిచర్య చేయుము. (75-98పేజీలలో పేర్కొనిని విధంగా:

ఒక పరిస్థితిని గురించి దేవుడు నిన్ను మాట్లాడుమని లేదా ప్రార్థించమని నీ కనిపిస్తే, ఆ విధంగా చేయుము. నీకు అంత అనుభవంగాని, జ్ఞానము గాని లేదని విచారించకుము (అలాంటి తలంపు అపవాది అబద్దం). అది దేవుని శక్తి, ఆయనే సరైన పదాలను, సరైన సమయంలో జ్ఞానాన్నిస్తాడు.

ఏమి చేయకుండా ఉండి దయ్యాలు అలానే పనిచేసేలా అనుమతించడం ఘోరమైనది. ప్రతి అదునుకై దేవుని యందు నమ్మకముంచి నీవు చేయగలిగినంత చేయుము. సరైనది, సరైనది కానిది అంటూ ఏమిలేదు, మంత్రంగాని సూత్రంగాని ఏమి లేదు దేవుడు గొప్పవాడు, కాబట్టి కీడుచేసే శక్తులకు విరుద్ధంగా ఆయన శక్తిని వాడుము.

నీ సమయం, ప్రణాళికను అనుసరించి చేసెనప్పటికి ఒక్కటి మాత్రం గుర్తుంచుకోవలెను - నీవు ఇంకొకరికి ఊతంగా మారకుండా చూసుకొనుము. పరిచర్య ఉద్దేశం దెబ్బతింటుంది. మొదటి ఈ భావన భాగానే ఉంటుంది గాని వారికి కావలసింది దేవుడు, నీవు కాదు.

విడుదలకై ప్రార్థిస్తున్నప్పుడు ఎల్లప్పుడు విశాల దృశ్యాన్ని మనసులో ఉంచుకొనుము. విడుదల సమతుల్యంగా ఉంచుము. సలహాదారుని సంప్రదించాల్సిన అవసరముందా?

వైద్యుడు వారికి అవసరమున్నాడా ? బహుశా నీకు పూర్తి సమాచారాన్ని ఇవ్వడం లేదేమో, కొంచెమే వారి గురించి వివరిస్తున్నారేమో? వారు నిజంగా విడుదల

పొందాలనుకుంటున్నారా లేదా ఇంకేదైనా ప్రయోజనాన్ని ఆశిస్తున్నారా? వారు పూర్తిగా ఒప్పుకొని విడిచిపెట్టే పాపమేదైనా ఉందా?

## ఇతరులకు సహాయం చేయడంలో మన పాత్ర

(దేవుడు ఏమి ఆశిస్తున్నాడు)

ఒక బంతిని జనంలోకి విసిరి దాని క్యాచ్ పట్టుకోవాలని కోరే వానిగా నన్ను నేను చూస్తాను. చక్కగ క్యాచ్ పట్టే విధంగా బంతిని విసరడం నావంతు, దానిని పట్టుకోవడం, పట్టుకోకపోవడం నా బాధ్యత కాదు. కొందరు చక్కగా విసిరినా బంతిని క్యాచ్ పట్టుకోలేరు. మరి కొందరు బంతిని ఎలా విసిరినా పట్టుకోగలరు. ఫలితాలను గురించి నేను ఎక్కువగా పట్టించుకునే వాడిని గాని ఆ తరువాత నేను మీకు శ్రేష్ఠమైన సలహానిస్తాను. దేవుని సహాయంతో దేవుడు నన్ను జవాబు దారుని చేస్తాడు గాని శ్రేష్ఠంగా చేయుటకు ఆయన నన్ను జవాబుదారిని చేయడు బంతిని విసరడం నాపని అది క్యాచ్ పట్టకుండా క్రింద పడిందా నా బాధ్యత కాదు. అది ఆ వ్యక్తిని దేవునికి మధ్యవున్న అంశం. నేను మాత్రం బంతిని విసురుతూనే ఉంటాను. అభ్యాసం చేస్తున్న కొద్ది మరింత చక్కగా చేయగలం నాకు వ్రాసిన వారి, ఈ మెయిల్ చేసిన వారి పట్టిక నా దగ్గర వుంది. వందలాది మంది అలాంటి వారున్నారు. ఒక్కొక్కరికి రెండేసి ఉన్నవి. కొందరైతే కొన్ని సంవత్సరాలుగా నాతో సంప్రదిస్తూనే ఉన్నారు. అలాంటి కోర్ గ్రూపుగా ఏర్పడ్డారు. వారికి నేను ప్రార్థన మానవులను పంపిస్తాను. ప్రత్యేకం, నా భారతదేశ పర్యటన గురించి ప్రత్యేకమైన అవసరాలు ఉన్నప్పుడు ప్రార్థించమని వారిని కోరుతాను. కఠిన సమస్యలు తలెత్తినప్పుడు క్రమంగా ప్రార్థించమని వారిని కోరుతాను. కఠిన సమస్యలు తలెత్తినప్పుడు క్రమంగా ఈ–మెయిల్ ద్వారా చర్చించుకుంటాము. యేసు లక్షలాది మందితో మాట్లాడాడు, వేలాదిమంది ఆయన చెప్పిన మాటలను ఇష్టపడ్డారు. వందలాది మంది విశ్వసించారు. ఒక డజను మంది తమకున్నదంతా విడిచిపెట్టి యేసును వెంబడించారు. అందులో ఒకడు తప్పిపోయాడు. ముగ్గురు ఆయనకు సన్నిహితులైయ్యారు, ఒకడు శ్రేష్ఠమైన స్నేహితుడైయ్యాడు (యోహాను) ఆ విధంగా కొనసాగుతుంది. విత్తువాడు విత్తనం ఉపమానంలో పావుభాగం మాత్రమే ఫలించిందని యేసు చెప్పెను. యేసు విషయంలో అది వాస్తవమైతే నేనంత కంటే ఎక్కువగా ఆశించను. మరో విషయమేమంటే నేను కేవలం సేవకుడ్ని, నమ్మకంగా ఉండాలని యేసు నా నుండి ఆశిస్తున్నాడు. ఆయనకు సంఖ్య ముఖ్యం కాదు.

నేను చక్కని బంతిని విసిరి వారి కొరకు ప్రార్థిస్తున్నాను. సేవా పరిచర్యలలో వున్న అనేకులు ఆత్మ సంరక్షణకే ఎక్కువ ప్రాధాన్యతనిస్తారు. ఆ విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలి.

నేను బాగా ఎరిగిన వ్యక్తితే అయితే మరీ ఘోర పరిస్థితి అయితే, లేదా విశేషంగా బంధువైతే అది మరింతగా నన్ను బాధ్యుణ్ణి చేస్తుంది. అయితే అది నన్ను మరింత ప్రార్థన పరిచర్యకై ప్రేరేపించాలి. యేసు కూడా యూదాతో ఏగాడు.

## సంఘర్షణ పడుచున్న వారికి ఎలా సహాయపడగలము?

**వారి కొరకు క్రమంగా, నిరంతరముగా ప్రార్థించుము.** విశ్వాసి నీ అధికారాన్ని వాడుము.

భేషరతుగా వారిని **ప్రేమించుము,** ఆ విషయాన్ని వారు తెలుసుకునేలా చేయుము. బేషరతు ప్రేమ దేవుని ప్రేమ, అది అతి ప్రాముఖ్యమైన పని.

తెలివి తక్కువ నిర్ణయాల నుండి వారిని **కాపాడుము.** అలా చేసే అధికారం నీకుంటే ఇతరుల నుండి, వారి నుండి వారిని కాపాడుము.

నీవు వారి నుండి ఆశించే దానిని **కనీసంగా** ఉంచుకొనుము. ఎదుగుటకు, గ్రహించుటకు సమాయాన్నిమ్ము. నీ పట్ల దేవుడు ఎంత సహనాన్ని కలిగివున్నాడో అంత సహనాన్ని నీవు కలిగివుండుము. బుజ్జగించవద్దు గాని వారున్నట్లుగా అంగీకరించి దేవుడు తన చిత్తం ప్రకారం వారిలో పనిచేయునట్లుగా కనిపెట్టుము.

## ముగింపు

ఈ పుస్తకాన్ని ఇంత వరకు చదవాలంటే, నీవు నీ పోరాటాన్ని గెలవాలనే నిర్ణయానికి వచ్చి వుంటావు. దేవుడు నిన్ను ఆశీర్వదించునుగాక! సహనంతో కనిపెట్టుకోవాలని జ్ఞాపకం చేసికొనుము. ఒకే రోజున ఎవ్వడు అనుభవజ్ఞుడైన యోధుడు కాలేడు. అందుకు కొంత సమయం పడుతుంది. ఓటమి కూడా ఎదురౌతుంది. ఆ విధంగా మనం నేర్చుకుంటాము. క్రైస్తవులముగా మన పోరాటంతో ఏది ఘోరమైనది కాకపోయినా అవి ఆఖరివి కూడా కావు. ఈ జీవితాలలోను నిత్య జీవితాలలోను నేను చిన్నతనంలో కుందేలు తాబేలు కథను మొదటిసారి విన్నప్పుడు, దానిలో సత్యం వుందని గ్రహించాను. ఆ కథ ద్వారా నాకు ప్రేరణ కలిగింది, నన్ను నేను సిద్ధపరచుకోగలిగాను. దానినే నీకు అందించాలనుకున్నాను. అదేమిటంటే "ముందుకు సాగిపోతూ ఉండు" విరమించకోవద్దు. వేగముగా పరుగెత్తాల్సిన అవసరం లేదు. బహుశా అసలు నీవు వేగంగా వెళ్లడం లేదేమో అది నిన్ను బాధించనీయకుము. నెమ్మదిగా, నిరంతరం కొనసాగు వారే గెలుస్తారు. దేవునికి నమ్మకంగా ఉండుము. సాతాను మీద, అతని శక్తుల మీద కాక దేవుని మీదే దృష్టిని నిలుపుము. వాక్యంలో, ప్రార్థనలో

అనుదినం గడుపుము. ప్రతి పోరాటాన్ని పోరాడుము. విరమించుకోవద్దు, పారిపోవద్దు. నీవు ఓటమి పాలైనప్పుడు, లేచి తిరిగి పోరాటాన్ని ప్రారంభించుము. గుర్తుంచుకొనుము, వేగంగా పరుగెత్తే వారిది కాదు పందెం నిలకడగా పరుగెత్తే వారిది!

నీ ముందు పందెం ఉంచబడింది. అదే క్రైస్తవ జీవితం. గమ్యం చేరుటకు దేవుడు మనకిచ్చిన పరికరాలలో ఒకటి ఆధ్యాత్మిక పోరాటం. ప్రార్థన, ఆరాధన, సువార్తను పంచుకోవడం, ఇతరులకు సహాయపడడం, వాక్యాన్ని నేర్చుకోవడం ఇవన్నియు మరెన్నో పరికరాలను దేవుడు ఇచ్చాడు. నీ పరికరాలన్నింటిని పదును పెట్టుకొనుము, వాటిని సరైన విధంగా వాడుకొనుము. అయితే ఎప్పుడైతే ఆధ్యాత్మిక పోరాటం చేయాల్సి వస్తే, ఆ ఆయుధాన్ని నీశాయశక్తుల వాడుకునేలా చూడుము. ప్రతి పోరాటం నీ నైపుణ్యాన్ని పదునుపెట్టి మరో పోరాటానికి సంసిద్ధులను చేస్తూ తన కుమారుని సారూప్యంలోనికి నిన్ను మార్చుటకు నీలో పనిచేసేవాడు నిన్ను పిలిచిన వాడు నమ్మదగినవాడని నీవు కనుగొనాలని, నా ప్రార్థన.

మీ నుండి వినాలని నాకుంది ఏవైనా ప్రశ్నలు, వ్యాఖ్యానాలు, సూచనలు అనుభవాలుంటే వాటిని నాతో పంచుకోవాలనుకుంటే నాకు వ్రాయుము. అలాంటివి వినుటకు నేను నిజంగా ఇష్టపడతాను. నేను వేటిని గురించి వ్రాశాను వాటిని అనుభవించాను. నా వయస్సు 61 సంవత్సరాలు, డోలెస్టౌన్, పిఏలో  వున్న బాప్టిస్టు సంఘానికి కాపరిగా పనిచేస్తున్నాను. నేను డెల్లాస్ థియోలోజి కల్ సెమినరీ నుండి యంటిహెచ్, డిమిన్ పట్టాలను పొందాను. సమాచారం, సలహా నిమిత్తం ఆధ్యాత్మికపోరాటం వెబ్‌సైట్ నాకు ఉంది. నేను నీకు ఏ విధంగానైనా సహాయం చేయగలను అనుకుంటే జెర్రీస్మామోయర్ నెట్‌ను సంప్రదించండి.

ఆయన రాజ్యమహిమార్థం దేవుడు మిమ్ములను దీవించుగాక. ఈ జీవితకాలంలో మనం కలుసుకోకపోయినా పరలోకంలో కలుసుకుని మన ప్రభువు రక్షుడైన యేసు మనకిచ్చిన విజయాలను గురించి కథలను అక్కడ పంచుకుంటాము!

# అనుబంధం-1

**నేను క్రైస్తవుడనని ఎలా ఖచ్చితంగా తెలుసుకోగలను:**

పాప పుట్టగానే వెంటనే ఆ పాప ఆరోగ్యంగా, సజీవంగా ఉందా లేదా అని అందరు గమనిస్తారు. సజీవంగా ఉందని చూపుటకు కొన్ని లక్షణాలు ఉన్నాయి. కదలిక, ఏడ్చుట, నాడీ కొట్టుకోవడం లాంటివి, ఆధ్యాత్మికంగా కూడా ఇది నిజమే మనం దేవుని కుటుంబంలో జన్మించామనుటకు కొన్ని ఆధ్యాత్మిక సూచికలు ఉన్నవి.

యోహాను వాటిని పేర్కొన్నాడు.

**1. ప్రభువు రక్షకునిగా యేసునందు విశ్వాసం:**

1 యోహాను 5:1 – "యేసే క్రీస్తయి యున్నాడని నమ్ము ప్రతి వాడును దేవుని మూలముగా పుట్టి యున్నాడు. పుట్టించిన వానిని ప్రేమించు ప్రతి వాడును ఆయన మూలముగా పుట్టిన వానిని ప్రేమించును."

యేసు దేవుడు, రక్షకుడు అనే లోతుగా అవగాహన కలిగి ఉండుట. మనం చేసిన దానిని బట్టిగాక మనలను రక్షించేది ఆయనే అని ఎరుగుట.

**2. జీవితంలో పాపాన్ని జయించాలన్న బలమైన కోరిక:**

1 యోహాను 5:18: "దేవుని మూలముగా పుట్టియున్న వాడెవడును పాపము చేయడని యెరుగుదము. దేవుని మూలముగా పుట్టినవాడు తన్ను భద్రము చేసికొనును గనుక దుష్టుడు వానిని ముట్టడు."

నూతన జన్మతో పాటు పాపం పట్ల వైఖరిలో మార్పు వస్తుంది. ఇప్పుడు అది తప్పని తెలుసుకుంటాము. దానిని అధిగమించాలనే బలమైన కోరిక మనస్సులో కలుగుతుంది – నిర్ధిష్టమైన పాపం విషయంలో పోరాటం చేయాల్సివచ్చినా, క్రమంగా దానిని కూడా అధిగమిస్తామని మీకు తెలుసు క్రమంగా మన ఆలోచనలో, చేతల్లో యేసులాగా చేయడం ఆరంభిస్తాం.

**3. దేవుడు ఏది సరైనదని భావిస్తాడో దాని చేస్తాడు:**

1 యోహాను 2:29 – ఆయన నీతిమంతుడని ఎరిగియున్న యెడల నీతిని జరిగించు ప్రతివాడును ఆయన మూలముగా పుట్టి యున్నాడని ఎరుగుదుము.

పుట్టగానే ఎలా బ్రతకాలని బిడ్డకు తెలియదు మన విషయంలో కూడా అంతే. అది నేర్చుకునే ప్రక్రియ. ఎదుగుదల క్రమంగా, నెమ్మదిగా ఉంటుంది ఎదుగుదలే జీవనానికి

సూచిక. ఆధ్యాత్మిక జీవంగల వారు ఆధ్యాత్మికంగా ఎదుగుతారని దేవుడు చెబుతున్నాడు. “మన ప్రభువును రక్షకుడునైన యేసుక్రీస్తు అనుగ్రహించు కృపయందును జ్ఞాన మందును అభివృద్ధి పొందుడి” (2 పేతురు 3:18). సహోదరులారా, ఆత్మసంబంధులైన మనష్యులతో మాటలాడినట్లు నేను మీతో మాటలాడలేకపోతిని. శరీర సంబంధులై యుండుట వలన ఇప్పుడును మీరు బలహీనులై యున్నారు కదా? మీలో అసూయయు కలహమును ఉండగా వీరు శరీరసంబంధులై మనుష్యరీతిగా నడుచుకొనువారు కారా? (1 కొరింథీ 3:1–3).

## 4. ఇతర (వాసుల) పట్ల ప్రేమ:

“మనము సహోదరులను ప్రేమించుచున్నాము గనుక మరణములో నుండి జీవము లోనికి దాటి యున్నామనియు యెరుగుదము. ప్రేమలేనివాడు మరణమందు నిలిచియున్నాడు”. (1 యోహాను 3:14)

దేవుని కుటుంబంలో వున్న సభ్యుల మధ్య సహజమైన బంధం ఉండును. జీవితంలో మనం ఎన్నో సామాన్యమైన విషయాలు గలవు. సాధారణంగా వెంటనే ఒకరినొకరు పరిచయం అవుతాము. ఇతర క్రైస్తవులతో కలిసి సహవాసం చేయాలనే ఆశ పుడుతుంది. అందరూ ఒకే ఉద్దేశాన్ని కలిగి వున్నాము కనుక ఆనందం, ప్రోత్సాహం కలుగుతుంది.

## 5. లోక విషయాల మీద విజయం:

1 యోహాను 5:4 – “దేవుని మూలముగా పుట్టిన వారందరును లోకమును జయించుదురు, లోకమును జయించిన విజయము మన విశ్వాసమే” పాపం మీద జయం నెమ్మదిగా మనకి కలిగినప్పటికీ, క్రైస్తవులముగా మనలో వున్న యేసు శక్తి లోకంలో వున్నదానికంటే గొప్పదని మనం ఎరుగుదము. మనలను ఓడించే వాటిమీద దేవుడిచ్చే జయాన్ని అనుభవించవచ్చును.

# అనుబంధం 2

**నేను ఇంకా క్రైస్తవుడనే అని ఖచ్చితంగా ఎలా తెలుసుకోగలను?**

అప్పుడే పుట్టిన బిడ్డలు రోగాల బారిన పడే అవకాశం ఎక్కువ గనుక వారిని సంరక్షించాల్సిన అవసరం ఉంది. వారు బలంగా ఎదిగేంతవరకు, అపాయాల నుండి కాపాడాల్సి వుంది. క్రొత్తగా విశ్వాసంలోకి వచ్చిన వ్యక్తి వారి రక్షణ విషయాలలో సందేహించడం లేదా దానిని వారు పోగొట్టుకున్నారేమో అని భయపడడం అనే అపాయం ఉంది. నూతన క్రైస్తవులు సందేహం, భయం అనే రోగాల నుండి కాపాడబడతారనే భరోసా వారికి ఇవ్వాల్సిన అవసరం ఉంది. సాతాను రక్షణను తీసికొనిపోలేడుగాని రక్షణానం దాన్ని మన దూరం చేయగలడు.

## సందేహం అనే రోగం:

క్రైస్తవుడుకాగానే వాని మనస్సులో సందేహాన్ని పెట్టడం అసాధారణం కాదు సాతానుకు.

అది పనిచేస్తుందా? దానిని వారు సరిగ్గా చేశారా? రక్షణ విషయంలో మనం చేసేదేమి లేదు కనుక ఇలాంటి ప్రశ్నే తలెత్తదు. యేసే దేవుడని, సిలువ మీద నీపాపాలకై మూల్యం చెల్లించాడని నమ్మే హృదయ వైఖరే రక్షణ. దీనిని నీవు నమ్మితే రక్షించబడినట్లే.

రోమా 3:28 – "కాగా ధర్మశాస్త్ర సంబంధమైన క్రియలు లేకుండా విశ్వాసము వలననే మనుష్యులు నీతిమంతులుగా తీర్చబడుచున్నారని యెంచుచున్నాము"!

(ఎఫెసీ 2:8, 9) – "మీరు విశ్వాసము ద్వారా కృపచేతనేన రక్షింపబడి యున్నారు, ఇది మీ వలన కలిగినది కాదు, దేవుని వరమే. అది క్రియల వలన కలిగినది కాదు గనుక ఎవడును అతిశయపడ వీలు లేదు".

యోహాను 3:16 – "దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టిన వాని యందు విశ్వాసముంచు ప్రతివాడును, నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను."

ఎన్నడు యేసును రక్షకునిగా అంగికరించావో కచ్చితంగా నీకు తెలియకపోతే, నిజంగా అంగీకరించావా లేదా అని సందేహించాల్సివస్తే, ఇప్పుడే నా పాపాలను క్షమించు నాతో జీవించు దేవా అని అడుగుము. ఇప్పుడే ఆయన క్షమించి రక్షించాడని నమ్ము. ఇక ముందెప్పుడు నీవు సందేహించకుండా, ఈరోజు తేదీని, సమయాన్ని జ్ఞాపకం చేసికొనుము.

# అనుబంధం - 3
## అంశాల సూచిక

**గర్భస్రావం హత్యేః:**

నిర్గమ కాండము 21:22-25, కీర్తన 139:13-15, రోమా 14: 22-23, యిర్మీయా 1:, ఆది 2:7, 9:6

**శత్రువులు ఓడింపబడతారు:**

ద్వితి 32:43, ఫిలిప్పి 1:28, ద్వితి 33:27

**నూతన సహాయం వాగ్దానం చేయబడింది:**

2 రాజులు 6:7, కీర్తన 34:6-7, కీర్తన 91:11, దానియేలు 6:22, 10:5-14 అపో, కార్య 12:15

దూతల సృష్టి: కొలస్సి 1:16, యెబు 38:6-7, యనిదా 6, హెబ్రి 12:11

**నేడు విశ్వాసులకు దూతల పరిచర్య :**

హెబ్రి 1:14, అపో. కార్య 12:7, 27:2324, కొరింథీ 4:9. 1 తిమోతి 5:21, లూకా 15:10, 16:22, అ.పొ.కార్య : 8:26, యూదా 9

**దూతల స్వభావము:**

హెబ్రీ 1:14, మార్కు 12:25, లూకా 20:36, కీర్తన 8:4-5, 2 పేతురు 2:11

**మరణంతోనే అంతం కాదు:**

మత్తయి 17:1-3, 17:1-3, 22:32, యోహాను 11:25, ఆదికాండము 35:18-11, 2 కొరింథీ 5:8, ఫిలిప్పి 1:21-23, యోహాను 3:36, లూకా 23:43

**రక్షణ నిశ్చయత:**

యోహాను 3:16, 5:24, 6:37,44, 10:28-29. రోమా 8:1, 29-39, ఎఫెసీ 1:8, కొలస్సి 1:12-14, 1 పేతురు 1:3-4, 1 యోహాను 2:1-2 యోహాను 5:13

**శత్రువుల మీద విజయం నిశ్చయం:**

అపొ కార్యములు 2:39

**పాపప్రాయశ్చిత్తం:**

నిర్గమ 12:13, మత్తయి 26:28. 28:5-7, లూకా 24:39 యోహాను 1:29, 19:33, రోమా 5:6-8 ఎఫెసీ 1:7, కొలస్సి 1:20

**విశ్వాసించుట అనగా నేమి?**

ఎఫెసీ 2:8-9, యోహాను 1:12, 1 కొరింథీ 15:1, కొలస్సి 2:6, థెస్సా

**బైబిలు అధ్యయనం చేయుట ప్రాముఖ్యత:**

లూకా 6:40, యోహాను 5:39, అపో. కార్య 20:32, ఎఫెసీ 6:7

2 తిమోతి 2:15, యాకోబు 1:21-22, 1 పేతురు 2:2, 2 పేతురు 1:2.

**ఆదరణ వాగ్దానం చేయబడింది:**

కీర్తన 23:4, విలాప 3:22-23, మత్తయి 5:4, 11:28-30, యోహాను 14:16,18.

**ఒప్పుకోవడం వలన శుద్ధి, క్షమాపణ:**

1 యోహాను 1:8:9, థెస్స 5:23-24, తిమోతి 4:5, లూకా 11:13

**దేవుని చేత వాడబడిన మనస్సాక్షి:**

అపో. కార్య. 24:16, రోమా 14:14, 23,2 తిమోతి 1:15.

**ధైర్యం వాగ్దానం చేయబడింది:**

సామెతలు 28:1,1 కొరింథీ, 16:13, 2 తిమోతి 1:7.

**సృష్టి దేవుని ద్వారానే :**

ఆది 1:1, 26-27, నెహెమ్యా 9:6, కీర్తన 24:1, 8:3

**సృష్టి దేవుని చూపిస్తుంది:**

రోమా 1:19-20, కీర్తన 19:1-2

**విశ్వాసులకు మరణ భయం ఉండదు:**

కీర్తన 23:4, 49:15, 116:15, యోహాను 14:1-3, 6-19, 27

**దయ్యాల చేష్టలు:**

దానియేలు 10:10-14, ప్రకటన 16:13-16, 12:3-4, ఎఫెసి 6:11-12, మత్తయి 4:24, 9:33

**దయ్యాలు పట్టడం, విడుదల:**

మత్తయి 4:1-11, 17:19-21, 18:20, 28:18:20, మార్కు 5:9, మార్కు 5:9, లూకా 8:30, 10:17, 18:1

**కృంగుదల ఓడిపోయింది:**

కీర్తన 42:11, యెషష 26:3, ఫిలిప్పి 2:5, 4:8

**ఇతరులకు తీర్పు తీర్చకు:**

రోమా 14:3, 2:16, 1 కొరింథీ 2:14–15 మత్తయి 18:15–18, 6:2,5, 16, 7:1–12,16–17

**నిత్యజీవము:**

మార్కు 12:25, లూక 16:19–31, యోహాను 11:25–26

**కీడు, శ్రమలు:**

యోహాను 9:1–3, 2 పేతురు 3:9, ప్రకటన 21:1–8, రోమా 8:28

**విశ్వాసం అనగా నేమి?**

కీర్తన 118:8, సామెతలు 3:5, యెషయా 26:16, 32, ద్వితి 18:20–22

**విశ్వాసులకు మరణభయం ఉండదు:**

కీర్తన 23:4, 49:15, 116:15, యోహాను 14:1–3, 6–19,27

**భయం వున్నప్పుడు పొందాల్సిన వాగ్దానాలు:**

సామెతలు 3:25, యెషయా 34:4; 14:3, కీర్తన 34:4; యెహోషువా 1:9; 10:8; 23:9–11, లేవి 26:8; నిర్గమ 14:13, 1 సమూ 17:45–47, 2 సమూ 22:33–35, 40–41, 1 యోహాను 2:12

**భయపడాల్సింది విశ్వాసులకేది లేదు:**

సామెతలు 3:2, యెషయా 14:3, యోహోషువా 1:9, 10:8, 23:9–11.

**క్షమాపణ, దేవుని నుండి పొందుట:**

1 యోహాను 1:9, కీర్తన 19:12, 139:23–24, 32:1–5, 103 యెషయ 1:18, 43:25, రోమా 4:78; హెబ్రీ 8:12)

**ఇతరులను క్షమించుట:**

6:12–15, 18:23–27, 18:35, ఎఫెసీ 4:32, మార్కు 11:25:26 కొలస్సి 3:13; సామె 24:17; రోమా 2:23–24

**స్వేచ్ఛ చిత్తం:**

సామెతలు 1:23, యెషయా 31:6, యెహెజ్కెలు 14:6, 18:32; మత్తయి 18:3; యోహా 6:29; 19:1

**ధర్మశాస్త్రం నుండి స్వేచ్ఛ :**

ఒక్కటి తప్పిన అన్ని తప్పినట్లు మత్తయి 5:19, ఇశ్రాయేలీయులకు ధర్మశాస్త్రం ఇశ్రాయేలీయులకే ఇవ్వబడింది – లేవీ 26:46, రోమా 2:46, రోమా 2:41, 9:4 క్రీస్తుచే ధర్మశాస్త్రం నెరవేర్చబడింది – గలతీ 3:13,

ధర్మశాస్త్రం కొట్టివేయబడింది రోమా 6:15

**దేవుడు ప్రార్థనలు విని జవాబిస్తాడు:**

మత్తయి 7:7, లూకా 11:9, యిర్మీయా 33:3

**దేవుడు ఎల్లప్పడు మనతో ఉంటాడు:**

మత్తయి 28:20, హెబ్రీ, 13:5, మత్తయి 18:20, యోహాను 14:16, 21

**వాక్యం వినని వారికి కూడా దేవుడు తీర్పు తీర్చుతాడా:**

రోమా 1:18–25, 2:1, 14:16, అపో. కార్య. 14:15–17, హెబ్రీ 11:6

**ఆయన శ్రద్ధ చూపి సంరక్షిస్తాడని దేవుడు వాగ్దానం చేస్తున్నాడు:**

ద్వితి యోపదేశకాండము 33:27, ఆది 17:1 యిర్మీయా 23:24 32:7

**మన కొరకు యుద్ధం చేస్తానని దేవుడు వాగ్ధానం చేస్తున్నాడు:**

1 సమయేలు 14:47, యిర్మీయా 1:8

**మన భారాలను మోయుటకు దేవుడు సహాయం చేస్తాడు:**

నెహెమ్యా 4:10, మత్తయి 11:30, కీర్తన 55:22

**దేవుడు నీ అవసరాలన్నింటిని తీర్చును:**

ఫిలిప్పి 4:19, కీర్తన 84:11, రోమా 8:32,1 1 సము 12:24

**దేవుడు త్రిత్వము:**

మత్తయి 28:19, 3:16–17, ఆది 1:26,11:7

**దేవుడు సృష్టికి అతీతుడు:**

యోహాను 4:24, హెబ్రీ

**దేవుడు సృష్టికర్త :**

ఆది 1:1, 26–27, నెహెమ్యా 9:6, కీర్తన 24:1, 8:3.

**దేవుని ఉనికి :** ఆది 1:1–3, రోమా 1:20:

**దేవుని కృప:**

1తిమో 3:24, 11:5, ఎఫెసీ 2:8, 2 పేతురు 3:8

**దేవుని పరిశుద్ధత:**

నిర్గమ 15:11, లేవి 19:2, హబకుకు 1:13, ప్రకటన 4:8

**దేవుని వ్యక్తిత్వము:**

వ్యక్తి (యోహాను 4:24, హెబ్రీ 1:13); గుర్తుంచుకుంటారు (యెషయ 43:25, యిర్మీయా31:20, హోషయ 8:13) మాట్లాడుతాడు (నిర్గమ 3:12, మత్తయి 3:17, లూకా 17:6) తెలుసుకుంటాడు (యిర్మియా 29:11, 2 తిమోతి 2:19, 1 యోహాను 3:20)

**సృష్టిలో దేవుడు కనిపిస్తాడు:**

రోమా 1:19-20, కీర్తన 19:1-2.

**దేవుడు సార్వభౌముడు:**

నిర్గమ 18:11, 15:18, మత్తయి 6:10, 13, 11:25, ద్వితి4:39, 1 దిన 29:11, దానియేలు 6:26, యోహాను 7:17, ఎఫెసి1:11, 1 తిమోతి 2:4, 6:15, ప్రక 19:6

**నడిపింపు వాగ్దానం చేయబడింది:**

కీర్తన 32:8, యెషయ 30:21, 58:11, లూకా 1:79, యోహాను 15:13.

**పరలోకము:**

మత్తయి 22:30, లూకా 20:34-38, 23:43, ప్రకటన 7:9, 8:1, 1 కొరింథీ 13:12, 15:42, ఫిలిప్పి 1:23,1 యోహాను 3:2, 2 దిన 2:6, మార్కు 16:19, ద్వితి 26:15, యోబు 3:17, కీర్తన 17:15, 73:24, మత్తయి 3:17, 5:3, లూకా 16:19-31, 12:32, యోహాను 14:13, 1 థెస్స 4:17.

**నరకం, శిక్ష వాస్తవం:**

ప్రకటన 20:15, 14:9-11, మత్తయి 5:22, 8:11-12, 13:42,50, 22:13, మార్కు 9:44-48, లూకా 3:17

**పరిశుద్ధాత్మడు విశ్వాసుల నివాసం చేస్తాడు:**

1 కొరింథీ, 1:21, :5, 1 యోహాను 2:20-27, యోహాను 3:3-8, 7:37-39, 14: 16:17, రోమా 5:5, 8:9, 1 కొరింథీ 2:12, 6:17:19, 12:13, యోహాను 7:37-39.

**పరిశుద్ధాత్ముడు:**

యోహాను 14:16-17, 26, 15:26, 20:22, 16:8-14, 1 కొరింథీ, 2-10-15, మత్తయి 1:18, 3:11; 16-17, 10:20, యెషయ 63:10, అపో. కార్య 5:3-4, ఎఫెసి 4:30, అపో.కార్య 8:29, 13:2, లూకా 12:12, యోహాను 16:17-19,

**స్వలింగ సంపర్కం/పాపం:**

రోమా 1:26-32, 1 కొరింథీ 6:9-10,లేవి 20:13, ఆది 2:18-22, 1 తిమోతి 1:8-10

**యేసునందు నిరీక్షణ:**

కీర్తన 31:24, 71:5, 62:5-8

**వేషధారణం క్రైస్తవ్యాన్ని రూపుమాపజాలదు:**

మత్తయి 23:23-36, యెషయ 29:13, మత్తయి 7:23, సామెతలు 26:23-26, తీతు 1:16, 1 యోహాను 1:8, 10

**ఇశ్రాయేలుకు దేవుని ప్రత్యేక సంరక్షణ:**

యెషయ 11:11-14, 19:19-25, ఆది 12:3, యిర్మియా 48:12-15, యెహెజ్కెలు 29:9-10, 35:1-5

**యేసు సాతాను, దయ్యాల కంటే గొప్పవాడు:**

మార్కు: 21-28, 5:1-20, 7:24-30, 9:20-27, 2 కొరింథీ 12:7-10, హెబ్రీ 2:14-15, లూకా 9:1-2, 10:17-20, ప్రకటన 12:7-11, 20:7-15, మార్కు 1:21-28, 5:1-20, 7:24:30, 9:20-27

**యేసు మన నిమిత్తం విజ్ఞాపన ప్రార్థన చేస్తున్నాడు:**

1 యోహాను 2:1, హెబ్రి 7:25

**యేసు దైవత్వము:**

యోహను 1:1, 34, 5:17-23, 10:30, 36-38, 12:45, 13:20, 13:4, 14:1, 9, 17:11, 21-22, 20:24-31, ఎఫెసి 1:20-23, ఫిలిప్పి 2:6-10, హెబ్రీ 1:18, మత్తయి 1:23, 3:17, 8:29

**యేసు సంపూర్ణ మానవత్వం:**

గలతి 4:4, లూకా 2:52, 19:10. 1 యోహాను 1:1 మత్తయి 26:12, 4:2, హెబ్రీ 4:15

**దేవుని చేరే ఏకైక మార్గం యేసు:**

యోహాను 14:6, 8:24, 3:16–18, 10:30, మత్తయి 26:63–64, అపొ.కార్య. 4:12, గలతి 1:8, 1 కొరింథీ 3:11, 1 యోహాను 2:23, లూకా 10:16

**యేసు పునరుత్థానం -**

శారీరక వాస్తవంగా – లూకా 24:39–44, యోహాను 20:28, మార్కు 16:14, 1 కొరింథీ 15:15

**యూదులు దేవుని ప్రజలు -**

ద్వితీ 14:2; 7:6–7; 10:14–15; యెహె 22:17–22

**యూదులకు దేవుని ప్రత్యేక సంరక్షణ:**

యెషయా 11:11–14; 19:19–15; ఆది 12:3; యిర్మీ 48:12–15, యెహె 29:9–10; 35:1–5

**మరణానంతర జీవితము:**

మత్తయి 17:1–3; 22:32, యోహాను 11:25, గలతీ 35:18; 2 కొరింథీ 5:8; ఫిలి 1:21–23, యోహాను 3:36, లూకా 23:43

**దేవుడు మాత్రమే సృజించగల జీవం:**

యిర్మీయా 10:16, కొలో 1:16–17, యోబు 33:4, ఆది 1:26, కీర్తనాలు 8:6

**వెలుగు:**

యోహాను 3:16–21; 8:12; 12:46; 1 యోహా 1:5–7

**వివాహం: విశ్వాసి విశ్వాసినే వివాహమాడాలి**

(2 కొరింథీ 6:14–18)

**భౌతిక వాంఛ-** వైఖరీ:

సామె 30:8–9; 10:15; 28:22; మత్తయి 19:23–24; 2 కొరింథీ 9:8; 2 థెస్స 3:10; ప్రసంగి 10:19, అపొ.కా 8:20; యిర్మీ 9:23–24; మార్కు 8:36–37

**అద్భుతాలు నిజంగా జరిగాయి:** మత్తయి 8:14–15, 26–27; 9:2, 6–7, 27–30, మార్కు 1:32; యోహాను 2:11; 6:10–14, యోహాను 10:24–25, 20:30–31,

**వివాహేతర సంబంధ నిషేధించబడింది:**

మత్తయి 5:27–32, 19:9, 1 కొరింథీ 6:9–10, 18–20, హెబ్రీ 13:4, నిర్గమ 20:14. ద్వితి 5:18, 24:1–4, లూకా 18:20, యాకోబు 2:11, 2 పేతురు 2:14, 1 కొరింథీ 5:9, ఎఫెసీ 5:3, లేవి 20:10, 1 థెస్సా 4:3

**వావాహంలోనే ప్రేమను చూపించాలి:**

ఆది 3:16, 18:12, 26:8–9, 23–255, ద్వితి 24:5, 34:7, సామెతలు 5:15–19, పరమగీతము 7:6–10, హెబ్రీ 13:4, 1 కొరింథీ 7:3–4

**లైంగిక శోధన మీద జయం:** 2 కొరింథీ 5:17, కీర్తన 51:10–12, రోమా 12:1, యాకోబు 4:6–8, 1 యోహాను 4:4, ఫిలిప్పి 4:19, మత్తయి 16:23, కీర్తన 139:23–244, 2 కొరింథీ :17, 2 కొరింథీ 12:9–10, 1 పేతురు 5:8–9. యోబు 31:1, మత్తయి :27–28

**పాపం నిర్వచించబడింది:**

రోమా 3:23, 14:23, గలతీ 5:19–21, యాకోబు 4:17, 1 యోహాను 3:4

**పాప రుసుము యేసు చెల్లించాడు:**

నిర్గమ 12:13, మత్తయి 26శ28, 28:5–7, లూకా 24:39, 1 యోహాను 1:29, 19:33, రోమా 5:6–8, ఎఫెసి 1:7, కొలస్సి 1:20

**మానవుని పాప స్వభావము:**

మార్కు 10:18, యెషయ 53:55–6, 59:1–2, రోమా 3:10–12, 23, 6–23, యాకోబు 2:10, 1 యోహాను 1:8–10, 3:4, 5:17

**విశ్వాసుల పాపాలు క్షమించబడినవి:**

యోహాను 3:18, 36, 2 థెస్సా 1:7–9, రోమా 8:1, 2 పేతురు 3:9–14, ప్రకటన20:11–15

**విచారంలో దేవుడు నీకు సహాయం చేయును:**

సామెతలు 10:22, యెషయ 53:4, యోహాను 16:22, 2 కొరింథీ6:10, 1 థెస్సా 4:13, ప్రకటన 21:4

**ఆత్మ నిద్ర పోతుంది తప్పు:**

మత్తయి 17:1–3, 22:32, యోహాను 11:25, ఆది 35:18, 2 కొరింథీ 5:8, పిలిప్పి 1:21–23, యెహాను 3:36, లూకా 23:43.

**సాతాను ఆరాధన తప్పు:**

లేవి 19:31, 20:6–7, 27, నిర్గమ 20:27, 22:18, ద్వితి 18:10–12, 1 దిన 10:13–14, యెషయ 8:19–20, గలతి 5:20, ప్రకటన 21:8

**ఆధ్యాత్మిక పోరాటం-వాగ్దానం-కంఠత వాక్యాలు**

శ్రమలు, కీడు: యోహాను 9:1–3, 2 పేతురు 3:9, ప్రకటన 21:1–8, రోమా 8:28

**శ్రమలపట్ల వైఖరీ:**

పిలిప్పి 1:29, 3:10, 1 పేతురు 2:19–21, 5–10, యోహాను 15:2, 1:7, హెబ్రి 12:7, 11:25, ప్రకటన 3:19, రోమా 8:18,28, 2 తిమోతి 2:12, 1 పేతురు 4:12–19, హెబ్రీ 2:10, 5:8; 2 కొరింథీ 4:7, మత్త 5:45

**శ్రమలకు కారణాలు:**

యోబు 1–2, హెబ్రీ 5:8, 2 కొరింథీ 12:7, 1 పేతురు 1:7–8, యోహాను 16:33, 2 కొరింథీ 4:8–11, 1:3–24, 2 తిమోతి 2:10–13

**తప్పు ఆలోచనలను తిరస్కరించుట :**

2 కొరింథీ 10:5, కీర్తన 139:23–24, 141:3–4, యెషయ 2:3–4, రోమా 12:2, ఎఫెసి 4:22–24, పిలిప్పి 3:18–21

**ఆధ్యాత్మిక ఎదుగుదలకై శోధన అవసరం:**

కీర్తన 119:67, 71, 75, 94:12, యెషయ 48:10, రోమా 5:3

**త్రిత్వము:**

మత్తయి 28:19, 3:16–17, ఆది 1:26, 11:7

**సత్యము:**

కీర్తన 51:6, 25:5, యోహాను 14:6. 16:13, 1:17, 8:44, 14:17, 17:17, మత్తయి 5:33–37, యోహాను 8:31–36, ఎఫెసి :25

**ఆధ్యాత్మిక పోరాటంలో విజయము:**

హెబ్రీ 2:14–15, లూకా 9:1–2, 10:17–20, ప్రకటన 12:7–11, 20:7–15, మత్తయి 25:41

**మన విజయం తథ్యం:**

1 కొరింథీ 15:57, రోమా 8:37, 1 దిన 29:11, 1 యోహాను 5:4. 18, 2 కొరింథీ 32:8, ప్రకటన 3:5, 21:7

**విజయము వాగ్ధానం చేయబడింది:**

1 కొరింతీ 15:57, 1 దిన 29:11, సామెతలు 21:31, 1 యోహాను 5:4, 18, ప్రకటన 12:11, 15:2, రోమా 8:37, 2 కొరింథీ 2:14, యోహాను 116:33.

**దేవుని నుండి మనం ఎప్పటికి వేరు చేయబడం:**

రోమా 8:35-39, యోహాను 10:27-29, 3:36, 5:24.

**అడుగు వారికి జ్ఞానం వాగ్ధానం చేయబడింది:**

యాకోబు 1:5, 3:15-17, లూకా 16:8, 21:15, 1 కొరింథీ 2:5, 3:19

**దేవుని శక్తి యొక్క మాట:**

ఎఫెసి 6:17, హెబ్రి 4:12, యెషయ 55:11, 59:21, కీర్తన 119:81, 105, 111-112, సామెతలు 30:5, విలాప 2:17, 3:37, మత్తయి 24:35, యోహాను 5:24, 8:51, 15:7, రోమా 10:17.

**దేవుని సహాయంచే ఎదిరించలేనిది నీవు ఎదుర్కోవు.**

1 కొరింథీ 10:13.

# అనుబంధం - 4

## దేవుడు మనలను నేడు భాషలతో మాట్లాడాలని ఆశిస్తున్నాడా?

## ఆత్మలో బాప్తీస్మము, రెండవ ఆశీర్వాదము, భాషలు మరియు ఇతర విషయాలు:

ఈ అంశం ఎలాంటి భూగర్భగనులతో కూడినది గదా! అది ఎంతో విడదీసేది. ఆయన బిడ్డల మధ్య ఇలాంటివి చూచుటకు దేవుడు అసహ్యంచుకుంటాడని నాకు కచ్చితంగా అనిపిస్తుంది. విడదీసేటందుకు నేను దీనిని వ్రాయుట లేదు! అయితే, బైబిలు ఆధారంగా, ఈ అంశం మీద ప్రతి ఒక్కరూ ఒక నిర్ధారణకు రావాలని దేవుడు ఆశిస్తున్నాడు! కొందరు ఎందుకు ఆ విధంగా భావించుటకు లేదా చేయుటకు నడిపింపబడుచున్నాడో వివరించుటకు నేను ప్రయత్నించుట లేదు, వారిని ఏ విధంగానైనా విమర్శించుట లేదు లేదా తీర్పు తీర్చుటలేదు. ఆయన వాక్యాలు ద్వారా దేవుడు నన్ను నడిపిస్తున్నాడు అదే నాకు తెలుసు. నన్ను అత్యున్నత శిఖరాలకు కొనిపోయే ఉన్నతమైన ఆధ్యాత్మికత, విజయం దొరుకుతుందని ఆశిస్తూ సాధ్యమైనంత వరకు సహృదయంతో ఈ విషయాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేశాను. ఇంకా, ఈ విషయాలు, నాకు గాని, నేను కాపరిగా వున్న వారికిగాని అవసరం లేదని తన వాక్యం ద్వారా చూపిస్తున్నాడని నేను పూర్తి నిశ్చయతను కలిగి వున్నాను. పెంతుకొస్తూ, కారిస్మాటిక్ వర్గాలలో ఏమి సంభవిస్తుందో తెలియదు. ఆయన నన్ను ఎలా నడిపిస్తాడో అది మాత్రమే నాకు తెలుసు.

రక్షణ సమయంలో, ప్రతి విశ్వాసి పరిశుద్ధాత్మచే నింపబడతాడు అని బైబిలు మనకు బోధిస్తుంది (1 కొరింథీ 10:1; 12:3; 6:19; ఎఫెసీ 4:5; రోమా 5:5). పరిశుద్ధాత్మడు వారిలో నివాసం చేయకుండా ఏ ఒక్కడు రక్షింపబడజాలడు (యోహాను 7:37–3, 14:16–17) 1 కొరింథీ 6:19–20). అక్కడి నుంచి మనం పరిశుద్ధాత్మునికి అధికంగా సమర్పించుకొని సంపూర్ణంగా విధేయులమై పరిశుద్ధమైన జీవితాన్ని గడువుచుండగా ఆయన మనలను నింపి, మన ద్వారా పనిచేస్తాడు.

అప్పుడు, అపొ.కా. 2,8, 10,19 అధ్యాయాల మాటేమిటి? విశ్వాసులైన వారిమీదికి పరిశుద్ధాత్మడు వచ్చాడు. దాని విషయమేమి? అపొ.కా.2 అధ్యాయం ఒకే మారు జరిగే, పునరావృతం గాని అనుభవం (అపొ.కా.8,10,19లో సహితం పునరావృతం కాలేదు.)

త్రిత్వంలో రెండవ వ్యక్తి యేసు ఎలాగు విశిష్టమైనవాడో, కన్యక ద్వారా సత్రంలో ఎలాగు జన్మించి లోకంలోకి ఒకసారే వచ్చాడో అలాగే, మూడవ వ్యక్తి విశిష్టంగా, ఒకసారే

ప్రవేశించాడు. పునరుత్థానం తరువాత యేసు భూమిమీదికి అపొస్తులుకు, పౌలు లేదా యోహాను లేదా పత్మాసుకు వచ్చినప్పుడు, మళ్ళీ కన్యకగర్భాన జన్మించడం. సత్రంలో ఉంచబడడం పునరావృతం కాలేదు. అపొ.కా. 2 కూడా పునరావృతం కాలేదు.

కొన్నిసార్లే పరిశుద్ధాత్మడు నివాసం చేసినప్పటి పాత నిబంధన ధర్మశాస్త్రానికి, పరిశుద్ధాత్ముడు జీవితాంతం నివాసం చేసే నూతన నిబంధన కృపకు మధ్య చిన్న మజిలీ అపొ.కా. 2వ అధ్యాయం. యేసు చెప్పిన మాటలను అపొస్తులు ముందే అంగీకరించారు. పాత విధానంలో వారు రక్షింపబడ్డారు. ఎప్పుడైతే నూతన విధానం ఆరంభమైందో, ఆత్మ వచ్చినప్పుడు సహజంగానే వారు మొదట ఆ విధంగా పొందిరి. అది కూడా పునరావృతం కాదు. అపొ.కా.8 లో కూడా సగం యూదులు, సగం అన్యులైన వారి విషయంలో కూడా ఇదే సత్యాన్ని చూస్తాము. అపొ.కా. 10లో పాలస్తీనాలలో అన్యులు మరియు అపొ.కా. 19లో పాలస్తీనా బయటనున్న అన్యుల విషయంలో కూడా చూస్తాము. యూదులు అన్యులు సమానమని ఒక శరీరమని, ప్రతి ఒక్కరికి ఒకేవిధంగా సంభవించిందని 2 అధ్యాయంలో జరిగిన దానిని సూచిస్తుంది. ప్రతి ఒక్కరూ పాత నిబంధన ధర్మశాస్త్రం నుండి నూతన నిబంధన కృపకు మారడాన్ని చూస్తాం. కచ్చితమైన మార్పు సమయం ఉండాలి, మార్పిడి చూపించుటకు మరియు ఆ విశ్వాసులు అంగీకరించారు. ఇంకా ఆ తరువాత జరిగింది అపొ.కా. 2వ అధ్యాయంలో జరిగిందికాదని పునరావృతం కాలేదని చూపిస్తుంది. అపొ.కా 2లో జరిగినట్లు అనిపించేవిధంగా కనబడింది అప్పుడే. యెరూషలేము నుండి సువార్త విస్తరించినప్పుడు ప్రతి నూతన గుంపుకు ఒకేసారి సంభవించింది. మిగతా వారంతా రక్షింపబడే సమయంలోనే పరిశుద్ధాత్మను పొందిరి.

పరిశుద్ధాత్మ బాప్తిస్మము యొక్క నిరూపణ భాషలు కావు – అనేకులు పరిశుద్ధాత్మను పొందారుగాని భాషలను కాదు, పెంతెకొస్తు రోజున మూడు వేలమంది (అపొ.కా.2:38–41), ఆదిమ సంఘ విశ్వాసులు (అపొ.కా. 4.31), సమరయులు (అపొ.కా. 14–17), పౌలు (అపొ.కా. 9:17–18), బాప్తిస్మమిచ్చి యోహాను (లూకా 1:15–16), యేసు (లూకా 3:21–22. 4:1, 14, 18, 21) మరియు అనేకులు (అపొ.కా. 4:8, 31, 6:5; 7:5; 11:24, 13:9–52) తీతు మరియు లో 1 తిమోతి లేదా నాయకత్వ లక్షణాలలో ఒక లక్షణంగా భాషలు మాట్లాడడాన్ని పేర్కొనలేదు. పరిశుద్ధాత్మ నివాసానికి విధేయత ఋజువులని, భాషలు కావని బైబిలు స్పష్టం చేస్తుంది (ఎఫెసీ 5:18).

అపొ.కా. మరియు కొరింథీలోని భాషలు ఒక్కటే. ఎరిగిన అన్య భాషలను గురించి చెప్పేటప్పుడు ఒకే గ్రీకు పదం వాడబడింది. (అపొ.కా. (2:6–11) మరియు కొరింథీ (1 కొరింథీ 14:21, 12:10)లో వాడబడిన పదం "గ్లోసియా" అనగా భాష, మాట్లాడుట, నాలుక. అపొ.కా.లో శ్రోతలు తెలిపిన భాషలో విన్నారని పలుకువారు తెలియని భాషను మాట్లాడరనేది స్పష్టమవుతుంది. కొరింథీ వారు అనుభవించింది భిన్నమైనదనుటకు ఎలాంటి సూచికలేదు. కొరింథీయులు భాషలను వాడుచున్నారని పేర్కొనబడింది మరియు అప్పుడు అది శరీరాను సారంగా నడుచుకొనుచున్న సంఘం గనుక అనేక సంస్కరణలు అవసరమై ఉండెను (1 కొరింథీ 3:1–3)

దేవుని తీర్పు వారిమీద ఉందని యూదులకు చూపించే ఉద్దేశంతోనే భాషలు వాడబడినవి. వారు దేవుని సందేశాన్ని అన్యులకు కూడా వ్యాపింపజేయాలిగాని వారు విఫలమైయ్యారు. అన్యుల భాషలో అన్యులకు తన వాక్యాన్ని అందిస్తూ వారిని తీర్పుతీర్చుతున్నాను అని దేవుడు చూపిస్తాడు. ఈ విషయం యెషయా 28:49 మరియు యిర్మీయా 5:15లో ప్రవచించబడింది. భాషలు ఆ ప్రవచనాలను నెరవేర్చాయి అని పౌలు చెబుతున్నాడు (1 కొరింథీ 14:21–22). యూదులు ఈ సూచనను గ్రహించి, పశ్చాత్తాపడనందున, దేవుని తీర్పు వారి మీదికి క్రీ.శ 70లో యెరూషలేము నాశనం చేయబడినప్పుడు వచ్చింది – "భాషలు నిలచిపోవును" అని పౌలు చెప్పెను (1 కొరింథీ 13:8–12). దీని కొరకు గ్రీకులో వాడబడిన పదం "పావో" అనగా వాటికవే ఆగిపోవును మరెన్నడు పునరారంభం కావు. అపొ.కా. నుండి నేటి వరకు ఒకటి, అరచోట్ల భాషల సంఘటనలు జరిగినట్లు చరిత్ర చెబుతుంది. భాషలు మాట్లాడే గుంపులు తప్పుడు బోధను అనుసరించేవారు లేదా ఇతర మత విషయాలలో కొన్నింటిని తప్పుగా బోధించువారు. భాషలు ఆగిపోయాయి అనడం స్పష్టమవుతుంది. వాటి ఉద్దేశము నెరవేరింది గనుక అవి మరలా పునరావృతమవుతాయనుటకు ఆస్కారం లేదు – శ్రమల తరువాత పరిశుద్ధాత్మ తిరిగి వస్తాడని యోవేలు 2వ అధ్యాయం చెబుతున్నప్పుడు, భాషలను గురించి పేర్కొనబడలేదు–

అలాంటప్పుడు భాషల అర్థం చెప్పే వరం ఉన్నవారి సంగతేమిటి? గ్రీకులో దీనికి వాడిన పదానికి అర్థం "తర్జుమా చేయడం" – ఇంగ్లీషు నుండి తెలుగులోకి అనువదించినట్లే. అన్య భాషను వాడబడింది అక్కడున్న యూదుల మీద దేవుని తీర్పు ఉందని చూపించుటకు

సందేశసారమేదనగా యూదులు ప్రచురం చేయవలసిన శుభవార్త. ఎందుకనగా తెలియని భాషలో మాట్లాడుట అన్యులకు ఏమి ప్రయోజనం లేదు, వరాలు వలన వాడినప్పుడు తర్జుమా చేసేవాడు ఉండాలని పౌలు చెప్పెను (1 కొరింథీ 14:26-28) దేవుని సత్యాన్ని ఎరునని బలహీనతన, అపరిపక్వమైన కొరింథీ క్రైస్తవులకు అత్యవసరం (1 కొరింథీ 14:20-22; 14:6-12; 12:13). ఇది వరాలలో అంత ప్రాధాన్యత లేని వరం గనుక అంతగా పట్టించుకో వద్దు. (1 కొరింథీ 14:4). పౌలు యూదుల పరిచర్యలో గాక యూదుల సమాజ మందిరాలలో మాత్రమే భాషలు మాట్లాడే తన సామర్థ్యాన్ని వినియోగించుకున్నాడు ( 14:39). నేడు ఈ ప్రయాణాన్ని  ఈ భాషలకు అన్వయిస్తే తెలిసిన అన్యభాష, యూదుల మీద దేవును తీర్పును సూచించుటకు, వరాలన్నింటిలో ఇది తక్కువ ప్రాధాన్యత గలిగినది అప్పుడు జరిగిన దానికి ఇప్పుడు జరుగుచున్నదానికి ఎంతో తేడా వుందని చూడగలము.

భాషలు పరలోక భాష కాదు. అది తెలిసిన భాషే అని గ్రీకు పదం స్పష్టం చేస్తుంది (అపొ.కా. 2:6-11; 1 కొరింథీ 14:2; 12:10. రోమా 8:26లో చెప్పబడిన ఉచ్చరింప శక్యముగా గాని మూలుగుతో అన్నదానికి తేడావుంది. దేవదూతల భాష అని 1 కొరింథీ 13:1లో చెప్పింది నొక్కి చెప్పుటకు సాదృశ్యంగా వాడబడింది, "కొండలను కదిపే విశ్వాసం' ' అన్నట్లు. అంతేకాక, బైబిలులో, దేవదూతలు మాట్లాడినప్పుడు వారు శ్రోతల భాషలోనే మాట్లాడారు.

**భాషలు వ్యక్తిగత ప్రార్థన భాషకాదు**

ఆధ్యాత్మిక వరాలన్నియు ఇతరుల ప్రయోజనార్థమే ఇవ్వబడినది, వరం కలిగి వున్న వారి ప్రయోజనార్థం కాదు (1 కొరింథీ 12:7; 12; 14:19,27) అందుకే కొరింథీలో అనువాదకుడు ఎల్లప్పుడు ఉండేవాడు (1 కొరింథీ 14:26-28). బైబిలులో భాషలు మాట్లాడే వరం ఇవ్వబడినప్పుడెల్లా అది గ్రూపులకే ఇవ్వబడింది గాని వ్యక్తులకు కాదు. వ్యక్తిగతంగా వాడబడినట్లు ఎక్కడ నమోదు కాలేదు. ఎల్లప్పుడు గ్రూపులోనే వాడబడింది. నాలుక నియత్రణలో ఉండాలి (1 కొరింథీ 14:28-33). అంతేగాక అవిశ్వాసులకేగాని విశ్వాసులకు సూచిక కాదు భాషలు ( 1 కొరింథీ 14:22). అర్ధంగాని భాషలు ప్రార్థించకూడదని యేసే హెచ్చరించెను (మత్తయి 6:7). తాను గ్రహించి చేశానని పౌలు చెప్పెను (1 కొరింథీ 14:15). ఎలా ప్రార్థించాలో నేర్పమన్నప్పుడు యేసు పరలోక ప్రార్థనను నేర్పించాడుగాని భాషలనుకాదు.

నేడు భాషలు మాట్లాడులో అపాయం. ఇతర మతాలలో, కల్ట్స్‌లో మనం చూస్తున్నట్లు సాతాను భాషలను మాట్లాడించవచ్చును. భాషలు మాట్లాడం వ్యక్తిమీద దృష్టి నిలుపును గనుక ప్రాధాన్యతలో అది అధమ స్థాయికి చెందింది (1 కొరింథీ 14:4). ఉద్వేగాల మీదే ఎక్కువ నొక్కి చెబుతుంది. అది ప్రజలను ప్రక్కదారి పట్టించగలదు (2 కొరింథీ 6:11–12, రోమా 16:17–18). గ్రహింపులో ప్రార్థించాలి అని మనం నేర్చుకున్నాం (1 కొరింథీ 14:13–17).

మన అధ్యాత్మిక వరాలను నియంత్రించుకోవాలి (1 కొరింథీ 14:28–40). ఎవరికి ఎలాంటి వరాన్ని ఇయ్యాలో దేవుడే నిర్ణయిస్తాడు (1 కొరింథీ 12:7, 11,18,28) ఒక రకమైన వరాన్నే పొందేందుకు మనం ఆశించకూడదు (1 కొరింథీ 12:31; 14:1–4). భాషలు మాట్లాడడం ఆధ్యాత్మతకు  ప్రత్యమ్నాయ కాగలదు (1 కొరింథీ 14:26–28), అంతకంటె మరో ఘోరం ఏమంటే, దేవుడు వారిని ప్రేమించాడనుటకు, అంగీకరించాడనుటకు భాషలు మాట్లాడమే ఋజువు అని దీనిమీదే నమ్మకం పెట్టుకునే అవకాశం ఉంది. చాలామంది భాషలు మాట్లాడేవారు రక్షణ నిత్యమైన బాధ్యతను నమ్మరు. కాబట్టి భాషలు మాట్లాడుటే వారిని దేవుడు అంగీకరించాడనుటకు ఋజువు అని వారు భావిస్తారు. మన విశ్వాసం సిలువలో యేసు చేసిన పనిమీదే గాని భాషలు మాట్లాడే మన సామర్థ్యం మీద కాదు. భాషల వరం లేని వారు అలాంటి గుంపులో వత్తిడికి గురైయ్యే అవకాశముంది.

నాకంటే భాషల ఆత్మలతో వ్యవహరించడంలో చాలా అనుభవం గలవారు నాతో చెప్పిందేమిటంటే, ఈ దయ్యాలు ఇతర దయ్యాల ప్రవేశానికి ద్వార పాలకుల్లా ఉంటారు. లోనికి రానిస్తేరేగాని బయటికి వెళ్లనివ్వరు.

# అనుబంధం - 5

## నేడు అందరు స్వస్థపడడం దేవుని చిత్తమా?

సిలువలో యేసు మన పాపం కొరకు రుసుము చెల్లించడమేగాక మన రోగం కొరకు కూడా చెల్లించాడని నమ్మేవారు నేడు ఉన్నారు. పొందుటకు నీకు విశ్వాసం ఉంటే, అందరు పొందుకుంటారు. విశ్వాసం లేకుంటే అలాంటి ప్రయోజనాలను పోగొట్టుకుంటారు. స్వస్థపరచుటకు కొందరు ప్రత్యేకమైన వరాన్ని కలిగివున్నామని, తమ యొద్దకు వచ్చు వారందరిని స్వస్థపరుస్తామని చెప్పుకుంటారు. బైబిలులో దేవుడు అద్భుతాలు చేశాడు. ఇప్పటికి ఆయన అద్భుతాలు చేస్తూనే ఉన్న దేవుడు.

దీని గురించి ఏమిటి? ఇది నిజమా? ఇది ఏదో ప్రాధాన్యత లేని అంశంకాదు గాని మన రక్షణకు మరియు క్రైస్తవ జీవితానికి కేంద్రం. దేవుని సార్వభౌమత్వమా లేదా మానవుని స్వేచ్ఛా చిత్తమా ఏది అంతిమ నిర్ణయాధికారం కలిగి వుంది? దేవుని సార్వభౌమత్వమే అయి ఉండాలి. యేసు కొరకు మనలను జీవించేలా ప్రేరేపించేది రక్షణ పోతుందనే భయం కాకూడదు. యేసు కొరకు జీవించే లక్ష్యం సమస్యరహిత జీవనం కాదు. దేవుడు దానిని తొలగించుటను విశ్వాసంతో బాధను, శ్రమను ఎదుర్కోవాలి. లేదా అది తొలగించబడకపోతే అపజయం భావనతో, దోషభావనతో జీవించడం కాదు. తగినంత విశ్వాసం లేకపోవడం మన లోపం అని భావించకూడదు.

నేడు స్వస్థపరచే వరం ఉందా? యేసు మరియు అపొస్తులులు స్వస్థపరచారనడం వాస్తవమే అయినా, అవి దేవుని నుండి జరిగాయనుటకు సూచికలుగా స్వస్థలు జరిగింపబడ్డాయి (మత్తయి 12:39). వారి చుట్టూ వున్న నకిలీ బోధకులను నమ్మకుండా తమనే నమ్మాలని ప్రజలకు సూచించే దేవుని విధానం ఇది. వారు అధికారం గలవారని నిర్ధారణకు వచ్చాక సూచక క్రియల అవసరం లేకపోయింది. క్రీ.శ 35లో అందరూ స్వస్థలు నొందారు. అయితే క్రీ.శ. అంతా కొందరు స్వస్థత నొందలేదా (ఎఫదియ, పౌలు శరీరంలో ముల్లు). ఆ తరువాత క్రీ.శ. 67లో చాలామంది మాత్రమే స్వస్థత నొందిరి. (ట్రొఫిమస్ వ్యాధినబడ్డ మెలెటస్‌ను చూసుకొనుటకు వదలివచ్చిరి. తిమోతి జీర్ణకోశ సంబంధమైన వ్యాధి). స్తెఫన్ రాళ్లతో కొట్టబడి చంపబడిన తరువాత యెరూషలేములో ఒక్క అద్భుతం కూడా జరుగలేదు. ప్రజలకు ఋజువులు చూపబడాలి గాని వారు తిరస్కరించారు. బైబిలులో అతి పాతగ్రంథం యాకోబు ఇలా చెబుతుంది. ఎవరైనా రోగియై ఉంటే ప్రార్థించాలి (యాకోబు 5:14).

బైబిలు కాలంలో వలె మనం నేడు అద్భుతాలను చూడాలా? బైబిలులోని అద్భుతాలన్నింటిని మనం పేర్కొని గమనిస్తే, అవన్నియు కూడా మూడు కాలాలకు చెందినట్లుగా గమనించగలం. చరిత్ర అంతటితో సమానంగా అవి జరుగలేదు. గుచ్చెలుగా జరిగాయి. మోషే /యెహోషువా కాలంలో, ఏలీయా/ఎలీషా కాలంలో మరియు యేసు/ అపొస్తులుల కాలంలో జరిగాయి. ఈ కాలంలో క్రొత్త సమస్యతలెత్తినప్పుడు దేవుడు నూతన సందేశకుని ద్వారా నూతన సందేశాన్ని పంపించి, (సూచక క్రియల) అద్భుతాల ద్వారా దృవీకరించాడు. శ్రమలు అనే మహాఅద్భుతాల సమయం రాబోవుచున్నది.

## స్వస్థత కొరకు విశ్వాసం అవసరమా?

స్వస్థపరచబడాలంటే విశ్వాసం అవసరమని యేసు చెప్పలేదు. ఆయన స్వస్థపరచిన వారిలో అనేకులు, విశ్వాసులు కారు. కొలను దగ్గర పక్షవాతం గలవానికి యేసు ఎవరో కూడా తెలియదు. ఊచ చెయ్యిగలవానిని, వాపురోగం గలవానిని యేసు స్వస్థపరచాడు, వారు స్వస్థపరచమని అడగకుండానే మత నాయకులకు సూచకక్రియగా స్వస్థపరచెను. పేతురు, పౌలు దేవాలయం బయట స్వస్థపరచిన కుంటివాడు ఎలాంటి విశ్వాసాన్ని వ్యక్తపరచలేదు. అంతేగాక, అపవిత్రాత్మల నుండి విడుదల పొందినవారు, మరణం నుండి చేపడినవారు విశ్వాసాన్ని వ్యక్తం చేయలేదు. బలమైన విశ్వాసం గలవారు. స్వస్థపచబడలేదు. స్టెఫెను, పౌలు, తిమోతి, యోబు, దావీదు, ఎలీషా. బైబిలు కాలంలో జరిగిన స్వస్థలు నేడు జరుగుచున్న స్వస్థలు ఒకటేనా? అప్పుడు జరిగినట్లే ఇప్పుడు చేస్తున్నాయని చెప్పుకునేవారు యేసు మరియు అపొస్తులులు లక్షణాలను నేడు స్వస్థపరుస్తున్నామనేవారు కలిగిఉండాలి. ఎక్కడైనా, ఎవరైనా వాక్కుద్వారా లేదా స్పర్శ ద్వారా యేసు, అపొస్తులులు స్వస్థపరచారు.

ప్రత్యేకమైన స్థలం, సమయం, సంగీతం గిమ్మిక్కులు ఏమిలేవు. ఈనాటి స్వస్థపరచేవారు ఆసుపత్రి గదిల్లోకి వెళ్లి, గదులను ఖాళీ చేయగలరా? యేసు, పేతురు అలాగు చేసిరి. అలాగే బైబిలు అధ్భుతంగా తక్షణమే జరిగాయి. క్రమంగా కాదు లేదా నెమ్మదిగా కాదు. స్వస్థత పొందామని చెప్పుకొనుటకు, స్వస్థత పోయిందని చెప్పుకొనుటకు అవసరం లేకుండెను. అప్పట్లో  స్వస్థత సంపూర్ణంగా జరిగెను. పాక్షికంగా కాదు ఒక్కసారి బాగైన తరువాత మళ్లీ రోగం తిరుగబడేదికాదు. అందరూ స్వస్థత నొందేవారు. రోగుల ఎంపిక జరిగేదికాదు. నూటికి నూరుశాతం అందరూ బాగై పోయేవారు. అవయవాలకు సంబంధించిన రోగులు బాగైయ్యాయి. కాళ్లు చేతులు వెంటనే ఎదిగాయి, నడవగల్గేంత బలంగా, కండ్లు తెరవబడ్డాయి. కుష్ఠ తక్షణమే బాగైపోయింది. ఆరోగ్యకరమైన మాంసం, శరీరం పెరిగింది. అప్పుడు కూడా మరణించినవారు తిరిగి లేచిరి. నేటి విశ్వాసంతో కూడిన స్వస్థత ఈ లక్షణాలను కలిగిలేదు.

## దేవుడు స్వస్థ పరచుట లేదా?

అవును, సార్వభౌముడైన దేవుడు ఎల్లప్పుడు స్వస్థపరచును. ఎల్లప్పుడు బాగు చేయగలడు గాని ఆయన ఇష్టపడుట లేదు. స్వస్థత గ్యారంటిగా జరుగుట లేదు. స్వస్థత మన తగినంత విశ్వాసం మీద ఆదారపడిలేదు. అదృశ్యం ప్రాణాన్ని స్వస్థపరచే వాడిని దృవీకరించుటకు సూచనగా యేసు, అపొస్తులుల అద్భుతాలు ఉండెను. దేవుడు స్వస్థపరచగలడు, స్వస్థపరుస్తాడు గాని స్వస్థపరచేవరాన్ని ఇతరులకు ఇవ్వడు లేదా తన ప్రజలకు పురమాయించే సాధారణ విషయం కాదు.

## మనం రోగగ్రస్తులమైతే ఏమి చేయాలి?

మనం రోగగ్రస్తులమైతే అది పాపం లేదా అవిధేయత ఫలితం కాదని కచ్చితంగా తెలుసుకోవాలి. ఒకవేళ అది పాపం అయితే దేవుడు ఆ పాపాన్ని సూచించుటకు రోగాన్ని వాడుతున్నాడు. అనుకుంటే ఒప్పుకొన్నప్పుడు దేవుడు దానిని క్షమిస్తాడు. అప్పుడు ఆ రోగాన్ని మేలు కొరకు వాడుతాడు (రోమా 8:28) ఆయన చిత్తమైతే బాగు చేయమని ప్రార్థించుటలో తప్పులేదు. ఆయన చిత్తానికి మనం లోబడాలి. డిమాండ్ చేయకూడదు. ఆయన కిష్టమైనట్టు చేయును. ఆయన మహిమార్థం బాధను, శ్రమను వాడమని అడుగుము. (ఆయన సమకూర్పును, సమధానాన్ని ఇతరులు చూడగల్గునట్లు). ఆయన గొప్పతనాన్ని మరియు మన ఎదుగుదల (యేసువలె ఆయన మీద నమ్మకం ఉంచేలా చేయుట). శ్రేష్ఠమైన లభ్యమయ్యే వనరులను వాడుము. భోజనం, విశ్రాంతి, వ్యాయామం, మరియు వైద్య సహాయం. సమస్త స్వస్థత దేవుని నుండే వస్తుందని గుర్తుంచుకొనుము. ఆయన చిత్తానికే ఫలితాన్ని విడిచిపెట్టుము.

విశ్వాసులు, స్వస్థత అనే ఈ అంశం తప్పక తికమకపెట్టేది మరియు ద్వేషాన్ని కలిగించేది. ఏ దృష్టి కోణాన్నైనా సమర్థించేందుకు నిర్థిష్టమైన వచనాలు మనం కనుగొనగలము. అయినా, బైబిలు సారం మరియు ఈ విషయంలో దాని బోధ తప్పక స్వస్థతమీద పై వివరణకు మద్దతు తెలుపును. ఎప్పుడు గుర్తుంచుకొనుము, మన విశ్వాసం యేసు మీదే ఉండాలి. మన విశ్వాసానికి కర్త ఆయనే, మానవ వ్యక్తి లేదా గుర్తింపుకాదు. యేసునందే విశ్వాసముంచాలిగాని నీ విశ్వాసం మీద నమ్మకముంచకుము! మనం ఆశతో చూడాల్సింది, మహిమపరచాల్సింది ఆయనే. ఎల్లప్పుడు నీదృష్టిని ఆయన మీద నిలుపుము. ఏది ఏమైనా ఆయననే నమ్ముకొనుము, ఆయననే సేవించుము.